# మహామంత్ర తంత్ర యంత్ర శిరోమణి

(అంజనాలు, బదనికలు, దత్తతంత్ర, భువనేశ్వరీ మంత్ర, దుర్గా యంత్రాదులతో సహా).



అనుభవ

# మహామంత్ర తంత్ర యంత్ర శిరోమణి

(అంజనాలు, బదనికలు, దత్తతంత్ర, భువనేశ్వరీ మంత్ర, దుర్గా యంత్రాదులతో సహా)


ర చ న :

బొమ్మకంటి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి



ప బ్లి ష ర్స్ :

ఫోన్ : 76252

**గొల్లపూడి వీరాస్వామి సన్**

శ్రీ సీతారామా బుక్ డిపో,

కోటగుమ్మం-రాజమండ్రి-533101



కాపీరైట్]



1995 వెల : 60-00

అన్ని హక్కులు - ప్రకాశకునివి :

మలి ముద్రణ :

శ్రీ యువ వైశాఖ పూర్ణిమ

చిత్రములు

జె. ఎస్. రాజు

కమర్షియల్ ఆర్టిస్ట్

రాజమండ్రి.

ముఖచిత్ర ముద్రణ :

ఈశ్వర్ ఆఫ్ సెట్ ప్రింటర్స్

గంటాలమ్మ గుడి వీధి.

రాజమండ్రి.

గ్రంథ ముద్రణ :

శ్రీ వాసవీదత్తా ఆర్ట్ ప్రింటర్స్

ఆర్యాపురం - రాజమండ్రి - 4.



# అంకితం

సద్గురు శ్రీ శిరిడీ సాయిబాబా

చరణారవిందములకు

భక్తి ప్రపత్తులతో

— రచయిత.

# ★ ఒక్కమాట ★

గురువులకు నమస్కారం.

గురుస్థానీయులకు నమస్కారం.

ఈ గ్రంథ రచనా విషయంలో సహకరించిన ఎందరో పెద్దలకూ – ప్రచురించిన

శ్రీ గొల్లపూడి వీరాస్వామి సన్ సంస్థ వారికీ కూడా

కృతజ్ఞతాంజలులు.

ముఖ్యంగా– ఈ గ్రంథ రచనకు నన్ను ప్రోత్సహించి, ఈ అవకాశాన్ని నాకు కల్పించిన సన్నిహితుడు-శ్రీ గొల్లపూడి వీరాస్వామి సన్ సంస్థ మేనేజర్ అయిన శ్రీ ముత్తా వేంకట సుబ్బారావుకు-సర్వదా కృతజ్ఞతాభివాదాలు.

విషయం విస్తృతమైనది కావడం వలన అక్కడక్కడ చిన్న చిన్న లోపాలు తప్పలేదు. తదుపరి ముద్రణలో వాటిని సవరించుకుంటాను.

ఆశీస్సులనూ అభిమానాన్నీ ఆశించే

మీ

రచయిత.

# * విషయానుక్రమణిక *


## అంజన ప్రకరణం

1 వశ్యాంజనం 17
2 పంచదశీ వశీకరణాంజనం 18
3 కౌతుకాంజనం 18
4 కౌతుకాదృశ్యాంజనం 19
5 సర్వాంజనం 19
6 యక్షిణీ అంజనం 20
7 తపస్యాంజనం 21
8, 9, 10, 11, ప్రశ్నాంజనం 21
12, 13, 14 నిధి దర్శనాంజనం 24

## నిధి ప్రకరణం

1 నిధి భూలక్షణములు 25
2 భూస్థల పరీక్షలు 27
3 దీప తంత్రం 28
4 విషకీటకాలకువిరుగుడు 29
5 తప్పని సరిగుర్తింపు 29

## తిలక ప్రకరణం

1 ఉచ్చిష్టతిలక వశీకరణం 29
2 దృష్టిదోషానికి తిలకం 30
3 విజయ తిలకం 30
4 సంపత్తిలకం 31
5 మాయా తిలకం 31
6 మోహన తిలకం 32
7 వశినీ తిలకం 32
8 వశ్యరక్త తిలకం 32
9 పురుషవశ్య తిలకం 33

## తైల ప్రకరణం

1 శాంతికి ఏరండ తైలం 34
2 ఊడుగ తైలం 35
3 మాతులుంగతైలం 35
4 బ్రహ్మ తైలం 35
5 భర్తృవశీకరణ తైలం 36

## ధూప ప్రకరణం

1 సభాముగ్ధలకు 37
2 శత్రుత్వనిరమణకు 37
3 ఆకర్షకధూపం 37
4 శత్రుస్తంభనధూపం 38
5 భూతనివారణ 38
6 దుష్టగ్రహోచ్చాటన 38
7 సర్పనివారణం 38

## పువ్వులు-పండ్లు

1 జాజిపువ్వు 39

2 పుష్ప పంచకం 39
3 మారేడుపండు 40
4 వృక్షక్షీరం 40
5 సర్పభీతినివారణం 40
6 విద్వేషణం 41
7 వశ్యం 41

## బ ద ని క

1 బదనిక అంటే ఏమిటి ? 42
2 బదనికలు నిజంగా ఫలిస్తాయా ? 42
3 4 వశీకరణానికి జువ్వి బదనిక 43
5, 6, 7, 8, 9 భయం గొలిపే మర్రి బదనికలు 44
10 ఇరుగుడు బదనిక 46
11 దానిమ్మ బదనిక 47
12 రేగిబదనిక 47
13 చంద్ర బదనిక 47
14 15, 16 చింత బదనికలు 47
17 18, వేప బదనికలు 48
19 20. రావి బదనికలు 49
21 గంగరావి బదనిక 50
22 దేవతాళ బదనిక 50
23 దిరిశన బదనిక 52
24 భూతధాత్రీ బదనిక 52
25 26, తపసి బదనికలు 52
27 దానిమ్మ బదనిక 53
28 29, మేడి బదనికలు 53
30 మోదుగ బదనిక 54
31 బూరుగు బదనిక 54
32 దర్భ బదనిక 55
33 ముళ్ళ మోదుగ 55
34 కార్పాస 55
35 మామిడి బదనిక 56
36 మారేడు 57
37 అశోక బదనిక 57
38 వివిధ సిద్ధుల బదనికలు 57
39 మోదుగ బదనిక 58



## మూలికా ప్రకరణం

1 మూలికా లక్షణం 59
2 మూలికా ప్రాంతములు 59
3 మూలికోపచారములు 60
4 ఓషధీ నిమంత్రణం 61
5 ఉపవాసం-అనుజ్ఞ 61
6 దిగ్బంధనం 61
7 ఓషధీ దిగ్బంధన మంత్రం 62
8 అనంతర విధి 62
9 భూఖనన విధి 62
10 ఖనన రక్షామంత్రం 63
11 పరిగ్రహణ పూర్వ పూజ
12 మూలికా పరిగ్రహణ మంత్రం 63
13 ఓషధీ భద్రత 64
14 నిమంత్రణా విమోకం 64
15 ముఖ్య సూచన 65
16 ఖల్వ లక్షణం 65
17 మూలికలు-మండూక పర్ణి 65
18 బిల్వ మూలిక 66
19 తెల్ల జిల్లేడు 66
20 సహదేవి 66
21 గురువింద, జిల్లేడు, సహదేవి 66
22 రుచికం 67
23 నక్కతోక పొన్న చెట్టు 67
24 పసుపు వేరు 67
25 ఆరె చెట్టు 68
26 వాకుడు 68
27 తెల్ల గురివింద 69
28 తెల్లగరిక 69
29 దిరిసెన 70
30 నల్ల ఉమ్మెత్త 70
31 తెల్ల దింటెన 70
32 సరస్వతీ ఆకు 70
33 చిత్ర మూలం 71
34 గరిక, కురువేరు 72
35 వాలుకా మూలిక 72
36 గలిజేరు వేరు 72
37 సర్పాక్షీ 72
38 మయూరశిఖ 72

39 గాలిమిడి, అరటి, ద్రాక్ష. విష్ణుక్రాంత 73
40 మాంజిష్ట 74
41 చిత్రమూలం 74
42 నల్లగగ్గర 74
43 సర్పాక్షి 75
44 సోమిందాదులు 75
45 ఆరె వేరు 75
46 వాకుడు వేరు 75
47 విద్వేషణ మూలికలు 76
48 నాగకేసర వేరు—నల్లి చెట్టు వేరు 77
49 ఇతర విద్వేషణ మూలికలు 77
50 శ్వేతఈశ్వరీమూలిక 79
51 తంత్ర పత్రలక్షణం 79
52 సరస్వతీ ఆకు ప్రయోగం 80
53 ఏకుమూలిక 80
54 జిల్లేడు మూలిక 80
55 విష్ణుక్రాంత 81
56 రక్షాకవచం 81
57 శుభాశుభ జ్ఞాన మూలికలు 81
58 ప్రయోగాలకు విరుగుడు 82
59 గారమూలిక 82
60 క్రాంతత్రయ మూలికలు 83
61 నిమ్మ మూలిక 83
62 జటామూలిక 84
63 శిఖమూలిక 84
64 శ్వేతగుంజామూలిక 84
65 సుదర్శన-గంజాయి మూలికలు 84
66 విష్ణుక్రాంత, వాకుడు మూలికలు 84
67 ఉత్తరేణి 85
68 తిప్పతీగ 85
69 సోమమూలిక 85
70 దొంగల్ని తరిమే మూలిక 86


## స్తంభనోచ్చాటనా విధులు


1 శిలా విధి 87
2 బదనికా విధి 87





3. అస్థికా విధి 88
4. మేధా విధి 88
5. చితాభస్మ విధి 88
6. శీజలక్షణం 89
7. మూలిక 90
8. హెచ్చరిక 91
9. కుటుంబోచ్చాటనం 92
10. జలచర మారణం 92
11. నిషేధములు 93


## వశీకరణములు


1. మృత్యుంజయం
2. గర్భధారణం
3. వర్షములు పడుట 94


## పక్షులు


1. కాకి 104
2. విద్వేషణకు పక్షులు 104
3. సభాకలహం 105
4. జంతుమూలిక విద్వేషణం
5. వృక్ష-పక్షి-విద్వేషణం 105
6. సర్పోచ్చాటనం 106
7. దొంగల్ని తరిమే తంత్రం 107
8. పక్షిమారణం 107
9. వృక్షమారణం 107
10. అశ్వలాభనం 108
11. ప్రయోగ ప్రయోజనం 108


## కౌతుక ప్రకరణం


1. శవాన్ని కొంచెం సేపు బ్రతికించుట 109
2. అప్పటికప్పుడు మొక్కలు మొలిపించుట 110
3. రాగిని వెండిచేయుట 110
4. ఆకలిని గెలిచే తంత్రాలు 1:0
5. ఆకలి దప్పికలు హరించే అద్భుత మాత్ర 111
6. చెరువు తామరల తంత్రం 119
7. ఊరుగ తైల కీలకం 111
8. అమిత భోజనతంత్రం 112
9. మారదర్శన తంత్రం 113
10. సునాయాసగమనం 113


## మహామంత్ర ప్రకరణం


1. కులాకుల చక్రం 114
2. గురు ఆవశ్యకత 116

3. మంత్ర స్వీకరణకు కాల నిర్ణయం 117
4. మంత్రోపదేశానికి – పొందడానికి తగనివారు 118
5. సాధనలో షట్కర్మలు 118
6. షట్కర్మాధిదేవతలు 119
7. షట్పల్లవములు 119
8. షట్కర్మాచరణకు - ఋతుకాలములు 120
9. వస్త్రవర్ణాలు 123
10. ఆసన ఫలం 124
11. షట్కర్మలకు దిక్కులు 125
12 జపభేదములు 12
13. జపమాలా ఫలము 127
14. జపమాల గ్రహణ విధి 129
15. బీజ, పూర్ణ, మాలా మంత్రములు 130
16 సాధకులకు నియమములు 130
17. ముఖ్య గమనిక—సూచన 132

## మంత్ర మందిరం

18. స్వాగతం
19. అక్షరముల బీజ, అధిదేవత ప్రయోగగుణాదులు (పట్టికలు) 134
20. గణేశ విద్య
21. హరిద్రాగణేశవిద్య 136
22. ఉచ్ఛిష్టగణపతివిద్య 137
23. లక్ష్మీగణపతి 138
24. ప్రసన్న గణపతి 139
25. శక్తి గణపతి 139
26. కొన్ని పద్ధతులు 140
27. దిక్కులు 140
28. జపమంటే ఏమిటి 141
29. శ్రీకృష్ణ విద్య 141
30. కృష్ణ దర్శన విద్య 141
31. తిరుగులేని కృష్ణ మంత్రాలు 142
32. అద్భుత మంత్రం 142
33. శ్రీకృష్ణ ధ్యానజపం 143
34. కృష్ణ పూజకు పనికిరాని పువ్వులు 143



35. వాంఛా సూర్య మంత్రం 144
36. భువనేశ్వరీమంత్రం 144
37. గర్భస్రావ నిరోధక మంత్రం 144
38. యువకుల వివాహమునకు 145
39. భూత ప్రేత బాధా నివారణకు 145
40. వర్ష స్తంభనకు 145
41. నిదురలో పళ్ళు కొరుకుట మాన్పుటకు 146
42. తలనొప్పికి 146
**43. బల అతిబల 146**
44. అన్నపూర్ణా మహా మంత్రం 148
45. పిప్పలాయక్షిణి 148
46. ఘంటాయక్షిణి
47. కాలకర్ణి 149
48. కపాలినీ సాధన 149
49. కర్ణపిశాచి 1 151
50. కర్ణపిశాచి 2 151
51. కర్ణపిశాచి 3 153
52. కర్ణపిశాచి 4 153
53 కర్ణపిశాచి 5 154
54. కర్ణపిశాచి 6 154
55. కర్ణదుర్గాచేటికి 155
56. దెయ్యములుపట్టుట 156
57. దెయ్యము వదల్చు చిట్కాలు 159

## కష్టాలను కడతేర్చే ఇష్టదైవ మంత్రములు

58. శ్రీరామమంత్రాలు 161
59. శ్రీకృష్ణమంత్రాలు 161
60. సరస్వతీమంత్రాలు 162
61. లక్ష్మీ నృసింహ మంత్రాలు 162
62. సూర్య మంత్రం 162
63. ఆంజనేయ మంత్రం 162

## కొన్ని లఘు మంత్రాలు

64. దేవీ మంత్రం 163
65. పాములకు 1 163
66. పాములకు 2 163
67. విషహరణకు 164
68. తేలు కాటుకు 164
69. భూతోచ్చాటనం 165
70. ఆయురారోగ్యంలకు ఆత్మరక్షణకు } 165

71 ఉద్యోగావకాశాలకు 165
72 విప్పిపంటకి 165
73 కుక్క కాటుకు 166
74 శాకినీ-ఢాకినీల ఉచ్చాటన 166
75 దెయ్యాలు వదిలేందుకు 166
76 ఇష్టాభోగసిద్ధికి 167
77 బాగా చదవడానికి 167
78 సర్వ శ్రేయస్సులకు 168
79 పుష్పాది సిద్ధులకు 168
80 ప్రయాణంలో క్షేమానికి 168
81 ప్రతివాది ముఖ స్తంభన 168
82 సంపదలకు 168
83 కవిత్వము చెప్పుటకు 168
84 అధిష్ఠాన మంత్రం 169
85 ఉ...మంత్రం—1 169
86 ఉ...మంత్రం—2 170
87 ఉ...మంత్రం—3 170
88 సర్వరక్షా మంత్రం 170
89 భగమాలినీమంత్రం 170
90 ఈ మంత్ర సాధకులకు హెచ్చరికలు 171
91 వశీకరణ సూర్య మంత్రం 172
92 ఋణబాధలు తొలగుటకు 173
93 ఉద్యోగసిద్ధికి-1 173
94 భరత మంత్రం 174
95 త్రిపుర మంత్రం 174

## రస ప్రకరణం

96 స్వర్ణవిధులు 175
97 రజతయోగం 178
98 చేతబడులకు విరుగుడులు-1 179
100 పీడా నివారణ మంత్రం 181
101 చేతబడులకు చికిత్సలు 181
102 జీర్ణశక్తికిమంత్రం 183
103 శివోపాసన-సిద్ధికి చేరువ మార్గము 183
104 శివస్థానం-పూజా ఫలం 184



## కాల ప్రకరణం

105 సాధనలకు-నెలలు 185
106 తిథులు 186
107 వారములు 186
108 నక్షత్రములు 186
109 లగ్నములు 187
110 ప్రయోగ లగ్నములు 187
111 శాంతి ప్రకరణం 188
112 దృష్టినివారణం 189
113 శిశురోదనా నిరోధం 189
114 పిల్లల కోరింత దగ్గులకు 190
115 అతిసారానికి 190
116 ఆత్మ రక్షణ—అష్టదిగ్బంధనవిధి 191
117 పాడి పంటలు 194
118 పశు మృతి 194
119 పశురక్షణ 195
120 పంటలకు చెరువు 195
121 పంట సమృద్ధికి 196

## యంత్ర ప్రకరణం

1 విఘ్నేశ్వర ప్రార్థన 197
2 ఉచ్ఛిష్ట గణేశ్వర యంత్రం 198
3 దత్తాత్రేయ మహా యంత్రం 206
4 శ్రీమహాకాళీ యంత్రం 213
5 దక్షిణామూర్తి మహాయంత్రం 219
6 శ్రీ చక్ర నిత్యపూజా విధి 224
7 అను యంత్రం 227
8 యంత్ర ప్రాణప్రతిష్ఠా విధి 234
9 ప్రాణ ప్రతిష్ఠా మూలమంత్రం 236
10 ద్వాదశ సూర్యకళా న్యాసం 237
11 షోడశచంద్రకళా న్యాసం 237
12 అగ్నికళాన్యాసం 239

13. సిద్ధిశాబర మహాలక్ష్మి యంత్రం 240
14. లఘుగాయత్రి ,, 243
15. సుబ్రహ్మణ్య యంత్రం 244
16. దేవీ యంత్రములు 250
17. శ్రీదేవీ నిత్య లఘు యంత్రములు 269
18. హ్రీం బీజ విలోమ త్రికోణ యంత్రారాధనా విధానాలు 289
19. ఇతర లఘు యంత్రములు 293
20. వ్యాపారాభివృద్ధికి 293
21. ఆంజనేయ సంఖ్యా యంత్రం 293
22. హనుమాన్ యంత్రం 294
23. హరిద్రాగణేశ యంత్రం 295
24. పరకాయ ప్రవేశ యంత్రం-1 296
25. పరకాయ ప్రవేశ యంత్రం 240
26. కవిత్వాభివృద్ధికి 297
27. సర్వశ్రేయో యంత్రం 298
28. నవగ్రహ ప్రశ్న యంత్రం 299
29. సుఖవ్యాధి నివారణా యంత్రం 300
30. ధనప్రాప్తికి లక్ష్మీ గణేశ యంత్రం 301
31. వ్యసన విమోచనీ యంత్రం 303
32. సర్పబాధా నివారిణి గారుడ యంత్రం 304
33. పునః దేవీ యంత్రం ద్వయం 305
34. దత్తలఘుయంత్రం 306
35. అప్పులు తీరుటకు అంగారకం 310
36. గర్భరక్షా యంత్రం 313
37. జ్వరనాశని 315



38. త్రిపురభైరవ యంత్రం 316
39. అభీష్టసిద్ధి యంత్రం 317
40. అలింగదా యక్షిణీ 3.8

## ప్రశ్న ప్రకరణం

1. ప్రశ్న చక్రం 320
2. లగ్న నిర్ణయం 321
3. లగ్నముచే ప్రశ్న తెలియుట 321
4. దూరవాసులకై ప్రశ్న 322
5. వివాహ ప్రశ్న- లగ్నాత్ 323
6. లగ్నాత్ ద్వితీయము నుండి 323
7. తృతీయస్థానము నుండి 323
8. చతుర్థస్థానమునుండి 323
9. పంచమస్థానము నుండి 323
10. షష్ఠమ స్థానము నుండి 324
11. సప్తమ స్థానము నుండి 324
12. అష్టమస్థానము నుండి 324
13. నవమస్థానమునుండి 324
14 దశమస్థానమునుండి 325
15. ఏకాదశ స్థానము నుండి 325
16. ద్వాదశ స్థానము నుండి 325
17. లగ్నాత్-పృచ్ఛకుల తలపు నెరవేరునో తెలియుట 325
18. లగ్న గత గ్రహముల రీత్యాకార్యసాఫల్యము 326
19. కార్యసిద్ధికి కాల నిర్ణయము 327
20. సంఖ్యా-స్పర్శప్రశ్న 328
21. మరి రెండు ప్రశ్నా చక్రములు 329
22. గర్భ ప్రశ్నా ఫల నిరూపణం 330
23. గర్భగత-శేష మాస నిరూపణం 331

24. గర్భధారణ-ప్రసవ నిర్ణయం 331
25. శిశులింగ జ్ఞానం 331
26. మతాంతరం 331
27. యా(త్రా) ప్రశ్న 332
28. ఛాయా శకున నిర్ణయం 334
29. వెళ్ళిన వాళ్లెప్పుడు వస్తారు? 335
30. గ్రంథాంతర విషయం 335
31. పిడికిలిలో ఏముందో చెప్పుట 336
32. భోజన ప్రశ్న 337
33. వినిన వార్తలలో సత్యాసత్యములు 338
34. సంవత్సర ఫలం 339
35. మాస ఫలం 339
36. పంచవార ఫలాలు 339
37. శుభాశుభ ప్రశ్న చక్రం 340
38. చోర ప్రశ్న 343
39. మతాంతరం 344
40. మహాబీజాలు 345

మరి కొన్ని

ముఖ్య మంత్రములు

1. శైవ మంత్రములు 352
2. వైష్ణవమంత్రములు 352
3. సౌరమంత్రములు 353
4. సప్తమహామంత్రాన్వితశ్రీ హనుమ్మహా విద్య 354
(క) పంచకాళికా మంత్రం 354
(చ) బగళాముఖి 355
(ట) రేణుక 355
(త) వారాహి 356
6. అనుబంధము-మనలో మన మాట 357





# అనుభవ మహా మంత్ర తంత్ర యంత్ర శిరోమణి

## (అనబడు శ్రీ శివ, దత్తాత్రేయ, కాళీదేవ్యుపాసనలు. మరియు. అంజనబదనికాది ప్రకరణా సహితము)

## ప్రార్థన



శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥

అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానా మేకదంతము పాస్మహే ॥

## * 1. అంజన ప్రకరణం *

### 1. వశ్యాంజనం

శ్లో॥ సమూలంభృంగరాజస్య సంగృహ్యామర్క వాసరే
గోఘృతే నాంజనం కృత్వా సప్తాహమధి వాసితం
కర్పూరంరోచనం మిశ్రం పూర్వోక్తావిధివత్త్రిమాత్
నేత్రాభ్యాంధారయేద్విద్వాన్వశ్యంజగత్త్రియంధ్రువం।

అదివారం మిట్టమధ్యాహ్నం సూర్యుడు నడిమింట నుండగా గుంటగలగరవృక్షాన్ని వేళ్లతో సహా తెచ్చి, దానిని నీడలో యెండబెట్టి, ఆ పిమ్మట కాల్చి-ఆవునేతితో అంజనము చేయు

వలెను. దానిని వారంరోజులు పుటంవేసి - కర్పూరం గోరోచనం కలపాలి. ఎవరిని వశపర్చుకోవాలో వారిని ఉద్దేశించి సంకల్పయుక్తంగా పూజచేసి – ఈ అంజనాన్ని రెండుకళ్ళకూ పెట్టుకుని వెళ్ళాలి. ఉద్దేశించినవారు తప్పక వశ్యులౌతారు.

## 2. పంచదశీ వశీకరణాంజనం

సాధకునకు అనువైన బుధవారమునాడు - నాగకేసరములు, గోరోజనము కలిపినూరిన రసంలో – దర్భపుల్లను కలంగా వుపయోగించి ఒక తెల్లటి గుడ్డమీద పంచదశీ యంత్రం (యంత్ర ప్రకరణంలో చూడండి) వేసి–దానిని వత్తివలె చుట్టి, ఆవనూనెనుపోసి దీపం వెలిగించాలి. రుద్రభూమినుంచి మానవకపాలాన్ని తెచ్చి దానికి కాటుకబట్టాలి. అనంతరం "ఓం హ్రీం శ్రీం క్లీం చాముండాదేవీ స్వాహా" అనే మంత్రంతో 108 సార్లు అభిమంత్రించి-ఎటువంటి నేత్రవ్యాధులూ లేని సాధకుఁడా అంజనాన్ని కనులకు పెట్టుకుంటే - స్త్రీపురుష వశీకరణము సాధ్యమగునని శాస్త్రము.

## 3. కౌతుక (కనికట్టు) అంజనం

శ్లో॥ కోద్రవత్పణమాదాయ కార్పాసంభవశం తథా
వర్తింకృత్వా జ్వాలయే త్కజ్జలంపాతయే న్నిశి।
కజ్జలంచాంజనం నేత్రే దృశ్యతే నైవతారకాన్
గోమూత్రే నైవప్రక్షాళ్య నపశ్యతి తత్తారకం॥

అల్లధాన్యంపైపొట్టును, తెల్లటిప్రత్తిలోకలిపి-నువ్వులనూనెతో వెలిగించి కాటుక పట్టాలి. ఆ కాటుక కళ్ళకు పెట్టుకుంటే పట్టపగలే చుక్కలు కనబడతాయి. ఆవు మూత్రంతో కళ్ళు తుడుచుకుంటే అలా కనపడటం మానేస్తాయి. కళ్ళు యథాప్రకారంగా వుంటాయి. (సాధకులకు నేత్రవ్యాధులూ-ఆవుకు మూత్రవ్యాధులూ వుండకూడదు.)



## 4. కౌతుక - అదృశ్యాంజనం

శ్లో॥ కృష్ణాంకోలోత్థ బీజాని తైలం కృత్వా విధానతః
తేన ప్రస్తారితం తైలమాదా యాంబుజ తంతుభిః
లుప్త వర్త్యాయుతం నైవ దీపేన - ధృతకజ్జలం
తత్కజ్జలాంజనం నేత్రే అదృశ్యీకరణంభవేత్ ॥

నల్లఊడుగగింజలను తెచ్చి విధివిధానంగా తైలంతీసి-తామరతూడులలోని నారతో వత్తిచేసి-ఆవత్తిని ఈతైలంతో తడిపి దీపం వెలిగించి - కాటుకపట్టాలి. ఆ కాటుకను కళ్ళకు పెట్టుకున్నవాళ్లు - ఇతరులకు కనిపించరు. కాటుక చెరిగిపోయాక - యథాప్రకారం కనుపిస్తారు.

## 5. సర్వాంజనం

తామరపువ్వుల కాడలను తెచ్చి చెరకురసంలో ఒక వారంరోజులపాటు నానవేయాలి. అనంతరం తీవ్రంగా యెండగట్టాలి. అటుతర్వాత ఆ కాడలను బాగా నలగగొట్టి–నారను తీసి దానితో వత్తినిచేసి, ఊడుగ నూనెలోవేసి వెలిగించాలి. దాని పొగను కాటుకపట్టి - దానిని కళ్ళకు ధరిస్తే భూగర్భంలోని నిధినిక్షేపాలు తెలుస్తాయి. దీనినే 'సర్వాంజనం' అంటారు. దీనికి ఊడుగనూనె మాత్రమే వాడాలి. వేరే నూనె పనికిరాదుసుమా! ఈ అంజనం ధరించేముందు - "ఓం

నమోభగవతే రుద్రాయ ఉఢామరేశ్వరాయ శిలిశిలిధూమరే నాగవేతాలినీస్వాహా॥" అనే మంత్రాన్ని పదివేలసార్లు జపించి సిద్ధిపొందాలి. అవిసెచెట్టుయొక్క చెక్కలతో చేసిన పాదుకలు తొడుక్కొని, అటుతర్వాతనే అంజనం పెట్టుకోవాలి. అంజనం ధరించేటప్పుడు కాళ్ళకు మట్టి అస్సలు వుండకూడదు.

## 6. ప్రమాదకరమైన - యక్షిణీ అంజనం

మరో మూడు రోజులపైన చంద్ర గ్రహణం వస్తుందనగా-సాధకుడు ఆమూడు రోజులూ కటిక ఉపవాసంవుండాలి. అనకతరం - చంద్రగ్రహణ పర్వకాలంలో 'పట్టు' సమయం మొదలు 'విడుపు' సమయుందాకా కూడా-"ఓంక్రోం యక్షిణీ భామినీ రతిప్రియేస్వాహా" అనే మంత్రాన్ని చాలా ఏకాగ్రతతో జపించాలి. ఎవరోవచ్చి తాకుతున్నట్లు, నీళ్ళలోకినెడుతున్నట్లు కరెంటుషాక్ తగులుతున్నట్లు, మంచుగడ్డలోవున్నట్లు వళ్ళంతా తిమ్మిరెక్కినట్లూ - రకరకాల భయంకరమైన అనుభూతులు కలుగుతాయి. అయినా చెక్కుచెదరకూడదు. భయపడకూడదు మెదడు మొద్దుబారినట్లయి పోతుంది, మంత్రం మర్చిపోయే ప్రమాదం కూడావుంది. అలా ఏ లోపం జరిగినా భయపడ్డా, ఏకాగ్రత చెదిరినా-పడిన శ్రమంతా వృథా అవుతుంది. మళ్ళా చంద్రగ్రహణందాకా యెదురుచూడక తప్పదు అలాఎన్నో కొన్నిచంద్రగ్రహణాల అనంతరం అన్నీకలిసివస్తే యక్షిణీ అంజనం లభిస్తుంది తద్వారా నిధినిక్షేపాలను తెలుసు



కోవచ్చు. మంత్రార్వణం చూసుకోకండా మాత్రం-ఈ సాధనకు ప్రయత్నించకండి. అది అనేకకష్టాలకు దారితీస్తుంది.

## 7. తపస్యాంజనం

"ఓం భగవతే రుద్రాయ । వుడామరేశ్వరాయ। శిలి శిలి । ధూమరే। నాగవేతాలినీ స్వాహా" అనే మంత్రాన్ని పదివేలు జపిస్తే సిద్ధి కలుగుతుంది. అనంతరం అవిసెచెక్కలతో చేసిన పాంకోళ్లు తొడుక్కొని - అనూరాధా నక్షత్రం (పూర్తిగా) వున్నరోజున, తపసిచెట్టు మీదనున్న బదనికను తెచ్చి, గోరోజనంతో కలిపి మెత్తగా నూరి కళ్లకు అంజనం పెట్టుకుంటే నిధినిక్షేపాలు కనిపిస్తాయి.

## 8. ప్రశ్నాంజనం [మొదటి విధానము]

మం:- ఓం నమోమేరు మహామేరు। ఓం నమోగౌరి మహాగౌరి ఓంనమోకాళీ మహాకాళీ। ఓం నమోయింద్రే మహాయింద్రే ఓం నమోజయే మహాజయే। ఓంనమో విజయే మహావిజయే ఓంనమః పణ్ణసమణి మహాణ్ణసమణి అవతర అవతార దేవి అవతర అవతర స్వాహా।-

దీని సిద్ధికి జపసంఖ్య-80000. 8000హోమం. 800తర్పణం. 800 మార్జనం 800 (మరీబహుగు వారైతే కనీసం 80) మంది బ్రాహ్మణులకు భోజనాదికములు ఏర్పాటు చేయాలి. ఏ చిన్న లోపం జరిగినా-జపసంఖ్య రెట్టింపు అవుతూవుంటుంది సిద్ధి పొందిన అనంతరం-అద్దాన్నిగాని, సాధకుడికుడిచేతి బొటనవ్రేలిగోరునుగాని-పై మంత్రంతో 80 సార్లు అభిమంత్రించి-

ఆవునేతి దీపంపొగతో కాటుక పట్టాలి. ప్రశ్నలకు జవాబులు ఆ అంజనంలో తెలుసుకోవచ్చును. మనః స్థిమితం లేనివాళ్ళ కిది పనిచేయదు.

## 9. ప్రశ్నాంజనం [రెండవ విధానం]

"ఓం క్రోంక్షాంక్షీంక్షూంస్వాహా" - అనేమంత్రాన్ని 1008 సార్లు జపించాలి. అనంతరం అదే మంత్రంతో – కలశ స్థానంలోనూ - కన్యాస్థానంలోనూ న్యాసంచేయాలి. ఈపద్ధతి అంజనానికి-ఇద్దరు ముగ్గురుకన్యలను ఆహ్వానించాలి. వారినిఒక చోటకూర్చుండబెట్టి - "ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం హ్రౌం హ్రః" అనే మంత్రంతో వారి కుచస్థానాలను అభిమంత్రించి–నేతితో కలిపిన అప్పాలు తినిపించాలి. అటు తర్వాత-లక్క-రంగుతో అలంకరించబడినతనబొటనవ్రేలిగోటిపై -తాను తన చేతులతో స్వయంగా చేసిన తైలంపూసి-ఆకన్యలనందులోకి చూడుమనిచెప్పగా-ప్రశ్నలకు సంబంధించిన-రూపాలూ, జవాబులూ-వారికి కనబడతాయి. చిత్తశుద్ధి ప్రధానం.

## 10. ప్రశ్నాంజనం [మూడవ విధానం]

"ఓం పింగళ పింగళ పణ్ణత్తి పణ్ణత్తి ఠఃఠఃస్వాహా" అనే మంత్రాన్ని పన్నెండు వేల సార్లు జపించాలి. అందులో పదవ వంతు-అనగా 1200సార్లు తెల్లటి పువ్వులతో హోమంచేయాలి. అప్పుడా మంత్రం సిద్ధిస్తుంది తదనంతరంచితాభస్మాన్ని తెచ్చి ఒక అద్దాన్ని దానిలో 21 సార్లు రుద్ది-పై మంత్రంతో అభిమంత్రించాలి. అక్షతలమీద కలశాన్ని స్థాపించాలి. అద్దాన్ని ఆ కలశంపై పెట్టాలి. ఒకేకులానికి చెందిన యిద్దరు కన్యలను



తీసుకుని వచ్చి-స్నానాలు చేయించి, తెల్లటిబట్టలు ధరింపచేసి, గంధాక్షత పుష్పాలతో కలశాన్నీ, కన్యలనూ కూడా ఆరాధించి - కన్యలకు చందన తాంబూలాది సత్కారాలు గావించి-అనంతరం కలశంపైనున్న అద్దంలోకి చూడమని చెప్పాలి. వాళ్ళు అలా చూస్తువుండగా-సాధకుడు-పై మంత్రం జపించుకుంటూ-వారిని ప్రశ్నించాలి. ఆప్రశ్నలకు జవాబులు ఆ కన్యలకు అద్దంలో కనుపిస్తాయి. వారికేంకనుపిస్తున్నాయో చెప్పమనాలి. వారు చెప్పేవాటిని బట్టి-జాగ్రత్తగా సమాధానం రాబట్టుకోవాలి. [ఆ కన్యలు తెలివైన వాళ్ళు కాకపోతే, తమకు కలిపించే సంజ్ఞలని అర్థంచేసుకుని చెప్పలేరు సుమా!]

## 11. ప్రశ్నాంజనం [నాలుగవ విధానం]

దీనినే 'తైలమాతంగ్యాంజనం' అనికూడా అంటారు. సాధకుడు తనకుయుక్తమైనదేదైనా ఒక ఆదివారం అర్థ రాత్రి వేళ పూర్తిగా దిగంబరుడై-నల్లటి కంబళీమీద కూర్చుని-తైల మాతంగీ దేవిని భావించుతూ ధూపదీప నైవేద్యాలతో ఆరాధించాలి. అలా 21 రోజులువరుసగా చేయాలి. ప్రతిరోజూ రాత్రి పూజా నంతరం—

"ఓం ఐం తైలమాతంగి స్వనఖమధ్యేఆగచ్ఛ తత్కర్మ కురుకురు స్వాహా" అనే మంత్రాన్ని-రోజుకి 1100సార్లు జపించాలి. అలా 21 రోజుల అనంతరం-శనివారం నాటి రాత్రి-ఒక కంచుగిన్నెలో తగినంతగా గానీ, నిండుగాగానీ-నువ్వులనూనె పోసి, గరికెపుల్లతో-దానిని ఉపర్యుక్తమంత్రంతో 108 సార్లు అభిమంత్రించి వుంచాలి. మరుసటి ఉదయం, అనగా ఆదివారం ఉదయం 9-10 సంవత్సరాల వయసుగల ఒక బాలుణ్ణి తెచ్చి

స్నానం చేయించి-సాంబ్రాణీ ధూపం వేసి, కూర్చోబెట్టాలి. అప్పుడే శనివారం రాత్రి అభిమంత్రించి వుంచిన తైలం తెచ్చి కుర్రవాడి కుడిచేతి (Bend less) బొటన వ్రేలి గోటి పై వ్రాసి-ఆగోరునే తదేక దృష్టితో చూడమని చెప్పాలి. ఆకుర్రవాడలా చూస్తుండగా సాధకుడు మంత్రాన్ని ఉపాంశువుగా జపిస్తూ-ఆ కుర్రవానిపైకి వూదుతూవుండాలి. కొంతసేపటికి ఆ బాలకుడు-"సింహంపై దేవి వచ్చింది" అని చెబుతాడు. అప్పుడతని యెడమచేత లడ్డూ వుంచితినమనాలి. లడ్డూ తిన్నాక యేలకు కాయనివ్వాలి. అనంతరం లేపనార్థం గంధంయివ్వాలి సుగంధ ధూపంవేస్తూ వుండాలి. అలావేస్తూ-ప్రశ్నిస్తూవుంటే-దేవి ఆ బాలకుని ద్వారా సమాధానాలు యిస్తుంది.

## 12. నిధి దర్శనాంజనం-1

ఒక నల్లటి కాకిని పట్టుకుని పంజరంలో పెట్టి దానికి 8 రోజుల పాటు కేవలం ఆవువెన్ననే పెట్టవలెను. అలాపెట్టగా ఆ కాకివేసిన రెట్టలన్నీ ఏరుకుని – నాలుగోరోజు వుదయం కాకిని వదిలేసి-ఈ రెట్టలన్నీ ప్రత్తిలో కలిపి వత్తిచేసి-మూకుడునిండా ఆవు నెయ్యి పోసి అందులో యీ వత్తివేసి దీపం వెలిగించి-

"ఓం నమోచిడాచిడాలా చక్రవర్తి మే సిద్ధి కురు కురు స్వాహా" అని జపించుకుంటూ ఆపొగను కాటుక పట్టాలి. నిధులున్నాయని రూఢి అయ్యాక అక్కడకు వెళ్ళి-ఈకాటుక కళ్ళకు పెట్టుకుని భూమిని చూసినట్లయితే-ఎంతలోతునవున్న నిధులైనా స్పష్టంగా కలిపిస్తాయి.



## 13. నిధి దర్శనాంజనం - 2

చంద్రదర్శనమయ్యే ఆదివారంనాడు మాల్కంగినాగింజలు తెచ్చుకుని-తైలంతీసి-ప్రత్తివత్తివేసి వెలిగించి-రాగి పళ్లెంమీద ఆ పొగను కాటుక పట్టాలి. దానిని ఒక రాగి డిబ్బీలో భద్రపరచుకొని - నిధిశంకా ప్రాంతంలో ఆ కాటుక పెట్టుకుని చూస్తే నిధి విషయం స్పష్టంగా కనబడుతుంది.

## 14. నిధి దర్శనాంజనం - 3

"ఓం గం గణపతయేనమః । ఓం చాముండాయైనమః । ఓం భూతం దర్శయ దర్శయ స్వాహా"

పై మంత్రాన్ని సాధకుడు రోజుకి 1008సార్లు చొప్పున 27రోజులు జపించి-అనంతరం దేవాదాళీసండ్లను తెచ్చి వాటిని 1008సార్లు అభిమంత్రించి, వాటి రసంతీసి ఆ రసాన్ని 108సార్లు మరల అభిమంత్రించి కండ్లకు కాటుక పెట్టుకున్న యెడల భూమి యందలి నిధులు కనుపించును.

# 2. నిధి ప్రకరణము

## 1. నిధులు తెలుసుకొనుటకు భూ లక్షణములు

1. నిధులు ఉన్న ప్రాంతములో భూమి తామరపువ్వుల వాసనతో వుంటుంది.
2. డేగలు, కొంగలు, కాకులు మొదలైన పక్షులతో నిండి వుంటుంది.
3. కాకులు ఎక్కువగా ఏ స్థలంలో మైథునం చేస్తాయో అక్కడ నిధి వుంటుంది.

4. నిధులువుండేచోట-సింహం చాలా ప్రేమగా మసలుతూ వుంటుంది.
5. ఎన్నిచెట్లున్నా సరే-ఎక్కువపక్షులు ఏఒక్కచెట్టుమీదనే వ్రాలతాయో ఆచెట్టుదిగువన నిధులుండేఅవకాశంవుంది.
6. శిథిలాలయ, శిథిల గ్రామ, శిథిల భవనాలలో యేవైనా సరే భూతప్రేతపిశాచాదులకు ఆటపట్టుగా పరిణమించితే అక్కడ నిధులున్నాయని అనుకోనవచ్చును.
7. ప్రతిరోజు పశువులు యెంతమేసినా, మరునాటికి-కేతకు తగినంతగా గడ్డి ఎక్కడ పెరుగుతుందో అది నిధి యుక్తమైన భూమిగా తెలియగలరు.
8. ఆకురాలే కాలంలో కూడా చెట్లు పచ్చగా వుంటాయి.
9. కొబ్బరి, పోక, ఈత-మొదలైన ఒకే తలగలచెట్లు-రెండు తలలు వేసి వుంటాయి.
10. కాలంగాని కాలంలో చెట్లు కాయడం, కాసేది కూడా మరీ విపరీత పరిణామాలలో కాయడం జరుగుతుంది.
11. మర్రిచెట్టు వుంటే - దాని వూడలు ఏనుగు తొండల్లా వుంటాయి. వాటిని విరిస్తే రక్తవర్ణంలో ద్రవం వస్తుంది.
12. మర్రిచెట్టుకు చేప ఆకారంలోనో జెండా ఆకారంలోనూ ఊడలు వస్తుంటాయి.
13. చెట్లు ఎక్కడం చేతగానివాళ్లు సైతం చులాగ్గా ఎక్కేందుకు అనువుగా కొబ్బరి, తాడివంటి వృక్షాలు వంపు సొంపులతో వుంటాయి.



14. నీటిచుక్కకి మొగంవాచే మండుటెండల్లో కూడా-పచ్చ గడ్డి మొలిచే ప్రాంతం.
15. పాములు విపరీతంగా తిరుగుతుంటాయి.
16. ఈ పదిహేను లక్షణాలలోనూ 8 లక్షణాలుంటే నిధి వుండవచ్చు. అంతకు ఎక్కువ వుంటే-అవకాశం వుంది. ఇంకా ఎక్కువుంటే-పరీక్షించాలి. 15 లక్షణాలూవుంటే పరీక్ష అనవసరం. అక్కడ ఖచ్చితంగా నిధి వుంటుంది. అయితే-'నిధి' అగ్ని నిధికావచ్చు, జలనిధికావచ్చు, సర్ప నిధికావచ్చు, మరేదైనాకావచ్చు. అందువల్లేముందుగా లక్షణాలు పసిగట్టాక-అదేం నిధో తెల్సుకునే పరీక్షలు చెయ్యాలి.

## 3. నిధి భూస్థల పరీక్షలు

### 1. గోమూత్ర పరీక్ష

ఒక కుండనిండా గోమూత్రాన్నినింపి-వాసినె కట్టుకట్టి-నిధి వున్నదని భావించే చోట పాతిపెట్టాలి. వారం తర్వాత వెళ్ళిచూడగా-ఆ కుండలో ఒక్క చుక్క గోమూత్రం కూడా లేకండా హరించిపోయి, కుండ ఏ మాత్రమూ తడిలేకండా ఎండిపోయి శిథిలమైనట్లుగా వుంటే - తప్పకండా అక్కడ నిధి వున్నదని అనుకోనవచ్చును.

### 2. లేపన విధానము

అక్షుబీ వృక్షపు ఆకులను తెచ్చి గంజితో నూరి-అను మానంవున్న ప్రదేశంలో ఆ కలికాన్ని రాసి - పార్వతీసమేత

కిరాతమూర్తియైన శివుణ్ణి (శబరీ ఆరాధనం) పూజించి-ధూపం వేసి-వెళ్లాలి మర్నాడుదయానికి ఆ కలికంపెట్టిన చాయలు కూడా లేకండా ఆరిపోయివుంటే-అక్కడ నిధి వుండవచ్చును. లేదా—

### 3. ఇంకొక లేపన విధానం

మద్ది, కడిమి, మర్రి, చంద్ర, మోదుగ ఆకులు తెచ్చి గంజితో నూరి కలికం అలికి పైవిధంగానే చూడాలి. లేదా—

### 4. మరొక లేపన విధానం

నువ్వులు, ఆవాలు, జనుము గింజలు, కొర్రలు అనే నాలుగింటినీ ఆవుపాలలో నూరి పైవిధంగానే కలికం అలికి వెళ్ళి మరునాడు చూడాలి.

ఆ విధంగా నిధివున్న ప్రాంతం తెలుస్తుంది. ఇక అందులో స్థలాన్ని గుర్తించాలి.

## 4. నిధి స్థల దీప తంత్రం

గంధకం, మణిశిల, తాళకం బాగా చూర్ణంచేసి, తెల్ల జిల్లేడునూరి కలిపి-ప్రత్తివత్తిలా చేయాలి. అనంతరం తామర తాడులోని నారతో చుట్టబెట్టాలి.

మాల్కంగినానూనెని సంపాదించి-దానితో ఆ దీపం వెలిగించి-రాత్రివేళ-నిధివుందనిభావిస్తున్న ప్రాంతంలో తిరగాలి. అలా తిరుగుతుండగా-ఆ దీపం ఎగువకి వెలగడంమాని-దిగువకు మళ్ళినట్లు వంగుతుంది. ఎక్కడ దీపం వంగిందో - అక్కడ ఆ చదరపుటడుగుల తావులో నిధి వుండడం జరుగుతుంది.



## 5. నిధి త్రవ్వేటప్పుడు విషకీటకాదులకు విరుగుడు

సాధారణంగా త్రవ్వకాలలో తేళ్ళు, పాములు, జెర్రెలు విపరీతంగా వుంటాయి నిధులు త్రవ్వకాలలో పాములు చాలా ఎక్కువగా వుంటాయి అందువల్ల అలా నిధులు త్రవ్వేప్పుడు గాని-నిధుల్లోకి వెళ్లేప్పుడుగాని-జాగ్రత్తకోసం - జిల్లేడువేరు, గన్నేరువేరు, పనసవేరూ కలిపి నూరి కల్కంచేసి కాళ్లకీ - పాదాలకీ రాసుకుని వెడితే- పాములు సాధకుని చెంతకురాలేవు. దూరంగా పారిపోతాయి

## 6. తప్పనిసరిగా నిధులను గుర్తించుట

ఖచ్చితంగా నిధినిక్షేపాలను గుర్తించడానికి సహకరించేవి కాటుక పిట్టలని చెప్పబడుతోంది.

ఈ కాటుకపిట్టలు రెట్టలు వేసే భూమిని త్రవ్వితే బొగ్గును లభిస్తాయి.

కాటుకపిట్టలు ప్రేమగా మైథునం సాగించే స్థానంలో నిధి నిక్షేపా లుండితీరతాయి.

# 5. తిలక ప్రకరణము

## 1. ఉచ్ఛిష్ట తిలక వశీకరణం

గ్రహణం పట్టేందుకు 12 గంటల ముందునుండి కఠిక వుపవాసం వుండాలి. గ్రహణం పట్టినదిమొదలు-మోక్షం జరిగే వరకున్నూ, ఆ తర్వాత 2 గంటలవరకున్నూ కూడా - ఈ దిగువ మంత్రాన్ని తూర్పుదిశాముఖంగా వుండి జపించాలి.

మంత్రం: "ఓంవిద్వేవిద్వేవినోవిద్వేటగమగస్వాహా" గ్రహణ సమయంలో నీళ్లలో కంఠంవరకు మునిగి జపించాలి.

గ్రహణానంతరం 3 గంటలు దర్భాసనంపైనో - చిత్రాసనంపైనో తూర్పుముఖంగా కూర్చుని జపించాలి. ఒక బ్రాహ్మణునకు-ఒక దినభత్యం దక్షిణగా యివ్వాలి. భోజనం పెట్టాలి. ఆ అనంతరం తీరికసమయంలో మడి మైలలుపాటిస్తూ జపించుకుంటూ-వుండాలి. అవసరసమయంలో - తన నాలుక చివర తడిని-కుడిచేతి అనామికతో తీసి 21 సార్లు అభిమంత్రించి విలోమంగా తిలకంవలె ధరించినట్లయితే-ఇతరులు వశ్యులవుతారు.

## 2. దృష్టి దోషానికి తిలకం

శ్లో॥ సిందూరం శుభదం గంధం మహాశక్తి ప్రయోగసహ
తిలకం ధారయే న్నిత్యం దృష్టిదోషం న జాయతే॥

గంగసింధూరం, గంధం. పసుపు - ఈ మూడూ పాదరసంతో కలిపి భాగా మర్దించి వుంచుకుని ప్రతిరోజూ తిలకంగా ధరించినట్లయితే దృష్టిదోషమేమీ తగలకుండా వుంటుంది.

## 3. విజయ తిలకం

శ్లో॥ దత్తూరం కరవీరంచ అపామార్గస్య మూలకం
హరితాళ సమాయుక్తం తిలకం సుదినే కృతం
అజాక్షీర సంప్రేష్య రణేరాజకులే జయీ
వివాదే ద్యూతకాల్యా చ నాన్యథా శంకరోదితం॥

తంత్రశాస్త్రం మోహనాకర్షణ వశ్యాదులకునూ, సంగ్రహణాదికములకును విధించిన సమయములలో-శాస్త్రం ఉ.చ. తప్పకుండా నల్లఉమ్మెత్త, తెల్లగన్నేరు, ఉత్తరేణి వృక్షముల వేళ్లను తెచ్చి, వాటికి సమపాళ్ళుగా హరితాళం కలిపి-మేక



పాలతో బాగా మర్దించి దానిని తిలకంగా ధరించినట్లయితే సభావాదాలలోనూ, వీర్యప్రధాన రణస్థలాలలోనూ, స్పర్థావాదాలలోనూ, జూదములలోనూ కూడా సర్వదా విజయమును పొందగలరు.

## 4. సంపత్తిలకం

శ్లో॥ హస్తార్కే- రోచనం గ్రాహ్యం
గురు పుష్యేతు కుంకుమా
పుష్యార్కే- ఈశ్వరీ శ్వేతా
తిలకం ధన వర్ధకం॥

హస్తా నక్షత్ర యుక్త ఆదివారంనాడు గోరోజమూ, పుష్యమీ నక్షత్రయుక్త లక్ష్మివారంరోజున కుంకుమపువ్వును దానికి సంధించి-పుష్యమీతారా సమాయుక్త రవివారంనాడు తెల్ల ఈశ్వరీవేరును తెచ్చి, పూర్వోక్తయుగళానికి జోడించి-అరగదీసి దానిని నిత్యం తిలకంగా ధరించే వారికి సర్వసంపదలూ వృద్ధి చెందుతాయి.

## 5. మాయా తిలకం

శ్లో॥ బ్రహ్మవృక్షస్య పుష్పంతు-
శ్వేతం గ్రాహ్యం ప్రయత్నతః
మర్దయేన్నవనీతేన అశ్వగంధా మణిశ్శిలాం
యేభిస్తుత్తిలకం కృత్వా
యథా సాక్షా త్పితామహః॥

తెల్లపూవులు మాత్రమే పూసే పెద్ద గోలుగుచెట్టు యొక్క- పువ్వులను తెచ్చి-పెన్నేరుగడ్డల్ని, మణిశిలనీకూడ

వెన్నతో మర్దించి ఫాలభాగాన తిలకంగా ఎవరు ధరిస్తారో— వారు చూపరులకు - సాక్షాత్తు పితామహుని (బ్రహ్మ దేవుని) వలె కనిపించెదరు.

## 6. మోహన తిలకం

శ్లో॥ బ్రాహ్మీదూర్వాచకస్తూరీక్షీరేణ యోజయేత్సితే
లలాటే తిలకం ధృత్వా న్మోహనం సర్వజీవినాం॥

ఒక మంచి శుక్రవారంనాడు, మండూకపర్ణి వేరును, తెల్లగరిక చిగుళ్లను తెచ్చి కస్తూరీ సహితంగా ఆవు పాలతో మర్దించి లలాటాన ధరిస్తే—అన్ని జీవులును మోహింపబడును.

## 7. వశినీ తిలకం

శ్లో॥ గాలవశ్చమలం గ్రాహ్యం రోచనైస్సహమర్దితం
లలాటే తిలకం కుర్యాత్—నరనారీ వశంకరం॥

బొద్దుగచెట్టు బంకను, గోరోచనంతో కలిపి బాగుగా నూరి తిలకంగా ధరించే వారికి ఎల్లరూ వశవర్తులై వుంటారు.

## 8. వశ్య రక్త తిలకం

శ్లో॥ రోచనా కుంకుమేనైవ మాతంగీరస సంయుతం
అనామికా రక్తమిశ్రం తిలకం కారయేన్నరః॥
కామబీజం తథాలిఖ్య పుష్యార్కేం సప్తమీ తిథే
భ్రూమధ్యే ధారయేన్నిత్యం జనరాజ వశంకరం॥

సప్తమీతిథి, ఆదివారం, పుష్యమీ నక్షత్రం — యీ మూడూ కూడ వచ్చినరోజున మర్లమాతంగీ ఆకులు తెచ్చి-గోరోచనం, కుంకుమపువ్వు కలిపి, ఆ కలిపిన దానిని మర్లమా



తంగీ ఆకులరసంతో బాగా నూరి, తన ఉంగరపువ్రేలు కోసుకుని-ఆ రక్తాన్ని పైనూరినదానిలో మితంగాకలిపి-ఆ మొత్తంతో కామబీజమైన "క్లీం" అనే అక్షరంవ్రాసి-భద్రపరచుకోవాలి. రోజూ దానిని తిలకంగా ధరిస్తూవున్నట్లయితే క్రమక్రమంగా ప్రజలు, అధికారులు, రాజులూ కూడా వశ్యులవుతారు.

## 9. పురుష వశ్య తిలకం

శ్లో॥ సంగృహ్య శివనిర్మాల్యం రోచనేనైవమిశ్రితం
హస్తార్కే మర్దనం కృత్వా గవాక్షీర సమన్వితం
అంత్యేచ మిశ్రితం రక్తం అనామికా సముద్భవం
శిరోగ్రే ప్రక్షిపే ద్యస్మినీ యావజ్జీవం వశంకరం॥

హస్తానక్షత్రంతో కూడిన ఆదివారంనాడు-శివుని పూజించిన బిల్వపత్రాలు తెచ్చి గోరోచనంకలిపి-ఆవుపాలతో మర్దించాలి. అనంతరం కుడిచేతి అనామికాంగుళియొక్క రక్తం దానిలో కలిపి, మౌనవ్రతంతో ఏ మానవుడి శిరస్సుపై వుంచుతారో ఆ మానవుడు సాధకులకి వశ్యులై వుంటాడు.

శ్లో॥ బ్రాహ్మీదూర్వాచ కస్తూరీ క్షీరేణయోజయేత్సితే
లలాటే తిలకం ధృత్వా న్మోహనం సర్వజీవినాం॥

సాధకునకు యోగ్యమైన ఏదో ఒక శుక్రవారంనాడు—తెల్లగరికచిగుళ్లను-మండూకపర్ణియొక్క వేరును తెచ్చి, కస్తూరిని జోడించి, ఆవుపాలతో మర్దించి-నుదుట తిలకముగా ధరించిన యెడల-ఆ సాధకుడు సర్వజీవులను మోహింప చేయగలడు.

శ్లో॥ బిల్వమూలం యథా గ్రాహ్యం అంగుళీరక్తమిశ్రిత-
పుష్యార్కే-తిలకం కృత్వా మోహితా స్సర్వమానవః॥

పుష్యమీ ఆదివారంనాడు మారేడు చెట్టు యొక్క వేరును శాస్త్రీయపద్ధతిలో తెచ్చి, తనవుంగరపు వేలిరక్తంతో అరగదీసి తిలకంగా ధరించిన సాధకుని చూచిన సర్వజనులు మోహితులయ్యెదరు.

శ్లో॥ శ్వేతార్క మూలమాదాయ యోషా రజసి మిశ్రిత
పర్వార్కే తిలకం ధృత్వా నరనారీ వశంకరం॥

పర్వార్కమునందు-అనగా - అమావాస్యతో కూడి[న] ఆదివారంనాడు తెల్లజిల్లేడు వేరును శాస్త్రీయంగా తెచ్చి క్రొత్తగా రజస్వలయైన యువతియొక్క రజస్సుతో చాది... ఆదివారం అమావాస్యనాడు గాని, సూర్యగ్రహణవేళ గా[ని] తిలకంగాధరించినట్లయితే సర్వజనమోహనత్వం సిద్ధించుతుం[ది]

## సంపదలకు తిలకం

శ్లో॥ హస్తార్కే రోచనం గ్రాహ్యం గురుపుష్యేతు కుంకుమా
పుష్యార్కే ఈశ్వరీ శ్వేతా తిలకం ధనవర్ధనం॥

# 4. తైల ప్రకరణము

## 1. శాంతికి ఏరండ తైలం

శ్లో॥ ఏరండ తైలమాదాయ గౌరసర్షపమిశ్రితం
వికీర్య కోపసమూహైః శాంతిం కరోతి నిశ్చయం॥

ఏరండ తైలం అనగా ఆముదము. ఆ ఆముదంలో గౌ... వర్ణపుఆవాలుకలిపి-మరీజిడ్డుగాకాకండా-విరజిమ్మ వీలయ్యే...



మిశ్రితంచేసి-దానిని-కోపంగావున్నవారిపై జల్లితే - క్రోధం నశించి, మైత్రిని పాటించుతారు అని చెప్పబడింది.

## 2. ఊడుగ తైలం

శ్లో॥ యానికానిచ బీజాని అంకోలతైలే వసాత్
సఫలోజాయతే వృక్షాః సిద్ధతంత్రముదాహృతాః।
శవముఖే బిందుమాత్రేణ సథవేస్సజీవుతా॥

ఈ తైలంతో ఏ విత్తనాలను నానబెట్టితే—ఆ విత్తనాలు పాతిన వెంటనే మొలకెత్తుతాయి. శవంనోట్లో ఒక్క చుక్క వేస్తే కాస్సేపు శవం ప్రాణం పొందుతుంది.

## 3. మాతులుంగ తైలం

శ్లో॥ మాతులుంగ స్వబీజేన తైలం గ్రాహ్యం ప్రయత్నతః
లేపయేత్తావపాత్రేణ మధ్యాహ్నేచ విలోకయేత్
రథసహిత మాకారో భాస్కరస్యాహి దృశ్యతే
వినామంత్రేణ సిద్ధిస్స్యాత్ సిద్ధతంత్ర ముదాహృతా॥

మాతులుంగమంటే మాదీఫలం, మాదీఫల విత్తనాల్లోంచి పిండిన తైలాన్ని సంపాదించి - మంచి రాగిపాత్రకు బాగా లేపనంచేసి ఎండలో పెడితే-కొంచెం నిదానించి చూసేవాళ్లకి - ఆగిన్నెలో-రథంమీద తిరుగుతున్న సూర్యుడు కనుపించుతాడు.

## 4. దివ్యాతి దివ్యమైన బ్రహ్మ తైలం

శ్లో॥ ప్రౌఢ తత్పలాశ సబీజాని పీయుషీకృత్య పండితా
అథామృతారసేనైవ చాగక్షీరేణ భావయేత్
శోషయిత్వానగాహ్నాని యోజయిత్వా విచక్షణః
విధ్యుక్తం తైలమాదాయ మధునాసహాయః పిబేత్॥

"బంగారపురంగుమోదుగ" యొక్క విత్తనాలను సంపాదించి, పైపొట్టుతీసి, పగలగొట్టి, పెద్ద ఉసిరికపండ్ల రసంలో వారం రోజులపాటు నానబెట్టి, పిదప యెండించి. అనంతరం మేకపాలలో వారంపాటు నానించి-తదుపరి 7 రోజులు మరలా యెండబెట్టి యంత్రాది యోగ్య విధానములచే వానినుండి నూనెను తీయవలెను. అలా తీసిన నూనెను రోజూ 8 తులాల చొప్పున-తేనెలో కలిపి పుచ్చుకోవాలి. అలా పుచ్చుకుంటే-

శ్లో॥ మండలానిచ దినాని బ్రహ్మ తైలం పిబేన్నరః ।
తస్యమూత్రపురీషాఖ్యం లోహం భవతి కాంచనం॥

ఉపర్యుక్తవిధానంగా ఎవరైతే నలభై రోజులపాటు బ్రహ్మ తైలం త్రాగుతారో వాడి మలమూత్రాలవలన ఇనుము బంగారంమై పోతుంది.

శ్లో॥ వర్ష మేకం పిబేద్దేహ హేమ ప్రజాయతే॥

ఒక సంవత్సరంపాటు విడవకండా పుచ్చుకుంటే-దేహం స్వర్ణాభం అవుతుంది. (అనగా అతని శరీరం బంగారంలాగా మెరిసిపోతూవుంటుంది) ఆ సాధకుడు తాకినలోహం స్వర్ణంగా పరిణమిస్తుంది.

## 5. భర్తృ వశీకరణ తైలం స్త్రీలకు ప్రత్యేకం

శ్లో॥ మాదీఫలంచ జంబీరం తైలం స్వమూత్ర మిశ్రితం
శిరసే మర్దనం కృత్వా-భర్తృవశ్యం న సంశయం॥

మాదీఫలతైలం, నిమ్మతైలం సమపాళ్లుగా మేళవించి, అందుస్త్రీ తన స్వమూత్రమునుకలిపి, ఆ మిశ్రమమును భర్త



యొక్క తలపై మర్దనా చేయుచున్న యెడల, ఆభర్త-ఆభార్యకు బానిసవలె పడియుండును.

# 5. ధూప ప్రకరణం

## 1. సభాముగ్ధతకు ధూపం

శ్లో॥ సంబలాఫేన మాదాయ ఉత్పలై స్సహామిశ్రితం
చిత్రావర్ణ సమాయుక్తం దూపం దద్యాత్సభాంతరే॥

చెంగల్వకోష్టు, బుడమాకులు చూర్ణంచేసి, సంబరేగి చెట్టుయొక్క నురుగులో కలిపి సభలలో దూపం వేస్తే-సభ్యులంతా సాధకునియందు ముగ్ధులై వుంటారు.

## 2. శత్రుత్వ విరమణకు

శ్లో॥ అంశుమతీచ కార్పాసో భగలాండీ ఉసీరకం
కుర్యాత్ చూర్ణంసమంజ్ఞేయందూపోయశత్రు మోహనం॥

వట్టివేళ్ళు,భమిడి,ప్రత్తిగింజలు,బోద్దికూర ముయ్యేను పొన్నఆవాలు-వీటిని నీడలో యెండించి బాగా చూర్ణంచేసి-గుగ్గిలంలో కలిపి-శత్రుసమూహముల మధ్యన దూపం వేస్తే-వాళ్ళు శత్రుత్వం విస్మరిస్తారు.

## 3. ఆకర్షక దూపం

శ్లో॥ కార్పాశ అజశృంగీశా జటిలాచ వరాంగకమ్
సమూలచూర్ణదూపంచ సద్య దాకర్షణం భవేత్॥

ప్రత్తిచెట్టు, దుష్టుపచెట్టు, జటామాంసి, లవంగములను మంచి ముహూర్తంలో తెచ్చి, నీడలోఎండించి, చూర్ణంచేసి - ఎవరికి దూపంవేస్తే వారు ఆకర్షితులుగా అవుతారు.

## 4. శత్రుస్తంభన ధూపం

శ్లో॥ సమూలం కందరాలస్య ఛాయాశుష్కంచ చూర్ణయేత్
ధూపందద్యాన్ముఖే శత్రూన్ స్తంభనం తస్యచేష్టః॥

విధివిధానంగా పూజించిన కొండగోగుచెట్టును మూల యుతంగా తెచ్చి నీడలో ఎండించి-మెత్తగా చూర్ణంచేసి-శత్రువులఎదుట ధూపంవేస్తే-శత్రుకృతచేష్టలు స్తంభించిపోతాయి.

## 5. భూత నివారణా ధూపం

వేపాకులు, వస, ఇంగువ, సాముకుబుసం, ఆవాలు — యివన్నీ కలిపి గుండగొట్టి - భూతబాధితులకు ధూపంవేస్తే — తక్షణమే బాధా నివారణమైపోతుంది.

## 6. దుష్టగ్రహోచ్చాటనా ధూపం

శ్లో॥ భూతాంకుశం చ శ్వేతార్కం ఇంగులీభూర్జపత్రకం
చిత్రమూలం త్వపామార్గం గుడూచీచ పునర్నవ
ఖరాశ్వా ముద్గపర్ణీ చ గండావాచ దశాంగకం
భాషణీద్వాదశీ ధూపం సర్వగ్రహ వినాశకం॥

భూతాంకుశం, తెల్లజిల్లేడు, గార, భూర్జపత్రం, చిత్రామూలం, ఉత్తరేణి, తిప్పతీగె, తెల్లగలిజేరు, ఓమం, పిల్లిపెసర, తెల్లగరిక, దశాంగం-అనబడే పన్నెండు ఔషధులనూ కలిపి-ధూపంవేస్తేసర్వమైనదుష్టగ్రహములనూఉచ్చాటనమగును.

## 7. సర్ప నివారణకు - గృహ ధూపం

శ్లో॥ గుడ శ్రీనివాస భల్లాత, విడంగా త్రిఫలాయుతం
లాక్షారసోఽర్కపత్రంచధూపేమశకమృత్కుణాం
నాశయే నాత్ర సందేహః సర్పమూషీ వృశ్చికాం॥



బెల్లం,సాంబ్రాణి,నల్లజీడి,విడంగములు, ఉసిరికాయలు' కరక్కాయలు, తానికాయలు, లక్క, జిల్లేడాకులు - వాటిని బాగా ఎండించి చూర్ణంచేసి. ఇంట్లో ధూపం వేసినట్లయితే, ఆ యింట్లోవుండే దోమలు, నల్లులు,ఎలుకలు,తేళ్లు, పాములుపారిపోతాయి. ఈ ధూపం నిత్యం వేసినట్లయితే మరెన్నడూరావు.

# 6. పువ్వులూ-పండ్లూ ప్రకరణము

## 1. జాజిపువ్వు

శ్లో॥ అపామార్గం చిత్రమూలం సుమనాపుష్పసంయుతం
ధారణే ఘ్రాణనేచైవ వశమాయంతి తత్క్షణాత్॥

జాజిపువ్వు మోహనకరమైనది. దానిని-చిత్రమూలం, ఉత్తరేణీవేరులతో కలిపి వాసన చూపించితే తక్షణమే వశ్యత్వం సాధించవచ్చును.

## 2. పుష్ప పంచకం

శ్లో॥ పుష్పపంచకం మాదాయ ఏకకాలేచ సాధన
మాలేనైకీకృతం కృత్వా మానినీ మదమోహితమ్॥

పుష్పపంచకము అంటే అయిదు పువ్వులు అని అర్థం. (మన్మథబాణాలుకూడా ఐదు పువ్వులే! కాని అవి వేరు. ఆ శాస్త్రం వేరు. ఈ తంత్రశాస్త్రంలో పంచపుష్పాలు అంటే వేరు. ఎప్పుడైనా సరే తంత్రశాస్త్రంలో 'పుష్పపంచకం' అంటే) అవి—1. కందపుష్పం, 2. కురవకపుష్పం, 3. వాసంతీ పుష్పం, 4. చాంపేయపుష్పం, 5. నవమాలిక పుష్పం—అని అర్థం. ఈ అయిదురకాల పువ్వులనూ ఒకేరోజున సంపాదించి,

దంతవలె నిర్మించి-తాను వాంఛిస్తున్న స్త్రీకి ధరింపచేసినట్లైతే-ఆ స్త్రీ వాంఛా పరితప్తయై సాధకునియందు మోహితురాలవుతుంది.

## 3. మారేడుపండు

శ్లో॥ శైలూషఫలమాదాయ ఛాయాశుష్కంచ కారయేత్
చూర్ణంమదూకసంయుక్తంభోజ్యపానేషుయోజయేత్॥

శైలూషఫలం అంటే మారేడుపండు. దానిని, బాగా పండినదానిని తెచ్చి - నీడలో ఎండబెట్టాలి. అలాగే ఇప్ప పువ్వులు తెచ్చి ఎండించి-రెంటినీ చూర్ణంచేసి-ఆహారపానీయాలలోగాని, తాంబూలంలో గాని వుంచి – యెవరిచేత తినిపిస్తే, వాళ్ళు తినిపించినవారికి వశ్యులయి వ్యవహరిస్తారు

## 4. వృక్షక్షీరం

శ్లో॥ క్షీరికా క్షీరమాదాయ అశ్వన్యాం పూర్ణిమాతిథే
ఇంగుదీఫలయుక్తేన దద్యాద్వశ్యకరం ధ్రువం॥

అశ్వినీ నక్షత్రయుక్తమైన పౌర్ణమినాడు పాలచెట్టు పాలు తెచ్చి, 'గార'చెట్టుపండ్లతో లేహ్యంచేసి-భోజనపదార్థాలలో కలిపి యెవరికియిస్తే వారుసాధకులకు వశీభూతులై వుంటారు

## 5. సర్పభీతీ నివారణకు

విష్ణుక్రాంత(తెల్లది)యొక్క సంస్లా, వేరులూ తెచ్చి నీళ్లతో నూరి "ఓం నమో ఉడ్డామరేశ్వరాయ కంచితామృత మర్చిత జయేయ ఠః ఠః స్వాహా" అనే మంత్రంతో 108సార్లు అభిమంత్రించి త్రాగితే సర్పవిషంసైతం హరిస్తుంది ప్రణవ ఉచ్చరిస్తూ ఒక డోలుపైగాని ఔషధం లేపనంచేసి మ్రోగి



ధ్వని స్ఫుటంగా వినబడినంత మేరా, విషగ్రస్తులై మూర్ఛితులైనవారు మేల్కొంటారని చెప్పబడుతోంది.

సూర్యుడు మేషరాశిలో వుండగా - ఒక పెసరగింజను రెండు వేపాకులతో కలిపి పైమంత్రంతో 108 సార్లు అభిమంత్రించి తినినట్లయితే ఒక సంవత్సరందాకా పాములవలని భయం వుండదు

అభిమంత్రించాలంటే ముందుగా - దీపావళినాటి అర్ధరాత్రిగాని, గ్రహణసమయాల్లోగాని పైమంత్రాన్ని 1008సార్లు జపించి సిద్ధిపొందాలి. సిద్ధిపొందకండా అభిమంత్రించితే చెల్లదు.

అలాగే, ఏదైనా శుభముహూర్తంలో తెల్లగలిజేరు చెట్టుగింజలను తెచ్చి నీళ్లతో నూరి పైమంత్రంతో 108 సార్లు అభిమంత్రించి త్రాగితే సర్పభయం వుండదు.

## 6. విద్వేషణ

శ్లో॥ శిరీష శింశుపా పుష్పం సంగ్రాహ్య భానుపర్వణి
శిరసి నిక్షిపేన్మర్త్యో ద్వేషం కరోతి నిశ్చయం॥

అమార్కయోగంలో (అమావాస్య ఆదివారంనాడు) దిరిసెనపువ్వును, ఇరుగుడుపువ్వునూ తెచ్చి-కలహించుకోవలసినవారి తలపై చెరియొక్కటి వుంచితే వారు ఎడతెరిపిలేని ద్వేషులైపోతారు.

## 7. వశ్య

శ్లో॥ బ్రహ్మదండి చితాభస్మ చెంగ వసమమిశ్రితం
తస్యంగేనిక్షిపే ద్యాభమే వశమానంతి తత్క్షణాత్॥

బ్రహ్మదండిని, చెంగల్వకోష్టుని, చితాభస్మాన్ని - సమభాగాలుగా గ్రహించి మంగళవారంనాడు ఎవరితలపై చల్లితే వాళ్ళు వశ్యులైపోతారు.

# 7. బదనిక ప్రకరణం

## 1. బదనిక అంటే యేమిటి?

శ్లో॥ అన్యచిహ్నస్థ శాఖాచైవ చతుర్వింశతి సంధియుక్
సుకోమలం సదాగ్రాహ్యం శాఖాసంధి సముద్భవం॥

ఏ చెట్టుమీదనైనా సరే-దాని కొమ్మల మధ్యనుండి పెరుగుతుండే పుట్టిన - మారింటిమొక్కను "బదనిక" అంటారు. మారింటిమొక్క-అంటే-ఏ చెట్టుమీద పుట్టిందో ఆ చెట్టుయొక్క లక్షణాలుకాకుండా, వేరే చెట్టుయొక్క లక్షణాలతో వుండేదీ అని అర్థం. ఆకుయొక్క ఆకారంగాని, రుచిగాని, పువ్వులేరుగాని వేరుగా వుంటుంది. తీగలా వుంటుంది. 24 కణుపులతో వుంటుంది. ప్రతికణుపుకు ఒక ఆకు వుండి తీరాలి. అదీ 'సుకోమలం'గా వుండాలి. అటువంటి దానిని బదనిక అంటారు. ఇది గ్రహించదగినది.

## 2. బదనికలు నిజంగా ఫలిస్తాయా?

అథః కుమారశాబరతంత్ర మహానిదే:-

శ్లో॥ యచ్చాప్తస్త్రీణోదితం పూర్వం తత్సర్వం సత్యలాభదం
పూర్వోక్తేషు దిశాం సంస్థం - తదేతర యోగ్యసా॥

ఇతః పూర్వం శాస్త్రములందు చెప్పబడిన విషయములన్నియు సత్యముగానే ప్రయోజనము కలిగించునవైయున్నవి.



అనగా వృక్షములయొక్క తూర్పు, ఉత్తర దిశలయందు యేర్పడిన బదనిక గురించి పూర్వ శాస్త్రములందు చెప్పబడినట్లుగా ఫలించును. ఇతరములు సాధన యోగానుసరణములై అలరారుచున్నవి.

---

బదనికా పరిగ్రహణమునకు ముందుగా వృక్షనిమంత్రణము, బదనికా నిమంత్రణము, పూజలు - పాటించి తీరవలెను. అవి చేయనిచో బదనికలు పనిచేయవు

---

## బదనికలు ఏటి వాటి పనులు

### 3. వశీకరణానికి జువ్వి బదనిక

శ్లో॥ భానుదర్శభవేళాకాలే బద్ధం సంగ్రాహ్యస్తఃకే
హస్తే ధారయతే నిత్యం నరనారీ వశంకరమ్॥

అమావాస్యతో కూడిన ఆదివారం అర్ధరాత్రివేళ జువ్వి చెట్టుమీదవుండే బదనికను నిష్యుక్తంగా తెచ్చి - నిత్యం మణికట్టుకట్టుకున్నట్లయితే-అలా కట్టుకున్నవారికి స్త్రీపురుషులు వశులై వుంటారు.

### 4. వశీకరణానికి జువ్వి బదనిక

శ్లో॥ పర్కటీ బద్ధమాదాయ అమావాస్యాం భానువాసరే
పూజాంతే స్పర్శనే నైవ సాధ్య వశ్యం భవేద్ధ్రువం॥

అమావాస్యతో కూడిన ఆదివారంనాడు జువ్వి చెట్టుపై నుండే బదనికను విధి విధానంగా తెచ్చి, పూజించి-అనంతరం దానిని ఎవరికి స్పర్శింప చేస్తే వారు సాధకునికి వశవర్తులై వుంటారు.

## 5. భయంగొలిపే మర్రి బదనికాతంత్రాలు (ఎ)

శ్లో॥ నిర్జనే వటవృక్షస్యశాఖాగ్రే బద్ధమాహరేత
అమార్కే నిశిరాత్రీచ ఏకాకీ చ దిగంబరః
సప్తాహంనిఖనే ద్భూమౌ స్మశానస్యచిత్యంతరే
పశ్చాద్ధారయతే మర్త్యో ధూపం భూతభయంకరం
తస్యదర్శనమాత్రేణ సత్యం శీఘ్రపలాయనం॥

అమావాస్య అదివారం అర్ధరాత్రి, ఒంటరిగా-దిగంబరుడై నిర్జనప్రదేశమందున్న మర్రిచెట్టుయొక్క చిటారుకొమ్మయందు గల బదనికను విధివిధానంగా తెచ్చుకోవాలి. దానిని-స్మశానంలోకి తీసుకువెళ్ళి-శవాల్ని కాల్చేప్రాంతంలో నేలలో పాతిపెట్టి వారం రోజులు వుంచాలి అనంతరం దానిని తీసి ధరించినట్లయితే ఆ సాధకుణ్ణి చూసి-పశు, పక్షి, మృగ, మానవాదిగా గల సర్వజీవాలు భయపడిపోతాయి. అతనిని చూడగానే భయంతో పారిపోతాయి. అతని రూపం అందరికీ అతిభయంకరంగా కనుపించుతుంది.

## 6. బ్రహ్మరాక్షసిని వదిలించే మర్రి బదనిక (బి)

శ్లో॥ న్యగ్రోధ బద్ధమాదాయ నిశాయామర్కవాసరే
ధారయే ద్గ్రహగ్రస్తేన బ్రహ్మరాక్షస నాశనం॥

ఆదివారం అర్ధరాత్రి మర్రి బదనికను విధివిధానంగా తెచ్చి పూజించిన పిదప, గ్రహపీడితుల కంఠము సీమయందు కట్టినట్లయితే-పీడితులను ఆవహించి వున్న బ్రహ్మరాక్షసీ గ్రహము నశించ గలదు.



## 7. న్యగ్రోధ బదనిక [సి]

శ్లో॥ అమాయాంభానువారేచ న్యగ్రోధతరుబద్ధకం
సంగ్రాహ్యధారయే న్నిత్యం రాజాధికారమోహనమ్॥

అమావాస్యతో కూడిన ఆదివారం అర్ధరాత్రివేళ-మర్రిచెట్టుమీదనుండే బదనికను తెచ్చి నిత్యమూ ధరించే వారికి - రాజులూ, అధికారులూ కూడా వశ్యులౌతారు.

## 8. మర్రి బదనికా తంత్రం [డి]

శ్లో॥ న్యగ్రోధ బద్ధమాదాయ నిశ్వాపర్వణి భానునా
స్వమూత్రే స్థాపితేనద్ధా ప్రత్యహామర్కాలత స్థితం॥
సప్తాహంకారయేద్విప్రాసూక్ష్మంచూర్ణంచకారయేత్
ఖానే పానే ప్రదాతవ్యం వశీకరణముద్భుతం॥

అమావాస్యతో వున్న ఆదివారం అర్ధరాత్రి మర్రిచెట్టు మీదగల బదనికను తేవాలి. ఒక కంచుపాత్రలో సాధకుడు తన మూత్రాన్ని పోసి, ఆ బదనికను అందులో నానవెయ్యాలి. అలా ఏడురాత్రులు మూత్రంలో నానించాలి. తెల్లవారగానే తీసి ఎండబెడుతుండాలి. ఎనిమిదోరోజు దానిని మెత్తగా చూర్ణంచేసి పానీయాలలో గాని, ఆహారపదార్థాలలో గాని కలిపి - ఏ స్త్రీచేత సేవింపచేస్తే - ఆ స్త్రీ సాధకునికి వశ్యురాలై పోతుందని చెప్పబడుతోంది.

ఇది చాలా సులభమైన, విశ్వాసనీయమైన పద్ధతిగా చెబుతానుగాని-ఓ సాధకులారా! ప్రపంచంలోని అన్ని బదనికలలోకీ అత్యంత ప్రమాదకరమైన బదనికలు రెండే రెండు.

ఒకటి మర్రి, రెండు ఊడుగ. అనుష్ఠానంలో ఏమాత్రం తేడా జరిగినా-సాధకుడే గగ్గోలౌతాడు. మరో విషయం - ఈమర్రి బదనికా తంత్రం-దీనిని అనుష్ఠానంచేసే సాధకుడికితప్ప - మరెవరికీ తెలియకూడదు. గొప్పకోసం ఎవళ్లకీ చెప్పుకోకూడదు. ఛాలెంజీలు చెయ్యకూడదు. అలా చేస్తే యీ వశీకరణానికి చెందిన మర్రిబదనికా తంత్రం అస్సలు పనిచెయ్యదు.

## 9. జనాకర్షణకు మర్రి బదనిక [ఇ]

శ్లో॥ వాయుభే మందవారేచ సంగ్రాహ్య వటబ్రధ్నకా
త్రిలోహవేష్టతోద్ధార్యా కర్షణం పరమాద్భుతం॥

స్వాతీ నక్షత్రయుక్త శనివారంనాడు మర్రిచెట్టుమీద వున్న బదనికను తెచ్చి, పూజించి, త్రిలోహయుతమైన తాయెత్తులోవుంచిధరించినట్లయితే గొప్పజనాకర్షణలభిస్తుంది.

## 10. ఇరుగుడుచెట్టు-దానిమ్మ చెట్టు బదనికలు

శ్లో॥ పుష్యార్కే-శింశుపాబ్రధ్నం గురుపుష్యేతు దాడిమా
గృహీత్వా రాత్రికాలేచ ధారయే త్కార్యసాధకం॥

పుష్యమీ నక్షత్ర యుక్త ఆదివారం రాత్రి ఇరుగుడు చెట్టుమీది బదనికను తెచ్చి ధూపదీపాలతో పూజించి ధరించి సాధకుడు - ఆచరణలోపెట్టిన కార్యాలన్నీ అతిశీఘ్రంగా ఫలిస్తాయి. అదేవిధంగా-పుష్యమీనక్షత్రయుక్త గురువారంనాడు రాత్రి దానిమ్మ చెట్టుమీద నుండే బదనికను తెచ్చి-దీపధూప నైవేద్యాలలో ఆరాధించి ధరించిన సాధకుడు ఆచరణలో పెట్టిన పనులన్నీ శీఘ్రకాలంలోనే ఫలవంతాలవుతాయి.



## 11. ధనవృద్ధికి - దానిమ్మ బదనిక

పూర్వాఫల్గుణీ నక్షత్రం పూర్తిగా వున్నరోజున - దానిమ్మ చెట్టుమీద నుండే బదనికను తెచ్చి ధూపదీప నైవేద్యాలతో పూజించి, నమస్కరించి తమ యింటికిగాని, వ్యాపార ప్రదేశానికి గాని-ద్వారమునకు కట్టినట్లయితే క్రమక్రమంగా ధనవృద్ధి కలుగుతుంది.

## 12. రేగి బదనిక

శ్లో॥ జీవంతికా బదరీయస్య సంగృహ్య భృగురోహిణీ
పంచమల సమాయుక్తం దద్యా త్సాధ్య వశంకరం॥

శుక్రవారంనాడు రోహిణీనక్షత్రంతోకూడి వుండగా-రేగిచెట్టుమీదవుండే బదనికను తెచ్చి-సాధకుడు స్వకీయ పంచమలములతో కలిపి-దానిని ఆహారపానీయముల ద్వారా ఎవరి చేత స్వీకరింపచేస్తే వారు - సాధకునకు వశ్యులై వుంటారు.

## 13. చంద్ర బదనిక

శ్లో॥ అమార్కే-ఖదిరాబ్రధ్నా గృహీత్వా మధ్యరాత్రిణా
శయ్యాతలే వినిక్షిప్య ఆకర్షయే త్త్రిరాత్రికః॥

అమావాస్య ఆదివారం అర్ధరాత్రి విధివిధానంగా చంద్ర చెట్టుపైనున్న బదనికను తెచ్చి-సాధ్యవ్యక్తి-తల్పముయొక్క తలంపునందుంచినచో మూడు రాత్రులలో ఆ వ్యక్తి సాధకునకు వశమగును.

## 14. చింత బదనిక (ఎ)

శ్లో॥ దశమ్యామిందుయుక్తాయాంగృహీత్వా తింత్రిణీబ్రధ్నా
పూజాస్తే స్పర్శయేచ్చైవ స్పర్శితాకర్షణం భవేత్।

దశమీ సోమవారంనాడు చింత చెట్టుపైనున్న బదనికను తెచ్చి విధియుక్తముగా పూజించిన యెడల ఆ బదనిక నే వ్యక్తి తాకించబడునో-ఆ వ్యక్తి ఆకర్షితుడయి తీరును.

## 15. చింత బదనిక (బి)

పుష్యమీ నక్షత్రయుక్త ఆదివారానికి ముందు వచ్చే శనివారంనాడు చింత చెట్టుపై నుండే బదనికకు నిమంత్రణం చేసి, మర్నాడు సూర్యోదయాత్పూర్వమే వెళ్ళి దానిని తెచ్చి గం... లమిత్యాది పంచోపచారపూజ గావించి-"ఓం నమో ధనదాయ స్వాహా" అనే మంత్రంతో వెయ్యిసార్లు అభిమంత్రించి ధన దాచుకునే పెట్టెలోగాని, ధాన్యపుకొట్లలోగాని వుంచినట్లయి లక్ష్మీకటాక్షం అభివృద్ధి అవుతుంది.

## 16. మరొక విధానము (సి)

శ్లో॥ అమ్లికాబధ్నమాదాయ అమావాస్యార్క-వాసరే
సభాయాం స్థాపితే చైవ పండితోచ్చాటనం భవేత్॥

అమార్క-యోగంలో చింత బదనికను విధ్యుక్తం తెచ్చి-సభామధ్యంలో స్థాపించినట్లయితే- ఆ సభలో సాధ నితో వాదానికి దిగబోయే పండితులు, వారికి వారే తొ పోతారు.

## 17. వేప బదనిక ఎ

దీనిని స్వాతీ నక్షత్రాన తెచ్చి-1008సార్లు అభిమంత్రి ధరించాలి. అదృశ్యమయ్యే శక్తి వస్తుంది.



## 18. విద్వేషణకు వేప బదనిక బి

శ్లో॥ నింబవృక్షం సమారుహ్య సూర్యోపరాగపర్వణి
తస్యబధ్నాయ సమాకర్ష్య పూజయేత్పంచరాత్రకం
కాలేబధ్నాద్విధాం కృత్వా నిక్షిపేచ్ఛత్రు వేశ్మని
మిత్రో విశత్రుభావంచ ప్రత్యహం ద్వేషవాన్భవేత్॥

సూర్యగ్రహణసమయంలో ఊరికైటగల వేపబదనికను తెచ్చి, అయిదురోజులు దానిని పూజించి వుంచాలి. భద్రపరచి వుంచుకోవాలి. ప్రాణాంతకమైన అవసరమేదైనా కలిగినప్పుడు దానిని నిలువుకు రెండు పార్శ్వములుగా చీల్చి కలహముకలగ వలసిన వారింట్లయందు చేరియొక తుండునూ వుంచిన ఎడల వారెంత ఆప్తమిత్రులైనా అకాలద్వేషాలకు గురియైపోతారు.

## 19 రావి బదనిక ఎ

శ్లో॥ శ్రవణే శనివారేచ అశ్వత్థ బధ్నమాహరేత్
పూజాస్తే ధారయే త్కంఠే పీడితా గణనాశనం॥

శ్రవణానక్షత్రంతో కలసివచ్చిన శనివారంనాడు రావి బదనికను తెచ్చి పూజించి కంఠాన ధరించినా, ధరింపచేసినా - యక్ష, రాక్షస, పన్నగ, కిన్నర, గంధర్వ, భూత, ప్రేత, పిశాచ, శాకినీ, ఢాకినీ, కామినీ, మోహినీ, బ్రహ్మ, కూష్మాండ, భేతాళ, యమదూతాది గణములు సర్వమునూ నాశనమైపోవును.

## 20. జీవనోపాధికి- రావి బదనిక బి

తదియ, అష్టమి, లేదా - త్రయోదశి తిథులతో కూడి వచ్చిన శుక్రవారంనాడు - సాధకునకు చంద్రబలం బాగున్న

పొడు—బదనికతో వున్న రావిచెట్టుదగ్గరకు వెళ్ళి-కుంకుమాక్షతలతో నిమంత్రణం చెప్పి రావాలి. మరునాడు-అనగా శనివారం(ఆరోజు తిథి-చవితి, నవమి, లేదా-చతుర్దశి అయ్యుండాలి) చీకటితోటే వెళ్ళి చెట్టుకు టెంకాయకొట్టి - యథాశక్తి నివేదనలు చేసి బదనికను యింటికి తెచ్చుకోవాలి. తిరిగి చవితి - నవమి - లేదా - చతుర్దశి తిథులతో కూడిన శనివారం వచ్చేదాకా దానిని నిత్యం పంచోపచారాలతోనూ పూజించి-ఆ తిథి రాగానే-నిత్యపూజ ముగించి—

మంత్రం: మూలేబ్రహ్మ-విష్ణుఃమధ్యే శాఖాగ్రేచమహేశ్వరః
పత్రేపత్రే దేవనాథో వృక్షరాజ నమోస్తుతే॥
వృక్షరాజనమస్తుభ్యం మహాకాయ శిఖాప్రియ
సర్వరోగవినాశాయ-దేహి వాంఛామనామయమ్॥

అనే మంత్రంతో ౧౧ సార్లు అభిమంత్రించి-ఆ రావిబదనికను రాగి తాయెతులో పెట్టి కుడిచేతికి కట్టుకొన్నట్లయితే-అధిక కష్టం లేకుండానే తగుపాటి జీవనోపాధి ఖచ్చితంగా లభిస్తుంది.

## 21. గంగరావి బదనిక

శ్లో॥ సితాయాం రోహిణీయుక్తే పౌర్ణమాసీచ సంయుతం
జీవస్త్రీ బ్రహ్మదారుస్య గృహీత్వా పుష్ప సంయుతం
పంచాహం పూజయిష్యామి కవచేనావృతాన్ పుమాన్
తస్యధారణమాత్రేణ ప్రతిసృష్టికరం భవేత్॥

రోహిణీ నక్షత్ర యుక్త పౌర్ణమీ శుక్రవారంనాడు - గంగరావిచెట్టుమీదనుండే పుష్పసహితమైన బదనికను — వి



యుక్తముగా తెచ్చి-అయిదురోజులు ఆరాధించి - దానిని కవచంలో వుంచి ధరించినట్లయితే-తనకు యిష్టమైన వాటిని గాని, లేదా, యితరులు కోరినవాటిని గాని అప్పటికప్పుడు సృష్టించగలుగును. కానీ—ఇది కౌతుకతంత్రార్థమని (అనగా, అశాశ్వతమూ నిస్సారము, వికటము-అని) గుర్తుంచుకొనవలెను.

## 22. దేవతాళ బదనిక

శ్లో॥ జీమూతి వృక్ష మారుహ్య
నిశాయా ముపరాగకే ।
వందా తటిల్ల తాభాసం
గృహీత్వా జిత మానసః।
నిత్యం పూజయతేస్మర్త్యో
శతకోటిధనం లభేత్॥

చంద్రగ్రహణం పట్టిన అర్ధరాత్రి వేళ – దేవతాళ వృక్షాన్ని అధిరోహించి - దాని కొమ్మల సందులలో మెరుపు తీగలా మెరుస్తూవుండే బదనికను తెచ్చుకోవాలి. మనస్సుని అన్ని వికారాలనుంచీ అదుపులో పెట్టుకున్నవాడే తేగలడు. అందుకే పైశ్లోకంలో "జితమానసః" అన్నారు. కావున ధైర్యవంతులు, మనోనిగ్రహ ప్రజ్ఞలూ అయినవారు - అలా ఆ మెరుపుతీగెలాంటి బదనికను తెచ్చి-ప్రతిరోజు దానిని ఆరాధిస్తూవుంటే - వాడు యెంతటి దరిద్రుడైనాసరే - అతి శీఘ్రకాలంలోనే భాగ్యవంతుడౌతాడు. క్రమశః కోట్లకు పడగెత్తుతాడు కూడాను.

## 23. దరిశన బదనిక

శ్లో॥ జీవన్తికా శిరీషస్య గృహీత్వా భానుపర్వణే
బధ్నాతి ధారయతే స్మర్త్యే చింతితాకర్షణం భవేత్॥

అమావాస్య ఆదివారం దిరిసెనచెట్టుమీది బదనికను తెచ్చి-పూజించి-కుడిచేతి దండ(జబ్బ)కు గాని, మెడలో గాని ధరించిన యెడల సాధకుడు కోరుకొనుచున్న వస్తువులున్నైతము ఆకర్షింపబడగలవు.

## 24. భూతధాత్రీ బదనిక

శ్లో॥ ధాత్రీంతుబధ్నంకంగ్రాహ్యమాశ్లేషాయాంప్రయత్నతః
హస్తేబద్ధం భయం నాస్తి చోరవ్యాఘ్రాది రాజకం॥

ఆశ్లేషానక్షత్రయుక్త శుభదినమందు- పెద్దఉసిరిగచెట్టు మీది బదనికను విధివిధానంగా తెచ్చి పూజించి, కుడిచేతికి ధరించినట్లయితే-వారికి దొంగలవలన గాని, పెద్దపులులవలన గాని భయము కలగదు.

## 25. నిధి నిక్షేపాలకు - తపసి బదనిక

అరుదుగా లభించే ఈ బదనిక తపసిచెట్టుపై వుంటుంది. అనూరాధా నక్షత్రంనాడు ఆ బదనికను తెచ్చి, గోరోజనం కలిపి, మెత్తగానూరి అంజనం పెట్టుకుంటే నిధినిక్షేపాలు కనిపిస్తాయి. అవిసెకర్రతో చేసిన చెప్పులు వేసుకోవాలి. కాటుక పెట్టుకునేప్పుడు వంటిమీద ఎక్కడా మట్టివుండకుండా జాగ్రత్త పడాలి. (తపస్యాంజనం చూడగలరు)



## 26. తపసి బదనిక

ఉపర్యుక్తవిధంగానే - మృగశిరా నక్షత్రంనాడు తపసి చెట్టునుండి బదనికను తెచ్చి పైవిధంగానే చేస్తే - ఇతరులకు కనబడడు. బుగ్గనుండి బదనికనాలికకిందుగా నేలిరిగి కనుపించును.

## 27. ధాన్యవృద్ధికి - దానిమ్మ బదనిక

వావిలిచెట్టుమీద నుండే బదనికను హస్తా నక్షత్రం పూర్తిగా వున్నరోజున తెచ్చి ధాన్యంకొట్లో గాని, ధాన్యము లేదా బియ్యం వ్యాపారం చేసుకునే దుకాణంలో గాని ధూప దీపనైవేద్యాలతో పూజించి అట్టేపెట్టుకున్నట్లయితే-ధాన్యం అక్షయమవుతుంది.

## 28. ధనధాన్యవృద్ధికి - మేడి బదనిక

రోహిణీ నక్షత్రం పూర్తిగా వున్న రోజున-మేడిచెట్టు మీదనుండే బదనికను తెచ్చి-ధూపదీపనైవేద్యాలన్నీ పూర్తి చేసి-"ఓం నమో ధనదాయ స్వాహా" అనే మంత్రంతో 1100 సార్లు అభిమంత్రించి ఇంటి సింహద్వారంలో వుంచినట్లయితే-అద్భుతమైన ధనధాన్య సంపదలు కలుగుతాయి.

## 29. నిధులకు - మేడి బదనిక

గ్రహణానికి ముందురోజు మేడి బదనికకు నిమంత్రణం చెప్పొచ్చినవచ్చి, గ్రహణంరోజు సూర్యోదయాత్పూర్వం వెళ్ళి హల్వా, పంచదార, పానకం బలియిచ్చి నమస్కరించి బదనికను తెచ్చుకోవాలి. గ్రహణప్రారంభవేళ - దానిని పంచోపచారాలతోనూ పూజించి గ్రహణ సమయమంతా తామర

గింజలతో చేసిన జపమాలతో లక్ష్మీ గాయత్రిని జపించాలి, అనంతరం బదనికను బంగారు తాయెతులో పెట్టి శిరసున ధరించి భూమిలోని నిధి నిక్షేపాలు స్పష్టంగా కనిపిస్తాయి. అలా కనిపించిన వాటిలో స్థిరపడిన నిధులు — సాధకుడు సక్రమంగా ప్రయత్నిస్తే లభిస్తాయి.

## 30. అన్నదాత - మోదుగ బదనిక

హోలీపండుగకి ముందురోజు సంధ్యా వేళ-బదనికవున్న మోదుగ చెట్టువద్దకు వెళ్ళి - కుంకుమాక్షతలతో నిమంత్రణం చెప్పుకుని రావాలి. మర్నాడు(హోలీనాడు)వుదయం సూర్యో దయాత్పూర్వమే వెళ్ళి-ఆ బదనికను పువ్వులు అక్షతలుతో పూజించి దేవదారు ధూపంవేసి, లడ్డూలు బలిపోసి—సూర్యో దయం కాకండానే యింటికి తెచ్చుకోవాలి. దానిని—

"ఓం వృక్షరాజ సమృద్ధస్త్వం (తిష్ఠలోకేషు వర్తసే
కురుష్వ ధాన్యవృద్ధి త్వం క్షేత్రే కిబాహువర్జితే" అనే మంత్రంతో 108 సార్లు అభిమంత్రించి - భోజనాలు చేసేచోట స్థాపించాలి. అలాచేసినట్లయితేఆయింటఅన్నానికి కరువురాదు.

## 31. బూరుగు బదనిక

పుబ్బా నక్షత్రయుక్త ఆదివారానికి ముందువచ్చే శని వారంనాడు బూరుగుచెట్టుపై నుండే బదనికకు నిమంత్రణం చెప్పి, మర్నాడు సూర్యోదయాత్పూర్వమే వెళ్ళి దానిని తెచ్చుకోవాలి. తక్కినదంతా-పైన చింత బదనికకు చెప్పిన విధానమేనని తెలియుగలరు.



## 32. దర్భ బదనిక

అన్ని విధులూ పైన చెప్పిన-చింత, బూరుగు బదనికల మాదిరినే వుంటాయి. నక్షత్రంమాత్రం భరణిగా గుర్తించాలి.

## 33. తిరస్కారిణీ విద్యకు - ముళ్ళమోదుగ బదనిక

కృత్తిక, పునర్వసు. ఉత్తరాఫల్గుణి, విశాఖ, ఉత్తరా షాఢ, పూర్వాభాద్ర — ఈ నక్షత్రాలలో పుట్టినవారు యెవ రైనా సరే

"ఓం నమో భగవతే రుద్రాయామృతార్క-మధ్యేసంస్థితాయ మమ శరీర మమృతం కురు కురు స్వాహా" అనే మంత్రాన్ని పదివేలసార్లు జపించి-సిద్ధిపొందిన తదుపరి-ఒకానొకఅనూరాధా నక్షత్రయుక్త శుభదినాన-శుభముహూర్తాన ముళ్ళ మోదుగ చెట్టుపైనుండే బదనికను తెచ్చి పై మంత్రంతో 1008 సార్లు అభిమంత్రించి — ఆ బదనికను బుగ్గన పెట్టుకున్నట్లయితే సాధకుడు నిస్సందేహంగా అదృశ్యశక్తిని పొందుతాడు అనగా అతడు యితరులకు కనబడడు. దీనినే తిరస్కారిణీ విద్య అంటారు.

## 34. కార్పాస బదనిక

కార్పాసం అంటే ప్రత్తిచెట్టు. ఈ చెట్టుమీది బదనికను భరణీ నక్షత్రాన తెచ్చి—ముళ్ళమోదుగ బదనికలో చెప్పిన మంత్రంతోనే 1008 సార్లు అభిమంత్రించి చేతికి ధరిస్తే సాధ కుడు యితరులకు కనిపించడు. బదనికను చేతినుంచి తొలగించ గానే తిరిగి కనిపించును.

## 35. లక్ష్మీకటాక్షానికి - మామిడి బదనిక

ముందుగా బదనికవున్న మామిడిచెట్టును వెదకి చూ కోవాలి. అనంతరం నరకచతుర్దశి (ఆశ్వయుజబహుళచతుర్ద నాడు ఆ చెట్టువద్దకువెళ్ళి – కుంకుమ, అక్షతలతో బదనిక పూజించి-"ఓ బదనికా నిన్ను నేను స్వీకరించదలచుకున్నాను నాయందనుగ్రహంవుంచి-ఎటువంటి విఘ్నాలూ లేకుండా నా లభించినదానిపై సత్ఫలితాల్ని ప్రసాదించు" అని నిమంత్రణ చెప్పుకుని రావాలి.

దీపావళిరోజు ప్రాతఃకాలం కౌపీనమాత్రుడై వెళ్ళి-పాలు పంచదార, పానకం బలియిచ్చి-దేవదారుధూపంతో పూజించి చెట్టుకూ, బదనికకూ నమస్కరించి-బదనికను లభింపచేసుకో సూర్యోదయాత్పూర్వమే దానిని యింటికి తెచ్చుకోవాలి. రాత్రి దీపావళీపూజగావించి-బదనికకు పంచోపచారపూజ చేసి

"ఓం వృక్షరాజ మహా శ్రీమన్ విష్ణు స్వభసనాతన
ధనధాన్యసమృద్ధిం శ్రీం దేహిమే అచలప్రభో"॥

అనే మంత్రాన్ని-ఆ రాత్రంతా జపించుతూ వుండాలి.

మరుసటి వుదయం - అనగా - కార్తీక శుద్ధ పాడ్య ఉదయం-స్నానాదులు నిర్వర్తించుకుని-లక్ష్మీపూజ గావించి బదనికకు-ధూపంవేసి-బంగారు-లేదా - వెండి – అథమం రా తావీజులో దానిని వుంచి, ఆ తావెత్తును కంఠానగాని, చేతికిగాని కట్టుకుంటే-లక్ష్మీకటాక్షం కలుగుతుంది.

అది మొదలు పదిరోజులపాటు లక్ష్మీమంత్రసంపుటిత విష్ణుసహస్రాన్ని రోజుకు 108సార్లు జపించి-పదకొండవరోజు



(ఏకాదశి) ఉపవసించి-ద్వాదశినాడు హోమంచేసి-బ్రాహ్మణ యుక్తంగా భోజనాదులాచరించినట్లయితే - మరింతవిశేషఫలం కలుగుతుంది. మహాజ్ఞాతకులకుతప్ప-తక్కినవారి విషయంలో మాత్రం ఈ బదనికా ప్రభావం ఒక్క యేడాది మాత్రమే వుంటుందని గ్రహించండి.

## 36. మారేడు బదనిక

అదృశ్యంగా సంచరించే శక్తి కావాలనుకునేవారు అశ్వినీ నక్షత్రం పూర్తిగా వున్ననాడు మారేడుచెట్టుమీది బదనికను సంపాదించి-

"ఓం నమో భగవతే రుద్రాయామృతార్క-మధ్య
సంస్థితాయ మమ శరీరం అమృతం కురు కురు స్వాహా॥"

అనే మంత్రంతో 1108సార్లు అభిమంత్రించాలి. నందితో సహా వున్న శివాలయంలో శివలింగానికి ఆ మారేడు బదనికను చూపించాలి. అనంతరం చేతికి ధరించాలి.

## 37. అశోక బదనిక

ఇది కూడా తిరస్కరిణీవిద్యకే పనికివస్తుంది. పై మంత్రంతోనే దీనిని కూడా 108సార్లు అభిమంత్రించాలి. మృగశిరా నక్షత్రంలోగాని, ఉత్తరాషాఢా నక్షత్రంలో గాని దానిని తెచ్చి చేతికి కట్టుకోవాలి.

## 38. వివిధ సిద్ధులనిచ్చే బదనికలు

'ఓంఅంతరిక్షాయస్వాహా।ఓంఅంతరిక్షాయస్వాహా' అనిజపిస్తూ-

1. కృత్తికా నక్షత్రంనాడు బొంతజెముడు చెట్టుమీది బదనికను తెచ్చి ధరిస్తే వాక్సిద్ధి కలుగుతుంది.

2. స్వాతీనక్షత్రంనాడు రేగి బదనికను తెచ్చి ధరిస్తే-సాధకుడు ఎవరిని ఏం అడిగితే అది వారు యిస్తారు.

3. తపసి బదనిక, మామిడి బదనిక, పల్లేరువేళ్లు తెచ్చి సమ భాగములు చేసి, అందులో నాలుగోవంతు ఉప్పు కలిపి పాలతో నూరి—ఆ వచ్చిన చూర్ణాన్ని నుదుట తిలకంగా ధరిస్తే—రహస్యంగా వున్నవన్నీ కనిపిస్తాయి. యక్ష గంధర్వాదుల దర్శనం అవుతుంది.

4. రోహిణీ నక్షత్రంనాడు మర్రిబదనిక తేవాలి అది ధరిస్తే జనవశీకరణం అవుతుందని చెబుతారుకొందరు. మరికొందరు నక్షత్రంతో నిమిత్తంలేదనీ, సాధకునకు శుభ యోగకరమైన రోజు-మంచి ముహూర్తంలో-అర్ధరాత్రివేళ నివాసగృహం నుంచి, బదనికవున్న మర్రిచెట్టువద్దకు దిగంబరంగా వెళ్ళి-ఆ చెట్టునుపూజించి, దానిపైనున్న బదనికను వేరేపూజించి (ధూప దీపాలన్నింటితోనూ పూజించాలి) తెచ్చి, చేతికి కట్టుకుంటే అందరి అభిమానాకీ పాత్రుడవుతాడు. దాన్ని యింట్లోస్థాపిస్తే ధనధాన్యసమృద్ధి కలుగుతుందనీ అంటారు.

## 39. స్వర్ణయోగానికి మోదుగ బదనిక

సాధకుడు శుచిశుభ్రములతో - విశాఖానక్షత్రంనాడు మోదుగచెట్టును, దానిపై బదనికనూ పూజించి-తెచ్చి — ఆ బదనికను నీడలో యెండించి-కాల్చి-భస్మంచేసి—ఈభస్మాన్ని సరిపడేలా రాగినికరిగించి—అందులో సరిపడేలాఈ భస్మంవేస్తే రాగి కాస్తా బంగారంలా అవుతుంది.

# 8. మూలికా ప్రకరణం

## 1. మూలికా లక్షణం

శ్లో॥ సుదీర్ఘం సుదృఢం చైవ ప్రాగుత్తర దిగ్వాహినీ
సంస్కారిణ్యగ్రయుక్తాచమూలికాతంత్రశోధనా॥

సాధకులు-మంత్ర, తంత్ర, యంత్ర శాస్త్ర సాధకులు సాధన సిద్ధప్రయోగాదులకై తీసుకోవలసిన మూలిక—బాగా పొడవుగా వుండవలెను. లావుగా వుండవలెను వృక్షమునుండి గాని, తత్ స్థితస్థలమునుండిగాని తూర్పుకుగాని, ఉత్తరదిక్కు-నకుగాని ప్రాకియుండవలెను. కొనకలిగియుండవలెను. సంస్కరించబడి యుండవలెను. అట్టివానివలన సాధన, సిద్ధి, ప్రయోగాదులు సద్యః ఫలప్రదములగును.

## 2. మూలికా ప్రాంతములు

శ్లో॥ నిర్జనేషు మహారణ్యే నదీనాం పర్వతాగ్రకే
సిద్ధక్షేత్రే గుహాగర్భే ఓషధీ ఉత్తమాభవేత్॥

పై లక్షణములతో పాటుగా జనసంచారంలేని స్థలముల లోనూ, గొప్ప అరణ్యములందును, నదీగర్భములందును, (కొన్ని నదీతీరములందును) పర్వతశిఖరములపైనను, సిద్ధులూ-యోగులూ సంచరించే స్థలాలలోనూ, గుహల అంతర్భాగము లందునుగల ఓషధులు (మూలికలు) అత్యంత శ్రేష్ఠములైనవి.

శ్లో॥ దేవాలయే, స్మశానేచ, వల్మీకముఖ సంభవాః
జీర్ణస్థలేచ గేహేచ ఋష్యాశ్రమ సమీపజే
కూపతటాకభిత్తిశ్చ మరుభూమిషు మధ్యమమ్॥

దేవాలయాలలోనూ, స్మశానంలోనూ, పుట్టలపైన (పుట్ట) లభించేవీ, ఋష్యాశ్రమ సమీపము లందునా, పాడు పడిన స్థలములు, శిథిలగృహములు, నూతులు, దిగుడుబావులు, చెరువులు, మొండిగోడలు, ఎడారి ఇలాటిస్థలాలలో లభించిన బహుకాలానంతర ఫలప్రదాలు, వాటికి బలంతక్కువ. ఇవి మధ్యరకమువి.

శ్లో॥ జనాకీర్ణే గృహేమార్గే మఠసత్రమండపయోః
ఉద్యానే సస్యక్షేత్రేచ క్రూరాః చరతి దేశకే
సాగరే గ్రామసంధిశ్చ పంకశ్చ పరిత్యజేత్॥

నిత్యజనసంచారభూములు, ఇళ్లు-వాకిళ్లు-పెరడులు, నలుగురు మందీ నడిచిపోయే మార్గములకు యిరుపైపులా - మఠములు - సత్రములు, మంటపాదుల ఆవరణలలోనూ, సమీపాలలోను, ఉద్యానవనాలలోనూ-పంటచేలలోనూ, దుర్మార్గులూ-దుష్ట జంతువులు చరించే స్థలాలలోనూ, సముద్రంలోనూ, ఊరి పొలి మేరలలోనూ లభించే ఓషధులు (మూలికలు) ఎందుకూ కొరగావు. కావున వానిని విసర్జింపవలెను. వాటితో చేయు యంత్ర, మంత్ర, తంత్ర కర్మాదులేవియు సఫలములు గావు.

## 3. మూలికోపచరములు

ఈశ్వరోవాచ :

శ్లో॥ అంతఃపరం ప్రవక్ష్యామి శృణుధ్వం మునిసత్తమ
తంత్రాణా మంగభూతాని మంత్రపూజా విధిస్తథా॥

కేవలం మూలికలూ ఓషధులూ తీసుకోగానే అవి ఫలించవు. వాటికి మంత్రపూజాదికములు వున్నాయి. అవి తెల్సుకోవాలి.



శ్లో॥ విధిగ్రహణం పూర్వే ఓషధీనాం చ సర్వదా
ఉపవాసం ఖనేద్భూమిం ఉపచారంచ సంగ్రహం॥

ఔషధులు మూలికలుగ్రహించుటకుముందు-ఉపవాస, భూఖనన, పంచోపచార, పరిగ్రహణములను విధులు పాటించాలి.

## 4. ఓషధీ నిమంత్రణం

శ్లో॥ ఉక్తయోగాశ్చ పూర్వాహ్నే సంధ్యాయాం సూత్రవేష్టనం
దిగ్బంధనం తతః కుర్యాత్ ఉపవాస ఇహోచ్యతే॥

ఉపవాసముండి, ఏ యోగమునందు ఏ ఓషధిని(మూలికను)గ్రహించవలెనని శాస్త్రమందున్నదో - ఆ ముందురోజు ఆసాయంకాలమే ఆ వృక్షాన్ని ఆశ్రయించి-దానిని జలములచే శుద్ధిచేసి-పసుపు కుంకుమలతో అలంకరించి-యీ దిగువరీతిగా అనుజ్ఞపొందవలెను.

## 5. అనుజ్ఞాభ్యర్థనం

శ్లో॥ వృక్షరాజ నమస్తేఽస్తు అభీష్ట వరదాయినీ
అనుజ్ఞాం దేహిమే దత్తం అభీష్ట సిద్ధికారణం॥

ఇలా ప్రార్థించినాక దిగ్బంధనం చేయాలి

## 6. దిగ్బంధన విధి

తొమ్మిది సూత్రాలుగల ప్రత్తిదారమునకు పసుపు పూసి, ఆ ఓషధిని బంధించుచు యీ దిగ్బంధన మంత్రమును చెప్పకోవలెను.

(ఈ దిగ్బంధనమంత్రముందుగా గురువువద్ద ఉపదేశము పొంది-పదివేలసార్లు జపించి సిద్ధిపొందియుండవలెను. మంత్రము దిగువ ఇచ్చుచున్నాము.)

## 7. ఓషధీ దిగ్బంధన మహామంత్ర రాజము

(ఇది ఉపదేశముకాదు - సాధకులు వారి గురువు
మాత్రమే ఉపదేశం పొందాలి.)

"ఓం నమో భగవతి! వృక్షాత్రితే శక్తి!
అం హ్రీం క్రోం వరవరద ।
సర్వ తేజో జో జో బలై స్వహా అస్య వృక్షే
గ్లాం గ్లీం గ్లూం గ్లైం గ్లౌం గ్లః ।
స్తంభయ స్తంభయ । ఠః ఠః । స్వాహా॥"

## 8. అనంతర విధి

ఉపర్యుక్తరీతిని దిగ్బంధనమొనరించిన తదుపరి-దా
కొంచెము నీరుజల్లి-దానిపై తన కుడిచేతిని వుంచి

శ్లో॥ యథా యథాహి కామ్యానాం తథా తథాచవక్ష్యే
అస్మి కార్య హితార్థాయ నిశ్చలా శంకరాజ్ఞయా

అని చెప్పుకొని-దానికి ప్రదక్షిణ నమస్కారాదుల నొనరి
యింటికి తిరిగివచ్చి ఉపవాసము చేయవలెను. దీనినే వృ
నిమంత్రణ విధానము, సాధకోపవాసవిధి అని అంటారు.

## 9. భూఖనన విధి

శ్లో॥ ఉక్తయోగం సమాసన్న ప్రదక్షిణం త్రిభిః కృత్వా
సంకల్పోచ్చార సహితం ఓషధీంచ ప్రణామయేత్
పశ్చాద్భూమిం ఖనేద్ధీమాన్ మాలికా గ్రహణేనచ
అస్యత్రిపార్థయే భూమిం గృహీత్వా ఓషధీశుభం

శాస్త్రమందు చెప్పబడిన-పరిగ్రహణ కాలమురాగా
సాధకుడు వృక్షముసమీపించి, సంకల్పముగావించి, ముమ్మా



ప్రదక్షిణ నమస్కారాదులుచేసి ఆ ఓషధియొక్క మూలికను
త్రవ్వేటప్పుడు—

## 10. ఖనన రక్షామంత్రం

శ్లో॥ యే నాహం ఖనతే బ్రహ్మా తథా శక్ర సిద్ధాదయః
తథాహం ఖనతే దేవీ మంత్రపూతే న పాణినా
మాతేపాతే మానిపాతే తేజోఽన్యథా భవేత్॥

అని అనుకుంటూ త్రవ్వి 'మూలిక'ను తీసుకోవాలి.

## 11. పరిగ్రహణపూర్వ పూజ

ఆ విధంగా త్రవ్వడం పూర్తయిన తర్వాత-ఆ మూలికను
గ్రహించబోయే ముందు

శ్లో॥ ధూపం దీపంచ నైవేద్యం హారిద్రా కుంకుమైర్యుతం
గంధ పుష్ప సమాయుక్తం ఉపచారాన్ప్రదీయతే॥

ఆ ఓషధీమూలికలపై కొంచెం నీళ్ళుచిలికి - పసుపు కుంకు
మలు, గంధ పుష్పములు, సమర్పించి, ధూపదీపముల నిచ్చి,
నైవేద్యం సమర్పించి, నమస్కరించిన పిమ్మట దానిముందు
కుడిచేత్తో తాకి, అనంతరం యెడంచేత్తో పట్టుకుని తీయాలి.
కుడిచేతితోనే స్వీకరించాలి. యెడంచేయి కేవలం సాయం
మాత్రమేనని మర్చిపోరాదు. (మరి ఎడంచేతివాటంవున్నవాళ్ల
విషయం ఏమిటని సందేహం కలుగవచ్చును. వారివాటం ఎలా
వున్నా—ఇక్కడ కుడిచేతికే ప్రాధాన్యం అని గ్రహించాలి.)

## 12. మూలికా పరిగ్రహణ మంత్రం

ఆ విధంగా మూలికను గ్రహించేటప్పుడు - యీదిగువ
మంత్రం చదువుతూపరిగ్రహించాలి. (ఇది ''ఉపదేశం''కాదు)

"ఓం హ్రీం శ్రీం క్లీం అజితే । అపరాజితే ।
స్వశక్తి వీర్య సమన్వితే ।
ఆం హ్రీం క్రోం క్లాం క్లీం క్లూం క్లైం క్లౌం క్లః ॥
దివ్యౌషధీంవమహా।శ్రీఘ్రంమమవశ్యంకురుకురుస్వాహా॥

ఈ మంత్రం ఉపయోగించే ముందుగా గురువుగారి ఉపదేశంపొంది, పదివేలసార్లు జపించి సిద్ధి పొందివుండా అలా కానిపక్షంలో-మంత్రవినియోగము, తద్వారా పొంది మూలిక, దానితో చేసిన తంత్రం అన్నీ వట్టి దండగ-

## 13. ఓషధి భద్రత

పూర్వోక్తవిధానంగా పరిగ్రహించిన ఓషధిని - నే నుంచకూడదు. ఒకసారి పరిగ్రహించాక - పునః ప్రయోగ లోనో-విధివిధాన కార్యాలలోనో తప్ప మూలిక నేల తాకరాదు. పరిగ్రహణానంతరం శిరస్సున మూలికనుదాల్చి ఆ వృక్షానికి ముమ్మారు ప్రదక్షిణ నమస్కారాలుచేసి-

## 14. విషమంత్రణా విమోకం

శ్లో॥ గచ్ఛగచ్ఛ మహాదేవీ గచ్ఛే త్వాం సర్వజీవిషు
ఇందురూ వృమృతాసారా యథేచ్ఛం వర్తతేత్వ

అని స్మరించుచూ-గతదినమంతా వృక్షమునకు కట్టిన సూత్ర మును విప్పివేయవలెను. పునః నమస్కరించి గృహోన్ము ఖులు కావలెను.

సాధకుడు తెచ్చిన ఔషధాదులను-తంత్రప్రయోగా లకై నలగగొట్టుటం అవీ చేయవలసివుంటుంది. అనిమిత్తంగా



## 15. ముఖ్య గమనిక - ఖల్వలక్షణం

శ్లో॥ అష్టాదశాంగుళం దీర్ఘం విస్తారందశభిః స్మృతం
అర్ధాంగులోన్నతం శుభ్రం ఖల్వం కృష్ణశిలైర్యుతం॥

ఓషధులను మర్దించుట, నలగవేయుట, చూర్ణించుట మొదలగువానికిగాను - ఖల్వము కావలెను. ఆ ఖల్వము నల్ల రాతితో తయారు చేయబడి వుండాలి. దానిలో పలగాని, నెల పలగాని, గుంటలు-ఎత్తులు-లేకుండా వుండాలి. పది అంగుళాల వెడల్పుండాలి. పద్దెనిమిది అంగుళాల పొడుగు వుండాలి. పన్నెండు అంగుళాల ఎత్తుగా వుండాలి. దానికి తగినట్లుగా అదే శిలతో మర్దనారాయి కూడా చేయించుకొనవలెను.

## 16. తీవ్ర హెచ్చరిక

మూలికలను ఏమి చేస్తున్నామో - ఎందుకు చేస్తున్నామో స్పష్టంగా తెల్సుకునివుండాలి. ఎందుకుచేస్తున్నామో ఆ కర్మకు అనగా - వశ్యాకర్షణ స్తంభనోచ్చాటన మారణ క్రియాదులకు చెందిన కర్మవల్లన మంత్రాలను జపిస్తూనే ఆ పనును చేయాలి. అలా చేయకపోతే-ఫలితం జరగదు. ఇక మూలికలనూ-వాటి ఫలితాలను పరిశీలించండి మరి—

## 17. మూలికలు (వేరులు) - మండూకపర్ణి

శ్లో॥ బ్రాహ్మీ దూర్వా చ కస్తూరీ క్షీరేణ యోజయేత్సితే
లలాటేతిలకం ధృత్వా సమ్మోహనం సర్వజీవినాం॥

మండూకపర్ణి వేరును శుక్రవారంనాడు తెచ్చి - తెల్లగరిక చిగుళ్లూ కస్తూరి కలిపి ఆవుపాలతో మర్దించి తిలకంగా ధరిస్తే సర్వజీవ సమ్మోహనత్వం కలుగుతుంది.

## 18. బిల్వమూలిక

శ్లో॥ బిల్వమూలం యథాగ్రాహ్యం అంగుళీర క్తమిశ్రితం
పుష్యార్కే తిలకం కృత్వా మోహితా స్సర్వ మానవః॥

పుష్యమీ నక్షత్రయుక్త రవివారంనాడు బిల్వవేరు తెచ్చి-ఉంగరపు వ్రేలిరక్తంతో అరగదీసి తిలకంగా పెట్టుకుంటే జనులందరూ మోహితులవుతారు.

## 19. తెల్లజిల్లేడు వేరు

శ్లో॥ శ్వేతార్క మూలమాదాయ యోషారజసిమిశ్రితం
సర్వార్కే తిలకం ధృత్వా నరనారీ వశంకరం॥

తెల్లజిల్లేడువేరును అమావాస్యతో కూడిన ఆదివారంనాడు తెచ్చి, క్రొత్తగా పుష్పవతియైన కన్యకామణియొక్క రజస్సులో చాది, తిలకంగా పెట్టుకుంటే స్త్రీ పురుష వశ్యత సిద్ధిస్తుంది.

## 20. సహదేవివేరు

శ్లో॥ హస్తార్కే సహదేవీంచ సమూలం చూర్ణ యేన్నరః
ఖానేపానే ప్రదాతవ్యం వశీకరణముద్భుతం॥

హస్త నక్షత్రంతో కూడిన ఆదివారంనాడు సహదేవి చెట్టు వ్రేళ్లతో తెచ్చి ఎండించి చూర్ణంచేసి, దానిని అన్నపానీయాలలో కలిపి యిస్తే-ఇచ్చినవారికి తీసుకున్నవారు వశులై వుంటారు.

## 21. గోరువింద, జిల్లేడు, సహదేవీ వేరులు

శ్లో॥ పుష్యార్కే మాధవీమూలం అర్కే హస్తార్క యోగకే
బ్రహ్మార్కే సహదేవీంచ సర్వలోక వశంకరం॥



పుష్యమీనక్షత్రయుక్త ఆదివారంనాడు తెల్లగురివింద వేరును-హస్తానక్షత్రయుక్త భానువాసరంనాడు తెల్లజిల్లేడు వేరును, అశ్వినీనక్షత్రయుక్త ఆదివారంనాడు సహదేవీ వేరును తెచ్చి, మూడిటినీకలిపి కడియంగా చేసి మణికట్టుకు కట్టుకుంటే లోకంలో వున్నవారందరూ వశమైపోతారు.

## 22. రుచిక మూలం

శ్లో॥ తురంగే నవమీ భృగౌ మూలం రుచిక సంజ్ఞకం
ధారణం జారణం సైవ నరనారీ వశంకరం॥

అశ్వినీ నక్షత్రయుక్తమైన నవమితిథితో కూడిన శుక్రవారంనాడు రుచికం-(మాదీఫలం)యొక్క వేరును తెచ్చి ధరించిన వారికి అందరూ వశులౌతారు. లేదా - ఆ వేరును పైచెప్పిన శుభవేళలో తెచ్చి-ఎవరి శిరస్సుపైన నిడిచితే వారు-విడిచినవారికి వశ్యులౌతారు.

## 23 నక్కతోక పొన్న చెట్టు వేరు

శ్లో॥ కలశీమూలమాదాయ ఈశాన్య మర్కవాసరే
ఉత్తమాంగే క్షిపే ద్రాత్రౌ సమాకర్షతి యోషితా॥

ఆదివారంనాడు నక్కతోక పొన్న చెట్టును - విధివిధానముగా పూజించి ఆ చెట్టునకు ఈశాన్యమూలగా పారియున్న వేరును గ్రహించి తెచ్చి-ఆ రాత్రి దానిని ఏ స్త్రీశిరస్సునందుంచితే, ఆ స్త్రీ ఆకర్షిత యగును.

## 24 పసుపువేరు

శ్లో॥ హరిద్రా మూలమాదాయ పూర్ణిమాయామిందు వాసరే
ప్రలిప్తాం కారయే ద్విపశితుర్మాసం తథైవచ

గోత్రనామసమాయుక్తా పూజయేత మధ్యరాత్రిషు
స్థాపయేద్గ్రామ మధ్యేచ రిపు స్తంభన ముచ్యతే:

పౌర్ణమీ సోమవారంనాడు పసుపుచెట్టుయొక్క మూలం తెచ్చి-దానితో శత్రువుయొక్క బొమ్మనుచేసి-వాని గోత్ర నామాదులనుచేర్చి అర్ధరాత్రులందు విధివిధానంగా పూజించి, అటు పిమ్మట దానిని గ్రామ మధ్యంలో స్థాపించినట్లయితే శత్రు స్తంభనం జరుగుతుంది.

## 25. ఆరెచెట్టు వేరు

శ్లో॥ సుభిక్షా మూలమాదాయ నిశాయామర్క-వాసరే
పూజయేద్గంధ పుష్పైశ్చ జన స్తంభన కారకం॥

ఆదివారం రాత్రివేళ ఆరెచెట్టును పూజించి, దాని వేరును తెచ్చి - పంచపూజాదులు గావించి-ధరించినట్లయితే జన స్తంభనం సిద్ధిస్తుంది.

## 26. వాకుడు వేరు

శ్లో॥ సంగృహీత్వా కలీ మూలమమాయా మర్క-వాసరే
గవాక్షీ రేణ సంశోధ్యపూజయే త్పంచరాత్రకమ్
హారిద్రా ఖండయుక్తం చ పంచలోహాంచ వేష్టయేత
తస్యధారణ మాత్రేణ సభా స్తంభన కారకం॥

అమావాస్య ఆదివారంనాడు వాకుడుచెట్టును పూజించి విధివిధాన ప్రకారంగా దానివేరు తెచ్చి ఆవుపాలతో శోధన చేసి, అయిదురోజులు శాస్త్రోక్తంగా నియమనిష్టలతో దానిని పూజించి-ఆ పిదప పసుపుకొమ్ముతో కలిపి-పంచలోహ నిర్మిత



మైన తావీజులో వుంచి ధరించినట్లయితే సభలలో ప్రతివాదుల వాదనా పటిమ స్తంభిస్తుంది.

శ్లో॥ సంగృహ్య సోమవల్లీంచ అర్క-పరాగ పర్వాణి
సంపూజ్య పుష్పగం ధైశ్చ పీతవ స్త్రేణవేష్టయేత
చక్రం ధారయేతే నిత్యం దక్షిణే బాహుమూలతః
వివాదే విజయం నైవ ప్రత్యర్థీ స్తంభనం భవేత్॥

సూర్యగ్రహణంతో తిప్ప తీగను విధివిధానాన తెచ్చి గంధ పుష్పాదులతో పూజించి పసుపుపచ్చని పట్టువస్త్రంలో చుట్టి-కుడిభుజమునకు కడియంగా కట్టుకున్న యెడల-వాదప్రతి వాదాలతో విజయమూ, ప్రతివాదులను స్తంభనకలుగుతాయి.

## 27. తెల్లగురివుంద వేరు

శ్లో॥ గుంజామూలం సమాదాయ పుష్యార్కే- శ్వేతవర్ణని
కవచే వేష్టయే ధృత్వా శత్రు స్తంభన ముచ్యతే॥

పుష్యమీ ఆదివారంనాడు తెల్లగురివిందచెట్టునుపూజించి దాని వేరును విధివిధానంగా తెచ్చి పూజించి కవచమందుంచి ధరించినయెడల శత్రుశస్త్రములవలన భయముండదు.

## 28. తెల్లగరికె

శ్లో॥ గురుపుష్యే సమాదాయ శతవీర్యా సమూలకం
ధృత్వా కంకణం వత్కృత్వా శస్త్ర స్తంభనమద్భుతం॥

పుష్యమీగురువారంనాడు వంధకణుపులున్న తెల్లగరిక తీగను పూజించి-తెచ్చి కంకణంగా ధరించినవారికి శత్రువులు ప్రయోగించే-శస్త్రాదులవలన భయం వుండదు. (ఈశ స్థాలలో

తుపాకులు, బాంబులు చేరవని మర్చిపోవద్దు. కర్ర, రాయి, బాణం మాత్రమే శస్త్రాలుగా తెలియవలెను.)

## 29. దిరిసెన వేరు

ఆషాఢ శుక్ల పంచమినాడు దిరిసెన వేరును తెచ్చి-" నమో భగవతే ఉడ్డామరేశ్వరాయ కంచితామృత మ… జటాయ ఠః ఠః స్వాహా" అనే మంత్రంతో 108సార్లు మంత్రించి, దానిని నడుముకు కట్టుకొని-బియ్యపుకడుగు… సర్వభయం వుండదు.

## 30. నల్లఉమ్మెత్త వేరు

సాధకునకు అనువైన ఆదివారంనాడు నల్లఉమ్మె… వేరును తెచ్చి-చేతిదండను కట్టుకుంటే భూత ప్రేతాదు… లన్నీ తొలగిపోతాయి.

## 31. తెల్ల తింటెన వేరు

సాధకునకు అనువైన ఆదివారం నాడు తెల్ల తిం… వేరును తెచ్చి నేతితో అరగదీసి బ్రహ్మరాక్షసి పట్టిన … వాసన చూపిస్తే-వెంటనే ఆ పీడ వదలిపోతుంది.

## 32. సరస్వతీ ఆకు

మాఘ శుక్ల త్రయోదశినాడు సాయం సంధ్యా… యంలో సరస్వతీఆకు మాలికను నిమంత్రంచెప్పివచ్చి - … నాడు తెల్లవారుఝాము 4 గంటలకు మౌనముగా వెళ్లి … లకు వేళ్లతోసహా పెరికివేయాలి. అనంతరం వాటిని యి… ఏకాంత స్థలంలో వుంచాలి.



1. "ఓం కుమారరంజన్యై నమః" అను మంత్రమును 21 సార్లు పఠించి సరస్వతీఆకుపై బియ్యం చల్లవలెను.(నిమంత్రణం)
2. ఓం ఐం బుద్ధి వర్ధిన్యై నమః 21సార్లు మననం చేసుకుని - మూలిక పెకలించాలి
3. ఓం ఐం హ్రీం బ్రాహ్మ్యై నమః అను మంత్ర మొకసారి అనుకుని-యింటిలో సరస్వతీఆకును నమస్కరించి-అనంతరం కల్వములో వేసి-ఆ ఆకును ఇదేమంత్రమును 21సార్లు చదువుతూ కొంచెమునీరుపోసినూరి ఆ నూరినదానిని ఒకగుడ్డలో వేసుకుని-ఏదైనానదీతీరమునకు వెళ్లవలెను. అక్కడతూర్పు దిశగా ఆసీనుడై-"ఓం ఐం శ్రీం వాగ్వాదిని సరస్వతి మమ జిహ్వాగ్రే వదవద మాం సర్వవిద్యాం దేహి దేహిస్వాహా

అనే మంత్రాన్ని 108సార్లు ఏకాగ్రచిత్తంతో జపించి-నదిలో దిగి-బొడ్డులోతు నీళ్లలో నిలబడి-నూరిన సరస్వతీ ఆకు లేహ్యమున్న గుడ్డమూటనుతీసి-మనసులో మంత్రం జపిస్తూ ఆ ఆకు రసమును పిండుకొని త్రాగవలెను.

## 33. చిత్రమూలం

శ్లో॥ చిత్రమూలం త్వపామార్గం సుమనా పుష్ప సంయుతం
ధారణే ఘ్రాణనేచైవ వశమాయాంతి తత్ క్షణాత్॥

చిత్తానక్షత్రంవున్నరోజున చిత్రమూలమును, ఉత్తర ఫల్గుణీనక్షత్రాన ఉత్తరేణినీ తెచ్చి - ఆ రెంటితో బాటు జాజి పువ్వులనుకలిపి-ఎవరికి వాసనచూపిస్తేవారు వశులై వుంటారు.

## 34. గరిక, కురువేరు

శ్లో॥ భార్గవే భార్గవీ మూలం ఉదీచ్యామర్క-వాసరే
స్వర్ణేన వేష్టయేద్గురుం త్రైలోక్యమోహనం శు...

శుక్రవారంనాడు గరికవేరును, ఆదివారం కురువే... తెచ్చి-గురువారంనాడు రెంటినీ కలిపి పూజించి బంగా... తాయెత్తులో వుంచి ధరించితే ముల్లోకాలనూ మోహ... చేయగల శక్తి కలుగుతుంది.

## 35. వాలుకా మూలిక

శ్లో॥ వాలుకా మూలమాదాయ సోమపర్వణి రాహుణా
పూజితా ధారయే న్నిత్యం సర్వజన వశంకరం॥

చంద్రుణ్ణి రాహువు గ్రసించే గ్రహణవేళలో వా... (కూతురు బుడమ) వృక్షంయొక్క వేరును తెచ్చి పూ... ధరించినవారికి సర్వజనవశీకరణం కలుగుతుంది.

## 36. గలిజేరు వేరు

శ్లో॥ రోహిణ్యేందు సమాయోగే సంపాదితా పునర్నవా
కశ్యేన బంధితం మూలం స్త్రీణాం భర్తృవశంక...

రోహిణీ నక్షత్ర యుక్త సోమవారంనాడు - శా... యంగా గలిజేరుచెట్టువేరును తెచ్చి-పూజించి నడుముకు... కున్న స్త్రీకి భర్తవశుడై వుంటాడు.

## 37. సర్పాక్షివేరు

శ్లో॥ సర్పాక్షే భృగుదినే చ గృహీత్వా సురసామూలం
శిరోగ్రే నిక్షిపే చ్చూర్ణం నారీభర్తృ వశంకరం॥



అశ్లేషానక్షత్రయుక్త శుక్రవారంనాడు సర్పాక్షి చెట్టుయొక్క వేరును విధివిధానంగా తెచ్చి - నీడలో యెండించి - దానిని చూర్ణంచేసి, ఆ చూర్ణాన్ని భర్తయొక్క తలపైచల్లినట్లయితే ఆ భర్త, ఆ స్త్రీకి బానిసలా పడివుంటాడు.

## 38. మయూర శిఖి

శ్లో॥ బర్హిశిఖాం సమూలం గృహీత్వా అర్కపుష్యకే
స్వర్ణేన వేష్టయేద్ధార్యం సభావశ్యకరం ధృవం॥

పుష్యమీ నక్షత్ర యుక్త ఆదివారంనాడు మయూర శిఖని తెచ్చి పూజించి బంగారపు తాయెతులో ధరించినచో సభా వశ్యత సిద్ధించును.

శ్లో॥ మయూర శిఖమాదాయ తిష్యర్క్షే గురువాసరే
తస్యధారణ మాత్రేణ ప్రతివాద వశంకరం॥

పుష్యమీ నక్షత్ర యుక్త గురువారం రోజున యథావిధిగా మయూరశిఖని పూజించి ధరించినవారికి-ఎదురైన ప్రతివాదులందరూ వశులైపోతారు.

## 39. గొలిమిడి అరటి, ద్రాక్ష, విష్ణుక్రాంత

శ్లో॥ విష్ణుక్రాంతాచ శాస్త్రీలా మృద్వీకా కోకిలాస్యభా
మూలాని వేష్టయే ద్ధార్యం అధికారవశంకరం॥

సాధకునకు శుభప్రదమైన తిథి వార నక్షత్రాదులన్నీ చూసుకుని-సన్ముహూర్తంలో విష్ణుక్రాంత వేరు, అరటివేరు, ద్రాక్షవేరు, గొలిమిడివేరు విధివిధానంగా తెచ్చి పూజించి - ఆ నాలుగూ కలిపి కడియంగా చేతికి ధరించినట్లయితే ప్రభుత్వాధికారులు సైతం వశపడిపోతారు.

## 40. మాంజిష్ట

శ్లో॥ వికసా కేశవల్లీ చ మూలా సంగృహ్య పర్వణి
పూజితా వేష్టయేద్ధార్యా ప్రభువశ్యకరం ధృవం॥

అమావాస్య తిథి ఒక్కటేయున్న రోజున - మాంజిష్ట వేరునూ, ఉత్తరేణి వేరునూ తెచ్చి పూజించి బంగారు తాయెత్తులో పెట్టి ధరించిన సాధకునకు ప్రభువులు తప్పక వశవర్తులౌతారు.

## 41. చిత్రమూలం

శ్లో॥ పాఠీమూలం సమాదాయ నిశాయామర్క-పుష్యకే
మూలేనశోధయేద్గ్రాహ్యం సద్యోవశ్యం పాలకః॥

పుష్యమీ నక్షత్రంతో కూడి వచ్చిన ఆదివారంనాడు చిత్రమూలానికి దిగ్బంధనంచేసి-అధిష్ఠాన దేవతలని ఆరాధించి వేరును తెచ్చి-శోధనాదులుచేసి-శరీరంలో అష్టావయవముందు ధరించితే పరిపాలకులు సైతం వశమౌతారు.

## 42. నల్లి(ల్లి)గగ్గర

శ్లో॥ పర్ణాసమూల మాబాధ్య శరత్పూర్ణేందు యోగకే
రోగకేన సమాయుక్తం భృత్యజన వశంకరం॥

శరదృతువులో సోమవారంనాడువచ్చిన పూర్ణిమానా యందు రాత్రివేళ-నల్లిగగ్గరచెట్టును పూజించి-విధియుక్తంగా వేరును తెచ్చి గోరోచనంతో కలిపి బంగారు తావీజులో ధరించిన వారికి-వ్యతిరేకులైన సేవకు లందరూ అనుకూలురౌతారు.



## 43. సర్పాక్షి

శ్లో॥ మూలం గృహీత్వాహిసేత్రిఅమాయామర్క-వాసరే
కంఠేధారయితాం క్షిప్రం దాసదాసీ వశంకరమ్॥

అమావాస్య ఆదివారం సర్పాక్షీ వేరును తెచ్చి పూజించి కంఠాన ధరించిన వారికి – వారి సేవక పరివారంలో యెవరూ కూడా యెదురు తిరగకుండా అణగిపడి వుంటారు.

## 44. సోమిందాదులు

శ్లో॥ శోధఘ్ని భానుపుష్యేతు శణపర్ణీ భృదశ్వినా
గ్రాహయేత్పూర్వమూలాని కర్ష ణంధారయేద్ధృవం॥

పుష్యమీ నక్షత్రయుక్త ఆదివారంనాడు తెల్లగలిజేరు వేరును, అశ్వినీ నక్షత్రయుత శుక్రవారంనాడు సోమిదంచెట్టు వేరునూ తెచ్చి పూజించి - ఎవరిని ఉద్దేశించి ధరిస్తే వాళ్లు ఆకర్షింప బడతారు.

## 45. ఆరెవేరు

శ్లో॥ సుభిక్షామూలమాదాయ నిశాయా మర్క-వాసరే
పూజయేద్గంధ పుష్పైశ్చ జనస్తంభన కారకం॥

ఆదివారం అర్ధరాత్రివేళ ఆరెచెట్టును పూజించి, దాని వేరును విధివిధానంగా తెచ్చి, పునః దానిని గంధపుష్పాదులతో ఆరాధించి-ధరించిన సాధకుడు జన స్తంభనము సునాయాసంగా నెరపగలడు.

## 46. వాకుడువేరు

శ్లో॥ సంగృహీత్వా కలీ మూలా మమాయా మర్క-వాసరే
గవా క్షీరేణ సంశోధ్య పూజయేత్పంచరాత్రకం

హరిద్రా ఖండయుక్తంచ పంచలోహం చ వేష్టయే
తస్యధారణ మాత్రేణ సభా స్తంభన కారకః॥

అమావాస్య ఆదివారం అర్ధరాత్రివేళ వాకుడు... పూజించి, దానివేరును తెచ్చి. ఆవుపాలతో శోధనచేసి... రోజులపాటు శాస్త్రోక్తవిధానాన పూజాదికాలు గావించవ... అనంతరం పసుపుకొమ్ముతో కలిపి పంచలోహాలతో ... బడిన తాయీదునందు బెట్టి ధరించిన యెడల సభలలో ప్ర... లను స్తంభింప చేయగలరు.

## 47. విద్వేషణకు మూలికలు

శ్లో॥ పుష్యార్కే నింబమూలంచ అనూరాధే వట మూల...
అర్కం భానుహస్తాచ ధుత్తూరం శని సప్తమీ
సంగ్రాహ్య సుపహామూలం మహీపుత్రశ్చ ...
హానంవనామముచ్చార్య కారయే ద్వైరకారణం॥

పుష్యార్కయోగంలో వేపవేరు, అనూరాధయోగం... మర్రివేరు; హస్తార్కయోగంలో తెల్లజిల్లేడువేరు, సప్త... శనివారం నల్లఉమ్మెత్తవేరు, విశాఖామంగళవారం నల్ల వా... వేరు విధివిధానంగా తెచ్చి నీడలో యెండించి-ఎవరెవరి పే... చదువుతూ హావనంచేస్తే-ఆ చదివబడినపేర్ల వారు పరస్ప... కలహాసక్తులైపోతారు

శ్లో॥ మార్జాలీభృగువారేచ పక్షిపాదం రవేర్దినే
ఉభయోశ్చర్మకేశైశ్చ పాదయేద్ర సబిందవః
ద్వేషయంత్యుభయోర్మర్త్యో నిధనాంతం పున...



శుక్రవారంనాడు పిల్లి అడుగును, ఆదివారంనాడు పిట్ట కాలును తెచ్చి - కలహించుకోవలసిన యిరువురిలో ఒకరితలపై ఒకదాని రసము, రెండవవారి తలపై మరియొక రసమును పిండినట్లయితే - ఆ పిండబడిన వారిద్దరూ ఆ మరణాంతం అలా కలహించుకుంటూనే వుంటారు.

## 48. నాగకేసర వేరు - నెల్లిచెట్టు వేరు

శ్లో॥ కంచనా కణికా మూలే సమాదాయ రవేర్దినే
ఖానేపానే ప్రదాతవ్యం విద్వేషణం నిశ్చయం॥

ఏదైనా ఒక ఆదివారంనాడు నాగకేసర వేరునీ, జెల్లిచెట్టు వేరునీ తెచ్చి, నీడలో యెండించి-విడివిడిగా చూర్ణంచేసి-ఒకరికి ఒక మూలికాచూర్ణము, రెండవవారికి మరియొక మూలికా చూర్ణము యిచ్చినచో వారు పరస్పర విద్వేషులయ్యెదరు.

## 49. ఇతర విద్వేషణా మూలికలు

శ్లో॥ కాకీకరీరవృక్షాఖ్యం మూలే సంగ్రాహ్య పర్వణి
గృహాచనస్థిపేన్మార్తా అన్యోన్యం ద్వేషకారిణం॥

అమావాస్య ఆదివారంనాడు చిత్రమూల ఓమఫేము లికనూ, వెలుతురుచెట్టుయొక్క మూలికనూ - విధివిధానంగా తెచ్చి-వాటిని పూజించి ఆ పిమ్మట - ఎవరిమధ్య ద్వేషాలు అంకురించాలో వారి వారి యిండ్లలో రహస్యంగా పెడితే-ఆయా యిండ్లలో వారు పరస్పరం ద్వేషించుకుంటారు.

శ్లో॥ రుద్రేంద్రాగ్న్యసురాణాంచ నిఃఖరిష్ట ఫలేత్రయాః
చతురంగుళమానాంశ గ్రాహయేత్ సమిదాంశ...

గోత్రనామ సముచ్చార్య రాత్రౌ హుతేచ్ఛితాగ్నిషు
ఏవం భౌమేచ కర్తవ్యం ద్వేషం జాయేత నిశ్చయం॥

ఆర్ద్రా నక్షత్రంలో వేపచెట్టును, విశాఖా నక్షత్రంలో కుంకుడుచెట్టును, మూలా నక్షత్రంలో ప్రేంఖణపుచెట్టును యొక్క-నాలుగంగుళాలు నాలుగే అంగుళాల నిడివిగలపుల్లలు-వేపవి 33, కుంకుడువి 34, ప్రేంఖణానివి 33-మొత్తం 100 పుల్లలు తేవాలి. అవి క్రింద నేలమీద పడకూడదు సుమా! అనంతరం ఒక మంగళవారంరాత్రి శవం కాలుతున్న అగ్నిని తెచ్చి, ఊరి బైట హోమంపెట్టి-ద్వేషం కలగాల్సినవారిగోత్రనామాలతో ఆపుల్లలను విలోమానులోమాలుగా హోమం చేసినట్లయితే. ఆ వ్యక్తులు తప్పనిసరిగా విద్వేషులైపోతారు.

శ్లో॥ నామమేకంతు సంకల్ప్య సింహేమూలే ధనిష్ఠకే
పూషాదద న్తికా మూలే సంకల్ప్యైం తదన్యనామై
ద్వయోః పూజయేద్విప్రా సమాకర్ష్య సమూలకం
దశాహంశుష్క-వత్కృత్వా రాత్రేధస్మంచకారయేత్
ఓమష్టీ అవస్థామివ వైరిణో భవతి ధ్రువం॥

ధనిష్ఠా నక్షత్రం పూర్తిగా వున్నరోజున అడ్డసరం చెట్టుదగ్గర ఒకరిపేరుతో సంకల్పపూర్వకంగా పూజచేయాలి. దానిని వ్రేళ్లతో సహా పెకలించి తేవాలి. అలాగే రేవతీ నక్షత్రం పూర్తిగావున్నరోజున దంతిచెట్టు యెదుట రెండవవ్యక్తి యొక్క- గోత్రనామములను సంకల్పించి పూర్వమువలె పూజించినపిదప దానినికూడా సమూలంగా తెచ్చి - ఆరెండింటినీ పది



రోజులు యెండబెట్టి ఆర్ద్రానక్షత్రం పూర్తిగా వున్నరోజున రాత్రి ఊరిబైట-స్మశానాగ్ని కృత అగ్నిగుండమున గోత్రనామ యుత సంకల్ప పూర్వకముగా ఆ రెండిటినీ హోమము చేసినయెడల-వారిరువురును దారుణమైన శత్రువు లయ్యెదరు.

## 50. శ్వేత ఈశ్వరీ మూలిక

శ్లో॥ ఈశ్వరీ శుక్ల వర్ణాత్ మూలం సంగ్రాహ్య పర్వణి
తస్యధారణమాత్రేణపర్వ(రాప)గృహ్యచ్చాటనంభవేత్ ॥

అమార్క-యోగంలో-విధివిధానంగా తెల్ల ఈశ్వరీచెట్టు వేరును తెచ్చి, పూజించి-దానిని ధరించినా - ఇంట్లో వ్రేలాడగట్టినా-అక్కడసర్పములు దూరముగా తొలగిపోవును.మరియు ఆ యిల్లు ఉచ్చాటనా క్రియలకు యోగ్యమైనదవుతుంది.

## 51. తంత్ర పత్ర లక్షణము

శ్లో॥ సాగ్రాణి రంధ్రహీనాచ ఉచ్ఛిష్టానతు కీటకాః
కోమల రసయుక్తానాం స్వీయలక్షణ లక్షితం॥

ఇట్లు సాధనాదులయందుపయోగించుపపత్రములైననూ చివరిభాగములు కలిగియుండవలెను. పురుగులు మొదలగు వానిచే కొరకబడరాదు. రంధ్రాదులుండరాదు. మృదువుగా వుండాలి. పిండితే రసం కారేలావుండాలి. అలా రసహీనమైన పత్రములుగాని, మృదుత్వంలేని పత్రములుగాని, ఆయా నిర్ణీత కాలములందుకాక యితరవేళలందు కొన్నవిగాని పనికిరావు. ముఖ్యముగా-కొన్ని పత్రములు, కొన్ని మూలికలు అస్సలు పనికిరావని తెలుసుకోగలరు.

## 52. సరస్వతీ ఆకు ఉపయోగించే విధానం

"ఓం ఐం శ్రీం వాగ్వాదిని సరస్వతి మమ జిహ్వాగ్రే వద వద
మాం సర్వవిద్యాం దేహి దేహి స్వాహా"

అనే మంత్రాన్ని 108 సార్లు ఏకాగ్రచిత్తంతో జపించి-

నదిలో దిగి-బొడ్డులోతు నీళ్లలో నిలబడి-నూరిన సరస్వతీ ఆకు లేహ్యమున్న గుడ్డమూటను తీసి-మనసులో మంత్రము జపించుచు ఆ ఆకురసమును పిండుకొని త్రాగవలెను.

## 53. దుష్టులను తరిమే టేకు మూలిక

శ్లో॥ తైదర్య మూలమాదాయ ఉపవాసస్య పర్వణి
గ్రామాదే స్థాపితేచైవ దుష్టముచ్చాటనం తిథౌ॥

సూర్యగ్రహణసమయంలో టేకుచెట్టును విధివిధానంగా పూజించి - శాస్త్రపరంగా దాని వేరును తెచ్చి - ఆ వేరును గ్రామం పొలిమేరలో స్థాపించినట్లయితే - గ్రామంలో వున్న దుష్టులు వారికివారే గ్రామాంతరాలకు వెళ్ళిపోతారు.

## 54. దుష్టగ్రహోచ్చాటనకు జిల్లేడు మూలిక

శ్లో॥ శ్వేతార్క మూలమాదాయ అమాయ మర్కవాసరే
ప్రతిమాం కారయేచ్ఛక్తిం గ్రామమధ్యేచ స్థాపయేత్
పూజాం కృత్వార్చయేద్దేవీ నిశాయాం బలిమాహరేత్
మారీమసూరికాదీనాం శీఘ్రముచ్చాటనం భవేత్॥

అమావాస్య ఆదివారంనాడు తెల్లజిల్లేడువేరు తెచ్చి- ఆ వేరును శక్తిరూపముగా ప్రతిమను చేసి గ్రామమధ్యంలో స్థాపించాలి. తదుపరివచ్చే ఆదివారంనాడు దానికి పూజలుచేసి-



11)

రాత్రివేళ బలిని యిచ్చినట్లయితే - ఆ గ్రామాన్ని పీడించే - మారీ, మసూచీ, బ్రహ్మరాక్షసి మొదలైన దుష్టగ్రహాలన్నీ గ్రామం వదలి వెళ్ళిపోతాయి.

## 55. ఆయుధాలనుండి రక్షణకు విష్ణుక్రాంత

శ్లో॥ పుష్యార్కేణ సమాధృత్వా, విష్ణుక్రాంతా సమూలకం
శిరసాయాం బాహుమూలేచ ధారయేత్ శస్త్రరక్షణం॥

పుష్యమీనక్షత్రయుక్త ఆదివారంనాడు విధివిధానంగా విష్ణుక్రాంతవేరును తెచ్చి పూజించి శిరస్సున ధరించినయెడల ఆయుధములు సాధకుని బాధించలేవు.

## 56. రక్షా కవచం

శ్లో॥ శ్రీదేవీ జయప్రదాచ సావిత్రీ గాయత్రీ స్తథా
జ్యోతిర్లక్ష్మీ ప్రభాచైవ సప్తైతే క్షేమకారకాః॥

బిల్వ, జమ్మి, మోదుగ, చండ్ర, మిరపతీగె, అరటి- ఈసడు ఓషధీమూలికలూ సర్వవేళలా క్షేమం కలుగచేస్తాయి. కాబట్టి-ఈఓషధీమూలికలను విధించబడిన తిథి, వార, నక్షత్రాదులతో కూడిననాడు విధివిధానంగా తెచ్చి-ధరించడం సాధకునకు మంచిదని తాత్పర్యం.

## 57. శుభా శుభ జ్ఞాన మూలికలు

శ్లో॥ అలాబుమూలికా పుష్యే తథా సర్పాక్షీ మూలికా
సంగ్రాహ్యపూజయేద్విప్ర రక్తసూత్రేణవేష్టయేత్
ప్రత్యహంమూర్ధ్నింబధ్నంతో వదత్యేవశుభాశుభం॥

పుష్యార్కయోగంలో ఆనప(సొర), సర్పాక్షి వేరులు తెచ్చిపూజించి-ఎర్రనిదారంతో కట్టి అట్టి అదియెప్పుడూ క్రింద

పడకుండా నిత్యం తలపైనే ధరించే వ్యక్తి - ఇతరుల గురించి సమస్త శుభాశుభవిషయములను చెప్పగల శక్తిమంతుడగును.

## 58. అన్ని ప్రయోగాలకూ విరుగుడు

శ్లో॥ శ్వేతార్క-మూలమాదాయ నిశాయాం భానుపర్వణి
ఉదగ్రగంధ్యృతం శ్రేయంకారయేత్ ప్రతిమాంశివమ్
పూజాంతేస్థాపయేద్ద్వారే ప్రయోగోపహారంశుభం।

అమావాస్య ఆదివారంఅర్ధరాత్రివేళ తెల్లజిల్లేడుచెట్టుకు శాస్త్రోక్తంగాపూజించి ఉత్తరదిక్కు-కు పోరియున్నదీ, లావైనదీ, ముదరదీ అయినవేరును పెద్దదానిని తెచ్చి, దానిపై శివమూర్తి రూపాన్ని చెక్కించి ఆ ప్రతిమను-ఆరాధించి-దానిని గృహము నకు సింహద్వారము ముందర పాతివేసినట్లయితే-ఎంత గొప్ప మాంత్రికులుచేసిన ఎంతటి క్షుద్ర ప్రయోగాలైనా సరే ఎందుకూ కొరగాకుండా పోతాయి. ఇంటిల్లిపాదీ సుఖంగా జీవిస్తారు.

## 59. గారమూలిక

శ్లో॥ సమూలం ఇంగుదీంగ్రాహ్య-బంధయేద్ద్వారతోరణే
సర్వోపద్రవనాశాని-సూతికా రక్షణం శుభం॥

వేళ్లతో సహా గారచెట్టును తెచ్చి, బాలెంతరాలున్న యింటిద్వారానికి తోరణంలాకట్టినట్లయితే-సర్వోపద్రవాలూ తొలగిపోతాయి. బాలెంత, బిడ్డా కూడా సుఖంగా వుంటారు.

## 60 క్రాంతత్రయ మూలికలు

శ్లో॥ అశ్వక్రాంతే రథక్రాంతే విష్ణుక్రాంతాచ మూలికా।
శివబ్రహ్మ హరిర్తారే గృహీత్వా విధివ త్క్రమాత్



మూర్తిత్రయాత్మకంశ్రేయంపూజయేద్భాగ్యవర్ధనం ॥

అశ్వక్రాంతామూలాన్ని ఆరుద్రానక్షత్రంలోను, రథక్రాంతపువేరును రోహిణీనక్షత్రంలోనూ, విష్ణుక్రాంతవేరును శ్రవణానక్షత్రంలోనూ-తెచ్చి-సాధకుడు-సర్వదా శుభప్రదమైన తిథి వార నక్షత్ర యుక్త లగ్నాన ధనస్థానంలో వుంచి, నిత్యం పూజించినట్లయితే ధనవృద్ధి కలుగుతుంది. వృద్ధిచెందిన సంపద స్థిరమై వుంటుంది.

## 61. పిట్ట పారు దోషాలకు నెమ్మి మూలిక

శ్లో॥ రథద్రుమమూల మాదాయ హస్తాయా మర్కవాసరే
శుష్కే శిశుగళేబధ్వా పక్షిదోష వినాశనం॥

హస్తా నక్షత్ర యుక్త ఆదివారంనాడు - విధివిధానంగా నెమ్మిచెట్టువేరును తెచ్చి. పూజించి-ఎండిపోతూన్న శిశువుల మెడలో కట్టినట్లయితే - సమస్తమైన పక్షి (పిట్ట. పారుడు) దోషాలూ నశించి-శిశువులు పుష్టిగా వుంటారు.

## 62. కామెర్లను హరించే ఝుటామూలిక

శ్లో॥ ఝుటామూలంసమాదాయఖండఖండంచకారయేత్
ఖండాని షోడశైర్యుతం మాలాంకృత్వా రవేర్దినే
కంఠేన ధారయేన్మాలా కామిలా తస్య నశ్యతి॥

నేల ఉసిరిగచెట్టుయొక్క మూలికను తెచ్చి ముక్కలు చేసి - పదహారుముక్కలు ఒక మాలగా చేసి, పసుపురాసి, ధూపంవేసి, ధరించినట్లయితే, స్త్రీపురుషవయోభేదంలేకండా-ధరించిన వారందరికీ కామెర్ల వ్యాధి నశించిపోతుంది.

## 63. వివాదజయానికి శిఖిమూలిక

శ్లో॥ మార్గశీర్షేచ పూర్ణాయాం శిఖిమూలంతు బంధయేత్
బాహౌ శిరసి వాధార్యం వివాదే విజయీ భవేత్॥

మార్గశిరమాస పౌర్ణమినాడు మయూరశిఖ వేరును అనగా - కుసుమకూరయొక్క వేరును విధివిధానంగా తెచ్చి పూజించి కుడిచేతి దండముగాని, తలనుగాని ధరించినచో వివాదములందు జయం కలుగును

## 64, సరకార్య జయంకరి శ్వేతగుంజా మూలిక

శ్లో॥ గృహీత్వా పుష్య నక్షత్రే శ్వేతగుంజీయ మూలకం
ధారయేద్దక్షిణే హస్తే కృతం కార్యే జయంభవేత్

పుష్యమీనక్షత్రయుక్తమైన శుభదినాన - తెల్లగురివింద వేరును విధివిధానాన తెచ్చి పూజించి కుడిచేతికి ధరించినట్లయితే ప్రయత్నించే ప్రతికార్యమూ విజయవంతమౌతుంది.

## 65. వాదనావిజయానికి సుదర్శనమూలిక - గంజాయిమూలిక

శ్లో॥ కరేసుదర్శనామూలం జయాయాం ముఖమేవచ
రాజాధిరాజసభేషు వివాదే విజయీభవేత్॥

సాధకునకు అనువైన శుభముహూర్తమందు విధివిధానంగా తెచ్చిన సుదర్శనచెట్టు మూలికను చేతికి ధరించినా లేదా గంజాయి మూలికను నోట పుక్కిలించి పెట్టినా - రాజసభ వివాదాలలో విజయం లభిస్తుంది.

## 66. విష్ణుక్రాంత - వాకుడు మూలికలు

శ్లో॥ శ్వేతాపరాజితామూలం హస్తగ్గంధారయేద్బుధః
శ్వేతబృహతీమూలంచ హస్తగ్గం వా(పుష్యేకృత్)॥



తెల్లశంఖుపుల (విష్ణుక్రాంత) వేరును చేతికి ధరించిన వారినిచూస్తే ఏనుగులు భయపడతాయి. వాకుడువేరు చేతికి ధరించినవారిని చూస్తే పులులు భయపడతాయి.

## 67. తేలుభయాన్ని వారించే ఉత్తరేణి మూలిక

శ్లో॥ గృహీత్వా శుభదశాయాం అపామార్గస్య మూలకం
ధారయే ద్దక్షిణే హస్తే వృశ్చికానాం భయం నహి॥

శుభనక్షత్రంలో ఉత్తరేణివేరును విధివిధానంగా తెచ్చి పూజించి, కుడిచేతికి ధరించితే - తేళ్లవలన బాధలు ఉండవు.

## 68. సర్పభయం తొలగించే తిప్పతీగె వేరు

శ్లో॥ గృహీత్వా పుష్యనక్షత్రే అమృతామూలకం హరేత్
తన్మూలం ధారయేత్కంఠే సర్పబాధాభయం నహి॥

పుష్యమీ నక్షత్రయుక్త శుభదినాన - తిప్పతీగెయొక్క వేరును విధివిధానాన తెచ్చి, ధూప దీప నైవేద్యాది లిచ్చి దండగా నిర్మించి కంఠాన ధరిస్తే పాములవల్ల బాధలు గాని, భయాలు గాని వుండవు.

## 69. చూపరులకు భయంగొలిపే సోమమూలిక

శ్లో॥ రుద్రేందు పర్వయోగేన గృహీత్వా తంత్రికా శుభా
రుద్రాహం పూజయేన్నిత్యం బలిందద్యాచ్చ రేసిశిః
కంఠేన ధారయేన్మర్త్యో సహా। సాయుత రూపవాన్
పరసైన్య భయావహో శత్రుసైన్య. పలాయనం॥

ఆర్ద్రానక్షత్రంతో కలిసివచ్చిన అమావాస్యసోమవారం నాడు, అన్నివిధాలైన శుభలక్షణాలూ వున్న తిప్పతీగెనువిధి

విధానంగా తెచ్చి, 11 రోజులు పూజించాలి. ఆఖరిరోజు ... బలినియిచ్చి ఆ తీగను ఒక దండలాగా కంఠంలో ధ... యుద్ధమునకు వెళ్ళినట్లయితే – శతృవులకా సాధకుడు అ... ఎక్షల రూపాలుగా కనుపించుతాడు. భయం కలిగించుతా... శతృసేనలు భయపడి పలాయనం సాగిస్తాయి.

## 70. దొంగలను తరిమే మూలిక

శ్లో॥ కటుశ్రీమూలమాదాయ దివామధ్యేఽర్క-పుష్యకే
సప్తమీ విష్ణుక్రాంతాచ పౌర్ణమ్యాం తేజసీ తరా
మూలత్రయంగృహేబధ్వా తస్కరోచ్చాటనంభవే...

పుష్యమీ ఆదివారంనాటి మధ్యాహ్నం మెరుప... వేరును, శుక్ల సప్తమీ మధ్యాహ్నం విష్ణుక్రాంత మొ... పౌర్ణమినాటి మధ్యాహ్నం చాగచెట్టువేరు విధివిధా... తెచ్చి శాస్త్రీయవిధానంగా పూజించి, ఆ మూడు మూలికల కలిపి గృహద్వారానికి కట్టినట్లయితే-ఆ యింటిల ప్రవేశిం... చిన దొంగలు ఎట్టి దుష్టత్వాలూ చేయకుండానే–అకారణ... దూరంగా వెళ్ళిపోతారు.

శ్లో॥ అంగారాగ్నే చితాభస్మం గృహీత్వా సర్షపైర్యు...
రాత్రౌ వికార్య గేహేషు విద్వేషం భవతి ధృవ...

మంగళవారంనాడు శవాన్ని కాల్చే చితిలో ... ఆవాలుజల్లి అవి భస్మం అయిన పిదప, చితాభస్మ... తెచ్చి రాత్రివేళ - ఏ రెండు యిళ్ళమీద జల్లితే ఆ ... యిళ్ళలోనివారూ పరస్పరం కలహించుకుంటారు.

# 9. తంత్రప్రకరణము

## స్తంభనోచ్చాటనా విధులు

### 1. శిలావిధి

శ్లో॥ శిలాద్వయం సమాదాయ నిశాయాం మర్క-వాసరే
స్వయమేకేన సంగ్రాహ్యం ప్రేతవేశ్మని స్వేతథా
గోత్రనామం సమాలిఖ్య పూజయేచ్ఛిలయుగ్మకం
స్థాపయేద్మార్గ మధ్యేచ గమన స్తంభనం భవేత్॥

ఆదివారం అర్ధరాత్రి ఒంటరిగా రుద్రభూమికి వెళ్ళి స్వయంగా రెండు తెల్లటిరాళ్లను యేరి తెచ్చి, వాటిపై పసుపుతో సాధ్య గోత్రనామాదులు లిఖించి పూజించిన–అ రెండు రాళ్లను ఏమార్గమున కిరుప్రక్కలా పాతిపెట్టుదురో ఆ మార్గమందా సాధ్యుడు నడువ నసాధ్యత (స్థంభనం) సిద్ధించును.

### 2. బదనికా విధి

శ్లో॥ అశ్వత్థ వృక్షమారుహ్య పుష్యమాం రవివాసరే
సంగ్రాహ్య విధివద్బంధ్నా పూజయేత్పితకుసుమైః
ప్రేతవస్త్రేణ సంవేష్ట్య స్థాపయేద్వాహనాంతరే
నచరేద్వాహనం తస్య స్తంభనం తంత్ర మద్భుతం॥

పుష్యార్క-యోగంలో రావిచెట్టుపైకెక్కి దాని బదనికను విధిపురస్సరంగా తెచ్చి పసుపురంగుగల గంధ పుష్పాదులతో పూజించి, శవానికి కట్టిన వస్త్రంలో చుట్టి, దానిని ఏ వాహనంలో యిరికించితే ఆ వాహనంయొక్క గమనం స్తంభిస్తుంది.

## 3. ఆస్తికా విధి

శ్లో॥ అస్తికీలం సమాదాయ గార్ధభస్య త్రి...ంగుళం
నిక్షిప్య భామవా శేషు... స్తంభన ముచ్యతే॥

ఏదైనా ఒక మంగళవారంనాడు గాడిదవంటినుంచి ... అంగుళాల పొడవైన ఒకే బొమికెను తెచ్చి మండే అగ్నిలో వేస్తే-ఆ అగ్నిని ఎంత ప్రజ్వలించినా మండదు. దీనిని అగ్ని స్తంభన తంత్రాలలో ప్రసిద్ధంగా చెబుతారు.

## 4. మేదా విధి

శ్లో॥ సూకరస్య వసాశ్లేష్మం కర్పూరేణ మిశ్రితం
కాయేన లేపయే ద్విప్రా అగ్ని స్తంభన కారణం॥

సీమపంది క్రొవ్వును తెచ్చి తగుమాత్రంగా కర్పూరం కలిపి-వంటినిండా పూసుకుని అగ్నిలో ఎంతతిరిగినా ప్రమాదం కలగదు.

## 5. చితాభస్మ విధి

శ్లో॥ చితాభస్మం సమాదాయ అమార్కే-వా రవేర్దినే
గోత్రనామ సమాయుక్తం లేపయే ల్లింగమూర్ధని
నిశాయామేవ త్రిదినం కుర్యాదుచ్చాటనం భవేత్॥

అమార్క-యోగంలోగాని, సాధారణ ఆది-యోగంలో గాని-చితాభస్మం తెచ్చి గోత్రనామయుతంగా-శివాలయంలో లింగానికి దానిని లేపనం చేయాలి, అలా మూడు రాత్రులు చేస్తే ఉచ్చాటనం సంభవిస్తుంది.

శ్లో॥ హస్తార్కే-సహదేవీంచ సమూలం చూర్ణ యేన్నరః
ఖానేపానే ప్రదాతవ్యం వశీకరణ ముచ్యతే॥



హస్తా నక్షత్రంతో కూడిన ఆదివారంనాడు సహదేవీ వృక్షాన్ని సమూలంగా తెచ్చి నీడను ఎండించి-చూర్ణంచేసి, ఆ చూర్ణాన్ని ఎవరికైనా ఆహార పానీయాదులలో కలిపి యిచ్చినట్లయితే-ఆయిచ్చినవారికి పుచ్చుకున్నవారు వశులై పోతారు.

శ్లో॥ గౌరసర్ష పమాదాయ హేరండ తైలమిశ్రితం
వికీర్యత్కోపసమాప్తైః శాంతిం కరోతి నిశ్చయం॥

గోధుమరంగువంటి రంగుగల (గౌర) ఆవాలను తెచ్చి, ఆముదంలో కలిపి-సాధకుని యందు కోపముగా నున్నవారిపైన చల్లినచో-వారికోపము శాంతించి-సాధకునికి వశ్యులయ్యెదరు. గౌరవర్ణపు ఆవాలు దొరికితే-ఆ తర్వాత యీ తంత్రానికి ఓ చిన్న పురశ్చరణ కూడా వుంటుందని మర్చిపోవద్దు.

శ్లో॥ మయూరశిఖ మాదాయ గురుపుష్యే విధానతః
సాధ్యనామ సమాయుక్తం ధారణం కంఠదేశకే॥

పుష్యమీనక్షత్రంతో వచ్చిన గురువారంనాడు మయూరశిఖని శాస్త్రీయంగా తెచ్చి ఎవరిని వశపరచుకోవాలో వారి పేరును మయూరశిఖపై వ్రాసి, తాయీజులోవుంచి, కంఠానధరిస్తే చాలు-ఆ ఓషధికి జతపరిచిన పేరున్న వ్యక్తి - తాయీజును ధరించిన వ్యక్తికి వశ్యుడై మెలగుతాడు.

## 6. బీజలక్షణం

శ్లో॥ నోచ్ఛిష్టంకీరజాలానాం సుపక్వం ఫలసంయుతం
భూమ్యాంపతితే శ్రేష్ఠం యథాకాలశ్చ సంభవాః॥

చిలుకలు మొదలైన వాటిచేత ఎంగిలికాబడనివీ- అరముగ్గిన పండ్లయందుండేవి, ప్రకృతి ధర్మరీత్యా-పసకాలంలో

పండాల్సినవి ఆయా కాలంలోనే పండేచెట్లకు చెందినవీ-భూమి మీదపడకుండానే సంగ్రహించినవీ అయినవి త్రాలుమాత్రమే ఫలితములనుయిస్తాయి. ఇతరములు ఫలముల నీయజాలవు.

## 7. మూలిక

శ్లో॥ ఓషధీ ఏకశ్చజాతా అన్యేషు బహవస్థితాః
సిద్ధౌషధీ మితిజ్ఞేయం సర్వ శ్వేతో (?) పంచకం॥

అనేకరకములైన ఓషధులు విపరీతముగా వుండి - వాటి మధ్య తాను ఏకాకిగా వున్నదీ, ఏ దిశను చూసినా పదిమైళ్ల దూరంలోపల అటువంటి స్వజాతి ఓషధిలేకండావున్నదీ అయిన ఓషధి (మూలిక) ని సిద్ధ ఓషధి అంటారు. అనగా తంత్రంలో ప్రయోగించిన వెంటనే శక్తినిచేస్తుందని అర్థం. కాబట్టి సాధకులు సర్వదా అలాంటి మూలికలు సాధించడానికే ప్రయత్నించుచుండాలి.

## 8. ఉచ్చాటనం

శ్లో॥ పాషాణద్వయ మాదాయ శివాంతికే రవేర్దినే
సుమంగలీమృతా భౌమేదాహయే త్తచ్చితాగ్నినా
రిపుగృహే ప్రతిష్ఠాప్య సద్యోద్యుచ్చాటనం భవేత్॥

ఆదివారంనాడు శివాలయమందలి రెండు రాళ్లు తెచ్చుకోవాలి. ఏదైనా మంగళవారంనాడు చనిపోయిన ముత్తైదువ యొక్క శవంతో బాటుగా ఆ రెండురాళ్లనూకూడా స్మశానానికి తరలించి, శవంతోబాటుగా వాటినికూడా దహింపచేయాలి. అనంతరం ఆ రాళ్లనుతెచ్చి శత్రుగృహంలో రహస్యంగా వుంచినట్లయితే, శత్రువు యిల్లువదిలి వెళ్ళిపోతాడు.



శ్లో॥ శాలీచూర్ణ సమాయుక్తం పాషాణత్రయ సంయుతం
అమార్కే పుత్తలీంకృత్వా పూజయేదర్ధరాత్రకం
గోత్రనామ సమాయుక్తం ఖనయేద్రుద్రభూమిషు
శత్రూణాంచి త్తచాంచల్యే శీఘ్రముచ్చాటనం భవేత్॥

అమార్క యోగాన అర్ధరాత్రి శాలీచూర్ణం-పాషాణత్రయం కలిపి శత్రురూపమైన బొమ్మనుచేసి - దానికి శత్రువు యొక్క గోత్రనామాదులు జతచేసి-విధివిధానంగా పూజించి, ఆ బొమ్మను స్మశానంలో పాతిపెట్టినట్లయితే-శత్రువు యిల్లూ వాకిలీ వదలి వెళ్ళిపోతాడు.

శ్లో॥ బ్రహ్మదండీ చితాభస్మం గృధ్రాండంచసితార్కకం
ప్రయత్నేన సమాదాయ గ్రహణే పర్వణే క్రమం
సర్వమేకం కుర్యాద్భస్మం భౌమవారేచ రాత్రకం
తద్భస్మం ప్రక్షిపేదంగే దేశభ్రమణ కారణం॥

గ్రహణసమయంలో బ్రహ్మదండిసమూలమును, చితాభస్మమునూ తెచ్చి-అదేవిధంగా అమావాస్య ఆదివారంనాడు గ్రద్దగుడ్డునూ, తెల్లజిల్లేడుచెట్టుమూలమునూ గొనిరావలెను. తదనంతరంవచ్చే మంగళవారంరాత్రి-పైనాలుగిటినీభస్మంచేసి దానిని భద్రపరచుకోవాలి. ఎప్పుడైనా మరీఅవసరమైనప్పుడూ శత్రువు మరీప్రజాకంటకుడై పోయినప్పుడూ-ఈభస్మాన్ని శత్రువు యొక్క తలపై చల్లి తేచాలు-ఆ శత్రువుదేశాలపాలై పోతాడు.

## హెచ్చరిక

ఈ తంత్రంలో సాధకుడు శాస్త్రపరిచయం లేకండా ప్రవర్తించినా-ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా-శత్రువుకన్న ముందు తనే దేశాలట్టిపోయే ప్రమాదం వుంది.

# 9. కుటుంబోచ్చాటనం

శ్లో॥ సర్పమేకం హనేదర్కే దాహయేద్బ్రహ్మదండినా,
తద్భస్మం ప్రక్షిపేద్గేహే కుటుంబై స్సహాగచ్ఛయేత్।

అమావాస్య అర్ధరాత్రినాడు త్రాచుపామును చంపి దాని బ్రహ్మదండిసమిధులతో కాల్చి ఆబుగ్గిని-ఏయింట్లో జల్లి ఆ యింటియజమాని సకుటుంబంగా దేశాలపాలై పోతాడు

శ్లో॥ పక్షిద్వయం సమాదాయ గారుడం అర్కపర్వణి
శత్రునామం లిఖేత్పశ్చాత్ శ్వేతసూత్రేణ వేష్టయేత్
నిశాయాం ప్రక్షిపేద్భూమౌ నైరృత్యాం శత్రువేశ్మని
దేశాంతరగతం భవేద్దారాపుత్రసమన్వితం॥

అమార్కయోగంలో గరుడపక్షి యొక్క రెండు రెక్క యందలి యీకలనూ తెచ్చి వాటిపై శత్రునామాన్ని వ్రా రెండు యీకలనూ కలిపి తెల్లదారంతో చుట్టి-పూజించి-రా వేళ శత్రుగృహంలోని నైరుతిమూల పాతిపెట్టినట్లయితే. శత్రువు సకుటుంబంగా దేశాపట్టిపోతాడు.

శ్లో॥ సర్షపం శ్వేతవర్ణంచ రజస్వలా రక్తమిశ్రితం
ప్రేతాగ్నినా కుర్యాద్భస్మం నిశాయామర్కవాస
దేహే గేహే క్షిపేద్భస్మం భ్రమణంచ జగత్త్రయ

తెల్లఆవాలను-రజస్వలా (స్త్రీ)యొక్క మైలరక్తాన ఆదివారంరాత్రివేళస్మశానాగ్నిలో కాల్చి బూడిదచేసి-వా శత్రువు శరీరంపైగాని-యింట్లోగాని జల్లితే- శత్రువు ని లేకండా దేశద్రిమ్మరి అయిపోతాడు.



# 10. జలచర మారణం

శ్లో॥ సమూలం బ్రహ్మదండీ చ భస్మంకృత్వా శవాగ్నినా
జలే నిమజ్జయేద్భస్మం నాశం యాత్యంబుసంస్థితాః॥

సమూలకంగా పెళ్లగించి తెచ్చిన బ్రహ్మదండిచెట్టును శవాగ్నిలో కాల్చి బూడిదచేసి, ఆ భస్మాన్ని ఎక్కడెక్కడి నీళ్లలో కలిపితే, అక్కడక్కడి జలచరాలన్నీ నశించిపోతాయి.

# 11. నిషేధధాలు

సమానా భగినీ మాతా భ్రాతృజాయా గురో స్సతీ
సద్గుణాశ్చ ప్రియః పుంసాం స్వగురుర్మాతృపిత్రయోః
స్వధర్మ నిరతా శ్శేషాః వ్రతదీక్షాచ మిత్రమాః
ధర్మహీనో యదికార్యే నవశ్యే త్సర్వమానవాః॥

ఈ తంత్రాలన్నీ యదార్థాలేగాని, తల్లి, చెల్లి, అక్క, సోదరపత్ని, గురువు, గురుపత్ని, తల్లిదండ్రులు, మంచివాళ్లు, ధర్మపరాయణులు, వ్రతయజ్ఞాది దీక్షాపరులు, ప్రాణస్నేహితులూ వీళ్లమీద-ఈ తంత్రాలను ప్రయోగించరాదు. అలా ప్రయోగిస్తే సాధకుడు తన శక్తిని కోల్పోతాడు.

శ్లో॥ అకృత్యా ఉపలబ్ధాంశ్చ దేశద్రోహ స్తథైవచ
జీవహింసా నిమిత్తే చాకర్షణం నలుసిద్ధియేత్॥

చేయరాని పనులు చేయడానికీ, దేశద్రోహాదుల నిమిత్తం, జీవహింసకు-చేసే ఆకర్షణాదులు శక్తిహీనాలౌతాయి.

శ్లో॥ స్వార్థయుక్తో నరోహీనో ఈర్ష్యాద్వేష సమన్వితః
ద్వేషణం న కరిష్యామి తత్ర తత్ర గుణేషు చ॥

చెడుతలపులు, నిండాస్వార్థం, ఏవో వ్యక్తిగతములైన తుచ్ఛ కారణాలతో తంత్రాలు చేయరాదు. అవన్నీ సాధకుని బలహీన పరుస్తాయి. ధర్మబద్ధమైన సత్కర్మ విషయంలో తంత్రమే తప్ప వేరుమార్గం లేదనుకున్నప్పుడు మాత్రమే చేయవలెను

శ్లో॥ ఏవం కృత్వా తథామర్త్యే స్తంభనం నచసిద్ధికమ్

ఉపర్యుక్తవిధంగా చెప్పిన మంచిని పెడచెవినిపెట్టి ఎవరైతే స్తంభనాదులు నెరవుతారో అవి వ్యర్థాలైపోతాయి.

శ్లో॥ గోదేవద్విజ ద్వేషీచ ప్రజాహానికరో నింద్యః
విశ్వాసరహితో మర్త్యే నకుర్యాచ్ఛాంతికం బుధః॥

గోవులను, దేవతలను, బ్రాహ్మణులను ద్వేషించేవాడూ, ప్రజలకు హానిచేసేవాడూ-విశ్వాసంలేనివాడూ అయిన మనిషికి శాంత్యాదులు చేయించకూడదు. అసలు ఈ శాస్త్రం బోధించకూడదు, బోధించినా మర్మాలను విప్పి చెప్పకూడదు.

## 10. వశీకరణములు

శ్లో॥ కరపాద నఖానాంచమలం తాంబూల పత్రకే
భౌమవారే ప్రదాతవ్యం నారీవశ్యకరం శుభం॥

ఏదైనా ఒక మంగళవారంనాడు-సాధకుడు తన చేతుల-కాళ్ళ-గోళ్ళనుండి మట్టిని తీసి-దానిని తాంబూలంలో వుంచి-ఆరోజే ఏ స్త్రీచేత తినిపిస్తే ఆ స్త్రీ సాధకునికి వశమై వుంటుంది.

శ్లో॥ లవంగం నిక్షేపేలింగే రాత్రిత్రయం ప్రయత్నతః
భౌమవారే ప్రదాతవ్యం సద్యోవశ్యతి మోహితా॥



ఒక లవంగాన్ని - సాధకుడు తన మర్మాంగపు అగ్రభాగాన-మూడురాత్రులు ధరించాలి. అనంతరం ఒక మంగళవారంనాడు ఆ లవంగాన్ని తాంబూలంలో వుంచి ఏ స్త్రీచేత తినిపిస్తే ఆ స్త్రీ ఆ క్షణంనుండే సాధకునకు వశ్యురాలై వుంటుంది. కాని, పై శ్లోకంలో "ప్రయత్నతః" అని వుంది. అంటే 'అతి కష్టంమీద' అని అర్థం. అనగా-లవంగాన్ని లింగాగ్రాన మూడు రాత్రులపాటు అతికష్టంమీద ధరించగలిగితే అని అర్థం. తీరా కష్టపడి స్త్రీని వశీకరించుకున్నాక-పాపం! సాధకుడు వైద్యుని దగ్గరకు వెళ్ళవలసివస్తే-అసలుకథ కేమోసంవస్తుంది. అందువల్ల పరిపూర్తి ఆరోగ్యం గలవారుమాత్రమే యీసాధనకు అర్హులు.

శ్లో॥ భూతాంగేషు మలంగ్రాహ్యం
సితాద్యాః ప్రత్యహం స్మృతమ్
తాంబూలే మిశ్రితం దత్వా
కామార్తా వశినీ స్త్రియః॥

శుక్రవారంనాడు మొదలు 4 రోజులకొక అంగమందలి మలం చొప్పున-అయిదు రోజులపాటు అయిదు అంగాల మలమును-సాధకుడు యే స్త్రీచేత తినిపిస్తే ఆమె సాధకునకు వశవర్తురాలవుతుంది.

శ్లో॥ సంభోగే పతనాద్వీర్యం వామపాదేన లేపయేత్
త్రివారం కుర్యాత్ తంత్రం ధూర్తభార్యావశంకరమ్।

పురుషుడు సంభోగవేళలో స్ఖలించిన వీర్యాన్ని గ్రహించి భార్య ఎడమ అరికాలికి లేపనంచేయాలి. ఇలా 3సార్లు చేస్తే ఎటువంటి గయ్యాళిభార్యయైనాసరే4సాత్వికతను వహిస్తుంది.

శ్లో॥ శుక్లేందు ప్రథమాతిథౌ నిశాయా మాద్యయామకం
పాదాంగుష్ఠద్వయం పీడ్య తస్య నారీవశంధ్రువం॥

శుక్ల పాడ్యమితో కూడిన సోమవారం రాత్రి మొదటి ఝామములో స్త్రీయొక్క రెండు కాళ్ళ బొటకన వ్రేళ్ళను త్రొక్కినట్లయితే-ఆ స్త్రీ వశ్యురాలై వుంటుంది.

శ్లో॥ శక్తిపీఠే అజారక్తే మిశ్రితం సాధ్యవస్త్రకం
శమీశాఖే దృఢం బధ్వా వశ్యం భవతి పర్వణి॥

గ్రామ దేవతలకు బలులు వేయడం జరగుతుంది. అలా (పూర్వం) బలిలో మేకను బలియిచ్చే వారు. ఎవరిని వశపరుచుకోవాలో-వారి తాలూకు వస్త్రం సంపాదించి-దానిని, అమ్మవారికి బలి వేసే మేకరక్తంలో తడిపి, అమావాస్యనాటి అర్ధరాత్రి జమ్మి చెట్టుకొమ్మకు ఆ వస్త్రాన్ని కట్టివేస్తే-ఆ చెట్టుకొమ్మకు ఆ గుడ్డ కట్టబడివున్నంతకాలం - ఆ వస్త్రం తాలూకు వ్య సాధకునకు వశమై వుండటం జరుగుతుంది.

శ్లో॥ గాలవశ్చమలం గ్రాహ్యం రోచనై స్సహమర్దితం
లలాటేతిలకం కుర్యాత్ నరనారీ వశంకరం॥

గాలవ(బొద్దుగ) చెట్టుయొక్క బంకను తెచ్చి, గోరోచనంలో మిశ్రితంచేసి, దానిని తిలకంగా ధరించేవారికి ఆడా మగా తేడా లేకండా మనుషులందరూ వశవర్తులై వుంటారు

శ్లో॥ సంగ్రాహ్య మంపిష్ఠంతు స్త్రీయాణాం స్నానకర్మణి
స్త్రీరూపప్రతిమాం కృత్వా నామగోత్రైశ్చ గర్భితం।
సంపూజ్యగంధపుష్పైశ్చ దాహయేత్ ఖదిరాగ్నినా
సద్యో ఆకర్షయా నారీ సత్యం శంకరభాషితం॥



స్త్రీ-స్నానార్థం వంటికి రాసుకొని నలుచుకోణగా నేల రాలిన నలుగుపిండిని తెచ్చి, స్త్రీరూప ప్రతిమనుచేసి-ఆకర్షింపబడవలసిన స్త్రీగోత్రనామములు ప్రతిమాగర్భమునందువ్రాసి గంధ పుష్పాదులతో పూజించి-రాత్రివేళ ఆ బొమ్మనుచంద్రకట్టెల నిప్పులపై కాల్చినట్లయితే - తక్షణమే వాంఛిత వనిత సాధకుని యందు ఆకర్షితురాలు కాగలదు.

శ్లో॥ సప్తపాదరజంగ్రాహ్యమార్గమధ్యేచ యోషితాః
పారదం రోచనం చైవ స్వీయరక్త సమన్వితం
గోత్రనామసమాయుక్తం ప్రతిమాంకారయేత్సుధీః
ఉపచారైశ్చ సంపూజ్య స్థాపయేద్వహ్నిగర్భిణా
సప్తాహంగమిషేతత్పశ్చాత్ నారీఆకర్షతిధ్రువం ॥

ఏ స్త్రీనిసాధించవలెనో, ఆ స్త్రీ నడిచివెళ్ళేమార్గమందు ఆమె అడుగుల దిగువ మన్నును - మొత్తము 7 అడుగులది గ్రహించవలెను. అనంతరం ఆ మట్టిలో తన రక్తం, పాదరసం గోరోచనం వేసి మర్దించి-ఆ స్త్రీ యొక్క బొమ్మగా మలిచి-గోత్రనామాదులు కూర్చి - వివిధోపచార విధిని పూజించిన పిమ్మట-ఎప్పుడూ ఆరిపోకుండా మండుతూండే పొయ్యికిఅడుగు భాగంలో ఆ బొమ్మను పాతిపెట్టినట్లయితే ఏడురోజులతర్వాత ఆ స్త్రీ సాధకుని యందు ఆకర్షితురాలు కాగలదు.

శ్లో॥ అమాకేమృత్తికాంగ్రాహ్యనదీ నాముభయోరపి
కేశవల్లీ రసేనైవ కారయే త్ప్రతిమాం శుభాం ॥
గోత్రనామసమాయుక్తే పూజయేద్భృగు పూర్ణిమా

నిధాయ ప్రతిమాంపాత్రే స్థాప యేద్రుద్రభూమిషు।
అర్కాహాంగతయేన్నారీ చంచలా భవతిధ్రువం
పశ్చాదాకర్షితా బాలా సాధకస్య సన్నిధిం

అమావాస్య ఆదివారం నాడు ఒకేసదికి రెండువైపుల వున్న మట్టిని తెచ్చి-ఆమట్టిలో ఉత్తరేణి ఆకులరసంపోసి కలిపి స్త్రీ బొమ్మను చేయాలి. ఆ బొమ్మకు వాంఛిత వనితామణి యొక్క గోత్రనామాదులు చేర్చి-పూర్ణిమా శుక్రవారంరాత్రి వరకూ పూజచేసి, ఆ రాత్రి ఆబొమ్మను స్మశానంలో పాతి పెడితే-12రోజుల తర్వాత ఆస్త్రీసాధకునిపట్ల ఆకర్షితయగును.

శ్లో॥ భౌమేవా అర్కవారేవా సంయుతే వాయుభే నిశి
సమాదాయ నృకపాలం సాధ్యనామ లిఖేద్బుధః।
ప్రత్యహం తాపయేద్రాత్రౌ ఖదిరాంగార వహ్నినా
సప్తదినాత్పరోన్మర్త్యో ధ్రువమాకర్షణం భవేత్।

స్వాతీనక్షత్రయుక్త అదివారంగాని-మంగళవారంగాని అర్ధరాత్రివేళ మనిషి. పుర్రెను తెచ్చి, దానిపై సాధకుడు తన అనామికాంగుళీరక్తంతో సాధించవలసినవారిగోత్రనామములు లిఖించి-చంద్రబొగ్గులతో చేసిన నిప్పులపై వేడిచేస్తూవుండాలి. అలా ఏడురోజులు చేసినట్లయితే ఆవ్యక్తి ఎంతదూరానవున్నా తప్పక సాధకునియందు ఆకర్షితులవడం జరుగుతుంది.

శ్లో॥ ప్రథమా పుష్పిణీ వస్త్రం సూతికాచ తథైవచ
అర్కవారే సమాదాయ భస్మం కృత్వా శవాగ్నినా
రోచనాసప్తలాయుక్తే ధూపందద్యాత స్త్రీయామపి
వివ శాకర్షితా నారీ నిశ్చయం పరమాద్భుతం॥



ఆదివారం నాడు మొదటిసారిగా రజస్వలయైన బాలిక యొక్క రజోవస్త్రమును, ఆదివారం నాడే మొదటి సారిగా ప్రసవించిన స్త్రీ యొక్క ప్రసవ వస్త్రమును తెచ్చి, ఆరాత్రే ఆ రెండు వస్త్రములనూ శవాగ్నిలో భస్మము చేసి-ఆ భస్మములో సంబరేగి చెట్టుయొక్క సమూాల చూర్ణం, గోరోచనం కలిపి ఏస్త్రీకి ధూపం వేస్తే-ఆ స్త్రీ సాధకునికిఆకర్షితకాగలదు.

శ్లో॥ కాకేందు వర్ణమాదాయ భౌమే చతుర్దశీ తిథీ
స్వరక్తేన లిఖేన్నామం ప్రవాహేచ విసర్జయేత్
ప్రమదా ప్రతికూలోపి సత్యమాకర్షణం భవేత్॥

చతుర్దశీతిధితో కూడిన మంగళవారం నాడు నల్లతుమికి చెట్టు ఆకును తెచ్చి-దానిపై సాధకుడు తన స్వరక్తముతో సాధింపవలసిన స్త్రీగోత్రనామములు వ్రాసి దానిని నదీప్రవాహములో వదలవలెను. అట్లు చేసినచో-ఆ స్త్రీ సాధకునికి ఎంత ప్రతికూలయైననూ అనుకూలగా మారిపోవును.

శ్లో॥ వల్మీక మృదమాదాయ రక్తం కృకలమిశ్రితం
కారయేత్సాధ్య ప్రతిమాం గోత్రనామైశ్చ యోజితం
పూజయేదర్క పుష్పైశ్చ కుంకుమా చందనేనచ
పృష్ఠతో స్థాపయేద్దేవ్యాః సద్య దాకర్షణం భవేత్॥

పాములుండేపుట్టలమట్టిని తెచ్చి, తొండరక్తంతో తడిపి-ఎవరిని ఆకర్షించుకోవాలో వారి బొమ్మనుచేసి, గోత్రనామాదులు లిఖించిన పత్రాన్ని ఆబొమ్మగర్భంలోజొనిపి, అనంతరం బొమ్మను జిల్లేడు పువ్వులచేత, కుంకుమ, చందనాదుల చేతా

పూజించి-గ్రామ దేవత ఆలయంలో అమ్మవారికి వెనుక భాగాన భూమిలో స్థాపించిన యెడల-అయిదురోజులలో కావలసినవ్యక్తి సాధకునివలన ఆకర్షితులగుట జరుగును.

## 12. మృత్యుంజయ తంత్రం

శ్లో॥ తతః పరం ప్రవక్ష్యామి తంత్రం మృత్యు వశంకరం
తథా స్వజీవ రక్షార్థం ప్రాణరక్షాకరం పరమ్॥

ఇక యిప్పుడు-మానవులు తమ ఆత్మరక్షణార్థమై ఆచరించవలసిన ఒకానొక మృత్యుంజయ తంత్రము తెలుపబడుచున్నది. దీనిచే సర్వాపమృత్యు. కారణ మృత్యు, రిపుకృత మృత్యువులనూ గెలువగలుగుట సూచితము.

శ్లో॥ శుక్ల ప్రతిపదారభ్య యావ త్పర్వణి పర్యంతం
నింబవృక్షం సమారుహ్య రహస్యం తంత్ర సాధనం॥

శుక్లపక్షము నందలి పాడ్యమినాడు ఆరంభించి, అమావాస్యవచ్చే పర్యంతము, పరులెవ్వరికీ తెలియకుండా రహస్యముగా వేపచెట్టును అధిరోహించి ఈ తంత్రమును సాధించవలెను.

శ్లో॥ ఉత్తరార్ధే శరత్కాలే బ్రాహ్మీముత్థాయమానవః
సమీపస్యనింబవృక్షస్య కృత్వా ప్రదక్షిణ త్రయమ్॥

శరదృతువుయొక్క- రెండవ సగమునందు-అనగా ప్రతి ఋతువునకు రెండుమాసములని ఋతుమానము. రెండవ సగమనగా రెండవనెలయని యర్థము. అనగా-ఆశ్వీయుజ కార్తీక మాసములు రెండునూ శరదృతువు అందురు. ఉత్తరార్థము



అనబడు రెండవభాగము కార్తీకమాసము. కావున - కార్తీక మాసశుద్ధపాడ్యమి మొదలు,అమావాస్యవరకును-ప్రతిరోజూ ప్రాతఃకాలమునందు లేచి- (పాదప్రక్షాళనాది లఘుశౌచములు ఆచరింపవలెనని వేరుగా చెప్పనవసంలేదు. "శుచిస్సిద్ధిః" అని కదా ఆర్యోక్తి!) సాధకుడు తనకుతప్ప మరెవ్వరికిన్నీ తెలియకుండా-ఊరి వెలుపలగల వేపచెట్టును చేరి - ఆ వృక్షమునకు ముమ్మారు ప్రదక్షిణ నమస్కారము లాచరించవలెను. (ఇతరులకు తెలియకూడదు గనక-ఊరి వెలుపల వేపచెట్టయితేనే మంచిది) అటు పిమ్మట-

శ్లో॥ వృక్షశాఖా సమాసీన ముదఙ్ముఖం ప్రయతత్నః
ముష్టిమాత్రం పరిగృహ్యా కోమలైర్నింబపల్లవైః॥

ఆ చెట్టుపై కెక్కి-ఉత్తరదిక్కుకు వ్యాపించిన కొమ్మపై ఉత్తరదిశాభిముఖముగా కూర్చుని — అతిలేతవియగు చిగుళ్లు-తన గుప్పెడుకు పట్టినన్ని మాత్రమే సంగ్రహించవలెను.

శ్లో॥ శివమంత్రం హృదిధ్యాత్వా భక్షయే త్తస్యపల్లవైః
పశ్చాత్తతన్మృత్యుర్గచ్ఛేత్ రక్షకేవ నసంశయః॥

చెట్టునెక్కినదాది శివమంత్రమును మానసికముగా జపము చేసుకొనుచునేయుండవలెను సుమా! ఆవిధముగా శివస్మరణము (మానసికముగా) చేసుకొనుచునే- ఆ సంగృహీత నింబ పల్లవములను - ఒక్కటికూడా వృధా పోకుండా నోటియందు వైచుకొని బాగుగా నమిలి మ్రింగివేయవలెను. అనంతరము యింటికి చేరి నిత్యకర్మాయత్తచిత్తుడు కావచ్చును.

ఇట్లు ప్రతిమేటా చేయువానికి అపమృత్యువురాదు. శత్రువులు గాని మరెవరుగాని చేసే ప్రయోగములవలన కీడు చెందదు. మాంత్రికులాచరించే మారణ తంత్రము లీతని నేమియు చేయనే జాలవు.

## 13. గర్భధారణ తంత్రములు

శ్లో॥ నాగకేసర చూర్ణాని ఘృతాని పాకయేత్సుధీః
ప్రత్యహం ప్రాసయేన్నారీ గర్భవశ్యకరం ధృవం ॥

నాగకేసరాలను మెత్తగా చూర్ణం చేసి, ఆవు నేతితో పాకంబట్టి-కొంచెం పాతబెల్లం కూడా కలిపి-ఋతుమతి యైన నాల్గవ నాటి నుండి వరుసగా ప్రతిదినము సేవించినట్లయితే-స్త్రీలకు గర్భవశ్యము కలుగుట-సంతాన ప్రాప్తి-కలుగును.

శ్లో॥ ఏకమేవతు రుద్రాక్షం సర్పాక్షీం కర్షమాత్రకం
ఏకవర్ణ గవాం క్షీరం ఋతుకాలే ప్రదాపయేత్
ఏవం సప్తదినం కుర్యాత్ వంధ్యా భవతి పుత్రిణీ
యస్మైకస్మైన దాతవ్యం నాన్యథామ మభాషితమ్॥

ఒక రుద్రాక్షఫలాన్ని, రెండున్నర తులాల సర్పాక్షినీ కలిపి నూరి-ఒకే రంగుగల ఆవుపాలలో-ఋతుదినమాది ఏడు దినముల సేవించుతూ కాపురము జరిపిన స్త్రీలుసంతానవతులు కాగలరు.

శ్లో॥ శీతతోయేన సంపేష్య శరపుంఖియ మూలకం
కర్షం పీత్వాలభేద్గర్భం స్నానాకీ పతిసంగమే ॥

తెలిసెంపలిమూలం తెచ్చి, బాగా మెత్తగా నూరి గొట్టె చల్లటినీళ్లతో రెండుతులాల ప్రమాణంసేవించి భర్తృగమనం



చేయవలెను. ఇలా ఏడువారాలు చేసిన మహిళ గర్భవతియై సంతానమును పొందగలదు.

## 14. వర్షములు పడు తంత్రములు

శ్లో॥ గ్రామమధ్యే ఘటంస్థాప్య చతుర్దిక్షుషు వారిణా
న్యగ్రోధశ్చ జటామూలం నిక్షిప్య జలభాండకే
నివేదయామి దధ్యన్నం ధూపదీప సమన్వితం
అభిషించే దేకధారా తజ్జలం వర్ష సంభవం ॥

ఊరిమధ్యలో ఒక క్రొత్త కుండను వుంచి-అందులో-నాలుగుదిక్కు-లనుంచీ నీరు తెచ్చిపోసి, మర్రివూడలనీ-వేళ్లనీ కలిపి పూజించి-పెరుగును కలిపిన అన్నం నైవేద్యంపెట్టి, విధి విధానయుక్తంగా ధూప దీపాదులతో ఆరాధించి - అనంతరం ఆ కుండలో నీటిని ఏకధారగా భూమిపై పోసివేసేసినట్లయితే మేఘవశ్యంకలిగి, మేఘాలువచ్చి వర్షిస్తాయిఅయితే,ఆఘటాన్ని పూజించే విధివిధానం తెలిసిన వారిచేతనే పూజింప చేయాలి. ధూప దీపాదికాలు అన్నీ ఒకటేఅయినా-అధిష్ఠాతలూ-వారి వారి ప్రీతింకర మంత్రాలూ వేరువేరు కాబట్టి ఆవిధి విధానం క్షుణ్ణంగా తెల్సినవారిచేతనే ఆపూజ చేయించాలి. ఏదోకుండ బెట్టాం, ఏదో పూజిచాలి-ఫలితం కనబడలేదుఅంటే-ఎవ్వరూ బాధ్యులు కారు.

శ్లో॥ బకస్యమలమాదాయ అభిజి ద్భాను వాసరే
గ్రామశక్తి కరయుగ్మే నిక్షిప్య వర్ష సంభవం ॥

అభిజిత్ నక్షత్ర యుక్తంగా వచ్చిన ఆదివారం నాడు కొంగరెట్ట సంపాదించి-ఆరెట్టను గ్రామదేవతయొక్క రెండు చేతులందునావుంచినట్లయితే-ఆగ్రామంలో వానలుపడతాయి.

శ్లో॥ బ్రాహ్మీపర్ణాని సంగృహ్య రసంశిలాను లేపయేత్
తచ్ఛిలాస్థాపయే త్కూపే వర్షంభవతి నిశ్చయం॥

తిథి వారాలన్నీ బాగున్నరోజున సరస్వతీచెట్టుఆకుల్ని తెచ్చి, రసంతీసి-శ్వేతపాషాణానికి పూసి, జలసంజ్ఞికములైన రాశుల (లగ్నముల)లో ఆపాషాణములను బావియందు పాతి పెట్టినట్లయితే-తప్పక వానలు పడగలవు. మీన, మకర, కటక రాశులను జలరాశు లంటారు.

# 11. పక్షులు

## 1. కాకి

శ్లో॥ కాకపక్షం సమాదాయరక్తవర్ణైశ్చ నేత్రకం
ప్రత్యహం పూజనం కృత్వాధనధాన్య వశంకరం॥

ఎర్రటి కళ్లు, ఎర్రటివళ్లు కలిగిన కాకియొక్క ఈకలను తెచ్చి-ధనస్థానంలో వుంచి-ప్రతిరోజూ పూజిస్తే ధన ధాన్య సమృద్ధి కలుగుతుంది ఈ తంత్రం ఆ కాకి బ్రతికివున్నంతవరకు మాత్రమే ఫలిస్తుంది.

## 2. విద్వేషణకు - పక్షులు

ఈశ్వరోవాచ :-

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి తంత్రవిద్వేషణ కారణమ్
వానజంఘుం సమాదాయ శత్రునామత్రయం లిఖేత్॥



ఈశ్వరుడు చెబుతున్నాడు :- విద్వేషణా తంత్రాన్ని చెబుతున్నాను విను-ఒక కాకి ఈకనుసంపాదించు. దానిమీద శత్రువు యొక్క నామత్రయాన్ని వ్రాయి. ..

శ్లో॥ అన్యస్యోలూక జంఘస్య పూర్వవత్క్రమశోవిధుః॥

అనంతరం ఒక గుడ్లగూబయొక్క యీకను సంపాదించి తన శత్రువుకు ఎవరితో విద్వేషము కలుగవలెనో వారిపేరును వ్రాసి-

శ్లో॥ సూత్రేణ వేష్టయేత్ జంఘే స్మశానే స్థాపయేన్నిశి
అన్యోన్యంద్వేషతే న్మర్త్యోనాన్యథా శంకరోదితం॥

ఒకదారం తీసుకొని-దానికి ఒకకొసను కాకి యీకను, రెండవ కొసను గుడ్లగూబ యీకను ఎదురెదురుగా వుండు నట్లుగాకట్టి-అల్లే నిలబట్టి అర్ధరాత్రి స్మశానములో పాతిపెట్టి నచో-ఆ రెండు ఈకలపై వ్రాయబడిన పేర్లుగలవాళ్ళు ఎంత మిత్రులైనా సరే శత్రువులైపోతారు.

## 3. సభా కలహం

శ్లో॥ గృధ్రపక్ష మహిసేనం దద్యాద్ధూపం సభాంతరే
కలహంకారయే ద్విప్రా సభాయాం సర్వపండితాః॥

గరుడపక్షి యీకను పౌర్ణమినాడు, అమావాస్యనాడు పాము కుబుసాన్ని తెచ్చి-మెత్తగా చూర్ణం చేసి-సాంబ్రాణి గుగ్గిలం మొదలైన ధూపద్రవ్యాల మాదిరిగా - సభలలో ధూపంవేస్తే-ఆ సభలో వాళ్లు ఎంత పండితులైనా సరే పరస్పరం కలహించుకుంటారు.

## 4. జంతు మూలక విద్వేషణం

శ్లో॥ రాజాఖ్యంచైవ జంతూనాం కారయేత్పరివర్తనం
తద్రాజే కలహం కృత్వా సత్యం విద్వేషణం భవేత్॥

ఒక రాజ్యంలో పిల్లిని మరొక రాజ్యంలోనూ, ఆ రాజ్యంలోని కుక్కను మొదటి రాజ్యంలోను వదిలినట్లయితే ఆ రెండు రాజ్యాల రాజులూ కలహాలపాలై పోతారు.

## 5. వృక్షపక్షి - విద్వేషణం

శ్లో॥ అశ్వత్థస్థ ములూకంచ కాకానం నింబవృక్షకే
గృహకాష్ఠాని సంగృహ్య అమాయాందిన మధ్యమే
కాష్ఠయోరుభయో రేకంకుర్యాద్భస్మంచితాగ్నినా
ఖానేపానే ప్రదాతవ్యం సైన్యానాం ద్వేషణంభవేత్।

అమావాస్యనాటి మధ్యాహ్నం వేళ - రావిచెట్టుమీది గుడ్లగూబ గూడును, వేపచెట్టుమీది కాకిగూడును పడగొట్టి తెచ్చి ఆ రెండు పుల్లలనూ కలిపి చితియందలి అగ్నిలో కాల్చి బూడిదచేసి-ఆ బూడిదను శత్రుసేనలకు ఆహార పానీయాలలో కలిపి యిచ్చినట్లయితే-వారిలో వారు కలహించుకుంటారు.

## 6. సర్పోచ్చాటనం

శ్లో॥ గరుత్మంతంచమూలాని పక్షరోమనఖానిచ
గృహీత్వా భానుపక్వేచ ధూపందద్యాత్సర్పస్థలే
శీఘ్రముచ్చాటవం సర్పం నాన్యథా శంకరోదితం।

అమార్క యోగంలో గరుడపక్షి యొక్క రెట్టను, రెక్కలయందలి ఈకలను, గోళ్లను గ్రహించి తెచ్చి-పాములు మసలుతున్నాయి- అనుకునే స్థలంలో ఆ వస్తువులతో ధూపం వేసినట్లయితే పాములు ఆ స్థలాన్ని వదలి వెళ్ళిపోతాయి.

## 7. దొంగలను తరిమే తంత్రం

శ్లో॥ శ్వానకపాల మాదాయ తిలబీజాని నిక్షిపేత్
మేదినీగర్భసంస్థితే తిలవృక్షమాజాయత
అమాయామర్కవారేచ వజ్రపుష్పంచ గ్రాహయేత్
మాలాంకృత్వా గృహేబధ్వా తస్కరోచ్చాటనంభవేత్॥

కుక్కయొక్క తల పుర్రెలో నువ్వులుపోసి భూమిలో పాతగా-అందులోనుండి పుట్టిన నువ్వుపూవులను మాలగాకట్టి గుమ్మానికి కడితే ఆ యింటికి వచ్చిన దొంగలు వెంటనే పారిపోతారు.

## 8. పక్షి మారణం

శ్లో॥ బృహతీమూలమాదాయ అష్టమ్యామింద్రభేదినే
ప్రక్షిప్త్వా పక్షిస్థానేచ పక్షినాశం భవేద్ధ్రువం॥

జ్యేష్ఠా నక్షత్రయుక్త అష్టమినాడు వాకుడు చెట్టును పూజించి, దాని వేరును తెచ్చి పక్షి పెంపక స్థలాలలో - రహస్యంగా వుంచినట్లయితే - అక్కడి పక్షిజాతులన్నీ క్రమక్రమంగా నశించిపోతాయి.

## 9. వృక్ష మారణం

శ్లో॥ పారదం పంచపలాని హారితాళంచ పంచకం
సర్షపం దశపలంచ భల్లాతకి యథాక్రమం
సర్వమేకం సమం చూర్ణం ప్రేతభస్మ సమన్వితం
మార్జయేద్వృక్ష శాఖేషుశుష్కంశుష్కంచనాశయేత్॥

అయిదు పలాల పాదరసాన్ని, అయిదు పలాల హరితాళాన్ని, పదిపలాల తెల్ల ఆవాలనీ, తత్సమాన-గాజీడిగింజలనీ కలిపి పొడిచేసి, అందులో చితాభస్మం కలిపి ఆ చూర్ణాన్ని ఏ చెట్ల కొమ్మలపై చల్లితే ఆ చెట్లు క్రమ క్రమంగా మొండి మోడులై నశించిపోతాయి.

## 10. అశ్వలాఘవం

శ్లో॥ వ్యాఘ్రస్యదంతంసమాదాయ పౌర్ణమ్యాఖిందువాసరే
అశ్వకట్యాం దృఢే బధ్వా వాయువేగేన వర్తతే ।

పౌర్ణమీ యుక్త సోమవారం నాడు-ప్రయత్న పూర్వకంగా-పెద్దపులి కోరను సాధించి, దానిని గుర్రం యొక్క- నడుముకు కట్టినట్లయితే ఆ గుఱ్ఱం అత్యంత వేగంగా పరుగు పెడుతుంది.

## 11. ప్రయోగ ప్రయోజనం

శ్లో॥ ప్రాణాంతకో శత్రుశ్చైవ ధనమానాపహారిణః
స్వదేశ శాంతి విచ్ఛిన్నో గోదేవ బ్రాహ్మణా పహ
నిధనానిచతంత్రాణి కుర్యా దన్యత్రవర్జయేత్ ॥

సాధకునియొక్క-ప్రాణముల హరించువాడు. ధనమానములు గైకొనువాడూ అయిన శత్రువునుగాని-లేదా, స్వదేశమందలి శాంతిని పాడుచేయు వారిని శిక్షించుటకుగాని - గోబ్రాహ్మణులను హింసించు వారిని వైదొలగించుటకు గానీ మాత్రమే ఈ తంత్రములు ప్రయోగించవలెను, ఇతరత్రా ప్రయోగించరాదు.



శ్లో॥ ఉక్తలక్షణ సంపన్నో పరోపహిత కాంక్షిణః
మర్త్యోకుర్వీత తంత్రాణి లింగభేదం నజాయతే॥

తంత్రశాస్త్రోక్తమైనవై చెప్పబడినలక్షణములు కలవారూ సదా పరోపకారమునే తలచువారూ నైన మానవులు-స్త్రీ పురుష విభేదములేకండా యీతంత్రములను సాధింపవచ్చును

శ్లో॥ ఐహికేషుచ లోకేషు చతుర్వర్గ ఫలప్రదా
ఇహేన సాధితం విద్యాపరేనైవో త్తమమోగతిః ॥

తత్కాలావసర వాంఛలతో నిండిన ఈ లోకంలో-ఈ తంత్ర విద్య-మంచిమనసుతో నేర్చి-ప్రయోగించేవారికి-ఇహమున సర్వవాంఛలూ తీరడమే గాక - పరమందు సైతము అత్యుత్తమమైన స్థానము కల్గును.

ఇతి తంత్రాంగ విధిః

# 12. కౌతుక ప్రకరణము

## 1. శవమును కొంచెము సేపు బ్రతికించుట

శ్లో॥ శవముఖే బిందుమాత్రం తత్తైలం నిక్షి పేద్యది
ఏకైకః సభవేవా నాన్యథా శంకరోదితం ॥

మరణించిన మనుష్యుని నోటియందు ఒక చుక్క ఊడుగ తైలమును వేసినచో-ఆశవము బ్రతికి-బహుకొద్ది నిమిషములు మాట్లాడును. (మాటలు నేర్వని పసివాళ్ళ శవాలమీదగాని, మూగవాళ్ల శవాలమీద గాని ఈ ప్రయోగం ఫలించదు. మరణించే సమయానికి - ఏ కఫమో గొంతుకు అడ్డంపడకండా వుండి - మామూలుగా మాట్లాడుతూ వుండగా మరణించిన వాళ్లకే ఇది వర్తిస్తుంది.)

## 2. అప్పటికప్పుడే మొక్కలు మొలుచుటకు

శివోవాచ :-

శ్లో॥ తత్తైల మామ్రబీజంతు క్షిప్త్వా బిందుమాత్రతః
జాయతే సఫలావృక్షా నాన్యథా శంకరోదితం॥

ఊడుగ గింజల తైలంలో మామిడి టెంకను నానబెట్టి-భూమిని త్రవ్వి-అందులో టెంకను పాతి-మెత్తటి మట్టితో కప్పి నీళ్ళు చిలకరించితే (బాగా) టెంక వెంటనే మొక్కగా మొలుస్తుంది అని-ఈశ్వర ఉవాచ.

## 3. రాగిని వెండిగా ప్రదర్శించడం

శ్లో॥ గృహీత్వా గంధకం శుద్ధం కదలీరస సంయుతం
తామ్రపాత్రే ప్రలిప్తేతు జాయతే రౌప్యభాజనం॥

శుద్ధమైన గంధకాన్ని, అరటిరసంతో బాగా మర్దించి-చిలుంలేని మంచిరాగిపాత్రకు బాగా లేపనంచేసి పెట్టినట్లయితే ఆ రాగి పాత్ర వెండిపాత్రలా కనుపించి-చూపరులను ఆశ్చర్య పరుస్తుంది.

## 4. ఆకలిని గెలిచే తంత్రాలు

శ్లో॥ పద్మబీజం సమాదాయ అజాదుగ్ధేన పేషయేత్
పాజ్యం తత్పాయసం కృత్వా నక్షుధా ద్వాదశందినం॥

తామర గింజల్ని మేకపాలతో బాగా మర్దించి, ఆవు పాలూ-నెయ్యీ కలిపి పాయసంగా వండుకుని తింటే-పన్నెండు రోజులుదాకా ఆహారము లేకండా గడపవచ్చును.

శ్లో॥ అపామార్గస్య బీజాని అజాదుగ్ధేన పేషయేత్
పాయసం వటికాక్షీరై ర్భుక్త్వా మాసం క్షుధా సహః॥



ఉత్తరేణి విత్తనాలను మేక పాలతో మర్దించి - మేక పాలతో వండి-ఆవుపాలు కలిపి పాయసంచేసి తినినట్లయితే ఒక నెలరోజులదాకా ఆకలి వేయకండా వుంటుంది.

## 5. ఆకలిదప్పికలు హరించే అద్భుత మాత్ర

శ్లో॥ కోకిలాక్షీ బీజయుక్తాం విజయా బీజసంయుతా
తులసీ బీజసంయుక్తం తాంబూల మూల సంయుతం
ఛాగేదుగ్ధేన సంపీష్యా వటికా కారతే నరః
భక్షయేత్ప్రాతరుత్థాయ క్షుత్పిపా సానబాధతే॥

గొలిమిడి విత్తులు, గంజాయి గింజలు, తులసిబీజాలు, తమలపాకు చెట్టు వేరులూ అన్నీ కలిపి మేకపాలతో బాగా మర్దించి-రేగిపండుగింజంతమాత్రలుగా కట్టుకోవాలి. ఉదయం నిద్ర లేవగానే పరగడుపునే ఒక మాత్రను సేవించినట్లయితే అట్టివారికి ఆకలి దప్పికలుండవు.

## 6. చెరువు తామరల తంత్రం

శ్లో॥ పద్మబీజం క్షిపేత్తైలే విక్షిపేచ్చ తటాకమే
తత్ క్షణాజ్జాయతే పత్రం తత్క్షణం కమలోద్భవం॥

తామరవిత్తుల్ని తెచ్చి-ఊడుగతైలంలో బాగానానబెట్టి అనంతరం ఆ విత్తనాలను చెరువులోగాని-లేదా-ఏదైనా జలాశయంలో గాని చల్లితే - అప్పటికప్పుడే తామరాకులూ, పువ్వులూ జన్మించుతాయి.

## 7. ఊడుగ తైల కీలకం

శ్లో॥ యానికానిచ బీజాని అంకోల తైలేవసాత్
సఫలో జాయతే వృక్షాః సిద్ధతంత్రముదాహృతాః

ఊడుగ గింజల్నుంచి తీసిన నూనెలో ఏ ఏ విత్తనాలు నానబెట్టి వుంచుతామో, ఆ యా విత్తనాలను భూమిలో పాతి, మట్టిని మృదువుగా గప్పి నీరు చిలకరించిన తక్షణమే ఆవిత్తనాలకు సంబంధించిన వృక్షాదుల ఆవిర్భావం ఆ క్షణమే జరిగిపోతుంది.

## 8. అమిత భోజన తంత్రం

శ్లో॥ సంధ్యాయాంపుష్పవృక్షస్యకర్తవ్యోమభిమంత్రితం
ప్రాతఃపుష్పాణిసంగ్రాహ్యమాలి కాంశిరసిధార్యతే ॥
కౌపీనం సంపరిత్యజ్య భోజనే భీమసేనవత్
యస్మైతస్మైసదాతవ్యం సిద్ధతంత్రము దాహృతః ॥

నిండాపువ్వులున్న ఏదైనా చెట్టును శనివారం సాయంత్రం రక్షాక్రియలతో అభిమంత్రించి, ఆదివారం నాడు ఆపువ్వుల్ని తెచ్చి, మాల చేసి-శిరస్సునధరించి-గోచీపెట్టకండా (అడ్డకట్టు-లుంగివలె) పంచెకట్టుకుని-భోజనం చేస్తే భీమునివలెఅమితంగా తినగలుగుతారు.

శ్లో॥ గృహీత్వా మంత్రితం విప్రాహ్ణెవిభీత తరుపల్లవం
ధారయేద్దక్షిణే హస్తే విషమాహారభుక్ భవేత్ ॥

సాయంత్రం వేళలో తాండ్రచెట్టుకు నిమంత్రణం చెప్పి వచ్చి-మర్నాడు సూర్యోదయాత్పూర్వమే వెళ్ళి-దాని లేత చిగుళ్ళుకోసుకుని-కుడిచేతిదండ (జెబ్బ)కికట్టుకుంటే విపరీతంగా భోజనం చేస్తారు.



15)

## 9. దూరదర్శన తంత్రం

శ్లో॥ పలాశబీజ చూర్ణాని ధాత్రీ రసేచ క్షీరేణ
ఏకైకం సప్తదినాంతం పునః పునరంచ భావయేత్
సప్తాహం సేవనాత్తస్య దూరదృష్టి ర్భవేన్నరః ॥

మోదుగగింజలు మెత్తగా చూర్ణం చేసి-ఏడు రోజులు ఉసిరికరసంలోను, తదుపరి ఏడురోజులు ఆవుపాలలోనూ బాగా నానబెట్టి-దానిని క్రమం తప్పకండా సమాన పరిమాణంలో ఏడురోజులు సేవించిన వారికి-దూరవిషయ దర్శనశక్తి కలుగుతుంది, స్థలాంతర విషయాలను చెప్పగలుగుతారు.

## 10. సునాయాస గమనము-1

శ్లో॥ అంకోలతైల సంపిష్టం శ్వేత సర్షపలేపితం
పాదుకాముష్ట్రచర్మోత్థం సంసమారుహ్యశతంవ్రజేత్ ॥

ఒంటెచర్మంతో చేసిన చెప్పులుండాలి. అనంతరంఊడుగంతైలంలో మర్దించిన తెల్ల ఆవాలపిండిని-ఆచెప్పులకు వత్తుగా పూసి-అవి తొడుక్కుని ప్రయాణం చేస్తే-800మైళ్లదూరాన్ని సునాయాసంగా ప్రయాణించవచ్చును.

## 11. సునాయాస గమనం - 2

శ్లో॥ కాకతుండస్యమూలాని శిలపైలేనపాచయేత్
పాదాంతజానుపర్యంతంలిప్త్వా దూరాదృగోధవేత్ ॥

కాకిదొండచెట్టువేరు, పూసల గురువిందవేరును కలిపి నలగగొట్టి నువ్వులనూనెలో వేసి–బాగా కాచిన తరువాత-ఆ తైలాన్ని పాదాలనుండి మోకాళ్ళ పర్యంతం రాసుకొన్నట్లయితే చాలా దూరం సునాయాసంగా నడవగలుగుతారు.

## 12. సునాయాస గమనం-3

శ్లో॥ ప్రతీచీదిగ్గతం మూలం దేవదారుస్యసం గృహేత్
తత్పిష్టాంకోలతైలేన పాదలేపాచ్ఛతం వ్రజేత్ ॥

దేవదారు చెట్టువేరు-పడమటిదిశగా ప్రాకియున్న దానిని తెచ్చి, ఊడుగ తైలంలో బాగా మర్దించి-దానిని పాదాలకు లేపనం చేసుకుంటే-వందలాది మైళ్లు-సులభంగా ప్రయాణించే శక్తి కలుగుతుంది.

శివోవాచ :—

శ్లో॥ తంత్రాణి నియమైర్యుక్తం ఉక్తమంత్రైశ్చ మంత్రితం
దేశకాల విశేషాంశ్చ సర్వకార్య ఫలప్రదమ్ ॥

ఇప్పటివరకూ చెప్పిన తంత్రాలన్నీ కూడా - గురూప దేశరీత్యా ఆయానియమపాలనలను చేస్తూ, నిర్ణీతమంత్రాలచే అభిమంత్రితంగా దేశకాల, విశేష పరిస్థితులను బట్టి ఆచరించి నట్లయితే తప్పక ఫలవంతము లవుతాయి.

# మహామంత్రప్రకరణము

## 1. కులాకుల చక్రమ్

శ్లో॥ సాధకస్యాక్షరం పూర్వం మంత్రస్యాపిత దక్షరం
యద్యేకభూత నైవత్య జానీయాత్స్వకులంహితత్ ॥

సాధకుని నామము (పేరు) నందలి మొదటి అక్షరము, అట్లే మంత్రమునందలి మొదటి అక్షరము ఒకటే అయిన యెడల అవి ఏకకులమునకు చెందినవిగా (సపిండ్యాక్షరము)



గ్రహించవలెను. అట్లుగాక భేదించిన యెడల శత్రు మిత్రత్వ ములను తెలిసికొనవలసి యున్నది.

శ్లో॥ భూమస్య వారుణం మిత్ర మాగ్నేయస్యాపి మారుతం
మారుతం పార్థివానాం చ ఆగ్నేయ స్యాంభ సంరిపుః
నాభసం సర్వమిత్రంస్యా ద్విరుద్ధం నైవ దృశ్యతే ॥

భూమి, జలము, వాయువు, ఆకాశము, అగ్ని అనునవి పంచభూతములు ఈ పంచభూతములకు చెందినవే అకారాది క్షకారాంతములైన అక్షరములు. ఏ అక్షరములు ఏ భూతము నకు చెందినవో గ్రహించి తన నామ ప్రథమాక్షర భూతము నకు, మంత్ర ప్రథమాక్షర భూతమునకు, వైరము లేకుండు నట్లు చూచుకొనవలెను. (సౌలభ్యమునకై ఈ దిగువ చక్ర మీయబడినది.)

| వాయు | అగ్ని | భూమి | జల | ఆకాశ |
|---|---|---|---|---|
| అ ఆ | ఇ ఈ | ఉ ఊ | ఋ ౠ | ఌ ౡ |
| ఎ ఏ | ఐ | ఒ ఓ | ఔ | అం |
| క | ఖ | గ | ఘ | ఙ |
| చ ఛ | | జ ఝ | | |
| ట | ఛ | డ | ఝ | ఞ |
| త | ఠ | ద | ఢ | ణ |
| ప | థ | బ | ధ | న |
| య | ఫ | ల | భ | మ |
| ష | ర అ | ళ | వ | శ |
| | క్ష | | స | హ |

జల-భూమి భూతములు మిత్రములు
అగ్ని-వాయువు మిత్రములు.
వాయు-భూమి | ఇవి శత్రువులు
అగ్ని -జలము |

ఆకాశము, మిగిలిన నాల్గు భూతములతోను మిత్రత్వము కల్గియుండగలదు.

సాధకుని నామ ప్రథమాక్షరము, మంత్రము యొక్క ప్రథమాక్షరము ఒకే భూతమునకు జెందినను, మిత్ర భూతమునకు జెందినను, శుభప్రదము. శత్రు భూతాక్షరములు తీవ్రమైన హానిని కలిగించును.

## 2. గురు ఆవశ్యకత

శివోవాచ :-

శ్లో॥ నవై ర్దైర్నాగమైశ్శాస్త్రైర్నపురాణైశ్చవిస్తరైః
జ్ఞాతుం శక్యా నవిద్యైషా శ్రీగురుముఖం వినా ॥

ఈ (మంత్ర) విద్య కేవలము గురుముఖతః నేర్చుకోవాలేతప్ప, వేదాగమ పురాణశాస్త్రాదులపఠనం వలనగాని, మంత్రశాస్త్ర గ్రంథాల అధ్యయనం వలన గాని సాధ్యంకాదు.

శ్లో॥ గురుభక్తి విహీనస్య తపో విద్యావ్రతం కులం
నిష్ఫలంహి కులేశాని కేవలం లోకరంజనం ॥

ఓ పార్వతీ ! గురురహితంగా గాని, గురుభక్తి రహితంగాగాని ఆచరించే తపస్సు-విద్య-వ్రతం-యోగంవంటివన్నీ కూడా వృథాయాసములు. డాంబికములు, నిష్ఫలములేతప్ప- వాటివలన సత్ప్రయోజనము లేదు.



శ్లో॥ గురుపూజా వినా దేవి స్వేష్టం పూజాకరోతియః
మంత్రస్య తస్య తేజాంసి హరతే భైరవ స్స్వయం ॥

ఓ దేవీ ! ఎవరైతే గురువు యొక్క అనుమతిని పొందకుండా ఆయనను పూజించకుండా-తనకు తోచినట్లుగా పూజా జపమంత్రాదులు చేస్తాడో, వాడి మంత్రం యొక్కయు-వాడి యొక్కయు కూడా తేజస్సును భైరవుడు స్వయంగా హరించివేస్తాడు.

## 3. మంత్ర స్వీకరణమునకు కాలనిర్ణయము

సూర్యుడు ప్రతినెలా ఒక్కొక్క రాశిలోనికిసంక్రమించడం జరుగుతుంది. అలా సంవత్సరానికి 12 సంక్రాంతులు వస్తాయి. ఆ పన్నెండు సంక్రాంతులప్పుడు తిథి వార నక్షత్ర యోగకరణాదులతో పట్టింపులేకుండా మంత్రోపదేశం పొందవచ్చును. ఆ సంక్రాంతులు మకర, కర్కాటక సంక్రమణాలైతే మరింత మంచివి.

సూర్యగ్రహణం, చంద్రగ్రహణ సమయాలలో - పంచాంగ శుద్ధితో నిమిత్తం లేకుండా ఉపదేశం పొంద వచ్చును.

కాశీ, ప్రయాగ, శ్రీశైలం, కురుక్షేత్రం-ఈ నాలుగు స్థలాలలోనూ పంచాంగ ప్రమేయం లేకుండానే ఉపదేశం పొంద వచ్చును.

అశోకాష్టమి (చైత్ర శుద్ధఅష్టమి), శ్రీరామనవమి, దేవీ నవరాత్రులు తొమ్మిది రోజులు, విజయదశమి, కార్తీక శుద్ధ ఏకాదశితిథులలో ముహూర్త నిర్ణయం లేకుండానే ఉపదేశం పొంద వచ్చును.

ఇతర సమయాలలో పంచాంగ శుద్ధి చూసుకుని, తగిన శుభముహూర్తములోనే మంత్రమును గ్రహించవలెను.

## 4. మంత్రోపదేశమునకు - పొందుటకు తగనివారు

తల్లియొక్క - తండ్రినుంచి గాని, తమ్ముడినుంచి గాని, శత్రుపక్షంలోని వారిచే గాని-ఉపదేశం పొందకూడదు.

భర్త భార్యకు - తండ్రి కుమారులకూ, కూతుళ్లకు - అన్నగారు తమ్ముడికీ దీక్ష నీయకూడదు.

బ్రహ్మచారీ, గృహస్థు కానివాడు ఉపదేశం పొందేందుకూ, చేసేందుకూ అనర్హుడు.

సన్యాసికిసన్యాసదీక్షనిచ్చేందుకేతప్ప-మరో మంత్రార్హత లేదు.

## 5. మంత్ర సాధనలో షట్కర్మలు

ఎవరో మోక్షాసక్తతతోనూ, భగవదనుగ్రహమాత్ర ఫలాపేక్షులుగానూ చేసే మంత్రోపాసనలు మినహా-తక్కిన వాళ్లెందరూకూడా కర్మాసక్తతతోనే మంత్రోపాసనచేస్తారు. అటువంటి మంత్రసాధనకు ఆరుకర్మలూ, వాటికిఉపాకర్మలూ చెప్పబడ్డాయి.

శ్లో॥ వశ్యమాకర్షణం చైవ స్తంభనం ద్వేషకర్మణి
ఉచ్చాటం మారణం చైవ-షట్కార్మాణిచ సాధనే।

వశ్యము, ఆకర్షణము, స్తంభనము, విద్వేషము, ఉచ్చాటనము, మారణముఅనిఆరురకాలమంత్రకర్మలు చెప్పబడ్డాయి

1. వీటిలో - వశ్యానికి - మోహనం, శాంతికం, పౌష్టికం సిద్ధ్యం-అనే నాలుగూ ఉపాకర్మలు.



2. క్షోభణ, జృంభణ, ఆతుర, పీడనములనే నాలుగూ - ఆకర్షణ కర్మకు ఉపావస్థలు.
3. దీపన, ముగ్ధ, మూఢ, నిశ్చలతలు నాలుగూ- స్తంభనోపా కర్మలు.
4. విద్వేషకర్మలో-ఉద్రేక, ఆవేశ, ప్రతీకార, ప్రభంజనాలు నాలుగూ అవస్థలు.
5. చాంచల్యం, చాపల్యం, గమాగమాలు, భయం అనేవి- ఉచ్చాటనోపావస్థలు.
6. ఇక మారణకర్మకు-శరీరవ్యాధి, చిక్కిపోవడం, అపస్మారం, మరణం అనేవి ఉపావస్థలు.

## 6. షట్కర్మాధి దేవతలు

శ్లో॥ సరస్వతీ రతీచైవ లక్ష్మీ జ్యేష్ఠా తథైవచ
దుర్గాచ కాళికా, ప్రోక్తా వశ్యాద్యాధ్యధి దేవతాః ॥

వశ్యకర్మకు సరస్వతి, ఆకర్షణకు రతి, స్తంభనకు లక్ష్మి, విద్వేషణకు జ్యేష్ఠామ్మవారు, ఉచ్చాటనకు దుర్గ, మారణ కర్మకు కాళిక అధిష్ఠాన దేవతలుగావున్నారు. కాబట్టి-సాధించదలచిన కర్మననుసరించి ఆయా అధిష్ఠానశక్తుల నారాధించి ప్రసన్నలను చేసుకోవడం అత్యంత ప్రధానమైన విషయమని గుర్తించాలి.

## 7. షట్పల్లవములు

అధిష్ఠానశక్తులకుమల్లనే-ప్రతీకర్మకూ ఒక్కొకపల్లవం వుంటుంది. సాధించదలుచుకున్న కర్మననుసరించి - ఆ కర్మకు చెందిన పల్లవాన్ని మంత్రంయొక్క ఆది మధ్యాంతాలలోని యుక్త స్థానంలో వుంచి జపించాలి.

శ్లో॥ నమో వషట్చ ఖేఖే హుం వౌషట్చ ఫడిత్యపి
ఏతేషట్పల్లవాః ప్రోక్తాఃషట్సు (అష్ట) యోగేఫలం క్రమను
శ్లో॥ నమస్సంప ద్వషడ్వశ్యే వౌషడాకర్షణే తథా
హుం ద్వేషేచ ఫడుచ్చాటే ఖేఖేచమారణంవిదుః॥
స్వాహా పుష్టికరం చేతి పల్లవాగ్రే నిగద్యతే॥

నమః, వషట్, ఖేఖే, హుం, వౌషట్, ఫట్ - అనే ఆరింటినీ షట్పల్లవా లంటారు. వీటిని ఎనిమిది యోగాల్లో వినియోగిస్తారు.

1. సంపదలకై సాధించే కర్మలలో-"నమః" అనే పల్లవాన్ని
2. చేసే సాధన కర్మయొక్క పుష్టి నిమిత్తమై – 'స్వాహా' అనేపల్లవాన్ని
3 వశ్యకర్మలలో "వషట్" ను
4. ఆకర్షణ కర్మలో "వౌషట్" ను
5. విద్వేషణ కర్మయందు - "హుం" ను
6. ఉచ్చాటన కర్మలో - "ఫట్" ను
7. మారణ కర్మ కాండలో – "ఖేఖే" ను
8. పల్లవాగ్రమునం దప్పుడప్పుడు అవసరము ననుసరించి "స్వాహా" ను చేర్చి మంత్రో పాసన చేయవలెను. ప్రతికర్మకూ నిర్దిష్టమైన పల్లవ యుక్తముగాని మంత్రము పట్టేయదు

## 8. షట్కర్మాచరణకు - ఋతు, కాలములు

సాధారణముగా ఒక సంవత్సరమునకు గల పది రెండు మాసములలో చైత్రాదిక్రమముగా రెండేసి మాసములు ఒక



16)

ఋతువుగా పరిగణించ బడుచున్నవి. చైత్ర వైశాఖములు వసంతఋతువుగాను, జ్యేష్ఠాషాఢములు గ్రీష్మఋతువుగాను, శ్రావణభాద్రపదములు వర్ష ఋతువుగాను, ఆశ్వీయుజ కార్తీకములు శరద్రుతువుగాను, మార్గశిర పుష్యములు హేమంత ఋతువుగాను, మాఘ పాల్గుణములు శిశిర ఋతువుగాను గ్రహింపవలెను. ఇవిగాక -

శ్లో॥ శుక్ల ప్రతిప దారభ్య పంచ పంచ దినానిచ ।
వసంతాద్యా ఋతుర్ జ్ఞేయా శర త్షష్ఠమసంజ్ఞకా ॥

ప్రతి మాసమునందు శుద్ధ పాడ్యమి మొదలుకొని ఐదు దినములొక ఋతువుగా తెలియవలయును. ఆరవ పంచకము శరదృతువగును. అనగా :- శుక్ల పాడ్యమినుండి శు॥ పంచమివరకు వసంత ఋతువునకు జెందినవి. శు॥ షష్ఠి నుండి దశమివరకు గ్రీష్మ ఋతువు. శు॥ ఏకాదశినుండి పూర్ణిమవరకు వర్ష ఋతువు. కృష్ణపక్ష పాడ్యమి నుండి పంచమి వరకు శిశిర ఋతువు. బ॥ షష్ఠి మొదలు దశమివరకు హేమంత ఋతువు. బ॥ ఏకాదశి నుండి అమావాస్యవరకు శరదృతువు. అన్లే-

శ్లో॥ వసంతం గ్రీష్మ వర్షే చ శిశిరం చ ఋతుఃపరం ।
శరదృతౌ చ హేమంత ప్రత్యహం క్రమవర్తతే ॥

వసంత, గ్రీష్మ, వర్ష, శిశిర, శరదృత్, హేమంత ఋతువు లనునవి ప్రతిదినము సూర్యోదయ కాలమునుండీ కూడా క్రమముగా వర్తింపుచుండగలవు.

ఒక దినమునకు 24 గం॥ కాలప్రమాణము, ఋతువులు ఆరు గావున, 24 గంటలను ఆరుఋతువులకు సమముగాపంచిన

ఒక ఋతువునకు 4గం॥ కాలమగును, సూర్యోదయము 6గం॥ అయిన యెడల అచ్చటినుండి 4గం॥ కాలము అనగా ఉదయం 10గం॥ వరకు వసంత ఋతుకాలము. 10 నుండి మధ్యాహ్నం 2 గం॥ వరకు గ్రీష్మ ఋతుకాలము. 2 నుండి సాయంత్రము 6 గంటల వరకు వర్ష ఋతు కాలము. సా॥ 6 గంటల నుండి రాత్రి 10గంటలవరకు శిశిర ఋతుకాలము, రాత్రి 10 గంటల నుండి రాత్రి 2గంటలవరకు శరదృతుకాలము, 2 గంటలనుండి ఉదయం 6 గంటలవరకు హేమంత ఋతుకాలము.

శ్లో॥ వసంతే వశ్యకార్యాణి హేమంతే కర్షణాని చ
శిశిరం స్తంభనంజ్ఞేయం గ్రీష్మే చ ద్వేషణం తథా।
వర్షే చోచ్చాటనం విద్యాత్ శరత్కాలేచ మారణం
సర్వేషు ఋతుకాలేషు సాధయే న్మోక్షకర్మణి॥

వసంతఋతుకాలమునందు వశ్య, మోహన, శాంతి కర్మలను
హేమంత ,, ,, ఆకర్షణ కర్మలను
శిశిర ,, ,, స్తంభన కర్మలను
గ్రీష్మ ,, ,, విద్వేషణ కర్మలను
వర్ష ,, ,, ఉచ్చాటన కర్మలను
శరదృతు ఋతుకాలములయందును మోక్షసంబంధితకర్మలను సాధనజేయుట విధిగా నెరుంగవలెను.

ఉదాహరణ :— వశ్యకర్మలను సాధించవలెన్నచో చైత్ర వైశాఖమాసములలోని శు॥ పాడ్యమి, విదియ, తదియ, చవితి,



పంచమీ తిథులయందు, ఉ॥గం॥ 6 మొదలు 10 గంటలవరకు సాధించవలెను. ఈవిధముగానే ఇతరకర్మలను గమనించవలెను

శ్లో॥ విషమే సంకటే చైవ ప్రాణాపాయ మథాపివా।
ఋతుధర్మం నావలోక్యంతి గ్రాహయేద్దిన సంజ్ఞికం॥

దేశోపద్రవాది విషమ పరిస్థితులు సంభవించినపుడు శత్రు,రాజ,రోగ, గ్రహాది కృతమైనసంకటములు ప్రాప్తించినప్పుడు, ప్రాణాపాయ పరిస్థితులు కల్గినప్పుడు- ఈ తెలుప బడిన ఋతుకాలములను పాటించనవసరము లేదు ఏ దిన మందైనను ఆ దినమునందలి షట్కర్మోచిత కాలములయందాయా కర్మలను సాధింపవచ్చును.

## సాధకులు ధరించాల్సిన వస్త్ర వర్ణములు

శ్లో॥ శాంతికే పౌష్టికే శ్వేతం వశ్యేరక్త దుకూలకమ్
తథా చాకర్షణం జ్ఞేయం స్తంభనే హరితం శుభం।
ద్వేషణేఽరుణ వర్ణం చ ధూమ్ర ముచ్చాటనం తథా
మారణం కృష్ణవర్ణం చ క్షోభణే నీలసంజ్ఞికమ్।

శాంతి, పౌష్టిక కర్మలయందు సాధకుడు తెలుపురంగు వస్త్రములు ధరించవలెను. వశ్యాకర్షణములందు ఎఱుపురంగు దుస్తులను- స్తంభన కర్మలయందు ఆకుపచ్చవర్ణమును, విద్వేషణమునందు ముదురు ఎరుపు రంగును, ఉచ్చాటనమందు ధూమ్రవర్ణమును, మారణ కర్మలయందు నలుపురంగు వస్త్రములను ధరించి - సాధకు డాయా క్రియా విశేషముల నాచరింపవలెను.

## ఆసన ఫలము

శ్లో॥ శుక్లం సర్వత్రవై ప్రోక్తం వశ్యే రక్తాసనం ప్రియే
పద్మాసనే జపేన్నిత్యం శాంతివశ్య కరంపరం ॥
వస్త్రాసనే చ దారిద్ర్యం పాషాణే రోగసంభవః
మేదిన్యాం దుఃఖమాప్నోతి కాష్ఠే భవతి నిష్ఫలమ్ ॥
కృష్ణాజినే జ్ఞానసిద్ధి ర్మోక్ష శ్రీ ర్వ్యాఘ్రచర్మణి।
కుశాసనే జ్ఞానసిద్ధిః సర్వసిద్ధిస్తు కంబళే ॥

తెలుపురంగుగల ఆసనముపై కూర్చొని జపముచేయుట ప్రశస్తము. ఎరుపురంగు ఆసనమునందు జపమువలన మంత్ర దేవత స్వాధీన పడగలదు. నిత్యము అచరించు జపమునందు పద్మరాగవర్ణాసనము శ్రేష్ఠము వస్త్రముపై కూర్చుండిజపమొనర్చుటవల్ల దరిద్రము, రాతిపై కూర్చుండుటచే రోగము, భూమిపై కూర్చుండుటచే దుఃఖము, చెక్కపై కూర్చుండుట వలన ఫలశూన్యమునని ఎరుంగవలెను. కృష్ణాజినము(జింకచర్మము) జ్ఞానప్రాప్తి, పులితోలు మోక్షమును, సంపదలును - కంబళిపై జపమువలన సర్వసిద్ధులు లభించగలవు. "మంత్ర సిద్ధిః కుశాసనే" అని చెప్పియుండుటచే దర్భాసనముజ్ఞానకారణమే గాక మంత్రసిద్ధి నొసంగ గలదు.

శ్లో॥ తృణాసనే యశోహానిః పల్లవే చిత్తవిభ్రమం ॥

గడ్డిలో గూర్చుండుటవలన కీర్తిహాని, చిగురుటాకులపై జపమొనర్చిన చిత్తవైకల్యము ప్రాప్తించ గలదు.

శ్లో॥ పీతాసనే మోహనేతు హ్యాసితం చాభిచారికే
జ్ఞేయం శుక్లం చ శాంత్యర్థం వశ్యే రక్త ప్రకీర్తితమ్॥



పసుపుపచ్చని ఆసనమును, మోహనకర్మములందును, ఇతరులను హింసించు కర్మలయందు నల్లని ఆసనమును, శాంతిని కూర్చు కర్మలయందు తెల్లని ఆసనమును, వశీకరణమునందు ఎరుపురంగు ఆసనమును ఉపయోగించవలెను.

## షట్కర్మలలో దిక్కులు

శ్లో॥ వశ్యే పూర్వముఖం చైవ ఆగ్నేయా కర్షణం తథా।
యామ్యేవ మారణం ప్రోక్తం నైరృత్యాం
ద్వేషణాల భవేత్ ॥
పశ్చిమే స్తంభనం చైవ ఉచ్చాటే వాయుదిఙ్ముఖం।
ఉదీచ్యాం శాంతికం ప్రోక్తం ఈశాన్యం మోక్ష
కారణమ్ ॥

వశ్య కర్మలను తూర్పుముఖముగా గూర్చుండియు, ఆకర్షణ కర్మలను ఆగ్నేయాభిముఖముగాను, మారణ కర్మలను దక్షిణముఖముగాను, విద్వేషణ కర్మలను నైరృతి ముఖముగాను, స్తంభనకర్మలను పశ్చిమాభిముఖముగాను, ఉచ్చాటన కర్మలను వాయవ్యముఖముగాను, శాంతికర్మలను ఉత్తరాభిముఖముగాను, మోక్షకర్మలను ఈశాన్యదిఙ్ముఖముగాను గూర్చుండి సాధించవలెను.

శ్లో॥ ప్రాచ్యాం చైవ వశ్యార్థం దక్షిణే ప్రాణిహింసనం
ప్రదీచ్యాం ధనప్రాప్త్యర్థం సర్వకర్మేషు చోత్తరమ్ ॥

వశీకరణ కర్మల నిమిత్తంగా తూర్పుముఖముగాను, ప్రాణులకు హింసగొల్పు విషయములందు దక్షిణముఖము

గాను, ధనమును పొందగోరెడి విషయములందు పశ్చిమ ముఖముగాను, ఇతరములైన అన్ని కర్మలయందు ఉత్తర ముఖముగాను మంత్ర యంత్ర తంత్రములను క్రియలను నిర్వహించవలెను.

శ్లో॥ అథోర్ధ్వాభి ముఖం జపం నకుర్యాత్సర్వకర్మసు ॥

ఆకసము వంక జూచుచుగాని క్రిందికి జూచుచుగాని జపము గావించుట అన్ని కర్మలయందు నిషేధించబడినది.

## జ ప భే ద ము లు

శ్లో॥ వాచికోపాంశుకే చైవ మానసం చ త్రిషుస్మృతా
త్రివిధాని చ జపాని హీన మధ్యోత్తమా మతాః ॥

1) వాచిక జపము-అనగా అందరికీ వినిపించు విధముగా మంత్రము నుచ్చరించుట 2) ఉపాంశు జపము-శబ్దము వినిపింపకుండా పెదవులు మాత్రమే కదపుచు ఆచరించునది. 3) మానసికజపము - శరీరమందే అవయవమును కదల్చక స్థిరదేహుడై మనస్సునందే మంత్రమును జపించుట ఈ మూడు విధములైన జపములందు మానసిక జపము ఉత్తమ ఫలదాయకము, ఉపాంశుజపము మధ్యమము, వాచికజపము అధమము అని యెరుంగవలెను.

శ్లో॥ శాంతికే పౌష్టికే వశ్యే మానసం సహాకర్షణమ్ ॥
ఉపాంశు ద్వేషణే స్తంభే శేషకర్మా చ వాచికం ॥

షట్కర్మలయందలి వశ్యము మరియు శాంతిక పౌష్టిక కర్మలకు, ఆకర్షణ విధియందు మానసికజపము యోగ్యము-



స్తంభనము, విద్వేషణ కర్మలయందు ఉపాంశువు జపము, మిగిలిన రెండుకర్మలయందు వాచికజపము శ్రేష్టము.

## జ ప మా లా ఫ ల ము

శ్లో॥ రత్నైర్వా స్ఫటికేనాపి వశ్య కామార్థ సిద్ధయే
గజదంత సమాయుక్తా యామాలా కర్షణం భవేత్ ॥
హరిద్రాఖండ మాలాయాం స్తంభనం శీఘ్రసిద్ధిదం
కాకపింఛ సమాయుక్తా యామాలా ద్వేషణప్రదం ॥
ఉన్మత్త బీజ మాలేన ఉచ్చాటే భవతి ధృవమ్
ఖరదంత సమాయుక్తా యామాలా మారణసంజ్ఞికమ్॥

కోరికలు నెరవేరుటకు, వశీకరణ కర్మలయందు, రత్నమాలనుగానీ లేక స్ఫటికమాలను గానీ ఉపయోగించవలెను. ఏనుగుదంతములచే చేయబడిన మాల ఆకర్షణప్రదము. పసుపు కొమ్ములచే చేయబడిన మాల స్తంభనకర్మలయందు కాకి ఈకలచే గూర్చబడిన మాల విద్వేషణ కర్మలయందు ఫలకారి, ఉమ్మెత్త గింజలచే చేయబడిన మాలఉచ్చాటన కర్మయందు గాడిద దంతములచే గూర్చబడిన మాల మారణ కర్మయందును శీఘ్రఫలకారి.

శ్లో॥ స్వర్ణంవా శ్వేతసూత్రంవా వశ్యాదీనిచయోజయేత్।
స్తంభ నాకర్షణే చైన హేమసూత్రం విధీయతే।
ద్వేషణోచ్చాటనే తామ్రం మారణే నరనాడి కాః ॥

వశ్యాదికర్మలయందు మాలను సంధించుటకుబంగారపు తీగెగానీ, తెలుపురంగు దారము గానీ ఉపయోగించ వలెను.

ఆకర్షణ స్తంభనాదులందు బంగారపు తీగెతో చేయబడిన మాలయే ప్రశస్తము. విద్వేషణోచ్చాటనాదులకు రాగితీగె, మారణమునకు మానవ శరీరమునందలి సన్నని నరములతో సంధించినమాలా చెప్పబడినవి

శ్లో॥ హయ వాలాగ్ర రోమేణ కర్షణోచ్చాటనం భవేత్।
శవకేశాన్వితే సూత్రే మృత్యుకర్మ సమాచరేత్।

గుఱ్ఱపుతోక చివరగల వెంట్రుకలచే నేర్పడిన సూత్రముచే చేయబడిన మాల ఆకర్షణోచ్చాటన లందును-శవము యొక్క వెంట్రుకలచే పేనబడిన సూత్రముగల మాల మారణాభిచార కర్మలయందును శీఘ్రఫలప్రదము.

శ్లో॥ ప్రవాళ ముక్తా స్ఫటికై ర్జప్త్వా కోటిఫలప్రదమ్।
తులసి మణినా చైవ ఫలితం చాక్షయం భవేత్॥

పగడములు, ముత్యములు, స్ఫటికములుగల మాలతో జపము చేసినచో కోటిరెట్లు అధికఫల మొసంగగలదు. తులసి పూజలు, మణులుగల మాలాజపము అక్షయప్రదమై తనరకుండును.

శ్లో॥ అష్టోత్తరశతం మాలా సర్వకార్యేషు శ్రేష్ఠదా
వశ్యార్థే శాంతికే పుష్టే తదర్థం కులసుందరీ॥
కర్షణే సప్తవింశతిస్సాస్యా త్స్తంభనే మండలాన్వితం।
పంచవింశతి సంఖ్యాయాం ద్వేషనోచ్చాటనా తథా
సంఖ్యా పంచదశైర్యుతం మారణే దుష్టకర్మణి
త్రింశస్సంఖ్యా ధనార్థీ చ పంచవింశతి పుత్రదా॥



అన్ని కార్యములకును నూటయెనిమిది పూసలు గల్గియున్న మాల చాలా శ్రేష్ఠమైయున్నది. శాంతి పౌష్టిక వశీకరణములందు ఏబదినాల్గు పూసలు గల మాల ప్రశస్తము. ఆకర్షణ కర్మయందు 27 పూసలు, స్తంభనమునందు 41 పూసలు, ద్వేషణోచ్చాటనలకు 25 పూసలు, మారణాది దుష్ట, క్షుద్రకర్మలయందు 15పూసలుగల మాలయు ప్రధానములు, ధనార్థులు 30 పూసల మాలతోను, సంతానార్థులు 25 పూసలమాలతోనూ జపము గావించవలెను.

శ్లో॥ సప్తవింశతి రుద్రాక్షాం ధారయే త్కంఠదేశకే
తన్మాలేన జపంకుర్యా త్కోటిగుణ్యం చ వర్ధతే॥

ఇరువది ఏడు రుద్రాక్షలతో కూడిన మాలను కంఠమునందు ధరించుచు నిత్యము దానితో జపము గావించు చుండినచో కోటిరెట్లు అధిక ఫలిత మొసంగును

## జపమాలను గ్రహించు పద్ధతి

శ్లో॥ అంగుష్ఠాఽనామి కాభ్యాం చ జపే దుత్తమ కర్మణి
మధ్యమాంగుష్ఠ సంయోగా జపే దాకర్ష సిద్ధయే॥
తర్జన్యంగుష్ఠ సంయోగా స్తంభనోచ్చాటనే తథా
కనిష్ఠి కాంగుష్ఠికా భ్యాం జపే న్మారణ కర్మణి॥
అనామికా చ తర్జన్యాం అంగుష్ఠైస్సహ ద్వేషణమ్॥

బొటనవ్రేలు ఉంగరపువ్రేలు(అనామిక)కలిపి మాలను గ్రహించి జపించుట వశ్యాది ఉత్తమ కర్మలయందు నిర్ణయింప

బడినది. బొటన(వేలు మధ్య(వేలు కలిపి మాల (గ్రహిం
జపించుట ఆకర్షణ కర్మలయందు శ్రేష్ఠము. బొటన(వే
చూపుడు(వేలు కలిపి జపించుట స్తంభన. ఉచ్చాటన కర్మ
యందు యోగ్యము. బొటన(వేలు చిటికెన (వేలు కలి
జపించుట అభిచార కర్మలయందు సిద్ధి ప్రదము. బొటన(వే
చూపుడు(వేలు ఉంగరపు(వేలు, ఈమూడింటినీ కలిపిమాల
గ్రహించి జపించుట విద్వేషణకర్మల యందు విధించబడిన

## బీజ-పూర్ణ - మాలా - మంత్రములు

శ్లో॥ బీజమంత్రం ప్రవక్ష్యామి వర్ణ సంఖ్యా దశైర్యుతం
చతుర్వింశతి వర్ణానాం పూర్ణ సంజ్ఞమ్ దశాధికమ్।
చతుర్వింశ త్యధికాస్తు మాలామంత్రః ప్రకీర్తితమ్

ఒకటి నుండి పది అక్షరాలవరకూ ఉన్న మంత్రం బీ
మంత్రం. 10 కి మించి 24 అక్షరములవరకువుంటే పూర్ణమ
త్రం. 24 కు మించిన అక్షర సంఖ్య గలవి మాలా మంత్రాల

బాల్యములో (16 సం॥ వరకు) బీజ మంత్రము
యౌవనములో (30 సం॥ వరకు) పూర్ణ మంత్రములు, (ప్రౌ
వయసులో (50 సం॥ వరకు) మూడు విధములైన మంత్రము
వృద్ధాప్యంలో (50 సం॥ దాటిన తరువాత) మాలా మం
ములు జపించుటవలన-సత్వర ఫలసిద్ధి చేకూరుతుంది.

## మంత్రోపాసనా సాధకులకు నియమాలు

1. దైవ ప్రీత్యర్థమో, ఆత్మోన్నతి కోసమోమంత్రోపాస
   చేసేవాళ్లు-శుచి, శుభ్రతలను పాటించి తీరాలి.



2. ఆత్మజ్ఞానంకోసం - మంత్రోపాసన చేసేవాళ్లకు - ఏనియ
   మాలగా, ఆచారాలూ, ధర్మాలూ, కర్మకాండలూవర్తించవు.

పై రెండు విషయాలలోనూ గాక - ఇతరేతర లౌకిక మయిన షట్కర్మల నిమిత్తమయి కాని, తత్తదుపాకర్మలనిమిత్తమయిగాని, మంత్రోపాసన చేసే వారికి మాత్రం కొన్ని కఠోర నియమాలు న్నాయి. ఆ నియమాలను వారి వారి గురువుల ద్వారా తెలుసుకోవాలి. ఉదాహరణకు కొన్ని ప్రధాన నియమాల నీ దిగువ నిస్తున్నాము.

1. ఆహారం తీసుకున్నాక దంతాలు కుట్టుకోకూడదు.
2. పూటకు 15 ని॥ల చొప్పున, మూడుపూటలా-ప్రతిరోజూ-పండ్లు పటపటా కొరకడం అభ్యాసం చేయాలి. ఆ అభ్యాసంలో దంతాలు నొప్పిపుట్టినా, ఊడినా, కదలినా, చిగుళ్లు నొప్పి పుట్టినా వాళ్లుమంత్రోపాసనకు పనికిరారు. స్తంభన ద్వేషణ మారణోచ్చాటనలకు అస్సలు పనికిరారు.
3. కొబ్బరికాయను ఒకే దెబ్బతో అడ్డంగా సరిగ్గా (వంకరలు లేకండా) రెండు చెక్కలయ్యేలా కొట్టగలిగిన జబ్బబలం లేనివాళ్ళు మంత్రోపాసనా కర్మకాండలకు పనికిరారు. స్తంభన ద్వేషణమారణోచ్చాటనలకు అస్సలు పనికిరారు
4. చెవిటివారూ, చూపుమందగించినవారూ, రక్తపోటున్న వారూ మంత్రోపాసనకు పనికిరారు.
5. కోపిష్ఠివాళ్లు-వశ్యాకర్షణ సాధనలకు పనికిరారు. ఉద్యోగస్థులు స్తంభన ద్వేషణ మారణోచ్చాటనలకు పనికిరారు. పిరికివాళ్లు ఎందుకూ పనికిరారు.

## ముఖ్య గమనిక

స్త్రీవశ్యం, పురుషవశ్యం, రాజ (అధికార) వశ్యం, లోక వశ్యం—అని వశీకరణాలు నాలుగు రకాలు. అలాగే ఆకర్షణలు కూడా నాలుగురకాలు. వీటిని పాటించేవాళ్లకు ఈ గ్రంథకర్త చేస్తున్న ఈ తీవ్ర హెచ్చరికని ఏమాత్రమూ మీరి ప్రవర్తించకండి. స్త్రీని తృప్తిపరచలేనివాళ్లు స్త్రీ వశ్యాకర్షణలు గాని, పురుషుణ్ణి సుఖపెట్టలేని పతివ్రతామతల్లులు పురుష వశ్యాకర్షణలు గాని, రాజు (అధికారి)ని మెప్పించలేనివాళ్లు రాజవశ్యాకర్షణలు గాని, లోకహితాన్ని కోరని వాళ్లూ - లోకాన్ని ద్వేషించేవాళ్లూ - లోకాన్ని రంజింప చేయలేని వాళ్లూ లోకవశ్యాకర్షణలను గాని సాధన చేయవద్దు. అలా చేయడం వలన ఆ స్త్రీ - పురుష - రాజ - లోకాలవలన మీరు చాలా ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం వుంది.

## ప్రధాన సూచన

శ్లో॥ ఏకేన సాధయే త్కర్మ ఉత్తమం సిద్ధిదాయకం
ద్విత్వేన మధ్యమం ప్రోక్తం వర్జయేద్బహు సంజ్ఞికం॥

భావం॥ సాధకుడు తాను స్వయంగా (ఒంటరిగా) సాధన చేసినదే ఉత్తమ కర్మమవుతుంది. (గురువుతప్ప) మరొక మనిషి సహాయంతో సాధనచేయడం మధ్యమఫలాన్నిస్తుంది. సామూహిక, సమిష్టిపరంగా చేసేది—క్లేశామన్న తృప్తితప్ప విడిచి- ఫలితంమాత్రం వుండదు. ఉన్నా, చాలా అల్పంగావుంటుంది.



# * మంత్ర మందిరం *

## స్వాగతం భో మహాభాగా స్వాగతం

మననంచేయబడే అక్షరాలనే మంత్రం అంటారు. మన భాషా వర్ణమాలలో ఉన్న 51 అక్షరాలనీ - మాతృకా బీజాలంటారు. మంత్రం కాని అక్షరమంటూ ప్రపంచంలో లేదని తెలుసుకోవాలి. మాతృకా బీజాలన్నింటినీ - పూర్ణానుస్వార యుక్తంగా-అంటే-

"అం ఆం ఇం ఈం ఉం ఊం ఋం ౠం ఌం ౡం ఏం ఐం ఓం ఔం కం ఖం గం ఘం ఙం చం ఛం జం ఝం ఞం టం ఠం డం ఢం ణం తం థం దం ధం నం పం ఫం బం భం మం యం రం లం వం శం షం సం హం ళం క్షం"

అని జపించడాన్ని మాలార్ధజపం అంటారు. తిరిగి దీనిని "క్షం ళం హం సం షం శం ..." అని తలక్రిందులుగా కూడా జపంచేస్తే వర్ణమాలాజపం అంటారు. ప్రతిరోజూ ఈజపంచేసే వాళ్ళు-ఇంకే మంత్రాలూ నేర్చుకోవలసిన అవసరంవుండదు.

ఇక ఈ మాతృకా వర్ణమాలలోని అక్షరాలనూ-బీజాలనూ-వాటి అధిదేవతలనూ-ప్రయోగ కర్మలనూ వాటిగుణగణాలనూ తెలుసుకుందాం.

# అక్షరములబీజ, అధిదేవత, ప్రయోగ, గుణాదులు

| | అక్షరం | బీజం | అధిదేవత | ప్రయోగకర్మ | గుణం |
|---|---|---|---|---|---|
| 1 | అ | బ్రహ్మబీజం | బ్రహ్మ | వశీకరణం | క్షోభణం |
| 2 | ఆ | పాశబీజం | పరాశక్తి | ఆకర్షణం | సిద్ధి |
| 3 | ఇ | విష్ణుబీజం | విష్ణువు | ఉత్తమకర్మలు | మాయ, ఆందం |
| 4 | ఈ | మాయాబీజం | మహామాయ | వశీకరణం | తేజం, పుష్టి |
| 5 | ఉ | జలబీజం | వాసుదేవుడు | కాలజ్ఞానం | సాధ్యం |
| 6 | ఊ | పృథ్వీబీజం | భూమి | ఉచ్చాటనం | బలం |
| 7 | ఋ | బ్రాహ్మణ్డ | బ్రహ్మ | తపస్సు | దుష్టశిక్షణం |
| 8 | ౠ | | బ్రహ్మ | మోక్షం | క్షోభణం |
| 9 | ఌ | అశ్వినీ | అశ్వినీదేవతలు | ద్వేషణోచ్చాటనలు | జరానాశనం |
| 10 | ౡ | ఉచ్చాటన | అశ్వినీదేవతలు | ,, | ఔషధసిద్ధి తెలివి, లోకవశ్యం |
| 11 | ఏ | జయ | వీరభద్రుడు | స్త్రీవశీకరణం | రౌద్రం, భీతి |
| 12 | ఐ | యోని | సరస్వతి | పురుషవశ్య | విద్య, కళలు |
| 13 | ఓ | జ్యోతి | శివుడు | లోకవశ్య | విగ్రహం |
| 14 | ఔ | శక్తి | ఆదిశక్తి | రాజవశ్య | ఆపన్నివారణం |
| 15 | అం | మృత్యు | రుద్రుడు | సమస్తం | కాయకల్ప |
| 16 | అః | కాల | కాలరుద్రుడు | సమస్తం | ఆయుర్వృద్ధి |
| 17 | క | కామరాజు | బ్రహ్మ | ఉత్తమ | విషహారం |
| 18 | ఖ | జాహ్నవీ (ఆకాశ) | గరుత్మంతుడు | స్తంభనం | క్షోభణ |
| 19 | గ | గణపతి | విఘ్నేశ్వరుడు | ఉత్తమ | విఘ్నహారం |
| 20 | ఘ | స్తంభన | భైరవుడు | ఉత్తమ | ఆపన్నివారకం |
| 21 | ఙ | కాల/ప్రాణ | పరమేశ్వరుడు | ఉత్తమ | స్తంభన |
| 22 | చ | చండ | చండిక | వశ్యాదిక | సంహార |
| 23 | ఛ | జయ | భద్రకాళి | సమస్త | మాయాహారం |
| 24 | జ | చంద్ర | అగ్ని | ఉత్తమ | రాజ్యప్రాప్తి |
| 25 | ఝ | ,, | అర్ధనారీశ్వరుడు | వశ్యాకర్షణ స్తంభనలు | సుఖసౌఖ్యాలు |
| 26 | ఞ | శూల | పరమాత్మ | ఆత్మోన్నతి | స్ఫురణ |

| | అక్షరం | బీజం | అధిదేవత | ప్రయోగకర్మ | గుణం |
|---|---|---|---|---|---|
| 27 | ట | సృష్టి | రుద్రుడు | ఉచ్చాటన | హాలాల్లాభం |
| 28 | ఠ | చంద్ర | శక్తి | స్తంభన | వ్యాధిహారం |
| 29 | డ | గరుడ | వరుణుడు | మాయావశ్యం | మృతసంజీవని |
| 30 | ఢ | కుబేర | విష్ణువు | సంపదకు | నిధిస్ఫురణ |
| 31 | ణ | నంది/యక్ష | బలభద్రుడు | వాంఛాసిద్ధి | ధర్మం |
| 32 | త | వసు | వాస్తుపురుషుడు | వశ్య | అదృశ్యజీవదర్శనం |
| 33 | థ | పరాశక్తి | యముడు | ఉత్తమ | ఆయుర్వృద్ధి |
| 34 | ద | రుద్ర/వారుణ | రుద్రుడు/దుర్గ | మోహన | సంపద |
| 35 | ధ | ధర్మ | సూర్యుడు | ఉత్తమ | ఆరోగ్యం |
| 36 | న | ధూమ/నృసింహ | సావిత్రి | సమస్త | సిద్ధి |
| 37 | ప | పాశుపత | పశుపతి | ఉత్తమ | జ్ఞానం |
| 38 | ఫ | భైరవ | వాసుదేవుడు | ఉత్తమ | సిద్ధి |
| 39 | బ | అశ్వినీదేవతా | త్రిమూర్తులు | తపో | రోగహారం |
| 40 | భ | భార్గ | భద్రకాళి | లోకవశ్య | భూతభీతిహారం |
| 41 | మ | ధన/రమ | కాలరుద్రుడు | స్తంభన, ద్వేషణ, మారణ | వాంఛాసిద్ధి |
| 42 | య | ఆయు | వాయువు | ఉచ్చాటన | బలావేశాలు |
| 43 | ర | దగ్ని | అగ్ని | రౌద్ర, మారణ | సంతోషం |
| 44 | ల | ఇంద్ర | భూదేవి | స్తంభన | ఐశ్వర్యం |
| 45 | వ | అమృత/వారుణి | చంద్రుడు | పౌష్టిక | రోగహారం |
| 46 | శ | లక్ష్మి | శంకరుడు | ఆత్మోన్నతి | మాయామోహాలు |
| 47 | ష | నిఋతి | సూర్యుడు | వశ్య | వాక్సిద్ధి |
| 48 | స | భారతీ | శక్తి | మోహన | భాషాపాండితి |
| 49 | హ | ఆకాశ | సదాశివుడు | ఆత్మోన్నతి | అష్టసిద్ధులు |
| 50 | ళ | ఆత్మ/మృత్యు | భూమి | సంపద | భూలాభం |
| 51 | క్ష | వృక్షః | క్షేత్రపాలకుడు | ఉత్తమ | సంపద |

ఇంతవరకూ మనం మంత్రశాస్త్రానికి చెందినమాతృకా బీజాలతో పరిచయం చేసుకున్నాం. ఇక - ఇతరేతర బీజాలను

ఆయా సందర్భాలలో పరిచయం చేసుకుందాము. మరి, మంత్రాలను ప్రారంభిద్దామా !

అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు -
ఉత్తరే కర్మ ణ్యవిఘ్న మస్త్వితి భవంతో బ్రువంతు
ఉత్తరే కర్మ ణ్యవిఘ్నమస్తు - తథాస్తు

## గణేశ విద్యా

నిజానికి గణేశవిద్యలో—32 మూర్తులను చెప్పుకోవలసి వున్నది. అయినా—కలియుగంలో శీఘ్రఫలసిద్ధిని — అయిదు మూర్తులకే ఆపాదించడం జరిగింది.

శ్లో॥ హరిద్రోచ్ఛిష్ట లక్ష్మీ చ ప్రసన్నః శక్తి రేవచ ।
విఘ్నేశః పంచమూర్తీనాం సర్వ కార్యేషుసాధయేత్ ।
సద్య స్సిద్ధప్రదం చైవ కలియుగే విశేషతః ॥

1) హరిద్రాగణపతి 2) ఉచ్ఛిష్టగణపతి 3) లక్ష్మీగణపతి 4) ప్రసన్న గణపతి (సంకటహరణ గణపతి) 5) శక్తి గణపతి అను విఘ్నేశ్వరుని ఐదు మూర్తులూ సాధకునికి కలియుగమునందు అన్ని కార్యములందున అప్పటికప్పుడే విశేష సిద్ధినొసంగ గలిగినవారై యున్నారు.

### 1. హరిద్రా గణేశ విద్య

ముందుగా ఋషి, ఛందో దేవతలను న్యసింపవలెను. తనయొక్క మూర్ధిస్థానమునందు ఋషిని, వదనమునందు ఛందస్సును, హృదయమునందు దేవతను,—న్యాస మొనర్ప వలెను. అనంతరము బీజమును దక్షిణ స్తనమునందు, శక్తిని



18)

వామ స్తనమందును, కీలకమును ఆ రెంటియొక్క మధ్య భాగమునందు న్యసింపవలెను. తను సాధింపదలచిన కార్యమును వినియోగముగా జెప్పవలెను.

ముందు ఋషీ మొదలగువానిని విన్యసించి అటుపిమ్మట కరన్యాసము, ఆ తర్వాత అంగన్యాసము, తదుపరి వర్ణ న్యాసము చేయవలెను. దిగ్బంధ మొనర్చి, హరిద్రాగణపతిని ధ్యానించి పంచోపచారపూజలుసల్పి, హరిద్రాగణపతియొక్క మూలమంత్రమును జపించవలెను

మూలమంత్రం :- ఓం హుం గం గ్లాం హరిద్రాగణపతయే
వరవరద సర్వజనహృదయం స్తంభయ స్తంభయ స్వాహా॥

దీక్షా నియమములతో గూడిన వ్రతముగలవారై ప్రతి దినము పసుపు కొమ్ముచే చేయబడిన గణపతి విగ్రహమును విధ్యుక్తముగా పూజింపుచు లక్ష సంఖ్యయగువరకు మూల మంత్రమును జపించి పిమ్మట పదివేల పర్యాయములు ఆవు పాలచే తర్పణగావించి వెయ్యి పర్యాయములు కుడుములు, నెయ్యి, చెరుకుముక్కలచే అగ్నిముఖమందు హోమము గావించి యథాశక్తిగా సమారాధన గావించినయెడల మంత్ర సిద్ధి చేకూరగలదు. అటుపిమ్మట తను కొరకు గానీ ఇతరుల కొరకుగానీ కామ్యకర్మలను సాధించవలెను.

### 2. ఉచ్ఛిష్ట గణపతి

మూలమంత్రం :- ఓం నమో భగవతే ఏకదంష్ట్రాయ
హస్తిముఖాయ లంబోదరాయ,

ఉచ్చిష్ట మహాత్మనే
ఆం క్రోం హ్రీం గం ఘే ఘే స్వాహా ॥

శుభ దినమునందు వేప చెక్కతో గణేశుని ప్రతిమను జేయించి ప్రాణ ప్రతిష్ఠాది సంస్కారములను గావించిన పిమ్మట పీఠమునందుంచి, ఏకాంత ప్రదేశంలో ఆ ప్రతిమకు ఎదురుగా దీక్షానియమములు గట్టి సాధకుడు కూర్చుని లక్ష పర్యాయములు మూల మంత్రమును జపించవలెను. అటు పిమ్మట పదివేల పర్యాయములు ఆజ్యహోమమును గావించిన యెడల మంత్రసిద్ధి చేకూరగలదు. పురశ్చరణ కాలమునందు పగలు-రాత్రి ఉచ్చిష్ట గణపతిని ప్రతిదినము పూజింపుచుండవలెను. ఈ ప్రకారం మంత్రసిద్ధినందినవారికి ఉచ్చిష్ట గణపతి కామ్యదాయకుడై యుండగలడు.

## 3. లక్ష్మీ గణపతి

మూలమంత్రము :

ఓం శ్రీం హ్రీం క్లీం గ్లాం గణపతయే వరవరద సర్వజనంమే వశమానయ స్వాహా ॥

వ్రతదీక్ష వహించినవారైన సాధకులు నిర్జన ప్రదేశములందలి బిల్వవృక్షము (మారేడుచెట్టు) క్రిందకూర్చునిగణపతి లక్ష్మీసహితుడై యున్న గణేశ విగ్రహమును గానీ లక్ష్మీ గణపతి యంత్రమును గానీ ప్రతీదినము మూడువేళలయందు పూజించుచు మౌనవ్రత మవలంబించి మూల మంత్రమును నాలుగు లక్షలు జపించవలయును. అటుపిమ్మట దశాంశము



బిల్వఫలములచేత నెయ్యిచేత హోమములు గావించి యథాశక్తి సంతర్పణము గావించిన మంత్రసిద్ధి చేకూరగలదు.

## 4. ప్రసన్న గణపతి

మూలమంత్రం :- ఓం వక్రతుండాయ హుం ॥

ఏ మాసమునందైనను శుక్లపక్షమునందలి చవితీ దినమున పురశ్చరణము ప్రారంభించి వ్రతదీక్షా నియమములను పాటించుచు నియతసంఖ్యగా మూలమును జపించవలెను. ప్రతినిత్యము గణేశ్వరుని పూజింపుచు జితేంద్రియుడై ఈవిధముగా మరల శుద్ధిచవితివరకు ఆరులక్షలు జపించిన పిమ్మట అష్టద్రవ్యములు, నెయ్యి కలిపి (చెఱకుముక్కలు, సత్తుపిండి, అరటిపండ్లు, అటుకులు, నువ్వులు, కుడుములు, కొబ్బరి ముక్కలు - పేలాలు అనునవి అష్టద్రవ్యములు) అరువదివేల పర్యాయములు హోమము గావించవలెను ఈ ప్రకారముగా నెవ్వరు భక్తిశ్రద్ధలతో పురశ్చరణము గావించెదరో అట్టి వారికి మంత్రము సిద్ధించుట నిశ్చయము.

## 5. శక్తి గణపతి

మూలమంత్రం :- ఓం హ్రీం గ్రీం హ్రీం ॥

వ్రతదీక్షా నియమములుగట్టి సాధకుడు, తన స్వగృహమునందు గానీ, నదీతీరమునందు గానీ, శక్తియొక్క ఆలయమునందుగానీ, పురశ్చరణము ప్రారంభించవలెను. పర్వతాగ్ర ప్రదేశమందైన విశేష ఫలితముల నందగలడు. ప్రతి దినము మూడువేళలయందున శక్తీ సహితుడైన గణపతిని

దీనితోబాటే - "శ్రీకృష్ణం శరణం మమ. దర్శనం దేహిమే స్వామి" అనే మూలమంత్రాన్ని 1008 సార్లు జపించాలి

## తిరుగులేని శ్రీ కృష్ణ మహా మంత్రాలు

ఈ మంత్రమునకు న్యాసాదికములతో నిమిత్తములేదు అంటూ మైలా పాటించడ మొక్కటే నియమం, ఈ మంత్ర జపం చేయడానికి ముందుగా ఒక్కసారి శ్రీ విఘ్నేశ్వరుణ్ణి స్తుతించి అనంతరం ధ్యానంచేసి-జపించుకోవచ్చు.

ధ్యానం ; శ్లో॥ తా సామావిరభూ చ్ఛౌరిః । స్మయమాన ముఖాంబుజః
పీతాంబరధరః స్రగ్వీ । సాక్షాన్మన్మథ మన్మథః ॥

## అద్భుత మంత్రం

"ఓంక్లీంకృష్ణాయగోవిందాయ గోపీజనవల్లభాయస్వాహా।"
నిజానికీ మంత్రాన్ని రోజుకి 1088 సార్లు జపించాలి. 32 వేల జపం పూర్తయితే కృష్ణదర్శనం లభిస్తుందని చెప్పబడుతోంది.

నిజమే కాని, మరీ అంతదూరం అక్కరలేదు మీరు జపం మొదలుపెట్టండి. రోజుకి యిన్నిసార్లనే నియమం వద్దు, మీరు తీరుబడిగా వున్నప్పుడు-కొంచెం ఏకాగ్రత వున్నప్పుడు జపించండి చాలు. ఈ మంత్రం యొక్క గొప్పతనం యేమిటో మీకే తెలుస్తుంది.

ఉపనిషత్తులలో చెప్పబడిన ఈ మంత్రం 'కృష్ణచింతామణీ' మంత్రంకన్నా గొప్పదనిమర్చిపోవద్దు. అయితేరాధా-



కృష్ణులిద్దరి ప్రమేయమూ వుండటంవల్ల ఆ చింతామణి తన ప్రత్యేక ఘనతను దక్కించుకుంది. అది రాధమ్మ చలవ. ఇది అలాకాదు. దీనిగురించి చెప్పడం అనవసరం. జపించితే మీకే తెలుస్తుంది.

షరా :- అనాహతం చెమట పట్టకుండా జాగ్రత్త పడాలి

## శ్రీ కృష్ణ ధ్యాన జపం

శ్లో॥ కృష్ణాయ వాసుదేవాయ హరయే పరమాత్మనే
ప్రణతః క్లేశనాశాయ గోవిందాయ నమోనమః ॥

పై శ్లోకాన్ని రోజుకి 108 సార్లు పఠిస్తే కృష్ణానుగ్రహం కలుగుతుంది. కృష్ణునియందు మీకు భక్తి దృఢపడుతుంది.

## శ్రీ కృష్ణోపాసకులకు సూచనలు -

## పూజకు పనికిరాని పువ్వులు

సాధకులారా ! శ్రీ కృష్ణుణ్ణి పూజించేందుకు కొన్ని పూవులు పనికిరావు, 1. కావిరేగు 2. అవిసె 3. ఉమ్మెత్త 4. కలిగొట్టు 5. తుమికి 6. పున్నాగ 7. గానుగ 8. ఆలి పత్రిపాల 9. వావిలి 10. పొత్తిదుంప 11. మందార 12. మెట్టతామర 13. అశోక 14 బూరుగు 15. ఎర్ర దేవ కాంచన 16. తాని 17. గోరింట 18 కచ్చూర 19. కసింద 20. ఊడుగ 21. దిందెన 22. ఇంకా నీలంరంగు వివిధ పువ్వులు 23. ఒంటిరెక్క పువ్వులు 24. జిల్లేడు పువ్వులు - వీటితో కృష్ణున్ని పూజ చేయకూడదు. అలాచేస్తే ఆపూజ ఫలించదు. పైగా-జిల్లేడును తాకిన ఏ ఇతర పువ్వూకూడా పనికిరాదు సాధకులు తెల్సుకుని మరీ పూజించాలి. ఏమీ తెలియకుండా "పూజించాం-ఫలించలేదు" అనుకుంటే లాభం లేదు.

## వాంఛా సూర్య మంత్రం

"ఓం జాం సః సూర్యాయ నమః"

పుష్యమీ నక్షత్ర యుక్తమైన శుక్లపక్షపుటాదివారం నాడు-ఒక ప్రమిదలో నాలుగువైపులా నాలుగువత్తులూ వేసి. పరిశుద్ధమైన ఆవునేతితో దీపాలు పెట్టాలి. కావలసిన కోరికను సంకల్పించుకొని ప్రాతః కాలంలో పసుపు కొమ్ముల జప మాలతో-పై మంత్రాన్ని 5000 సార్లు జపించాలి ఇలా ఏడు ఆదివారాలు చేస్తే కోరిన కోరిక నెరవేరుతుంది.

## భువనేశ్వరీ మంత్రము

— మూల మంత్రం —

"ఓం హార త్రిపురహార భవానీ బాలా రాజ్ఞీ ప్రజామోహినీ సర్వశత్రువిధ్వంసినీమమ చింతితంఫలం దేహి దేహి భువనేశ్వరీ॥"

ఈమంత్రం రోజూ ప్రాతఃకాలం స్నానంచేసి 108సార్లు, సాయంకాలం స్నానంచేసి 108మార్లు జపించాలి. ఏదో ఒక పూట నియమం తప్పకుండా భువనేశ్వరీదేవిని షోడశోపచారాలతోగాని, లమిత్యాది పంచోపచారాలతోగాని పూజించి నైవేద్యం యియ్యాలి. సమస్తమైన మనోరథాలూ నెరవేరేందుకు ఈ మంత్రం అద్భుతంగా పనిచేస్తుంది.

## గర్భస్రావ నిరోధన మంత్రము

"ఓం భగవతే రుద్రాయ "అముక" స్తంభనం కురుకురు స్వాహా" పైమంత్రంలో అముక అనుచోట గర్భవతియొక్క పేరుచేర్చి 10వేలు జపించాలి. తదనంతరం కురువేరు, పంచ





దార, పాల, గవ్వపలుకులు సాంబ్రాణి, - ఒక్కొక్కటి పావు తులం వంతున 8 తులాల తేనెతో కలిపి నూరి 27 సార్లు అభి మంత్రించి - గర్భవతిచే త్రాగించినచో స్రావము ఆగిపోవును.

## యువకుల వివాహము జరుగుటు

మంత్రం : ఓంచాముండే కాళికాళి కుమారిభగంమేప్రయచ్ఛ స్వాహా। రోజుకి 500 జపం, రోజూఒక 8 సం॥ాల బాలికను చాముండా దేవిగా భావించి, ఉపర్యుక్త మంత్రంతో 21 సార్లు అభిమంత్రించబడిన అన్నం తినిపించాలి - నెల రోజులు చేస్తే చాముండా దేవి కరుణించి-వివాహం జరిగేలా చేస్తుంది.

## భూతప్రేత బాధా నివారణకు

"ఓం దక్షిణ ముఖాయ పంచముఖ హనుమతే
కరాళవదనాయ నారసింహాయ
ఓం హ్రాం హ్రీం హ్రూం, హ్రైం హ్రౌం హ్రః
సకల భూతప్రేత దమనాయ స్వాహా॥"

పదివేలు జపిస్తే సిద్ధిస్తుంది. ఆ తర్వాత నిత్యం జపించు కుంటూ వుండాలి. అన్నివిధాలైన భూతప్రేతాల బాధలనుండి విముక్తి లభిస్తుంది.

## వర్ష స్తంభన మంత్రం

స్మశానంలో లభించే బొగ్గులను తెచ్చి నిప్పు చేయవలెను. ఆ నిప్పు బొగ్గులను

మంత్రం :- "ఓం నమో భగవతే రుద్రాయ జల స్తంభయ స్తంభయ ఠః ఠః స్వాహా"

అనే మంత్రంతో 7సార్లు అభిమంత్రించాలి. అనంతరం వాటిని రెండు యిటుకల మధ్యవుంచి అనగా-ఒక యిటుక పెట్టి దానిపై అభిమంత్రించిన నిప్పులుపోసి, దానిపై రెండవయిటుక నుంచవలెను. ఇలా చేయడంవల్ల - మార్గమధ్యంలో ఆటంకం కలిగించే వానలు మొదలగునవి అకాల యితము లైనవి ఆగిపోవును.

## నిదురలో పళ్ళు కొరుకుట

"ఓం హార హార భ్రమ భ్రమ చక్షుః స్వాహా"

అనే మంత్రాన్ని 1008సార్లు గ్రహణంలో పఠిస్తే సిద్ధి కలుగుతుంది. అటుపిమ్మట రెండు వక్కలను 108 సార్లు అభిమంత్రించి బుగ్గ నుంచుకుని పడుకుంటే నిద్దురలో పళ్ళుకొరికే వ్యాధి పోతుంది

## తల నొప్పికి

మంత్రం :- "ఓం కపాల కపాల మహిసీనిసీనిమాహి
సీస కరామ సాహా ఇ భీమ ఉతార ఇబావన
ప్రచండ వీరకీ శక్తి పుర ఇ"

గ్రహణవేళ 108 సార్లు జపిస్తే సిద్ధిస్తుంది. తలనొప్పి వచ్చినప్పుడు 21 సార్లు అభిమంత్రించి మంచినీళ్ళు త్రాగితే నొప్పి తగ్గుతుంది.

## బల - అతిబల

శ్రీ విశ్వామిత్రమహర్షి – రామలక్ష్మణులకు చెప్పిన బల-అతిబల "విద్యా విశేషమే" ఈ "బల-అతిబల".



ఓం– బలాతిబలయో విరాట్పురుష ఋషిః । గాయత్రీ దేవతా । గాయత్రీఛందః । అంబీజం । ఉంశక్తిః । మంకీలకం । క్షుత్పిపాసాధి నిరసనే వినియోగః

## కరన్యాసం – హృదయన్యాసం

ఓం ॥ క్లాం-అంగుష్ఠాభ్యాం నమః—హృదయాయ నమః
క్లీం-తర్జనీభ్యాం నమః —శిరసే స్వాహా
క్లూం-మధ్యమాభ్యాంనమః—శిఖాయై వషట్
క్లైం-అనామికాభ్యాంనమః—కవచాయహుం
క్లౌం-కనిష్ఠికాభ్యాం నమః — నేత్రత్రయాయవౌషట్
క్లం-కరతలకరపృష్ఠాభ్యాం—అస్త్రాయఫట్
భూర్భువస్సువరోమితి దిగ్బంధః

## ధ్యానం

అమృతకరతలార్ద్రౌ సర్వసంజీవ నాఢ్యా
మఘహరణ సుదక్షౌ వేదసారే మయూఖే
ప్రణవమయ వికారో-భాస్కరాకార దేహే.
సతతమనుభవేఽహం తే4బలాతీబలాఖ్యే ।

## మూల మంత్రం

ఓం। హ్రీం। బలేమహాదేవి హ్రాం మహాబలే క్లీం చతుర్విధ పురుషార్థ సిద్ధిప్రదే । తత్సవితుర్వరదాత్మికే । హ్రీం । వరేణ్యం । భర్గో దేవస్య వరదాత్మనే । అతిబలే సర్వదయామూర్తే । బలే సర్వక్షుద్భ్రమోపనాశిని ధీమహి ధియో యోనో జాతే ప్రచుర్యాప్రభో దయాత్మికే ప్రణవ శిరసాత్మికే హుం ఫట్ స్వాహా॥"

ఈ బలాతిబలమంత్రము ప్రతిరోజు జపించువారికి ఆకలి దప్పులు, అలసటలవలని బాధలుండవు. శరీరము నిత్య తైజసముగా నుండును.

## అన్నపూర్ణా మహామంత్రం

"ఓం హ్రీం శ్రీం క్లీం నమో భగవతి మహేశ్వరి
అన్నపూర్ణా స్వాహా"

రోజుకి 1008 ఉత్తమం। 508 మధ్యమం। కనీసం 108 సార్లైనా జపించితే అన్నానికి కరువురానీదు ఆతల్లి.

## పిప్పలా యక్షిణి

శ్లో॥ అశ్వత్థవృక్ష మారూఢో జపేదేకాగ్రమానసం
ధనదాంయక్షిణీం చైవధనం ప్రాప్నోతిమానవః ॥

అర్ధరాత్రి వేళరోజూ ఒకరావిచెట్టుమీద కూర్చుని-ఈ దిగువమంత్రాన్ని 5000 జపించాలి. అలా ఒక్కరోజు కూడా వదలకుండా నెలరోజులు జపిస్తే ధనదాయక్షిణి ప్రత్యక్షమై కోరిన సిరులిస్తుంది. పాలు. పెరుగు నైవేద్యం.

మంత్రం :- ఓం క్లీం ధనం కురు స్వాహా.

## ఘంటా యక్షిణి

శ్లో॥ సఘంటాంవాదయన్మంత్రంజపేన్మంత్రాయుతద్వయం
తతః క్షోభయుతే లోకాన దర్శకాదేవ సాధకః।

నిర్జన ప్రదేశంలో ఏకాంతంగా కూర్చుని విశ్రాంతి లేకుండా ఒక గంటను మ్రోగించుతూ దిగువమంత్రం 20 వేలు జపించాలి.



మంత్రం :- ఓం ఐం పురం క్షోభము క్షోభయ
భగవతి గంభీరస్వ రేక్లీం స్వాహా ॥

జపం అయ్యేవరకూ ఘంటానాదంఆగడానికి వీలులేదు. అనంతరం రాత్రివేళ "ఘంటా" అనే దేవిని ఆరాధించి-పునః 20 వేలు జపించాలి. అలాచేస్తే ఘంట యనే యక్షిణిప్రత్యక్షమై అనుగ్రహిస్తుంది ఆమె అనుగ్రహం వల్ల సాధకుడు త్రిలోకాలనూ క్షోభిల్ల చేయ గలుగుతాడు.

## కాలకర్ణి

శ్లో॥ లక్ష సంఖ్యం జపేన్మంత్రం పలాశతరుజేం ధనైః
మధునాజ్యైః కృతే హోమే కాలకర్ణీ ప్రసీదతి ॥

ఎవరికీ తెలియని రహస్యప్రదేశంలో కూర్చుని దిగువ మంత్రాన్ని లక్షసార్లు జపించాలి.

మంత్రం :- ఓం హ్రీం క్లీం కాలకర్ణికే ఠః ఠః స్వాహా"

జపానంతరం మోదుగ సమిధలు, తేనె, నెయ్యితో పదివేలు హోమంచేసి- కాలకర్ణీ దేవిని ఆరాధించి-పునఃజపంఆచరించగా. కాలకర్ణి యక్షిణి ప్రత్యక్షమై వరం యిస్తుంది. తద్వారా - సాధకుడు ఎప్పుడు ఏంకోరితే అది-ఆ యక్షిణి తెచ్చియిస్తుంది కాని-నిల్వవుండే వస్తువులు కోరరాదు. అంటే, ఆవిడ తెచ్చి యిచ్చిన వస్తువులు ఆరోజు మాత్రమే- వాడబడాలి. ఒక్క రోజు నిలువ వుంచినా ఆవిడ ఆగ్రహించి తిరిగి యివ్వదు.

## కపాలినీ సాధన

మంత్రము 1 :- ఓం ఐం కపాలినీ హ్రాం హ్రీం క్లీం క్లే క్లోం
హస సకల హ్రీం ఫట్ స్వాహా.

మంత్రము 2 :- ఓం హ్రాం హ్రాం కాళి కరాళిని హ్రాం హ్రాం క్లీం హ్రూం ఫట్.

## విధానం

శ్లో॥ మహావ్రతధరో నిత్యం కపాల ఖాదనభాజనః
లక్షద్వయ జపన్యాస్తే కపాలం లభతే మునిః
ఆకాశగమనం దూరాచ్ఛ్రవణం రూపవర్తనం
దూరదర్శన మిత్యాది సాధకస్య ప్రజాయతే॥

అర్ధరాత్రివేళ-దిగంబరుడై - స్మశానంలో-బ్రహ్మచర్యం పాటించుతూ-ఆస్మశానంలోనిపుట్టిలో స్మశానాగ్నితో అన్నం వండుకునితింటూ-పై రెండు మంత్రాలలో ఏదో ఒక మంత్రాన్ని రెండు లక్షలసార్లు జపంచేయాలి. తదనంతరం కపాలిని అనే యక్షిణినిస్మరించిధ్యానించి యథాప్రకారంధ్యానంలో వుండగా ఆకపాలినీయక్షిణి అనుగ్రహించి-సాధకునకు ఒక కపాలమును ప్రసాదించును. దాని ప్రభావంతో సాధకుడు ఆకాశ గమన, దూరశ్రవణ, దూరస్థరూపదర్శన, దూరస్థలదర్శనాదిశక్తులను పొందగలుగుతాడు.

## 2. వశీకరణ తంత్రం

మాఘమాసంలో అష్టమతిథి, స్వాతినక్షత్రం, బుధవారం కల్సివచ్చినరోజున జిల్లేడుచెట్టునుధూపదీపనైవేద్యాలతో పూజించి, ఆ చెట్టుకు ప్రదక్షిణంచేసి, చిగుళ్ళుకోసి తెచ్చి, అదే రోజురాత్రి ఏ స్త్రీ తలపై ఆ చిగురునువేస్తే ఆ స్త్రీ సాధకునకు వశవర్తియై వుంటుంది.



# కర్ణపిశాచీ

## 1వ మంత్రం

"ఓంనమోసుమన సుమఈ సుమనసే సుసుమనసేఠఃఠః స్వాహా" దీనిని 108 సార్లు జపిస్తే సిద్ధిస్తుంది. రోజూ రాత్రి పడుకోబోయేముందు108సార్లుజపిస్తే- 'సుమన'దేవత కలలో కనిపించి భూతభవిష్యద్వర్తమానాలు చెబుతుంది.

ఇంకే దేవుడికీ నమస్కరించకండా, ఏదేవుడి ప్రసాదం తినకండా, తలచకండా, జీవితమంతా 'సుమన' దేవతకే అంకితం అనుకుని అదేపనిగాజపిస్తే-సాక్షాత్కరిస్తుంది. అన్ని విషయాలు చెవిలో చెబుతూంటుంది. సిద్ధిపొందాంగదాఅని-నిర్లక్ష్యంచేస్తే-ఆవిడకూడా నిర్లక్ష్యంచేసి వెళ్ళిపోతుంది.

## 2వ మంత్రం

"ఓం శ్రవణ పిశాచిని చాముండే స్వాహా"

పై మంత్రమును-ఒక రావిచెట్టుక్రిందకూర్చుని, రోజుకు పదివేలసార్లు చొప్పున 10రోజులు జపించితే-మంత్రసిద్ధి కలుగుతుంది. తదనంతరం బలి మొదలైనవి సమర్పిస్తూ మరో లక్ష జపిస్తే-కర్ణపిశాచిని కరుణించి ప్రత్యక్షమై సాధకునకు భూతభవిష్యద్వర్తమానాలు చెబుతుంది.

లేదా, అర్ధరాత్రి దిగంబరంగా చీకటిగదిలో తలుపులన్నీ బంధించుకుని నిశ్శబ్ద వాతావరణంలో తన పక్కమీద కూర్చుని 10వేలసార్లు జపిస్తే సిద్ధిస్తుంది. అనంతరం నూనెను 108సార్లు అభిమంత్రించి—పాదాలకూ ముఖానికీ రాసుకుని పడుకుంటే-కర్ణపిశాచికలలోకివచ్చి సమాధానాలు చెబుతుంటుంది.

## 3వ మంత్రం

ఓం శ్లో॥ కర్ణేతేక్షణలోహితోరకగతో ఽనంతశ్చ కారో వదా
తీతానాగలశబ్దయుక్తభువనేన శ్రీవహ్నిజాయాన్వితా
తారోప్యమనుశేకలక్షజపితో వ్యాసేనసంసేవితః
సుజ్ఞత్వంరభతేఽచిరేణనియతం పైశాచితిర్భక్తిః॥

## మంత్రం

ఓం కర్ణపిశాచి వదా తీతానాగతం హ్రీం స్వాహా

## ధ్యానం

అర్ధరాత్రివేళ సాధకుడు-కర్ణపిశాచినీ దేవిని తన హృదయాన
శ్లో॥ కృష్ణా రక్తవిలోచనాం త్రినయనాం ఖర్వాంచలంబోదరీ
బంధూకారుణ జిహ్వకాం వరవరా భీతికారాన్మభాం
ధూమ్రమార్చిర్జటిలాంక పాలివిలసత్పాణి ద్వయాంచచలాం
సర్వజ్ఞాంశవహృత్ప్రధాధివసతీంపైశాచికీంతానుమః ॥

అని ధ్యానించి-రక్తచందనంతో ఒక మండలంనిర్మించి ఎర్ర గంధం, మంకెనపువ్వులు దాసాని పువ్వులు మొదలైన పూజా ద్రవ్యముల నెల్ల—

"ఓం అమృతం కురుకురు స్వాహా" అని సంప్రోక్షించి-సమంత్రకముగా కర్ణపిశాచి! గర్ధమీనంబలింగృహాహృణ్ణిమమ సిద్ధిం కురుకురు స్వాహా" అనే మంత్రంతో యెండు చేపను బలియిచ్చి—

అర్ధరాత్రివేళ మూల మంత్రం జపించుతూ వుండాలి. పునః ప్రాతఃకాలం రవ్వంత జపించాలి.



మధ్యాహ్నం మాంసాదులు భుజించకండా—ఏదో ఒకే పదార్థం భుజించాలి. రాత్రినియమం తప్పకండాజపంచేయాలి. పగలు ఒకే పదార్థం ఒకేసారి తినాలి. తాంబూలాదికం మాని వేయాలి. రోజూ జపంలోని దశాంశం "ఓం కర్ణపిశాచి తర్పయామి స్వాహా" అని తర్పణం చేయాలి.

లక్షపురశ్చరణం కలిగిన మంత్రమిది. అంటే-లక్షజపం 10 వేలు హోమం, వెయ్యి తర్పణం. వంద భూత తృప్తి. విధి విధానంగా చేస్తే కర్ణపిశాచిని కటాక్షిస్తుంది. భూత భవిష్య ద్వర్తమానాలను ప్రబోధిస్తుంది.

## కర్ణ పిశాచిని - 4

మూలం కర్తచందనేన లిఖిత్వా
పంచామృతేన స్నపయిత్వా లక్షం జపేత్
దశాంశతో హోమః । మంత్రసిద్ధో భవతి
వార్తాం కథయతి—ఇతి

మూలమంత్రం :- ఓం ఐం హ్రీం ఐం క్లీం క్లీం గ్లాం ఓం నమః కర్ణాగ్నికర్ణపిశాచికాదేవిఅతీతనాగత వర్తమానవార్తాం కథయ మమకర్ణే కథయ కథయ తథ్యం ముద్రావార్తాం కథయ కథయ ఆగచ్ఛాగచ్ఛ సత్యంసత్యంవదవదవాగ్దేవి స్వాహా॥

ఈ మూలామంత్రమును రక్తచందనంతో ఒక రేకుపై వ్రాసి పంచామృతములచే స్నానం చేయించి-ఉపర్యుక్తవిధానేన పూజించి-లక్షజపం, 10 వేలు హోమం చేస్తేసిద్ధిఅయ్యి-కర్ణపిశాచిని వార్తలు చెప్పును.

## కర్ణ పిశాచిని - 5

మంత్రం :— ఓం నమః కర్ణపిశాచిని మమకర్ణే ప్రవిశ్యఅతీతా
నాగత వర్తమానం సత్యం సత్యం కథయ మే స్వాహా॥

### విధానం

లక్షం జపేత్సిద్ధిః । పునః ఆమ్ర పట్టోపరి
అష్టోత్తర శతవారం మంత్రం లిఖిత్వా
ప్రత్యేకం చ పూజాయిత్వా
తంమంత్రం శిరోఽధో ధృత్వా శయనం కార్యం
స్వప్నే వదతి సత్యమేవ
యదిసాధకః లక్షత్రయం జపే
త్తదా సా ప్రత్యక్షా భవతి
భూతభవిష్యద్వర్తమాన వార్తాః
ఽథ స్వప్నాన్ కర్ణా కథయంతి ॥

ఒక లక్షజపించి-హోమాదులుపూర్తి చేసి—ఒకమామిడి పట్టమీద మూలమంత్రం 108 సార్లు వ్రాసి తలదిగువ పెట్టుకు పడుకుంటే-స్వప్నంలో అన్ని విషయాలూ చెబుతుంది. 3లక్షలు జపించి హోమాదికాలు ముగిస్తే ప్రత్యక్షమౌతుంది.

## కర్ణ పిశాచి - 6

ఓం నమః కర్ణపిశాచి నియమోఘు సత్యవాదిని
మమకర్ణే అవతారావరాతీతా నాగత వర్తమానాని
దర్శయ దర్శయ మమ భవిష్యం కథయ కథయ
హ్రీం-కర్ణపిశాచిని స్వాహా॥ - (మూలమంత్రం)
3 లక్షలు సిద్ధి. తక్కినవన్నీ పై ఉపాసనలవలెనే —



## కర్ణ దుర్గా చేటకి

### మూలమంత్రం

ఓం ఐం హ్రీం శ్రీం దుం హుం ఫట్
కనక వజ్రా వైడూర్య ముక్తాలం కారభూషణే
ఏహ్యేహి ఆగచ్ఛాగచ్ఛ మమకర్ణే ప్రవిశ్య
భూతభవిష్యద్వర్తమాన కాలజ్ఞాన
దూరదృష్టి (శ్య) దూరశ్రవణా బ్రూహి
అగ్ని స్తంభన శత్రు స్తంభన
శత్రుముఖ స్తంభన శత్రుగతి స్తంభన శత్రుమతి స్తంభన
పరేషాం శత్రుకార్యగతిం మతిం సర్వశత్రూణాం
వాగ్జృంభణ స్తంభనం కురుకురు శత్రుకార్యహానికరీ
మమ కార్య సిద్ధికరీ శత్రూణాముద్యోగ విధ్వంసనకరీ
వీరచాముండినీ
హాటకధారిణీ నగరీపురీ పట్టణస్థానసమ్మోహినీ అసాధ్యసాధిని
ఓం శ్రీం హ్రీం ఐం ఓం దేవీ హన హన హుం ఫట్ స్వాహా॥

### విధి

ఇమం మంత్రామయుతం జపేత్ సిద్ధాః
సర్వం కర్ణేదయతి శత్రూన్ నాశయతి
సర్వే కార్యాణి సిధ్యంతి—

అనగా-మంత్రము పదివేలు జపించిన సిద్ధియగును. సర్వ విషయముల కర్ణమున చెప్పును. శత్రువులు తొలగుదురు. కార్యములు సిద్ధించును.


## దెయ్యములు పట్టుట

'దెయ్యాలు పట్టడం' అనేది యెలా వున్నా - చాలా మంది-తమకు దెయ్యం పట్టిందనే భ్రమలో పడుతూంటారు. నిజంగా దెయ్యంపడితే భూతమాంత్రికులవద్దకు వెళ్లవలసిందే. ఎంత ఖర్చయినా దయ్యాన్ని వదిలించుకో వలసిందే. కాని, భ్రమలోపడి డబ్బులు పాడుచేసుకోకండి. అందువల్ల - గాలీ ధూళీ, దెయ్యం భూతం ఏంపట్టినా సరే-ముందుగా యీదిగువ రీతిగా పరీక్షించండి. అలా పరీక్షించిన తదుపరి—దెయ్యమేనని ధృవపడితే - వెంఠనే భూత వైద్యులను సంప్రదించండి.

1. ఒక పావుగంట సేపు సర్వప్రశమనీ ధూపం వేసి చూడండి భ్రమ అయితే ఉక్కిరిబిక్కిరి అవుతారు. నిజమైతే దెయ్యం వదిలిపోయి స్పృహతప్పి పడిపోతారు. ఒక వేళ-సాధకుల మానసిక శక్తికన్నా బలమైన దయ్యమైతే ఎదురుతిరుగుతుంది. లేదా - ధూపం మానివేసిన సరిగ్గా నలభై నిమిషాల తర్వాత మళ్లా ఆవహిస్తుంది. ఎదురుతిరిగినా, మళ్లా ఆవహించినా వెంటనే భూతవైద్యుడికి చూపించండి అయితే - ఒక్క విషయం ఈ పరీక్ష గురించి-దయ్యంపట్టిన వ్యక్తి ఏమీ తెలియకూడదు. తెలిస్తే మాత్రం - ఈ పరీక్షలో నిజం బైటపడదు.

2. దెయ్యంపట్టిన వెంటనే గాని- తెలిసిన వెంకటనేగాని ధైర్యంగల యువకులు రహస్యంగా ఒక దళసరి కాగితంమీద దిగువ విధంగాగీసి జేబులోపెట్టుకుని దయ్యం పట్టిన వారివద్దకు వెళ్లండి.






అక్కడ ఆ పట్టినదెయ్యాన్ని "మీ పేరేమిటి?" అని మర్యాదగా అడగండి. దయ్యాలకి మర్యాద తెలుసు. మర్యాదగా అడిగితే తిరగబడవు. వాటికి చేతనైనంత మృదువుగా జవాబిస్తాయి. కాదంటే మరో రెండు మూడుసార్లు ఇంకా మృదువుగా అడగాలి. అలా జవాబివ్వకపోతే - ఘీంకరిస్తే దెయ్యం మీకన్న బలమైనదని తెల్సుకోండి—మరోసారి అడగండి. పేరుచెప్పాక-ఇంతకుముందుగీసిన కాగితంమీదనాలుగు ప్రక్కలా ఆ పేరు 4సార్లు వ్రాసి-మీరు ప్రక్కగదిలోకివెళ్ళిపోయి-పాత చీపురుతోనో-పాత చెప్పుతోనో ఆకాగింతంమీద కొట్టండి-"పో-మర్యాదగావదిలిపో-లేదంటే నిన్ను పుట్టిస్తాను. పో అడవుల్లోకి పో" అంటూ కొడుతూండండి. 18 సార్లు కొట్టేసరికి-అ దయ్యం మరింత విజృంభిస్తే భూతవైద్యుణ్ణి కలవండి. మామూలు దెయ్యమైతే వదిలిపెట్టి వెళ్ళిపోతుంది. ఒక వేళ దెయ్యంపేరు చెప్పడానికి విరాకరిస్తే-25% భ్రమ అని తెల్సు

కోంకి గదిలోకి వెళ్ళి-కాగితంపరిచి-పేరుచెప్పని దెయ్యమాపో అంటూ కొట్టండి. అప్పుడా దెయ్యం పేరుచెబుతుంది అప్పుడు కూడా పేరు చెప్పకండా - మీరేం చేసారో తెలియనట్లుగా మామూలుగానే అట్టహాసాలుచేస్తే-సాధకులారా! అర్జంటుగా ఆ దెయ్యంపట్టిన వ్యక్తిని మానసిక వైద్యుడి వద్దకు తీసుకు వెళ్ళండి అది దయ్యం కాదు.

3. "ఓం అప్రతిచక్రాయ ఫట్ - విచక్రాయ ఫట్.' దీనిని ఒక మంచి ముహూర్తంలో 108 సార్లు జపించుకోండి. (కూర్చున్నవాళ్ళు ఏమాత్రం కదలకండా జపించుకోవాలి.) తర్వాతఎప్పుడైనా ఎవరికైనా దెయ్యంపడితే-కాసిన్నిఆవాలు తీసుకుని 21సార్లు అభిమంత్రించి దయ్యంపట్టినవారి తలచుట్టూ తిప్పి నీళ్ళగిన్నెలో వేయండి. మీ చేతికి అంటుకునివున్న ఆవాలను వేరే కాగితంలోకి జాగ్రత్తగా దులుపుకోండి. మీచేతి ఆవాలుదులుపుకునేలోపలనీళ్లగిన్నెలో ఎన్నిఆవాలు తేలాయో చూడండి. ఆ తేలిన ఆవాలు సరిసంఖ్య అయితే శాకినీసంబంధ పీడ అనీ, బేసిసంఖ్య అయితే భూతగ్రహమనీ తెల్సుకోండి. అసలు ఒక్క ఆవగింజకూడా తేలకపోతే - దెయ్యం పట్టిన వ్యక్తిని మానసక వైద్యులకి చూపించండి.

ఒక వేళ సరిసంఖ్యకాని-బేసిసంఖ్యకాని ఆవాలు తేలితే. మీచేతినుంచి దులిపిన ఆవాలను-7సార్లు మంత్రం చదువుతూ దెయ్యంపట్టినవ్యక్తి తలచుట్టూతిప్పి-నిప్పుల్లోపడైండి. ఒక్క ఆవగింజమాత్రందగ్గరుంచుకోండి. నిజందెయ్యం అవునోకాదో



మీకే తెల్సిపోతుంది. ఒకవేళ నిజం దెయ్యం కాకపోతే - బలహీనమైన మానసికస్థితులవల్ల పూర్తి భ్రమే అయితే-వాళ్ళు తట్టుకోలేరు. అప్పుడు మీదగ్గరున్న ఒక్క ఆవగింజా నీళ్ళలో వేసి-ఆ నిప్పులు మొత్తం అర్జంటుగా ఆర్పేయండి.

## దెయ్యాన్ని వదిలించడానికి చిట్కాలు

1. ఏక వెల్లుల్లిపాయరసంలో యింగువను అరగదీసి భూతం పట్టినవారికి వాసన చూపించడంగాని, లేదా, కంట్లోకలికెం వేయడంగాని చేస్తే ఆ భూతబాధ తక్షణమే నివారణవుతుంది.

2. ఏదైనా ఒక ఆదివారంనాడు ఎనిమిది తులసి దళాలు, ఎనిమిది మిరియాలూ, సహదేవిచెట్టు వేరూకలిపి - ఒక రాగి తాయీజులోపెట్టి గుగ్గిలం ధూపంవేసి బాధితుల చేతికికడితే - సమస్తమైన భూతప్రేత పిశాచబాధలూ తొలగిపోతాయి.

3. శొంఠికొమ్ము నీళ్ళలో పల్చగా అరగదీసి - నాలుగు చుక్కలు ముక్కులో వేయండి. రెండు తులాలెత్తు ఆ రసం తాగించండి. చాలు. దెయ్యం అదే దిగుతుంది. త్రాగనంటే వదలకండి. తన్నైనా త్రాగించండి.

4. పాముకుబుసం, నల్లఆవాలు, యింగువ, వేపఆకులు, వస ఉత్తరేణి ఆకులు, గుగ్గిలం - ఇవన్నీ సమభాగాలుగా తీసుకుని-మెత్తగాచూర్ణంచేసి ఓ పొడిసీసాలో పోసి భద్రపరచుకోండి, ఎవరికైనా దయ్యం పట్టినప్పుడు నిప్పులమీద ఈ పొడినివేసి ధూపం పట్టండి. దయ్యం పారిపోతుంది.

5. ఆదివారం అమావాస్య సూర్యగ్రహణంరోజునసూర్యోదయం లగాయితు సూర్యాస్తమయిందాకా ఈ దిగువ మం

త్రాన్ని జపించితే సిద్ధిస్తుంది. సిద్ది అయ్యిందీ లేందీ ఆరాత్రే సాధకునకు తెలిసిపోతుంది. సిద్ధికలిగినట్లు తెలియకపోతే-మళ్లా ఆదివారం అమావాస్య సూర్యగ్రహణందాకా యెదురుచూడ్డమేపని. ఒకవేళ జపసమయంలో భయం కలిగినా. ఎడం వైపు అవయవాలు అదిరినా, వికృతాకారాలు కనిపించినా పదేపదే జపం తడబడినా-దయచేసి జపాన్ని ఆపివేయండి.

మంత్రం :- ఓం హ్రీం కికకిక్ కపర్దినీ ఆడంబరీ హుంకార్ వక్కార్ థః సిద్ధి లభించినవారు–ఎవరికైనా దయ్యం పట్టినప్పుడు-ఆదివారంనాడు వేపమండలతో దెయ్యం పట్టినవారిని దిగదుడిస్తే దయ్యం పోతుంది. 11 సార్లు దిగదుడవాలి. దెయ్యం తిరగబడకండా వుండడానికి మనసులో మంత్రం జపించుకుంటుండాలి.

## కష్టాలను కడతేర్చే ఇష్టదైవ మంత్రాలు

మీయిష్టదైవం యెవ్వరైతేవారిని నిత్యంస్మరించుకుంటే చాలు. మీకష్టాలు వాటికవే తొలగిపోతాయి. దైవీయమైన చింతన కలుగుతుంది.

ఉపాసకులపట్ల అత్యంత దయామయులైన శ్రీ విఘ్నేశ్వర, దత్తాత్రేయ, నరసింహ, వీరాంజనేయ, మహాకాళీ, లలితా, గాయత్ర్యాదులేకాకండా-సాధారణ మానవులకోసం శ్రీరామ-శ్రీకృష్ణ మంత్రాలను యీ దిగువ నిస్తున్నాము. మీకెవరు యిష్టదైవమైతే వారికి సంబంధించిన మంత్రాన్ని-మీయిష్టమొచ్చినమంత్రాన్నిస్మరించుకోవచ్చు. కాకపోతే-జపం ఆపి, తిరిగి జపం మొదలు పెట్టేముందు స్నానంచేయడం



21)

మంచిది. కనీసం కాళ్లూ చేతులు ముఖంకడుక్కొని కాసినినీళ్లు పుక్కిలించి ఊయడమైనా చేయాలి.

రాత్రినిద్రబోయేముందుమాత్రం స్నానాదిక నియమం లేదు, కాని, తత్పూర్వం దాంపత్యం నెరపితేమాత్రం స్నానం చేయాలి. లేదా, కనీసం - కరచరణాది ప్రక్షాళనమైనా చేసుకుని దుస్తులు మార్చుకోవాలి.

## 1. శ్రీరామ మంత్రములు

1. "రాం"-దీని ముందూ, చివర్నా 'ఓం' కాని 'శ్రీ' కాని 'హ్రీం' కాని 'క్లీం' కాని, 'ఐం' గాని చేర్చి చదువుకోవచ్చు. ఈ దిగువనిస్తున్న మంత్రాలన్నీ అంతే - చివర్లో స్వాహా అని కూడా అనుకోవచ్చును.

2 రామాయ నమః 3. కోదండ రామాయ నమః 4. శ్రీ రామః శరణంమమ 5. రారాంసీతారాం 6. జానకిరాం జయ జయరాం 7. రామో రక్షతి రక్షతి రామో.

## తిరుగులేని శ్రీ కృష్ణ మంత్రములు

ఎన్నెన్నో శ్రీ కృష్ణ మంత్రాలున్నాయి శ్రీకృష్ణ మహామంత్ర చింతామణి అనే మంత్రం కూడా వుంది. కాని-ఇప్పుడు నేను ఉటంకించబోయే మంత్రం అత్యంత శక్తివంతమైన మంత్రం. మీ తీరిక వేళలో జపించి చూడండి. మీ ఆత్మకు మీంకేసాక్షి–ఉపదేశం మాత్రం తీసుకోవాలిస్మా.

"ఓం క్లీం కృష్ణాయ గోవిందాయ గోపీ జనవల్లభాయ స్వాహా"

## సరస్వతీ మంత్రములు

1. ఐం క్లీం సౌః వదవద వాగ్వాదిని స్వాహా (సిద్ధి 2 లక్షలు)
2. వదవద వాగ్వాదిని స్వాహా
3. ఓం హ్రీం ఐం హ్రీం ఓం సరస్వత్యై నమః
4. ఓం నమః భగవతి వదవద వాగ్దేవి స్వాహా
5. ఓం ఐం వాచస్పతే అమృతప్లు ప్లూః
6. ఐం రుం స్వాం
7. వద వద వాగ్వాదిని వల్లభా
8. శ్రీం హ్రీం సరస్వత్యై నమః
9. ఓం హ్రీం వేదమాతృభ్యః స్వాహా
10. ఓం ఐం నమః
11. ఓం ఐం ఓం
12. ఓం ఐం క్లీం సౌః
13. ఓం ఐం హాం ఐ హ్రుం వదవద స్వాహా

## లక్ష్మీ నరసింహస్వామి మంత్రం

ఓం శ్రీం హ్రీం జయలక్ష్మీ ప్రియాత
నిత్య ప్రముదిత చేతసే
లక్ష్మీ శ్రితార్ధ దేహాయ-శ్రీం హ్రీం నమః

## సూర్య మంత్రం

ఓం ఖఖోల్కాయ స్వాహా

## ఆంజనేయ మంత్రం

ఓం హనుమతే నమః



# ఇతర లఘు మంత్రములు

## 1. దేవీ మంత్రం

“ఓం హ్రీం” సిద్ధికి లక్షసార్లు జపించాలి. ధనలాభం, కార్యసఫలత, గౌరవం—దీనివల్ల ఫలితాలు.

## 2. పాములకు విరుగుడు

1. ఓం రత్నత్రయాయ-అమలే - విమలే - స్వాహా! జపసంఖ్య 10 వేలు. అనంతరం 108 సార్లు అభిమంత్రించిన జలం-పాము కాటినవారికి యిచ్చి, సాధకుడు తనచేతి వేళ్ళతో దిగదుడిస్తే విషం దిగుతుంది. సాధకుడు పొట్లకాయ తినకూడదు. పొగ త్రాగకూడదు. పామును చంపకూడదు. చంపుతుంటే చూడకూడదు. చంపడానికి ప్రోత్సహించకూడదు. చచ్చిన పామును చూడకూడదు.

2. ‘ఓం కురుకుల్లే! మాతంగ శబరాయ శంఖం నాదయ నాదయ హ్రీంఫట్ స్వాహా’-సిద్ధికిజపం 10 వేలు. అభిమంత్రణ 108 యిసుక అభిమంత్రించి యింటిచుట్టూ చల్లితే - పగబట్టిన పాము ఆయింట్లోకి రాలేదు. పెరళ్లలో జల్లితే-అక్కడిపాములు పారిపోతాయి. నియమాలన్నీ పైవిధంగానే పాటించాలి. తక్షక,కర్కోటకాది దివ్యసర్పాలూ, జాతిసర్పాలూ, యోగ సర్పాలూమాత్రం ఈ తంత్రానికి లొంగవని తెలుసుకోవాలి. అందువల్ల పగబట్టినదని చెప్పబడుతున్న పాము - ఏ జాతిదో తెల్సుకుని—అనంతరమే ఈ తంత్రం ప్రయోగించండి అలా కాకపోతే - ఆ సర్పాల ఆగ్రహానికి సాధకుడు గురియయ్యే ప్రమాదం లేకపోలేదు.

3. "ఓం క్షః" అని నిత్యం అనుకుంటున్నట్లయితే సర్ప గండాలుండవనీ, తెలియక పాము చెంతకు వెళ్ళినా అది పారి పోతుందనీ చెప్పబడుతోంది.

## 3. విషహరణ మంత్రాలు

1. విషపానంవలన యెవరైనా ప్రమాదానబడినప్పుడు యీదిగువ మంత్రోపాసకులు వారిని రక్షించగలరు. ఎటొచ్చీ సిద్ధిపొందివుండాలి. మంత్రం "కోహంహాసఃహాంసః" సిద్ధికిజపం 10 వేలు. అభిమంత్రణ 108 సైంధవలవణం పిప్పళ్లు, మిరియాలు, వేపగింజలు సమభాగాలుగా తెచ్చి - నీటితో బాగా మర్దించి - త్రిప్రమాణంతో 3 గం॥ల కొకసారి త్రాగించాలి. అలా ఆరసం త్రాగించే ముందు సిద్ధిపొందిన వారు 108 సార్లు పై మంత్రంతో అభిమంత్రించాలి.

2. ఓం క్షిప స్వాహా - (లక్ష జపం)

## 4. తేలుకాటుకు మంత్రాలు

1. 'ఓం కంఖంఫట్ స్వాహా' సిద్ధికిజపం 10000 అభిమంత్రణం 21. అభిమంత్రించిన నీళ్లుత్రాగి స్తే-తేలు విషం దిగిపోయి బాధ తగ్గిపోతుంది.

2. "ఓం హృదయే రః రః" -సిద్ధికి జపం 10,000 అభిమంత్రణ 118. కామంచి చెట్టువేరును అభిమంత్రించి తేలు కరిచిన చోటినుంచి-పైకి ఎగదుడి స్తే విషంపైకి యెక్కుతుంది. క్రిందకు దిగదుడి స్తే విషం దిగుతుంది.

3. మంత్రాలు రాకపోయినా ఫరవాలేదు. పొత్తి దుంప దొరికితే, మెత్తగా నూరి తేలుకుట్టిన - చోట కట్టండి. కామంచి వేరుతో క్రిందికి దిగదుడవండిచాలు. నిమిషాలమీద తేలు విషం దిగిపోతుంది.



## 5. భూతాలను తరుముటకు

శొంఠికొమ్ము బాగా అరగదీసి దెయ్యం పట్టిన వాళ్ల ముక్కులో ఓ నాలుగు చుక్కలు పిండండి. అది సాధారణ దెయ్యమేయైతే చిటంలో పారిపోతుంది. మంత్రాలతో పని లేని తంత్రం యిది.

## 6. ఆయురారోగ్యాలకు మరియు ఆత్మరక్షణకు

"ఓం అమృతే అమృతేశాని అమృతోద్భవే అమృతేశ్వరిఅమృతవర్షం కురుకురు అమృతవర్షిణి అమృతంకురుకురు" (రోజూ ఉదయం స్నానానంతరం 108 సార్లు, రాత్రి పరుండే ముందు 108 సార్లు జపించుకుంటే చాలు. బ్రతికినంత కాలం ఆరోగ్యం, ఆత్మరక్షణ కలుగుతాయి. దుస్వప్నాలు రావు. వచ్చిన వాటి దోషాలు పోతాయి.)

## 7. ఉద్యోగావకాశాలకు

"భం భరతాయనమః" అని నిత్యంస్మరించడమే పని. నిరుద్యోగులకు ఉద్యోగం కలిగిస్తుందని చెప్పబడుతూన్న ఈ మంత్రం లక్షజపి స్తే సిద్ధిస్తుంది. తర్వాత నుంచి అనుష్ఠానంగా త్రికాలాలా జపించాలి.

## 8. పిప్పిపంటికి మంత్రం

(మళయాళపద్ధతి) "ఊరికెపడమర ఊడమర్రిమర్రిక్రింద పెద్దపుట్ట పుట్టకడుపున పాముపుట్టె పాముకడుపున ఈగ పుట్టె

ఈగకడుపున యీపిప్పుట్టె పిప్పిమానవలె పురుగులు చావవలె ఓం పరబ్రహ్మ ఆజ్ఞ ఓం హ్రీం హుం ఫట్ స్వాహా।" ఈ మంత్రాన్ని 108సార్లు జపిస్తే సిద్ధిస్తుంది. అనంతరం దుష్టపాకురసం తీసి-దానిని ఈ మంత్రంతో మూడుసార్లు అభిమంత్రించాలి. పిప్పన్నబాధ ఎడమవైపునైతే, ఎడమచెవిలోనూ, కుడివైపునైతే కుడిచెవిలోనూ ఈ రసము పిండితే బాధ తగ్గుతుంది.

## 9. కుక్కకాటుకు మంత్రం

"ఓం ఠంఠః స్వాహా" సిద్ధికి 10వేలు. అభిమంత్రణ 21 మంచినీళ్ళు అభిమంత్రించి కుక్కగాని, పిచ్చికుక్కగాని కరిచిన వాళ్ళచేత వెంటనే తాగించాలి. అనంతరం ఆ కాటుమీద చేతితో నిమరాలి అలా అయితే విషం హరించి పోతుంది. ఇక్కడో రహస్యం వుంది. పిచ్చికుక్క కరిచినవాళ్ళకి నీళ్ళంటే భయంగా అనిపిస్తుంది. అందువల్ల మంచినీళ్ళు చేతికిస్తే వాళ్ళు పారిపోవడమో, మనమీద తిరగబడడమో చేసే ప్రమాదం వుంది. కాబట్టి, వారివిషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.

## 10. శాకినీ ఢాకినీలు వదలడానికి

"ఓం హ్రీం గ్రాం హుం ఫట్ స్వాహా" సిద్ధి 108. అనంతరం 21 సార్లు అభిమంత్రించి దెయ్యంపట్టినవారి నెత్తిపై చల్లితే - శాకినీ ఢాకినీత్యాది దెయ్యాలన్నీ జాడా జవాబా లేకండా పారిపోతాయి.

## 11. దెయ్యములు వదలడానికి

"ఓం పక్షినక్షే స్వాహా" సిద్ధికి జపం 10,000. నీళ్ళను 21 సార్లు అభిమంత్రించి దెయ్యంపట్టిన వాళ్ళపై చల్లండి.



2. "ఓం అప్రతిచక్రే ఫట్ విచక్రాయ స్వాహా"

3. "ఓం హ్రీం కికకీక కపర్దినీ ఆడంబరీహుంకార వశాక్ ధః" సిద్ధి-1008 అభిమంత్రణం 108 వేపముక్కలతో దిగదుడవాలి.

4. "ఓం నమో కాళీకపాలీదహీందహీంస్వాహా" సిద్ధి 1008. అభిమంత్రణం 108 మంచినీళ్ళు-చల్లాలి.

## ఇష్టాభోగ సిద్ధికి

1. ఓం శ్రీం శశిదేవ్యాగచ్ఛాగచ్ఛ స్వాహా. కొండశిఖరం మీద జపించాలి. సిద్ధించేదాకా జపించాలి

2. ఓం సురతప్రియే-దివ్యలోచనే కామేశ్వరి జగన్మోహనే సుభగే..శ్రీసాధకం ప్రియం స్వాహా. ఈ మంత్రసిద్ధి చాలా కష్టం. రాజభవనంలో జపిస్తేనే సిద్ధిస్తుంది.

3. ఓం హ్రీం హ్రీం హూం హూం హేం హేం ఫట్ స్వాహా- 3 రోజులు స్మశానంలో వుంటూ రోజుకి వెయ్యిసార్లు జపం చేయాలి. రుద్రకాత్యాయిని వచ్చి-తల్లివలె లాలించును.

## చదువులు బాగా చదవడానికి

"ఓం మహేశ్వరాయ నమః" 1008 సిద్ధి. అనంతరం 12 గురివింద గింజలు యెత్తు-వస-చూర్ణమును పాలతోనూరి పంచదార కలిపి, 108 సార్లు అభిమంత్రించి పిల్లలచేత రోజుకొక పర్యాయము త్రాగించవలెను. 40 రోజులలో గుణము కనిపించును.

## సర్వ శ్రేయస్సులకు

"ఓం క్లీం" జపిస్తుండండి చాలు. క్రమక్రమంగా సిరి సంపదలు పలుకుబడీ అన్నీ పెరుగుతాయి. గర్వంతో జపం మానకూడదు మరి.

## పుష్ప సిద్ధులకు

"ఓం అంతరిక్షాయ స్వాహా అంతరిక్షాయ స్వాహా." పువ్వులు, బదనికలు మొదలైన వృక్షా గ్రవాసాలని సిద్ధిచేసే మంత్రం యిది- 108 జపం 27 అభిమంత్రం.

## ప్రయాణంలో క్షేమానికి

"ఓం ఋషభాయ నమః" సిద్ధి - 1008 సార్లు. మార్గ మధ్యంలోని దుమ్ముగాని, 4 రాళ్లుగాని తీసి 27 సార్లుఅభిమంత్రించి 4 దిక్కులా విసిరి ప్రయాణిస్తే క్షేమం కలుగుతుంది.

## ప్రతివాది ముఖ స్తంభనకు

"ఓం చివిచివి స్వాహా" సిద్ధి 10 వేలు. అభి మంత్రణం 27. ఒక త్రాడు అభిమంత్రించి తన మంచం కోడుకు కట్టుకుని వెళ్ళివాదిస్తే ప్రతివాది-వాదించలేదు.

## సంపదలకు

"ఓం శ్రీం శ్రియై స్వాహా" మొదటి 40 రోజులు 1008 చొప్పున తరువాత రోజుకి 108 చొప్పున జపిస్తుండాలి. తప్పకధన ప్రాప్తి కలుగుతుంది.

## కవిత్వము చెప్పుటకు

"ఓం ఓం ఓం హాం హాం హాం ఐం ఐం ఐం నమః"-దీనిని నిత్యం జపించేవాళ్లు కవిత్వం చెప్పగలుగుతారు.



22)

## ప్రయాణాల్లో రక్షణకు

"ఓం ఋషభాయ నమః"-సిద్ధి - గ్రహణవేళ సంకల్పయుతంగా 1008సార్లు, అభిమంత్రణ21సార్లు ప్రయాణించేప్పుడు రాళ్లుగాని, దుమ్ముగాని అభిమంత్రించినాలుగువైపులావిసిరేసి ప్రయాణించాలి.

## అధిష్ఠాన మంత్రం

"ఓం ఆం హ్రీం క్రోం ఐం క్లీం సౌః శ్రీం గ్లాం
అనంత విశ్వామృత వర్షిణీ ।
హం యం రం వం లం ప్రకృత్యే ఓషధీరూపిణే ।
మహామాయే ప్రసీద ప్రసీద ।
ఓం సౌః క్లీం ఐం హ్రీం స్వాహా ।"

(గురుముఖతః నేర్చినవారికి సిద్ధి 10,000 స్వతంత్రించి నేర్చితే సిద్ధి పదిలక్షలు)

## ఉ ........ మంత్రము

ఓం యం యం ధూం ధూం ।
ప్రచండవేగినీ మహాభైరవీ ప్రసన్నం కురు కురు ।
అత్ర...స్థ...సర్వ...శోషయ శోషయ ఫట్ ఫట్
ఉ......యో......య
హ్రీంహ్రీం మమరక్షాం దేహి దేహి ధూంధూం క్షైం
ఓం స్వాహా"

(గురుముఖంగా అయితే 1008. స్వయంగా అయితే - 10008. కాని, స్వయంగా చేయాలంటే - మధ్యలో అక్షరాలు లోపిం.

చాయి. అవి తెలుసుకోవాలంటే గురువు కావాలి. కాబట్టి గురువుగారిని కలవండి.)

## 2 మంత్రం

ఓం హ్రీం ఠంఠః జ్వలినీ జ్వలినీ హ్రీం పీతాంబరీ దేవి। అ ... క్ష ... ... ... హ్రీం ఠః ఠః స్వాహా ।

## 3 మంత్రం

ఓం హ్రీం శ్రీం క్లీం సూర్యచంద్రోద్భవే సువర్చలే మహాశక్తి యం రం లం వం శం షం సం హాం ళం క్షం అ ... క్ష ... జీవ ఇహాజీవైస్సహ సర్వచైతన్యానాం వర్ధయ వర్ధయ ఆ హ్రీం క్రోం ప్రకాశయ ప్రకాశయ ।

## సర్వ రక్షా మంత్రం

ఓం హ్రీం దుం జ్వలజ్వల ప్రజ్వల ప్రజ్వల క్లీం2మహా శూలినీ। ఠం 2 సర్వదిశాం బంధబంధ హ్రాం2సర్వదుర్నిమిత్త దుష్ట గ్రహోచ్చాటనం కురు 2 ఏహ్యేహి పరమేశ్వరీ హ్రాం క్షీం హ్రూం మహాదుర్గే మమ సర్వత్ర సర్వతో రక్షణంకురు కురు శ్రీం హ్రీం క్లీం పుత్రోం మే పాలయ పాలయ దుం హ్రీం హుం ఫట్ ।

## భగమాలినీ మంత్రం

ఓం ఆం—ఐం—

భగ భగే భగని భగోదరి భగమాలే భగావహే

భగ గుహ్యే భగయోనే భగనిపాతిని సర్వభగవశంకరి



భగరూపే నిత్యక్లిన్నే భగస్వరూపే సర్వభగాని మే— హ్యానయ। వరదే రేతే సురేతే భగక్లిన్నే క్లిన్నద్రవే క్లేదయ ద్రావయ అమోఘే భగవిచ్చే

క్షోభయ క్షోభయ సర్వసత్వాన్ భగేశ్వరి

ఐం-బ్లూం-జం-బ్లూం-మేం-బ్లూం-హేం-బ్లూం—హేం—క్లీం—న్నే సర్వాణిభగాని మేవశమానయ స్త్రీంహరబ్లేం

ఈమంత్రాన్ని రోజూ సూర్యోదయం అవుతుండగానూ మధ్యాహ్నం సూర్యుడు నడిమింట వున్నప్పుడు 108 సార్లు చొప్పున జపించాలి. అలాగే సాయంకాలం చంద్రోదయం అవుతుండగానూ, అర్ధరాత్రివేళా కూడా ఒక్కోసారి 108 పర్యాయాలు జపించాలి. మనసులో ఏ స్త్రీని గురించి ఆలోచిస్తూ యీ జపం చేస్తే ఆ స్త్రీ సాధకునకు వశురాలై పోతుంది

## ఈ మంత్ర సాధనకు తీవ్ర హెచ్చరికలు

1. ఒక్కరిని మించిన స్త్రీలు మనసులో మెదులుతుండగా యీసాధన చేసినట్లయితే ఆస్త్రీలలో ఒకరికిగాని—లేదా సాధకునకేగాని మతిభ్రమణంవంటి వ్యాధి కలుగుతుంది.

2. లేదా-సాధకునకు షండత్వస్థితి యేర్పడే ప్రమాదం వుంది.

3. సాధారణంగా దీనికి దీక్ష 108 రోజులు. కాని 9 వ రోజునుండే దీనిప్రభావం కనిపించడం ఆరంభమవుతుంది. కోరిక తీరేదాకా బ్రహ్మచర్యం పాటించాలి. అంటే కోరిక స్త్రీ చేరేదాకా నన్నమాట. ఆక్షేత్రంలో తప్ప-మరెక్కడా స్ఖలనం జరగడానికి వీల్లేదు.

4. సాధారణంగా-ఏటికి అవతల వుండే వాళ్లపై యీ మంత్రం పని చేయదు. ఏటికి ఇవతలి వైపుండే వాళ్ళ మీద పై మాత్రమే ఉపయోగ పడుతుంది.

5. స్వల్ప అపార్థాలవల్లా, సాంసారికకలహాలవల్లాఅలిగి యెడమైన ప్రియురాలో-భార్యో అయితే మాత్రం యెక్కడ వున్నా పని జరిగిపోతుంది.

6. రోజుకి4 సార్లు—ఒక్కొక్కసారి 1008 సార్లుచొప్పున జపించుతూ-సూర్యుడికి పాయసం, చంద్రుడికి తీయటి పాలూ నివేదిస్తే-ఏటి కావలి ఏణాక్షులు కూడా వశమయ్యే అవకాశం వుందని చెప్పబడింది.

## వశీకరణ సూర్య మంత్రం

మంత్రం :- ఓం-నమోభగవతే శ్రీసూర్యాయ హ్రీంసహస్ర
కిరణాయ ఐం-అతుల బలపరాక్రమాయ—నవగ్రహదశ
దిక్పాల లక్ష్మీ దైవతాయ ! ధర్మకర్మ సహితాయ
"అముక" నామ నాథయనాథ మోహాయ మోహాయ
ఆకర్షయ ఆకర్షయ దాసానుదాసం కురుకురు స్వాహా',

స్త్రీపురుష వివక్షతలేకండా యెవరినైనా సరే వశీకరింప చేయగల సూర్యమంత్రమిది. "అముక" అనివున్నచోట వశం కావలసినవ్యక్తి పేరునుచేర్చి-సూర్యోదయ, మధ్యందినాలలో ఒక్కొక్కసారి 108 సార్లు చొప్పున జపించాలి.

సాధనకు యిన్నాళ్లనే నియమంలేదు. వశమైనట్లుదృఢ పరుచుకునే వరకూ సాధకుడీ జపం చేస్తూనే వుండాలి.



## ఋణబాధలు తొలగుటకు

దర్భవ్రేళ్లు;మారేడుఆకులు,పువ్వులు.గింజలు, సమిధలు వేనీళ్లు, గంగ సింధూరం-యీ వస్తువులన్నిటినీ - సమభాగాలుగా చూర్ణించాలి. ఒకమంచి గంధపుచెక్క పీటమీద-యీ చూర్ణంతో దిగువ మంత్రాన్ని వ్రాయాలి.

మంత్రం ;- "ఓం ఆం హ్రీం క్రోం శ్రియై నమః
మమ అలక్ష్మీం నాశయ నాశయ
మాం ఋణో త్తీర్ణం కురు కురు
సంపదం వర్ధయ వర్ధయ స్వాహా ॥"

అలా వ్రాసి, షోడశోపచారాలతోనూ పూజించాలి. ఆవు నేతితో ఉపరి మంత్రోచ్చారణతో రోజు ఒక్కింటికి 7 పర్యాయాలు హోమంచేయాలి. మొదటి 43 రోజులు రోజుకు 208 సార్లు చొప్పునా-44 వ రోజున - 196 సార్లూజపించాలి. 45 వ రోజున ఆవు నేతితో 1000సార్లు హోమంచేయాలి ఇలా చేస్తే మంత్రం సిద్ధిస్తుంది. ఋణాలు తీరిపోతాయి. ధనాభివృద్ధి కలుగుతుంది.

## ఉద్యోగము దొరుకుటకు మంత్రము-1

ఈ దిగువ మంత్రము నొక ఇస్లామీలో చెప్పారు. దీనిని రోజుకు 110 సార్లు శుచిగా జపించితే-తప్పక ఉద్యోగం దొరుకుతుందని చెప్పారు.

మంత్రం :- లక్ష్మీకాపుత్ర్ అరేజీసుపుత్ర్ దేగరీల్ సత్ ధ్యాన్
సహితో సహాగా తేరా కళ్యాణ్-

ఓం హ్రీం క్లీం రక్త చాముండే కురుకురు (అముక)
స్వామిగా వశమానయ ఫట్ ఫట్ స్వాహా॥

సంస్కృత బీజయుతంగా వుండి-ఇస్లామీయుని ద్వారా తెలుపబడిన యీ అద్భుత మంత్రంలో 'అముక' అని ఉన్న చోట-ఉద్యోగం యిచ్చే అధికారి యెవరో ఆయన పేరును చెప్పుకోవాలి.

## 2. భరత మంత్రము

"భం భరతాయ నమః" —

పై మంత్రాన్ని నిత్యం స్మరిస్తూ వుండాలి. లక్షజపం పూర్తయితే సిద్ధి కలుగుతుంది. ఉద్యోగం లభించడానికీ, ఉద్యోగంలో ప్రమోషన్లకూ - దేని నిమిత్తమో ముందుగా సంకల్పం చెప్పుకుని తదుపరినే - జపాన్ని ఆరంభించాలి. ఈ మంత్ర ప్రభావంవల్ల ధనలాభంకలిగే అవకాశాలు కూడా వున్నాయంటారు.

## 3. త్రిపుర మంత్రము

మంత్రం :- ఓం హర త్రిపురహరభవానీ బాలా రాజా ప్రజా
మోహినీ సర్వ శత్రు విధ్వంసినీ మమ చింతిత ఫలం
దేహి దేహి భువనేశ్వరీ స్వాహా॥

ఏ నెలలోనైనా శుక్లపక్ష విదియనాడు మొదలు పెట్టి పౌర్ణమినాటికి21వేలజపము చేయవలెను. అప్పటికిసిద్ధియగును అటుపై ఉపాసన మొదలుపెట్టి, రో 1కినూట యెనిమిది సార్లు జపించుతూ వుంటే-శీఘ్రంలోనే ఉద్యోగం లభిస్తుంది.



# స్వర్ణ - రస ప్రకరణం

## స్వర్ణ యోగవిధి అనబడు బంగారము చేయు విధానములు

శ్లో॥ పారదంపలమేకంతు త్రిధారావృక్ష గర్భితం
షాణ్మాసాధిప సేద్గుహ్యాం నవనీత సమంభవేత్
శంపాక పుష్పరసేన మర్దయే త్పంచరాత్రకం
ఛాయా శుష్కం పుటంకృత్వా భస్మీభవతి పారదం
మాషమాత్రంత్రి పేత్తాంస్రేతత్తాం త్రమంకాంచనంభవేత్॥

మూడుపలకలు కలిగిన జెముడు చెట్టుయొక్క-మట్టకురంధ్రము చేసి, అందులో మూడు తులముల స్వచ్ఛమైన పాదరసమును పోసి-ఎర్రమన్ను, పేడ (అవుది) మొదలగువానిచే ఆకన్నము యొక్క ద్వారమును చాలాగట్టిగా మూసివేయవలెను. ఆ విధంగా ఆరుమాసాలు అలావుంచితేఆ పాదరసం వెన్నపూసలా పరిణమించుతుంది. ఆ నవనీత సదృశ పరిణమిత రసాన్ని తెచ్చి, దాంట్లో రేలపువ్వుల రసంపోసి. అయిదురోజులవరకూ దానిని బాగా మర్దనా చేసి నీడలో యెండించాలి. తర్వాలో దాన్ని బాగానలిగిన-లేదా-నలగగొట్టబడినపాయలాకు మధ్యత పెట్టి యెర్రమట్టితో సంధిని పటిష్టంగా బంధించివేయాలి. ఆ ఎర్రమట్టి బంధం ఆరినతర్వాత గాఢాగ్నిలో పుటంవేస్తేఆరస గుళిక భస్మమవుతుంది. ఆతర్వాత అచ్చమైన శుద్ధి తామ్రం ఒక తులం ప్రమాణంది కరగబెట్టి - మినపగింజంతంటే మినప గింజంత రసభస్మాన్నిఅందులోవేస్తేఆరాగిబంగారమవుతుంది.

## మరో విధానం

శ్లో॥ లవణా పూరితభాండే ఇంగివారం క్షిపేద్బుధ్వా
అగ్నినాదహ్యాతేరాత్రం తింత్రిణీ కాష్టకేనచ
సిందూరంజయతే భాండే గృహీత్వా శుచిమాన్నరః
తత్సిందూరంక్షిపేత్తామే హేమంభవతినిశ్చయం ॥

తగినంత వెడల్పు మూతిగల క్రొత్తకుండ నొకదానిని తెచ్చి, దాని అంచులలోపలివరకూ సముద్ర లవణంపోసి - ఆ లవణ మధ్యంలోయింగిలీకంపెట్టిపైనమూకుడుబోర్లించి-ఎర్రమన్నా మొదలైనవాటితో సంధిబంధంచేసి చింతకట్టెల పొయ్యిమీద బెట్టి ఓకరాత్రి అంతా వేడి చెయ్యాలి. ఆ వేడి చేసేటప్పుడు మందాగ్ని, మధ్యమాగ్ని, తీవ్రాగ్నులనే పరిణామాలలో చేయాలి. తదనంతరం సాంగశీతలంగాందించి - మూకుడును పై తొలగించి చూస్తే-లవణమధ్యంలో వుంచిన యింగిలీకరమూకు డులో భాగానికి సింధూరంలా అలుముకునివుంటుంది. సాధకుడు శుచిమంతుడై -ఆసింధూరంగైకోవాలి. పిదప-ఒక తులం శుద్ధ తామ్రాన్ని కరిగించి-అందులో ఓ నాలుగు చిన్నాల సింధూ రాన్నికలిపినట్లయితే-కరిగినరాగి మొత్తంబంగారం అవుతుంది

## ఇంకొక పద్ధతి

శ్లో॥ అరుణాంకోల బీజస్య తైలం విధివదాహృతం
తేన ప్రలిప్తతామ్రస్య పత్రాణి పుటపాకకే
ధృత్వాగ్నెచైవవక్షిప్త వ్యానిష్క-మాత్రమితాసుతా
త్రినిష్క-మాత్రస్యక్షేన స్వయంకనక తా వ్రజేత్ ॥



23)

ఎర్రఊడుగగింజలు తెచ్చి -వాటినుండివిధివిధానంగా తైలంతీసి, అతైలాన్ని స్వచ్ఛమైన రాగి రేకులకుదట్టంగాపట్టించి, వాటిని పుటపాకయంత్రంలోపెట్టి అగ్నిరగిలింపచేసి, జననిష్కం తెల్ల వావిలిరసం వేసి ఆపై మూడునిష్క-లుబంగారంఅనుసంధిస్తే- ఆరాగి అంతా కూడా బంగారమై పోతుంది.

## వేరొక పద్ధతి

శ్లో॥ పలాశపుష్పమాదాయ శోషయిత్వా ప్రయత్నతః
చూర్ణించ కారయేత్పశ్చాత్ క్షీరేణవిన్మ హేత్సుధీః
ఏకవిం శద్దినాదూర్ధ్వం సుముహూర్తేశివాంతికే
తద్భక్షేపయసాహారం కాంజికామ్లాది వర్జితం
చతుః ఏలేన దుగ్ధేన మాసమాత్రం న సంశయః
తన్మాత్రేణప్రశాం తోష్ణంతామ్రంస్వర్ణత్వమవాప్ను
యాత్ ॥

మోదుగపూలు తెచ్చి,ఎండబెట్టి,చూర్ణము చేసిలోపల నున్నగావున్న పాత్రలో సగంవరకు ఆవుపాలుపోసి-ఆ పాలల్లో యీ చూర్ణం వేసి మూతపెట్టి 21రోజులు భావనచేసి—తదనం తరం ఒక సుముహూర్తాన ఆపాలల్లోవున్న చూర్ణం తీసుకుని- రోజు 1కి 12 తులాలయెక్కువ 30 రోజులు సేవించాలి. ఆ 30 రోజులూ కూడా ఉప్పు, పులుపు, కారం మొదలగు రుచులను వదిలేయాలి. కేవలం ఆవుపాలు మాత్రమే ఆహారంగా వుం డాలి. అలా ఒకనెలచేసిన తర్వాత, సాధకునిమూత్రం తీసుకుని రాగిరేకులపై వేసి కాలినట్లయితే - ఆ రేకులు బంగారంగా మారతాయి.

## వేరొక బంగారం పద్ధతి

శ్లో॥ తస్య పుష్పరసం చైవ గంధకం బహుభావితం
లిప్తాని తామ్ర పత్రాణి పుటపాకేన కాంచనం॥

శ్వేతపలాశకుసుముల రసంలో 7 సార్లు గంధకాన్ని భావన చేసి అనంతరం ఆ గంధకాన్ని రాగి రేకులకుపూసి పుటపాకం పెడితే-ఆ రేకులు బంగారం అవుతాయి

శ్లో॥ తస్య బీజస్యయత్తైలం గంధకేన సుమర్దితం
పారదం తేన కల్కేన ద్వాత్రింశ త్కాంచనంభవేత్॥

తెల్ల మోదుగ విత్తనాల తైలంలో-గంధక పాదరసాలనుకలిపి 32రోజులు బాగా మర్దించి-ఆ లేహ్యాన్ని రాగి రేకులకు బాగా పట్టించి గాఢాగ్నిలో కాలిస్తే-అవి బంగారమౌతాయి.

## బ్రహ్మ తైల తంత్రం

శ్లో॥ మండలంనిచ దినాని బ్రహ్మతైలం పిబేన్నరః
తస్యమాత్రేణ పాణ్మాసాల్లోహం భవతి కాంచనం॥

ఇన్ని తంత్రాలెందుకు? ఏ మానవుడైతే — విధివిధానరీత్యా, సర్వ నియమాలనూ పాటించుతూ-40 రోజులపాటు బ్రహ్మ తైలాన్ని త్రాగుతాడో-ఆ సాధకుడి మూత్రంలో - లోహపు తునకలనువేసి భూమిలో పాతిపెట్టినచో-ఆరు మాసముల పిదప ఆ తునకలు బంగారముగా పరిణమించి యుండును.

## బ్రహ్మ పుష్ప తంత్రం

శ్లో॥ బ్రహ్మ పుష్పరసేనైవమర్ద యేద్గంధకం శుభం
తథాచ పారదం చైవ భూతకాశీరసైర్యుతం
తద్వజాంగులికాం కృత్వా ఛాయాశుష్కంచకారయేత్



రక్తపాశీ కర్ణమధ్యే స్థితా సంధించ బంధయేత్
గజపుటేఽగ్నినాదహ్యా భస్మీ భవతి నిర్మలం
మాషమాత్రంక్షి పేద్భస్మం తామ్రంభవతి కాంచనం॥

బ్రహ్మపుష్పముల రసములో శుద్ధగంధకము వేసి మర్దించాలి. తెల్లవావిలి పూలరసంలో పాదరసాన్ని మర్దించాలి. ఆ రెండూ కలిపి గుళికగాచేసి, నీడలో యెండబెట్టి - 'ఎర్రచిత్రమూలము' ఆకులమధ్యలోవుంచి సంధిబంధంచేసి-గజపుటంవేసి దహించితే నిర్మలమైన భస్మమౌతుంది. తగుపాటి రాగిని కరిగించి - అందులో మినపగింజంత భస్మంవేస్తే ఆ రాగి మొత్తం బంగారమవుతుందని చెప్పబడుతోంది.

## వెండి చేయుట - రజిత యోగములు

శ్లో॥ శ్వేతఫలాశపుష్పాణి రసం కృత్వా ప్రయత్నతః
తద్రసే తాళకం క్షిప్త్వాభావయేత్ సప్తరాత్రిషు
తేన తాలస్య కల్కేన ద్వాత్రింశాంశేన వేధితం
వంగం భవతి తత్తారం కుందపుష్పస్య సన్నిభం॥

తెల్ల మోదుగ పూలనుంచి రసంతీసి, అందులో తాళకం వేసి, వారం రోజులుంచి, తగరం కరిగించి అందులో పోయాలి. 32 పర్యాయాలు తాళకద్రవంచే స్పృశించబడిన తగరం వెండిగా ప్రకాశిస్తుంది.

## చేతబడులకు విరుగుడు మంత్రములు

చల్లంగి, చేతబడి అని భయపడుతుంటారు చాలామంది. భయపడనక్కరలేదు. విరుగుడు మంత్రాలు యిస్తున్నాం. చక్కగా ఆచరించండి.

## 1వ మంత్రం

"ఓం॥ హారిఖిల్లం గరుడఖిల్లం చాముండాఖిల్లం
దుష్ట పిశున చిలచిలాంత ఊర్ధ్వపాటి । ఓం"

దీనిని సాధకుడు తనకు శుభముహూర్తంలో ఏకాసనాన-పది వేలు జపిస్తే సిద్ధిస్తుంది. మొదలుపెట్టేందుకు 8గంటల ముందు నుంచీ ఉపవాసం వుండాలి. పదివేలు జపం అయ్యాక-క్షణం విశ్రాంతి తీసుకునిపాలు (మంచివి) కాని. లేదా, మిరియాలపొడి కొంచెం వేసుకుని కాని త్రాగాలి. అనంతరం రోజూ 108సార్లు జపించాలి. పులిహోర కాని పరమాన్నం కాని ఎండలోవుంచి నివేదించాలి. నివేదనకు వుంచిన 3 గంటల వరకూ దాని కేసి చూడరాదు. ఆ తర్వాత చూడగా-కనీసంచీమలైనా రాకుండా పెట్టింది పెట్టినట్లేవుంటే-జపంలో లోపంజరిగిందని గుర్తించండి మరునాడు రెట్టింపు జపం చేయాలి. ప్రతిరోజూ జపానంతరం పాలుగాని, పాలూ మిరియాలూగాని తీసుకోవాలి. ఇలా చేసే వారిమీద ఎటువంటి చిల్లంగులూ చేతబడులూ పని చేయవు. గమనిక-ఇది యెవరికీ తెలియకుండా రహస్యంగాచేసుకోవాలి.

## 2వ మంత్రం

"ఓంనమో ఆదేశ్ గురుకో బజరీబజరీబజ్రకీవాడ్ బజ్రీపై బాంధో దశోం ద్వార్ దశోంద్వార్కో ఘూలేధాత్ ఉలట్ వేర్ నాహికో ఖాత్ పహలీ చేకీ గణపతికీ దూజీచేకీ హనుమంత్ కీ తీజీచేకీ భైరూ చేథీచేకీరోం రోంకీ రక్షా కరివేకో శ్రీ నృసింహదేవ్



ఆహాశబ్ద్ సాంచాపిండ్ కాంచా ఫురోమంత్ర్ ఈశ్వరోకాబా సత్యనామ్ ఆదేశ్ గురుకా"

పై మంత్రమును ఏదైనా ఒక శనివారంనాడు మొదలుపెట్టి రోజుకి 200 సార్లుజపించాలి దీపారాధన చేసి-పువ్వులు, మిఠాయి దగ్గరపెట్టుకుని గుగ్గిలం పొగ వెయ్యాలి. ఇలా 21 రోజులు చేస్తే మంత్రం సిద్ధిస్తుంది. అనంతరం అష్టమినాడు నైవేద్యంపెట్టి మంచినీళ్లను పై మంత్రంతో 7 సార్లు అభిమంత్రించి-బాధితులచేత త్రాగిస్తే- అన్నిరకాల చేతబడి పీడలూ విరగడై పోతాయి.

## పీడా నివారణా మంత్రం

శరీరంలో ఏ భాగం అధికంగా పీడింపబడుతోందో-అక్కడ. మంత్రం :- "లశ్కట్ ఫరఊదినదరరోద నీలగర్కశుద్" అనే మంత్రంతో పచ్చమట్టిని ముమ్మారు వ్రాయాలి. అనంతరం ఆమట్టితో సమానతూకంగలబెల్లం తెచ్చి-దాన్ని పిల్లలకు పంచిపెడితే నొప్పులు వగైరా పీడలు హరిస్తాయి.

## చేతబడులకు చికిత్స - 1

"ఓం నమో ఆదేశ్ గురుకా ఓంఅపర్ కేసవికట్ భేష్ స్వాం పాతప్రహ్లాదరాఖై । పాతాళ్ రాఖై। సాంప్ దేవీ జంఘారాఖై। కాళికమస్తకరాఖై। మహాదేవీజోకో యాయహ్ పిండ్ ప్రణ్ కో ఛేదేతో దేవో దేవో భూతప్రేత, ఢాకినీ, శాకినీగండమాలతి జారి ఏక్ పహరూసాంఘ్ కోసపేరే కేలియే కరావేకో వాకిప్

ఫేజ్ । ఇస్కీ-రక్షానృసింహా కరేంగే। సబ్దసాంబాపురో మంత్ర ఈశ్వరోవాచా ॥

పై మంత్రాన్ని యేదైనా గ్రహణం రోజున-గ్రహణ సమయంలో 108సార్లు జపిస్తే సిద్ధిస్తుంది. ఎవరోచ్చి ఉపదేశం పొందాలి. సిద్ధి పొందినవారు-అవసరసమయంలో-మంచినీళ్ళకు 7 సార్లు అభిమంత్రించి బాధపడుతున్న వారికి యిచ్చి త్రాగించాలి ఇలా శిపూటలా చేయాలి. ముందుగా నిమ్మకాయతో దిగదుడిచి తర్వాత అభిమంత్రానికి కూర్చోవాలి. అలా ఏడు రోజులు చేస్తే-చేతబడులన్నీ విరిగిపోతాయి. అలా జరగకపోతే అది చేతబడికాదని, కేవలం బాధితునియొక్క దైహిక, మానసికఅనారోగ్యమేనని గుర్తించి-వెంటనే వైద్యులకు చూపించాలి

షరా:- సాధకుడు-ఎప్పుడూ ఎవరికీచేతబడి చేయకుండా వుండాలి. అలా చేసేవారికి యీ మంత్రం చాలదు. అందుకు వేరే మంత్రాలున్నాయి

## మహా మంత్రం

"ఓంనమోనారసింహాపార్థశరభస్మనాయోగినీబంధ
ఢాకినీబంధ చౌరాసీ దోషబంధ
అష్టోత్తర శతవ్యాధీ బంధ్ భేది భేది భేదీ భేదీ
మారే మారే షోఖే షోఖే జ్వాల జ్వాల
ప్రజ్వాల ప్రజ్వాల నారసింహా వీర్ కీ శక్తి పురో॥"

దీనికి సిద్ధి-గ్రహణవేళ 1 08 - ఉత్తవేళల్లో 11008. చేతబడి చేత బాధపడేవారివద్దకూర్చుని-సిద్ధిపొందిన సాధకుడు-విభూది



కీ-108సార్లు మంత్రించి-రెండుసార్లు ఉంచాలి. అలా మూడు పూటలా చొప్పున 7రోజులుచేస్తే చేతబడేగాదు. గాలీ,ధూళీ, దెయ్యం,గియ్యం, ఏమైనా సరే దిగిపోతాయి.

## జీర్ణశక్తికి మంత్రం

"అగస్త్యం కుంభకర్ణం చ శనించ బడబానలం
ఆహార పాచనార్థాయ స్మరేత్ భీమంచ పంచమం"

భోజనానంతరం-పైగాథను 11సార్లు చదువుతూ-తన పొట్టపై 11సార్లు నిమురుకుంటే-అత్యాది భోజనాలు తేలికగా జీర్ణమైపోతాయి.

## శివోపాసనకూ - సిద్ధికి చేరువ మార్గం

ఏ రోజునైనాసరే-ఆ రోజు తిథి చూసుకోండి. ఆ తిథిని పదితో గుణించి ఏడుతో భాగించండి. శేషం 6గాని, సున్నగానివస్తే శివారాధన చేయడంమంచిది కాదు-అని చెబుతారు. 1,2,3,4,5, వస్తే మంచిది.

ఉదాహరణకు : ఆ రోజుతిథి దశమి అనుకోండి అంటే 10కదా. దానితో పదితో హెచ్చవేయగా $10 \times 10 = 100$.

ఈ వందను 7తో భాగిస్తే-$7 \times 14 = 98$. $100 - 98 = 2$ శేషం. కావున ఆ రోజున శివారాధన చేయవచ్చును. కాని, ఈ లెక్కలో శివునికి అత్యంత ప్రీతికరమైన బహుళ చతుర్దశి మాత్రం గణనలోకిరాదు. ఆ రోజు శివారాధన చేసియే తీరవలెను.

## శేషములనుబట్టి శివ స్థానము - పూజా ఫలము

శేషం 1 :- శివుడు కైలాస మందుండును. ఇప్పటి పూజవల్ల సర్వ సౌఖ్యములు కలుగును.

2 :- పార్వతితో యుండును. „ „

3 :- వృషభ వాహనముపై విహరించుచుండును „ ఐశ్వర్యాభివృద్ధి

4 :- సభ తీరి యుండును „ పుత్రపౌత్రాభివృద్ధి

5 :- భోజనాలయము „ సద్భోజనసిద్ధి

6 :- క్రీడామందిరం „ „ సంతాపం

7 :- స్మశానసంచారం „ మృత్యువంతటిబాధ

కావున భక్తులు, సాధకులు - శివోపాసకులు (సాత్త్వికులు) శుభాశుభ వేళలెరిగి శివారాధనము చేయవలెను. అభిషేకము లేని ఆరాధన శివ ప్రీతికరము కాదు.

"విష్ణువు అలంకార ప్రియుడు
శివుడు అభిషేక ప్రియుడు." అని మరువకూడదు.

అయితే కొందరు ఉపాసకులు వ్యతిరిక్తంగా చేస్తారు. ఆ గొడవ వేరు. అది కాటేరీ విషయం. సహృదయులు ఆశీస్సులు-ప్రచురణకర్తలచేత నన్ను నియమింపచేస్తే-ఆ కాటేరీ విషయాలూ, కర్ణపిశాచి విషయాలు, మహాభేతాళాది విషయాలు అన్నీ మరో గ్రంథంలో తెలియజేసుకుంటాను.

టూకిగా శివారాధనా తిథులు :- 1. పాడ్యమి 2. తదియ 3. చవితి 4. పంచమి 5. షష్ఠి 6. అష్టమి 7. దశమి 8. ఏకాదశి 9. ద్వాదశి 10. త్రయోదశి 11. అమావాస్య 12. పౌర్ణమి.



24)

బహుళ చతుర్దశి మాసశివరాత్రి కావున దోషరహితం. పర్వ దినాల్లోనూ జన్మదినోత్సవాదులలోనూ ప్రాణాపాయ వేళలలోనూ శివోపాసనకు నియమాలు లేవు.

# కాల ప్రకరణం

## 1. మంత్ర, తంత్ర, యంత్రములు సాధన చేయవలసిన నెలలు

శ్లో॥ మధుమాసే భవేత్సౌఖ్యం మాధవేధనసంగ్రహః
సర్వవృద్ధి శ్రావణేతు కార్తికే జ్ఞానసంభవః
ఆశ్వీయుజేఽటా సిద్ధిశ్చ మార్గశీర్షే శుభం భవేత్
మాఘే మేధా వివృద్ధిస్స్యాత్ఫాల్గుణే సర్వసంపదః

చైత్రం, వైశాఖం, శ్రావణం, ఆశ్వీయుజం, కార్తీకం, మార్గశిరం, మాఘం, ఫాల్గుణం—ఈ 8 మాసాలూ మాత్రమే సాధకులకు మంచివని తెల్సుకోవాలి. ఇతరములైన జ్యేష్ట-ఆషాఢ-భాద్రపద-పుష్యమాసములు 4 కూడా ఈ సాధనలకు పనికిరావు. ఆ నెలలో చేసే సాధనలవలన - ఉన్మాదం, భ్రమ, మోసకారితనం అలవడతాయి. 'అదే విధంగా - గురుమూఢం, శుక్రమూఢములలో కాని, ఋజస్తంభనలోగాని—సాధన పనికిరాదు.

చైత్రంలో సుఖం; వైశాఖంలో ధనాదాయం, శ్రావణంలో అన్నింటా అభివృద్ధి, కార్తీకంలో జ్ఞానం, ఆశ్వీయుజంలో సర్వాభీష్టాలూ సిద్ధించుట, మార్గశిరంలో శుభములు

మాఘమాసంలో బుద్ధి వికాసము, ఫాల్గుణంలో అన్ని రకాల సంపదలు కలుగుతాయి. కాబట్టి – ఈ చెప్పబడిన శ్రేష్టమాసములందే సాధన కుపక్రమించండి.

## 2. సాధనకు తిథులు

శ్లో॥ ద్వితీయాచ తృతీయాచ పంచమీ సప్తమీ శుభా
దశమీ పోర్ణమే శుక్ల త్రయోదశ్యాంశుభంభవేత్॥

కృష్ణ,శుక్ల పక్షములు రెండింటియందునావచ్చే విదియ,తదియ పంచమి, సప్తమి, దశమీతిథులు; శుక్ల పక్షంలోవచ్చేత్రయోదశీతిథి–ఈ పదకొండూ మాత్రమే మంచివి. ఇతర తిథులలో సాధన మంచిది కాదు.

## 3. సాధనకు వారములు

శ్లో॥ సౌమ్య వారాస్సుఫలదా-క్రూరావిఫలదా భవేత్॥

సౌమ్యవారములు మంచివి. క్రూరవారములు సత్ఫలితము లీయవు సరికదా వికటించే ప్రమాదం కూడా వుంది సౌమ్య వారములు అనగా-సోమ, బుధ, గురు, శుక్రవారములు. ఇవి మంచివి. ఆదివారము, శనివారము, మంగళవారము సాధనకు మంచివి కావు.

## 4. సాధనకు నక్షత్రములు

శ్లో॥ బ్రాహ్మీతిష్యంతిశ్రవిష్ఠాశ్యాద్యంతం చోత్తరాత్రయం
హస్తాత్రయ మనూరాధా శతభిషా ప్రశస్యతే॥

మనకివున్న 27 నక్షత్రాలలోనూ-సాధనకు పనికి వచ్చేవి 14 మాత్రమే అవి. 1. అశ్వని 2. రోహిణి 3 మృగశిర 4. పుష్యమి 5. ఉత్తర 6 హస్త 7. చిత్త 8. స్వాతి 9. అనూరాధ 10. ఉత్తరాషాఢ 11. శ్రవణం 12. శతభిషం 13. ఉత్తరాభాద్ర 14. రేవతి. ఈ 14 నక్షత్రాలూ తప్ప యితర భరణ్యాదినక్షత్రాలు సాధనకు పనికిరావు. అవి కేవలం ఆయా తంత్రాలకు మాత్రమే పరిమితాలు. పై చెప్పిన 14 మాత్రం శాస్త్ర సాధనకు వర్తించుతాయి.

## 5. సాధనకు లగ్నములు

శ్లో॥ స్థిరేన వైష్ణవం ప్రోక్తం శైవం తథా చరే శుభం
శాక్తేయం ద్విస్వభావేతే లగ్నాదీనాం ప్రశస్తకం॥

వైష్ణవ సంబంధమైన కర్మలు సాధించుటకు స్థిరలగ్నములు అనగా-వృషభ సింహ వృశ్చిక కుంభములనెడు 4లగ్నములు మంచివి. శైవసంబంధితాలైనకర్మలకు చరలగ్నములు-అనగా మేష కటక తులా మకరలగ్నాలు మంచివి. ఇక, శక్తికి సంబంధించిన శాక్తేయ తంత్ర మంత్ర యంత్రసాధనలకుద్విస్వభావ లగ్నాలు-అనగా-మిథున, కన్యా, ధనుర్, మీన లగ్నములు శ్రేష్ఠములైనవిగా చెప్పబడుతున్నాయి.

## 6. ప్రయోగ లగ్నములు

శ్లో॥ వశ్యం చ భార్గవే గేహే ఆకర్షణం గురుర్గృహే
మందేచోచ్చాటనం కార్యాం తదన్యం భౌమగేహకే॥

జాగ్రత్తగా తెలుసుకోండి. ఇష్టంవచ్చినట్లు ప్రయోగాలుచేసి పని చేయలేదని దుఃఖించడం వల్లా - శాస్త్రాల్ని నిందించడం వల్లా ప్రయోజనం లేదు. అదేపనిగా అమ్మవారినో, అయ్య

వారినో ఉపాసించడంవేరు మంత్ర తంత్రయంత్రాల్ని ప్రయోగించడం వేరు.

వశ్యం. మోహనంవంటి తంత్ర ప్రయోగాలు చేయదలచినవారు అదిఏరోజునచేసినాఫరవాలేదుగాని-చేసే ప్రయోగం మాత్రం శుక్ర రాశులలోనే చేయాలి. అంటే - ఏరోజైనా వృషభ-తులారాశులలోనే ప్రయోగం చేయాలి.

'ఆకర్షణ' ప్రయోగించదలచిన వారు గురు రాశులలో చేయాలి-అనగా-ఏరోజైనా ధనుర్మీనలగ్నాలలోనే చేయాలి.

"ఉచ్చాట" నాదులుప్రయోగం చేసేవారు-శనిరాశులలోనే చేయాలి. అనగా-మకర, కుంభ లగ్నాలలో చేయాలి.

ఇతరములైన ప్రయోగాలు చేసేవాళ్లు-కుజరాశులలో చేయాలి. అంటే మేష వృశ్చికలగ్నాలలో చేయాలి అనిఅర్థం

కాబట్టి సాధకులు ఈ కాల ప్రకరణంలో చెప్పినట్లుగా మంచినెల, మంచతిథి, వారం, లగ్నంచూసుకుని-పంచాగశుద్ధి చూసుకుని వర్జ్యాదులు లేకండా వున్నప్పుడు - ఏకాగ్రతతో సాధనా ప్రయోగాలు నిర్వహించితే సత్ఫలితాలు వస్తాయి.

ఇది కాల ప్రకరణం

## శాంతి ప్రకరణం

శ్లో॥ లాక్షాపత్రంచ పటీకం క్షౌద్రసూత్రేణ వేష్టయేత్
ద్వారమధ్యే దృఢం బధ్వా నరదృష్టిర్నజాయతే॥

లక్కతో చేసిన రేకుతీసుకుని అందులోఓపటికను పెట్టి-గొర్రె వెంద్రుకలతో పేనినతాడుతో-ద్వారమధ్యంలో వ్రేలాడగట్టి



నట్లయితే - (వ్యాపార స్థలాదులయందు) ఎటువంటి నరదృష్టి దోషము తగులదు.

### దృష్టి నివారణం

శ్లో॥ సర్షపం లవణం చైవ పిప్పలీచ హారిద్రకం
శిరస్త్వ్రిభిరా కృత్వా అనులోమ విలోమతః
జలేవా వహ్నౌ ద్వాత్వాజ్యం ఘోరదృష్టి వినాశనమ్॥

తెల్లని ఆవాలు, సముద్రపుఉప్పు, పిప్పళ్లు (లేదా, మిరియాలు), పసుపుకలిపి-పిడికిలినిండాపట్టుకుని-దృష్టి దోషబాధితులచుట్టూ సవ్యాపసవ్యాలుగా ముమ్మారుత్రిప్పి నీళ్లలోగాని నిప్పుల్లోగాని వేసినట్లయితే తత్క్షణమే ఆ దోషం తొలగి-బాధ ఉపశమించడం ప్రారంభిస్తుంది.

### శిశు రోదనా నిరోధముకు

శ్లో॥ భూనాగ సత్యమాదాయ అమాయాం కవఫైర్యుతం
కంఠే బధ్నామి శిశూనాం నరోదయతి సౌఖ్యదా॥

ఏదైనా ఒకఅమావాస్యనాడు వానపామునుదహనంచేయగా వచ్చినసత్వాన్ని తాయెత్తులోపెట్టి-అతిగాఏడ్చేపిల్లలమెడలో కట్టినట్లయితే-ఆ శిశువులు ఏడువుమాని సుఖంగా వుంటారు.

### బాలగ్రహ నిరోధక శాంతి

శ్లో॥ సాయంకాలే అన్నందద్యాత్ రంభాపర్ణేసుకోమలే।
కుక్కుటాండం సమాయుక్తం రక్తవర్ణం చకారయేత్
శిరస్యాం భ్రమణైర్యుక్తం చతుష్పథే విసర్జయేత్
ఆద్వాదశ వర్షాద్బాధా గ్రహాన్నశ్యంతి తక్షణాత్ ॥

సంధ్యాసమయంలో శ్వేతఅరిటాకులో అన్నం పెట్టి-పసుపుసున్నం కలిపి ఎరుపురంగుకి మార్చి-దానిమీద ఒకకోడిగ్రుడ్డును, పిండి దీపమును పెట్టి తలచుట్టూ ముమ్మారు త్రిప్పి–నాలుగు వీధుల కూడలిలో పడవేసినట్లయితే - జననాది - 12 సంవత్సరాలు వయసుదాకా పీడించే పూతనాది బాలగ్రహాలు సమస్తమూ కూడా నిర్వీర్యమై పోతాయి. ఆ గ్రహదోషాలు శిశువులను తాకవు.

## పిల్లల కోరింత దగ్గుకు

శ్లో॥ సమూలంవాయసీంగ్రాహ్యంయోగోయంబునుపుష్యకే
ఓషధీం ఖండ ఖండంచ మాలాం కృత్వాతిధి స్మృతా
గళేచ ధారయేన్నిత్యం బాలకాసం వినశ్యతి ॥

పుష్యమీనక్షత్ర యుక్తఆదివారంనాడుకాచివృక్షాన్ని సమూలంగా పెకలించి తెచ్చి-దానిని చిన్న చిన్నముక్కలుగానరికి-ముప్ఫయి ముక్కలను ఒక మాలగా తయారుచేసి - పసుపు రాసి-ధూపంవేసి-పిల్లలకంఠమందు వేసినచో వారిని పీడించు కోరింతదగ్గులు వుపశమించి పోవును.

## అతిసారానికి విరుగుడు

శ్లో॥ పంచాంగం దాడిమీజ్ఞేయం మర్దయే ర్మధునాసహ
జలేన మిశ్రితం చైవ పిబే ద్గ్రహణీ శాంతిదం ॥

దానిమ్మ చెట్టుయొక్క పంచాగములను (ఆకు, కాయ, పువ్వు, వేరు, బెరడుఅనేవాటిని వృక్షములయొక్క పంచాంగములుగా వర్ణిస్తారు.) తెచ్చి-తేనెతో మర్దించి (పటికబెల్లంతో కూడా



మర్దించవచ్చునని అనుభవజ్ఞులు చెబుతున్నారు) నీటిలోగలిపి - పరగడుపునే పుచ్చుకుంటూన్నట్లయితే గ్రహణి అనబడే అతి సారవ్యాధి నశించి-ఆరోగ్యం చాలా మెరుగుపడుతుంది.

## దుస్స్వప్న నాశిని శతవీర్య

శ్లో॥ గ్రాహయే శ్శతవీర్యాచ ధారయే స్స్వప్ననాశనం ॥

తెల్లగరిక వేరును తెచ్చి-విధివిధానంగా-ధూపదీపనైవేద్యాదులిచ్చి-పిదప దానిని చేతికి కంకణంలా ధరించినట్లయితే దుస్స్వప్నాలు నశించి, సుఖనిద్ర పడుతుంది

## పాము విషానికి విరుగుడు

శ్లో॥ హరిద్రా మిశ్రితం మూత్రం పిబేత్సర్ప హతా శుభా.

పాముకరిచి విషమెక్కిన వారికి-పసుపు కలిపిన నరమూత్రం త్రాగిస్తే-విషం విరిగి శుభం చేకూరగలదు.

## మంత్ర, తంత్ర, యంత్రోపాసకులు ముందుగా చేయవలసిన ఆత్మరక్షా అష్టదిగ్బంధన జపం

## ధ్యానం

శ్లో॥ మణిమాణిక్యసుభూషితావరసతీంమాధుర్యవాగ్భూషితాం
శశిసూర్యానల కోటికోటి సదృశాం సర్వాంతరాంతస్థితాం
మహదస్త్రాది సమస్త శస్త్రసహితం బ్రహ్మాస్త్రధారిణాం
సమస్త శత్రునాశనం ప్రతిహతం వరదేవ బ్రహ్మంభజే ॥

స్తోత్రం। ఓం పూర్వాగ్నేయ। యమాశ్చనైరుతి। పశ్చిమ వాయవ్యోత్తర ఈశాన్యమున్। సర్వద్వార అథఊర్ధ్వవిశ్వ దిశలన్। తద్ద్వారాంగణదైవరాగణదైత్యులన్। సర్వయుధ

పరయంత్ర పరతంత్రవిధులన్। మంత్రాదిశక్త్యాత్మలన్।సర్వాన సంబణజేసి బంధనకు రో మాంపాహి బ్రహ్మం భజే । ఓం పర బ్రహ్మయవిద్మహే।ఓంబ్రహ్మ దేవాయధీమహి।తన్నో బ్రహ్మ ప్రచోదయాత్। ఓంపరో రోజసి సావరోం। ఓంఓంఓం బ్రహ్మణే సర్వవిద్యానాం బ్రహ్మణః సర్వభూతానాం బ్రహ్మ ఽధిపతి బ్రహ్మణోఽధిపతి హే బ్రహ్మ బ్రహ్మణోహం అస్తు. పర బ్రహ్మణోఽహం ఓం నమో భగవతే పరబ్రహ్మయ.

ఓం ఓం యం రంలంవంశంషంసంహం ఓంఓం సంసం అం ఆంఅనంతామృత సర్వదిశ మండలాంతరనివాస అష్టదిక్పాలక స్వరూపానంతామృత నిర్గుణనిర్గుణ పరబ్రహ్మయ। ఓం అనంతామృత దివ్యశంఖ చక్ర గధా ఖడ్గాద్యనంత ఆయుధ మహదాస్త్రశస్త్రహస్తాయ। ఓం అనంతసాధ్యసాధక అష్టదిక్పాలక స్వరూపామృతాత్మక-శ్రీవిశ్వతోముఖ అనంతామృతనిర్గుణ పరబ్రహ్మయ। ఓంఅనంతాపమృత్యుమృత్యుపాశఖండనాయ ఓం అనంతశత్రుగణ సంహారణాయ ఓం అనంతకలుష భేదనాయ ఓం అనంతశరణాగతరక్షణాయ ఓం అనంతభక్తజనపోషణాయ ఓం అనంత కరుణాకటాక్షవీక్షణాద్యంత మోక్ష స్వరూపాయ ఓం అనంతామృత పరమ పద నివాస నిర్గుణ పరబ్రహ్మయ। మమ నివాసస్థానేషు, పూర్వాగ్నేయ దక్షిణ నైరుతిపశ్చిమ వాయవ్యోత్తరేశాన్య। అధపూర్ధ్వ, విశ్వదాంతర, సర్వదిశ దాసకోనామ, రాక్షస, యక్ష, యమదూత, శాకినీ, ఢాకినీ, తస్కర, జ్వరాద్యుపద్రావాన్ ఘూర్ణయ, ఘూర్ణయ - జ్వల



జ్వల-ప్రజ్వల ప్రజ్వల-। పరరాజోపచోర,సింహ, వ్యాఘ్ర, భల్లూక, వరాహ, మార్జాల, వానర, సర్వవిషసర్పవృశ్చిక, మండూక, మూషికాగ్ని, సర్వదుష్టాది పరమంత్ర పరతంత్ర పరయంత్ర ప్రయోగాది మహాశక్తి, పురుషగణాన్, ఉచ్చాటయ ఉచ్చాటయ,మనోవాక్కాయ,సర్వాంగంభూర్భువస్సువరోం ఇతి దిగ్బంధయ-దిగ్బంధయ-సర్వతో మాం రక్షరక్ష. ఓం అనంతామృతనిర్గుణపరబ్రహ్మయ.మమనివాసస్థానశరీరాంతర బాహ్యస్థిత సర్వక్షుద్రోప ద్రవాన్ ఛింది ఛింది. ఛింది ఛింది. ఖేంఖేంఖేం— ఘేంఘేంఘేం—హుంహుంహుం ఫట్ ఫట్ స్వాహా।

## మూలమంత్రం

ఓం అమృతే-అమృతేశాని-అమృతోద్భవే అమృతేశ్వరి
అమృత వర్షం కురుకురు, అమృత వర్షిణి
అమృతం కురు కురు స్వాహా ।

విధి :- ఏదైనా ఒక శుభముహూర్తంలో యీ మంత్ర జపం ఆరంభించి-మొదటిసారిగా 1008 సార్లు స్మరించాలి. అనంతరం ప్రతిరోజూ ఉదయంసాయంవేళలు రెండుపూటలూగాని-లేదా ఏదో ఒకపూటగాని పూటకి 108 పర్యాయాలు వంతున జపించాలి. అంటే 1సారిధ్యానం 1సారిస్తోత్రం108 సార్లుమంత్రమూ అని అర్థం. ఈ ఒక్కమంత్రం సిద్ధించితేచాలు. తక్కిన ఉపాసనలన్నీ అనవసరం, ఇటువంటి ఉపాసనలు ఒక నలభై దాకా వున్నాయి. ఈ నలభైయ్యింటిలో ఏ ఒక్కటి సిద్ధించినా—లక్ష

లాది తంత్రాలు, కోట్లాది మంత్రాలు, వేలాది యంత్రాలూ యెందుకూ కొరగావు. కాని-ఇది సిద్ధిపొందడం చాలా కష్టం. కనుక-పరకమైన ఉపాసన చేసినవారైనాసరే-ముందుగా పై మంత్రజపం చేసినట్లయితే - వారు చేసే ఉపాసన మాత్రం శీఘ్రంగా ఫలిస్తుంది.

—(•)—

## పాడిపంటలు - తంత్రాలు

### 1. పశులకు చెరుపు

శ్లో॥ వారాహీ మూలమాదాయ అమాయాం భౌమవాసరే
పశుకోష్ఠే క్షిపేన్మూలం పశూన్ ద్వేషతి నిశ్చయమ్॥

అమావాస్య పూర్తిగావున్న మంగళవారంనాడు పాచి తీగ యొక్క దుంపను తెచ్చి విధియుక్తంగా పూజించి-దానిని పశువులశాలలో వుంచితే ఆ శాలలోని పశువులు నిత్యం కలహించుకుంటాయి. కావున రైతులు - తమ పశువులకొట్టాలను శ్రద్ధగా కనిపెట్టుకుంటూ వుండాలి. క్రొత్తవ్యక్తులూ - చెడ్డ మనుషులూ - పశుల కొట్టంలో ఏ పదార్థాలనూ వుంచకుండా జాగ్రత్తపడటం చాలా ముఖ్యం.

### 2. పశుమృతి తంత్రాలు

శ్లో॥ కాకేందు సురసా చైవ కటుకాంబ రాచదుష్టు పా
మూలాహి యమపైత్ర్యం చ యామ్యాయాం
మూలమాహరేత్
భూమిజా రాత్రి కాలేషు నిక్షిపే త్పశు గేహకే
పశుమేకం మృతోభూయా న్మాసమాసంచ నిశ్చితం॥



నల్ల తుమ్మ చెట్టువేరును మూలానక్షత్రంలోనూ; సర్పాక్షి వేరును ఆశ్లేషా నక్షత్రంలోనూ; భరణిలో కటుక రోహిణీ మూలికనూ మఘలో దుష్టప చెట్టువేరునూ శాస్త్రప్రకారం తెచ్చి పూజించి-పశుకోష్ఠంలో నాల్గుదిక్కులలోనూ క్రమక్రమంగా నాలుగు వేరులనూ పాతినట్లయితే ఆ కోష్ఠంలో పశువులు నెలకొకటి చొప్పున మృతి చెందుతాయి.

### 3. ప్రయోగములనుండి పశులను రక్షించేతంత్రం

శ్లో॥ నవాయం చతురస్రం చ ఫలకం పిప్పలేనచ
మాయాబీజం లిఖేన్మధ్యే స్థాపయే త్పశుగేహకే
కృత్రిమారిష్టనాశం చ సువృద్ధి ర్పశు సంపదా॥

ఒక రావిచెక్కను తెచ్చి తొమ్మిది సంఖ్యగల సమ చతురస్రాకారపు ఫలకంవలె చేయాలి. ఆ ఫలకానికి మధ్యలో మాయా బీజంవ్రాసి - విధివిధానంగా పూజించి పశుకోష్ఠము యొక్క మధ్యభాగంలో స్థాపించినట్లయితే-ఆ కొట్టంలోవుండే పశువులకు ఎట్టి ప్రయోగములవలని అరిష్టములూ కలగవు. ఆ కోష్ఠమందలి పశువులపై చేసే సర్వదుష్ట ప్రయోగాలూ బూడిదలో పోసిన పన్నీరై పోతాయి.

### 4. పంటలకు చెరుపుచేసే తంత్రం

శ్లో॥ సస్యానాంచాలయేద్భస్మం పూర్వోక్తవిధినాక్రమైః
సస్యనాశం భవేద్వ్రప నాన్యథా శంకరోదితం॥

(అన్వయశ్లోకం॥ అశ్వత్థేకాకగేహంచన్యగ్రోధేగృధ్రగేహకం
పాతయే దర్కవాసరే గ్రామమధ్యేఽగ్నినాదహ్యాం
క్షిపేద్భస్మం సురాగేహే శిథిలం భవతి ధ్రువం॥

రావిచెట్టుమీంది కాకిగూడుని, మర్రిచెట్టు మీంద గ్రద్దగూడుని పడగొట్టి పుల్లలన్నీ తేవాలి. ఇది ఆదివారంనాడే చేయాలి. అలా తెచ్చిన పుల్లలన్నింటినీ గ్రామమధ్యంలో గాల్చి బూడిద చేసి-ఆబూడిదను దేవతాగృహాలపై చల్లితే-ఆ దేవాలయాలు సైతం శిథిలాలయిపోతాయి.)

పూర్వోక్త-అనగా-అన్వయార్థంలో చెప్పబడిన దేవాలయాలను శిథిలచేసే భస్మం అన్నమాట, ఆ భస్మాన్ని తెచ్చి పంటచేలపై చల్లితే పంటలన్నీ సర్వనాశనం అయిపోతాయి. తస్మాత్ రైతులు జాగ్రత్తగా వుండాలి.

అలాగనిభయపడనక్కరలేదు. దేవాలయాలను కూడా శిథిలంచేసే యీ తాంత్రిక దుర్మార్గానికి విరుగుడు ఈ దిగువ యిస్తున్నాను-. ఇది ఆచరించండి.

## 5. పంట సమృద్ధికి - దివ్య తంత్రం

శ్లో॥ లోమశీ వాలుకా చిత్రా గ్రాహవే ద్రవివాసరే
సమూలం చూర్ణయే ద్భక్త్యా మర్జయేత్ సస్యవర్ధనం॥

ఆదివారంనాడు సమూలంగా జటామాంసి, బుడమ, కూతురు బుడమచెట్లను సమూలంగా తెచ్చి-ఎండబెట్టి చూర్ణం చేసి-పంట పొలాలపై చల్లితే పైరులు పుష్టిగా పండుతాయి. (పంటలు పాడుచేసే మిడతలదండు యిత్యాదులు కూడా నశించుతాయని చెబుతారు.)



ఓం "గం" గణపతయే నమః
శ్రీ మద్గురు చరణారవిందాభ్యాం నమః
ఓం శ్రీ మాత్రే నమః
ఓం శ్రీ మేధా దక్షిణామూర్తయే నమః

# యంత్ర ప్రకరణం

## విఘ్నేశ్వర ప్రార్థన

ఓం॥ సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో వినాయకః
ధూమ కేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబస్స్కంద పూర్వజః॥
షోడశైతాని నామాని యః పఠే చ్ఛృణుయా దపి
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్న స్తస్య నజాయతే
ఓం సర్వవిఘ్ననివారకాయ నమః

## 1, విఘ్నములు నశించుటకు — జగద్వశీకరణకు మంత్రములు

శ్లో॥ ఓం గణపతి ర్విఘ్నరాజో లంబతుండో గజాననః
ద్వైమాతురశ్చ హేరంబ ఏకదంతో గణాధిపః
వినాయక శ్చారుకర్ణః పశుపాలో భవాత్మజః॥

గణపతికి చెందిన పై ద్వాదశనామ స్తుతిని రోజుకి 108 సార్లు చొప్పున 6 నెలల అనంతరం-రోజూ శక్తి మేరకు 12 సార్లకు తక్కువకాకుండా చదివితే చాలు. సమస్త కార్యాయం

సత్వరంగానూ, నిర్విఘ్నంగానూ పూర్తవుతాయి. సమస్త జనులకు ప్రేమపాత్రులౌతారు.

## 2. సంకట నివారణకు - గణపతి స్తవం

ఓం ప్రణమ్య శిరసాదేవం గౌరీపుత్రం వినాయకం
భక్తావాసం స్మరేన్నిత్యం ఆయుః కామార్థసిద్ధయే
ప్రథమం వక్రతుండం చ-ఏకదంతం ద్వితీయకం
తృతీయం కృష్ణ పింగాక్షం-గజవక్త్రం చతుర్థకం
లంబోదరం పంచమంచ-షష్ఠం వికటమేవచ
సప్తమం విఘ్నరాజేంద్ర-ధూమ్రవర్ణం తథాష్టమం
నవమం బాలచంద్రంచ దశమంతు వినాయకం
ఏకాదశం గణపతిం ద్వాదశంతు గజాననం॥

ఈ స్తుతిని ప్రతిరోజూ మూడు పూటలా పఠించేవారికి కష్టాలుండవు. కార్యక్రమాలలో విఘ్నాలు రావు. ఒక సంవత్సరంపాటు పూటకి 8సార్లు చొప్పున ఈ స్తోత్రం జపించే వారికి 'సిద్ధుల' గురించిన జ్ఞానం కలుగుతుంది. 8 సంవత్సరాలు జపించుతూ - ప్రతీ శుక్లపక్ష చవితి తిథినాడూ వినాయకుడిని పూజించేవారికి - ఆయన లీలా దర్శనం లభిస్తుంది.

## శ్రీ ఉచ్ఛిష్ట గణేశ్వర యంత్రము - ఆరాధన

అత్యంత ప్రభావ సమన్వితమైన యీ యంత్రమును ఉపాసకులు తమకు అనువైన ముహూర్తమందు-బంగారము, వెండి, రాగి-అను లోహత్రయములో ఏదో ఒక లోహముపై వేయించుకొనవలెను. వాంఛా రహితముగా ఆరాధించేవారు వేరే యంత్రమును చేయించనక్కరలేదు. ఈ పుస్తకమందలి యంత్రమునే ఒక శుభముహూర్తమున కత్తిరించి పటము గట్టించి - విధివిధానముగా ఆరాధించవచ్చును. కాని - తగిన స్తోమత కలవారు మాత్రము యితరలోహములపై చెక్కించుట మంచిది.




### అథః ఆరాధనా విధిః

ఆదౌ నిర్విఘ్నతా సిద్ధ్యర్థం శ్రీవిఘ్నేశ్వర ప్రార్థనం కృత్వా-

ఓం ఓం ఓం శుక్లాంబరధరం విష్ణు శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే॥
అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదం తం భక్తానాం ఏకదంత ముపాస్మహే॥

అని విఘ్నేశ్వరుని స్మరించిన అనంతరం మార్జనము చేసికొ వలెను.

## మార్జనం

శ్లో॥ అపవిత్రః పవిత్రోవా యదవస్థాంగతోపివా
యఃస్మరేత్ పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరశ్శుచిః॥

అనుకొని-కొంచెము ఉదకము శిరమున చల్లుకొని-ఆచమనము చేసి-ముందుగా యంత్రమునకు లఘుపూజ (లమిత్యాదిగా) కావించవలెను.

## అథః శ్రీ ఉచ్ఛిష్ఠ గణేశ పంచపూజాః

ఓం-లం-పృథివ్యాత్మనే-గంధన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీమదుచ్ఛిష్ఠగణేశాయ గంధం సమర్పయామి (గంధం చిలకవలెను.) నమః

ఓం-హం-ఆకాశతత్వాత్మనేశబ్దతన్మాత్రప్రకృత్యానందాత్మకాయ శ్రీమదుచ్ఛిష్ఠగణేశాయ-పుష్పంసమర్పయామి నమః

ఓం-యం-వాయుతత్వాత్మనేస్పర్శన్మాత్రప్రకృత్యానందాత్మకాయ-శ్రీమదుచ్ఛిష్ఠగణేశాయ-ధూపం సమర్పయామినమః

ఓం-రం-వహ్నితత్వాత్మనే-తైజసన్మాత్రప్రకృత్యానందాత్మకాయ శ్రీమదుచ్ఛిష్ఠ గణేశాయ-దీపం సమర్పయామి నమః



ఓం-వం-అమృత తత్వాత్మనే-అమృత తన్మాత్రప్రకృత్యానందాత్మకాయ శ్రీమదుచ్ఛిష్టగణేశాయ-అమృత ముపహార నైవేద్యం సమర్పయామి—నమః

ఓం-సం-సర్వతత్వాత్మకాయ-సర్వతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ శ్రీమదుచ్ఛిష్ఠగణేశాయ-సర్వోపచారపూజాం సమర్పయామి. నమః

ఏవం విధ పూజాంకృత్వా-అథః

## శ్రీఉచ్ఛిష్ఠగణపతి మహామంత్ర జప విధి విధాన సత్ఫలాదికః భూతడామర తంత్రే

శ్లో॥ కృష్ణాష్టమ్యాది భూతాంతం యావజ్జపేన్మనుం
ప్రత్యహం సాష్ట సాహస్రం జుహుయాత్తద్దశాంశతః
తర్పయేదపి మంత్రోయం సిద్ధమేవం ప్రయచ్ఛతి
ధనంధాన్యంసుతాన్పుత్రాన్ సౌభాగ్యమతులంయశః।

అనగా-కృష్ణపక్షమందలి అష్టమీతిథి మొదలుకొని-శుక్లపక్షమందలి పంచమీతిథివరకూ నిత్యమూ భక్తితో - రోజు 1 కి 8000 సార్లు చొప్పునజపించి-చివరిరోజున-అనగా పంచమినాడు ఆ జపము మొత్తములో పదవవంతు అనగా 14000 తర్పణలు గావించినయెడల మంత్రసిద్ధికలిగి ధనధాన్యసమృద్ధులు, సత్సంతాన సౌభాగ్యాదికములు కలుగును.

2. శ్లో॥ మూర్తిం కుర్యాద్గణేశస్య శుభాహే నింబదారు-ణా
ప్రాణప్రతిష్ఠాం కృత్వాథ తదగ్రే మంత్రమాజపేత్
యం ధ్యాత్వా దాసతోప్యపి పశోర్భవతి నిశ్చితం।

అనగా – ఒక శుభముహూర్తమున (సాధకునకు), వేపచెట్టు వేరుతో ఉచ్ఛిష్టగణపతి విగ్రహమునుచేయించి, ఆవిగ్రహము నకు ప్రాణప్రతిష్ఠ కళాన్యాసాదు లొనగూర్చి, దాని యెదుట కూర్చుని-ఎవరిని ఉద్దేశించి 800 సార్లు జపంచేస్తే-వాళ్లు సాధకునకు తారసపడినప్పుడు వశుడౌతారు.

3 శ్లో॥ నదీజలం సమాదాయ సప్తమిశతి సంఖ్యయా
మంత్రయిత్వాముఖం తేన ప్రక్షాళ్యైశసభాం వ్రజేత్
పశ్యేద్యం దృశ్యతే తేనవశ్యో జాయతే క్షణాత్ ॥

అనగా-నదీజలమును తెచ్చి-దానిని శ్రీ ఉచ్ఛిష్టగణేశ మహామంత్రంతో 27సార్లు అభిమంత్రించి-ఆనీళ్లతో ముఖప్రక్షాళనం చేసుకుని సభకువెళ్ళినట్లయితే-సాధకుని ముఖదర్శనమాత్రాన సభ్యులంతా అతనికి వశ్యులగుదురు.

4 శ్లో॥ చతుస్సహస్రం దుత్తూరపుష్పాణి మనునార్పయేత్
గణేశాయ నృపాదీనాం జనానాం వశ్యతాదృతే ॥

అంటే–మూలమంత్రంతో నాల్గువేల ఉమ్మెత్తపువ్వులను శ్రీ ఉచ్ఛిష్టగణేశునికి పూజ యొనరించిన యెడల జనవశ్య, రాజ వశ్యములు సిద్ధించును.

శ్లో॥ కిమోక్తుం మహాభాగాః ఏవంగుణ గణాధికం
మనుమిదం మాం ప్రవక్ష్యామి సర్వలోక హితార్థకం॥

అటువంటి అత్యంతమహిమాన్వితమైన యీమంత్రమును-జప విధానమును సర్వలోకహితమును కోరి ఇదే చెప్పుచున్నాను.



## ఆదౌ జప విధానః

ఆచమ్య...ప్రాణానాయమ్య..దేశకాలాసంకీర్త్య... గోత్రనామాదిక ప్రకటనం కృత్వా...

శ్రీమాన్ అముకగోత్రస్య అముకనామధేయోహం-మమాత్మనః, సకుటుంబస్య శ్రీమదుచ్ఛిష్టగణేశ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక, శ్రీమదుచ్ఛిష్టగణేశ ప్రసాద సిద్ధ్యర్థం -మమ-శ్రీమదుచ్ఛిష్టగణేశప్రసాదేనసర్వాపచ్ఛాన్తిపూర్వక దీర్ఘాయుర్విపులధన కళత్ర పుత్రపౌత్రాద్యనవచ్ఛిన్నసంతతి వృద్ధి స్థిరలక్ష్మీ కీర్తి. లాభ, శత్రుపరాజయాది కాభీష్ట ఫల సిద్ధ్యర్థం-శ్రీమదుచ్ఛిష్ట గణేశ మహామంత్ర జపం కరిష్యే॥

## ఋషిన్యాది న్యాసః

ఓం అస్య శ్రీ ఉచ్ఛిష్టగణేశ మహామంత్రస్య-గణేశఋషయే నమశ్శిరసి। గాయత్రీ ఛందసేనమో ముఖే। శ్రీమదుచ్ఛిష్టగణ పత్యైనమోహృది। హ్రీంబీజాయ నమోనాభౌ। ఆం క్రోం శక్తయేనమోగుహ్యే। స్వాహా కీలకాయనమః పాదయోః। శ్రీమదుచ్ఛిష్ట గణపతి ప్రసాద సిద్ధ్యర్థే జపేవినియోగాయ। నమస్సర్వాంగే ॥

## కరన్యాసః

ఓం నమో భగవతే ఏకదంష్ట్రాయ అంగుష్ఠాభ్యాంనమః। హస్తిముఖాయ తర్జనీభ్యాం నమః। లంబోదరాయ మధ్యమాభ్యాం నమః। ఉచ్ఛిష్టమహాత్మనే అనామికాభ్యాం నమః। ఆం క్రోం హ్రీంగం కనిష్ఠికాభ్యాం నమః। ఘే ఘే స్వాహా కరతలకర పృష్ఠాభ్యాం నమః।

## హృదయాది న్యాసం

ఓం నమోభగవతే ఏకదంష్ట్రాయ హృదయాయ నమః। హస్తిముఖాయ శిరసే స్వాహా। లంబోదరాయ శిఖాయై వషట్। ఉచ్ఛిష్ట మహాత్మనే కవచాయ హుం। ఆం క్రోం హ్రీం గం నేత్రత్రయాయ వౌషట్। ఘే ఘే స్వాహా అస్త్రాయఫట్।

## దిగ్బంధనం

ఓం భూర్భువస్సువరోమితిదిగ్బంధః। (లోకత్రయేణదిగ్బంధః)।

## ధ్యానం

శ్లో॥ శరాం ధనుః పాశ సృణీ స్వహస్తై
ర్దధాన మారక్త సరోరు హస్తం
వివస్త్ర పత్న్యాసురతః ప్రవృత్తం
ఉచ్ఛిష్ట మంబాసుత మాశ్రయేఽహమ్ ॥

ఏవం ధ్యాత్వా (పునః) లమిత్యాది పంచపూజాంవా-షోడశోపచారపూజాం వాకృత్వా-ఉపర్యుక్త విధానముగా ధ్యానము చేసిన అనంతరమందు-మరల లమిత్యాదిపంచపూజలుగాని, లేదా, ధ్యానా వాహనాసనాదిక యుక్తమైన షోడశోపచారపూజలుగాని గావించి-మూలమంత్రం జపించవలెను.

## జప క్రమం

అస్య పురశ్చరణమేక లక్ష జపః। తద్దశాంశో ఘృతహోమః। తత్తద్దశాంశేతర్పణమార్జన బ్రాహ్మణభోజనానిచ కుర్యాత్ ఏవం కృతే మంత్రసిద్ధోభవ (ం) తి॥ సిద్ధే మంత్రేప్రయోగాన్ సాధయేత్ ।



భావం॥ ఉచ్ఛిష్టగణేశునిదైన మంత్రమును ఒకలక్ష పర్యాయములు జపించి-అందు పదవభాగము అనగా 10 వేల పర్యాయములు (ఆవు) నేతితో హోమముచేసి। అందలి దశమభాగము అనగావేయిపర్యాయములు తర్పణ, అందు పదోవంతుఅనగా వందసారులు మార్జనము, తద్దశాంశమనగా 10 మంది బ్రాహ్మలకు భోజనమును నిర్వర్తించినచో మంత్రము సిద్ధించును. మంత్రసిద్ధి పొందినవారు కామ్యములకై యుక్త ప్రయోగములు నెరుపవచ్చును.

## సాధనా సూక్ష్మములు


సాధనకు పంచ ప్రాణములు కలవు అవి 1. జపం 2. హోమం 3 తర్పణం 4. మార్జనం 5. అన్నం. లేదా, బ్రాహ్మణ భోజనం.

ఈ అయిదింటిలో ఏ ఒక్కటి చేయకపోయిననూ సాధన పరిపుష్టముకాదు. కాని, యదార్థముగా మన అశక్తతవలన ఏది చేయలేక పోవుచున్నామో - ఆ నిమిత్తముగా విధిహిత సంఖ్యలోజపమును రెట్టింపుచేయవలయును, అనగాహోమము చేయలేని వారు తదర్థముగా మరొక లక్షజపముచేసి-"హోమ కార్యాశక్తేణ-తదర్థం-జప్యామి" అని సంకల్పించవలెను. ఇదేవిధముగాపై 5కార్యములలో ఏవోమూడైననూచేసిలెక్కిన రెండింటి నిమిత్తంగా జపసంఖ్య పెంచుకొనవచ్చును. అసలు జపం కూడా చేయలేనివారు మాత్రము-వారివారి ప్రాంతాల పండితులను సంప్రదించివారు చెప్పినట్లు నడుచుకొనవలెను.

## శ్రీఉచ్ఛిష్ఠ గణేశ మూల మహామంత్రములు-

ఓం। నమో। భగవతే। ఏకదంష్ట్రాయ।హస్తిముఖాయ। లంబోదరాయ।ఉచ్ఛిష్ఠమహాత్మనే।ఆం॥క్రోం।హ్రీం।గం। ఘేఘే।స్వాహా।
2 ఓం।నమో। ఉచ్ఛిష్ఠగణేశాయ। హస్తిపిశాచిని। ఖేఖేస్వాహా॥
(పై రెండు మంత్రములలో సాధకులు-తమ కేదినప్పిన, దానిని స్వీకరింపవచ్చును)

## శ్రీ దత్తాత్రేయ మహాయంత్రము





## శ్రీ దత్తాత్రేయ మహాయంత్రస్య పూజా ప్రారంభః

ఆదౌ పంచపూజాం కరిష్యే

## పంచ పూజలు

ఓంలం పృథివీతత్వాత్మనే గంధతన్మాత్రప్రకృత్యానందాత్మకాయ శ్రీదత్తాత్రేయాయ భగవతేగంధంసమర్పయామినమః

ఓం హం-ఆకాశ తత్వాత్మనే శబ్దతన్మాత్రక ప్రకృత్యానందాత్మకాయ శ్రీదత్తాత్రేయాయ భగవతే పుష్పం సమర్పయామి నమః

ఓం యం వాయుతత్వాత్మనే స్పర్శతన్మాత్రక ప్రకృత్యానందాత్మకాయ శ్రీ దత్తాత్రేయాయ భగవతే ధూపమాఘ్రాపయామి నమః.

ఓం రం అగ్ని తత్వాత్మనే తైజసస్తన్మాత్రక ప్రకృత్యానందాత్మకాయ శ్రీదత్తాత్రేయాయ భగవతే దీపం దర్శయామి నమః

ఓం వం అమృతతత్వాత్మనే అమృతతన్మాత్ర ప్రకృత్యానందాత్మకాయ అమృతముపహార నివేదనం సమర్పయామినమః

ఓం సం సర్వతత్వాత్మనే సర్వతన్మాత్రప్రకృత్యానందాత్మకాయ శ్రీదత్తాత్రేయాయ భగవతే తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః.

## అథ శ్రీ దత్తాత్రేయ మహామంత్ర జప విధానం

ఆచమ్య :- కేశవాదినామములతో పూజరీతిని ఆచమించి -
ప్రాణానాయమ్య :- ప్రాణాయామ మొనరించి.

దేశ కాలౌ సంకీర్త్య :- శ్రీమహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య వైవస్వత మన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే... శ్రీశైలస్యైశాన్యదేశే- గంగా గోదావర్యోర్మధ్యదేశే ఇత్యాదులును గోత్ర నామాదులును తెలుపుకొని—

అహం,ఆత్మ నస్సకుటుంబస్య శ్రీదత్తాత్రేయప్రసన్న ప్రాప్తి పూర్వక శ్రీదత్తాత్రేయ ప్రసాదద్ధ్యర్థం మమ శ్రీ దత్తాత్రేయ ప్రసాదేన సర్వపచ్ఛాన్తి పూర్వక దీర్ఘాయుర్విపులధన పుత్రపౌత్ర్యాద్యనవచ్ఛిన్న సంతతివృద్ధిస్థిరలక్ష్మీకీర్తి శత్రుపరాజయాది సదభీష్టఫలసిద్ధ్యర్థం శ్రీ దత్తాత్రేయ మహా మంత్ర జపం కరిష్యే.

## ఋష్యాది న్యాసం

ఓం-అస్య శ్రీ దత్తాత్రేయమహామంత్రస్య-బ్రహ్మ ఋషయే నమశ్శిరసి। పంక్తిచ్ఛందసే నమోముఖే। శ్రీదత్తాత్రేయాయ భగవతే దేవతాయై నమోహృది। అంబీజాయ నమోనాభౌ। హ్రీంశక్తయేనమోగుహ్యే। క్రోంకీలకాయనమః పాదయోః। శ్రీ దత్తాత్రేయ ప్రసాద సిద్ధ్యర్థేజపే వినియోగాయ నమస్సర్వాంగే।

## కరన్యాసం

అం కం ఖం గం ఘం ఙం ఆం అంగుష్ఠాభ్యాం నమః
ఇం చం ఛం జం ఝం ఞం ఈం తర్జనీభ్యాం నమః
ఉం టం ఠం డం ఢం ణం ఊం మధ్యమాభ్యాం నమః



ఏం తం థం దం ధం నం ఐం అనామికాభ్యాం నమః
ఓం పం ఫం బం భం మం ఔం కనిష్ఠికాభ్యాం నమః
అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః కరతల కరపృష్ఠాభ్యాం నమః

## హృదయాది న్యాసం

అం కం ఖం గం ఘం ఙం ఆం హృదయాయ నమః
ఇం చం ఛం జం ఝం ఞం ఈం శిరసే స్వాహా
ఉం టం ఠం డం ఢం ణం ఊం శిఖాయై వషట్
ఏం తం థం దం ధం నం ఐం కవచాయ హుం
ఓం పం ఫం బం భం మం ఔం నేత్రత్రయాయ వౌషట్
అం యం రం లం వం శంషంసంహంళంక్షం అః అస్త్రాయ ఫట్-

## దిగ్బంధః

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః ॥

## ధ్యానం

శ్లో॥ జటాధరం పాండురంగం
శూలహస్తం కృపానిధిం
దత్తాత్రేయ మహం భజే॥

## మూలమంత్రం

ఓం హ్రీం పరబ్రహ్మ పరమాత్మనే
హరిహర బ్రహ్మేంద్రాయ
దత్తాత్రేయాయ స్వాహా ॥

## మంత్ర సిద్ధికర మంత్రము

ఓం ఆం హ్రీం క్రోం। ఓం ఐం। ఓం హ్రీం। ఓం హ్రాం ఓం నమో దత్తాత్రేయాయ బ్రహ్మవిష్ణు శివాత్మకాయ। త్రిగుణాత్మనే। సర్వమంత్ర యంత్ర తంత్ర సిద్ధిం కురు కురు। కౌతుకాని దర్శయ దర్శయ హ్రీం ఓం స్వాహా॥

## మహామంత్రము

ఓం హ్రీం పరబ్రహ్మ పరమాత్మనే ఉత్పత్తిస్థితి ప్రళయ కరాయ బ్రహ్మహరిహరాయ త్రిగుణాత్మనే ఓం। ఆం। హ్రీం। క్రోం। సర్వకౌతుకాని దర్శయ దర్శయ దత్తాత్రేయాయ నమః

## ఇతర జపనీయ మంత్రము

ఓం హ్రీం ఆం హ్రీం క్రోం పరబ్రహ్మ పరమాత్మనే నమః ఉత్పత్తిస్థితి ప్రళయ కరాయ। బ్రహ్మ హరి హరాయ। త్రిగుణాత్మనే। సర్వకౌతుకాని దర్శయ దర్శయ। దత్తాత్రేయాయనమః। మంత్ర యంత్ర తంత్ర సిద్ధిం కురుకురు స్వాహా॥ ఓం హ్రీం ఓం దత్తాత్రేయాయ। సర్వభూతాధి నాథాయ। మానసీ సిద్ధిం కురు కురు స్వాహా॥

## సిద్ధి క్రిమణి

శ్లో॥ అస్య పురశ్చరణం లక్షత్రయ జపః
దశాంశో ఘృత హోమః తద్దశాం శేన
తర్పణమార్జన బ్రాహ్మణ భోజనాని చ కుర్యాత్



తా. మూడులక్షలు జపించవలెను. అందులో పదియవ వంతు అనగా 30 వేలు ఆవు నేతితో హోమము చేయవలెను. అందు పదియవ పాలు అనగా పదివేలు తర్పణము, అందు పదియవ వంతు అనగా వేయి మార్జనము. అందు పదవ వంతు అనగా 100 మంది బ్రాహ్మణులకు భోజనసమారాధనము చేయవలెను.

శ్లో॥ ఏవం కృతే మంత్రస్సిద్ధో భవతి
సిద్ధే మంత్రే ప్రయోగాన్ సాధయేత్ ॥

తా. ఈవిధముగా చేసినట్లయితే మంత్రము సిద్ధించును. మంత్ర సిద్ధి జరిగిన పిదప-వశ్యాకర్షణ మోహనోచ్చాటన మారణములను విధులందు ప్రయోగింపవచ్చును. అట్లు కాకుండా ప్రయోగింపరాదు. ప్రమాదము.

## ప్రయోగ జప సాధనా క్రమం

శ్లో॥ ఆరంభ్యాష్టమ్యాం కృష్ణ పక్షేన తదాదే
అష్టసాహస్రకం కుర్యాజ్జప చతుర్దశ్యాంతాతే
తద్దశాంశ హోమాది చకార తర్పణాదిభిః
దత్వాభోజనంవిప్రో-తదంతే ప్రయోగమిత్యః॥

తా॥ బహుళపక్ష అష్టమినాడు జపమారంభించి చతుర్దశివరకు, రోజుకి 8వేలు చొప్పున జపం చేయుచు, 800 హోమం, 80 తర్పణం, 8 మార్జనం, 8 బ్రాహ్మణులకు భోజనాదులు నిర్వర్తించి-ప్రయోగమునకు పూనుకోవలెను.

## గమనిక

మంత్ర సిద్ధించిన అనంతర — ప్రయోగ నిమిత్తంగా కాకుండా— కేవలం భక్తితో నో-ఆత్మరక్షణాది యితర వాంఛల

తోనో ఉపర్యుక్త సాధనాక్రమం అవలంబించినవారు సమస్త ధనధాన్యైశ్వర్యయుక్తులై శోభిల్లగలరు.

## మూల మహా మంత్రము

(సాధకులారా! జాగ్రత్తగా ఉపదేశము పొంది సాధన చేసుకోవలసిన అద్భుత మంత్రమిది.)

ఓం అస్యశ్రీ దత్తాత్రేయ మాలా మహామంత్రస్య
సదాశివో ఋషిః। అనుష్టుప్ ఛందః
శ్రీ దత్తాత్రేయో దేవతా ।
ఓంబీజం।స్వాహాశక్తిః। కీలకం శ్రీదత్తాత్రేయప్రీత్యర్థే
మమ సర్వార్థ సర్వసిద్ధ్యర్థే జపే వినియోగః ।
"ఓం। నమో। భగవతే। దత్తాత్రేయాయ ।
స్మరణమాత్ర సంతుష్టాయ। మహాభయనివారణాయ।
మహాజ్ఞాన ప్రదాయ। చిదానందాత్మనే।
బాలోన్మత్త పిశాచ వేషాయ। మహాయోగినే।
అవధూతాయ। అనసూయా నందవర్ధనాయాఽత్రిపుత్రాయ ।
సర్వకామ ఫలప్రదాయ। ఓం। భవబంధ మోచనాయ।
హ్రీం॥ సకల విభూతిదాయ। క్రోం సాధ్యాకర్షణాయ।
సౌః సర్వమనః క్షోభణాయ। శ్రీ మహాం చిరంజీవినే
వషట్। వశీ కురు వశీ కురు వౌషట్। ఆకర్షయ ఆకర్షయ
హుం విద్వేషయ విద్వేషయ ఫట్। ఉచ్చాటయఉచ్చాటయ
ఠః ఠః। స్తంభయ స్తంభయ ఖః ఖః। మారయమారయ సమ
స్సంపన్నాయ సమస్సంపన్నాయ స్వాహా పోషయ పోషయ



పరమంత్ర పరయంత్ర పరతంత్రాన్ ఛింది ఛింది, గ్రహాన్ని వారయ నివారయ, వ్యాధిం నివారయ నివారయ. దుఃఖం హర హర. దారిద్ర్యం విద్రావయ విద్రావయ, దేహం పోషయ పోషయ, చిత్తం తోషయతోషయ, సర్వమంత్ర,సర్వయంత్ర సర్వతంత్ర సర్వపల్లవ స్వరూపాయ ఓం నమశ్శివాయ ॥

ఓం శ్రీ మాత్రే నమః

## శ్రీ మహాకాళీ యంత్రము



అనుపమాన శక్తిమంతమైన యీ యంత్రమునుస్వర్ణ రజతతామ్రాది లోహములపై చెక్కించి ఆరాధించవలెను. అంతటి శక్తిలేనివారు – ఈగ్రంథమందలి యంత్రమునే తీసి పటముగట్టించుకొని-ప్రతిరోజూ పసుపు, కుంకుమ, తోయము, పుష్పములు ఫలము మున్నగువానితో పూజించి, శ్రీమహాకాళీమాతనుస్మరించి-అవసరనివేదనముగా-కొంచెముచక్కెరగాని, బెల్లము ముక్కగానిపెట్టి - నమస్కరించుకొన వచ్చును వారినాతల్లి, చల్లగాచూచును. శక్తిమంతులు సాధనచేసిఆతల్లి అపారకృపకు, దర్శనాదులకు పాత్రులు కాగలరు. నిత్యమూ షోడశోపచారపూజలు గావించి ఆ తల్లికి నమస్కరించు వారి విషయములెల్ల ఆమెయే చూచుకొనును. ఇదంతయూ- భక్తి యుతులూ, భవోద్ధారణాకాములగు వారికి చెప్పబడినది ఇక మంత్ర, తంత్ర, యంత్ర సాధనాభిలాషులకై చెప్పినవిషయము చెప్పెదను. ఓం అథః భైరవతంత్రార్గత-

## శ్రీ మహాకాళీ మంత్ర యంత్ర జపక్రమాః

శ్లో॥ దిగంబరోముక్తకేశః స్మశానస్థో ర్ధయామిని
జపేద్యోయుతమేతస్యభవేయు స్సర్వ కామాన్ ॥

భావం॥ సాధకుడు-అర్ధరాత్రివేళ స్మశానంలో, జుట్టువిరబోసుకుని, దిగంబరుడై, నిర్భీతిగా - మూలమంత్రమును పదివేలు జపించినచో - సర్వవాంఛలూ సిద్ధించును.

శ్లో॥ శావం హృదయమారుహ్య నిర్వాసాః ప్రేత భూగతః
అర్కపుష్ప సహస్రేణ యుక్తేన స్వీయ రేతసా



శవేం యః పూజయేద్భక్త్యా జపన్నైకక శోమనుః
సోచిరేణైవకాలేన ధరణీ ప్రభుతాం వ్రజేత్॥

భావం॥ సాధకుడు-దిగంబరుడై స్మశానమందున్న-చనిపోయిన (అనగా కాలము తీరించనిపోయిన అని అర్థము. హత్యచేయబడిన శవములు, ఆత్మహత్యలవలన శవములు, యాక్సిడెంటులవలని శవములు పనికిరావు. పనికిరావు. పనికిరావు. అని గుర్తించుకొనగలరు) శవము గుండెపై ఆసీనుడై - మహాకాళీ యంత్రమును యెదుట వుంచుకుని-వెయ్యిసార్లు మూలమంత్ర జపముతో పూజించవలెను. ఒకసారి మంత్రము చదవగానే ఒక జిల్లేడుపువ్వును, కొంచెము స్వీయ రేతముతోను పూజించవలెను. ఇట్లు వెయ్యిసార్లు చేసినచో ఒక పూజ అగును. అట్లు వేయిరాత్రులు పూజ చేసినచో - వారు శీఘ్రకాలములోనే భూపతులు లేదా-పాలకులు అగుదురు. ఇంతియే కాదు.

శ్లో॥ జాపితం దశసాహస్రం దినే కేవల హవిర్భుక్తే
రాత్రౌ లక్షంచమహానియమం-నిధువనంయిత్యుచ్చతే॥

పగలు హవిస్సు మాత్రమే భుజిస్తూపదివేలసార్లు రాత్రి, నిధువనం ఆచరిస్తూలక్షసార్లు-జపంచేసే సాధకులు పాలకులవుతారు.

శ్లో॥ కుముదం సరోరుహాఖ్యం హోమం కృత్వాధనీ భవేత్
బిల్వపత్రి మహాహోమే రాజ్యం సిద్ధ్యతి సాధకాన్ ॥

మూలమంత్రిం జపిస్తూ ఎర్రకలువలతో హోమం వేస్తే ధనవంతుడౌతాడు. బిల్వపత్రితో హోమంచేస్తే రాజవుతాడు ఎర్రపువ్వులు ఏవైనా సరే హోమం చేస్తే వశీకరణ శక్తిని పొందుతాడు. (హోమసంఖ్య శుద్ధకామనం పదివేలు.)

## అథః సిద్ధి క్రమః

సాధకునకు అనువైన ముహూర్తమందు యంత్రమును కల్పింపచేసి, ప్రాణప్రతిష్ఠాదులొనర్చి మార్జనఆచమనప్రాణాయామాదు లొనర్చి-పంచపూజలు చేయవలెను.

## శ్రీ మహాకాళీ యంత్ర పంచపూజాః

సాధకునకు అనువైన ముహూర్తమందు యంత్రమును కల్పింపచేసి, ప్రాణప్రష్ఠాదులొనర్చి మార్జన-ఆచమన,ప్రాణాయామాదు లొనర్చి-పంచపూజలు చేయవలెను.

ఓం॥ శ్రీం హ్రీం క్లీం ఓం-లం-పృథివీ తత్వాత్మి కాయై గంధ తన్మాత్రె ప్రకృత్యానందాత్మి కాయై-శ్రీమహాకాళ్యై పర దేవ తాయై-పుష్పం సమర్పయామి నమః

ఓం॥ శ్రీం హ్రీం క్లీం ఓం-హం - ఆకాశ తత్వాత్మి కాయైశబ తన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై-శ్రీమహాకాళ్యై పర దేవ తాయై-ధూపమాఘ్రపయామి-నమః

ఓం॥ శ్రీం హ్రీం క్లీం ఓం-రం-అగ్ని తత్వాత్మి కాయై - తైజ సన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై - మహాకాళ్యై పర దేవ తాయై దీపం దర్శయామి నమః

ఓం॥ శ్రీంహ్రీంక్లీంఓం-వం-అమృత తత్వాత్మి కాయై-అమృత తన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై-మహాకాళ్యై పర దేవ తాయై అమృతముపహార నైవేద్యం సమర్పయామి-నమః

ఓం శ్రీం హ్రీంక్లీం ఓం-సం-సర్వ తన్మాత్ర ప్రకృత్యానందాత్మి కాయై-శ్రీమహాకాళ్యై పర దేవతాయై-తాంబూలాది సర్వోప చారపూజాం సమర్పయామి-నమః



28)

## జ ప వి ధా నం

ఓం॥ అచమ్య, ప్రాణానాయమ్య, దేశకాలౌ సంకీర్త్య,గోత్ర నామాదిక ప్రకటనానంతరే-మమాత్మన స్సకుటుంబస్య శ్రీ మహాకాళీ పరమేశ్వరీ ప్రసన్నతా ప్రాప్తి పూర్వక శ్రీమహాకాళీ పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థం-మమ శ్రీ మహాకాళికా ప్రసాదేన సర్వాపచ్ఛాన్తి పూర్వకదీర్ఘాయుర్విపులధన కళత్ర పుత్రపౌత్రాద్యన వచ్ఛిన్నసంతతి వృద్ధి స్థిరలక్ష్మీ, కీర్తిలాభ శత్రుపరాజయాది సదభీష్ట ఫలసిద్ధ్యర్థం శ్రీమహాకాళికా మహామంత్రజపం కరిష్యే—

## ఋ షి న్యా సః

ఓం॥ అస్యశ్రీ మహాకాళీ పరమేశ్వరీ మహామంత్రస్య మహాభైరవఋషియే నమశ్శిరసి। ఉష్ణిక్ఛందసే నమో ముఖే। శ్రీ మహాకాళీ పరదేవతాయై నమోహృది। క్రీం బీజాయ నమో నాభౌ। హ్రీంశక్తయే నమోగుహ్యే। హ్రూం కీలకాయనమః పాదయోః। శ్రీమహాకాళీ పరమేశ్వరీ ప్రసాద సిద్ధ్యర్థే జపే వినియోగాయ। నమస్సర్వాంగే।

## క ర న్యా సః

ఓం క్రాం హ్రాంఅంగుష్ఠాభ్యాం నమః।ఓంక్రీంహ్రీంతర్జనీభ్యాం నమః। ఓంక్రూంహ్రూంమధ్యమాభ్యాంనమః।ఓంక్రైంహ్రైం అనామికాభ్యాం నమః। ఓం క్రౌం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః। ఓం క్రః హ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః।

## హృ ద య న్యా సః

ఓంక్రాంహ్రాం హృదయాయనమః।ఓంక్రీంహ్రీంశిరసేస్వాహా।

ఓం క్రూం హ్రూం శిఖాయైవషట్। ఓం క్రైం హ్రైం కవచాయహుం। ఓం క్రౌం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్। ఓం క్రః హ్రః అస్త్రాయ ఫట్।
ఓం భూర్భువస్సువరోమితి। దిగ్బంధః (లోకత్రయేణదిగ్బంధః)

## ధ్యానం

శ్లో॥ సద్యశ్ఛిన్నశిరః కృపాణం అభయం హస్తైర్వరంబిభ్రతీం
ఘోరాస్యాంశిరసాస్రజాసురుచిరాంఉన్ముక్తకేశావళీం
సృక్కాసృక్ ప్రవాహాం స్మశాన నిలయామ్ శ్రుత్యో
శ్శవాలంకృతీం
శ్యామాంగీంకృతమేఖలాంశివకరైర్దేవీంభజేమ్ కాళికామ్।

పై విధముగా ధ్యానించి-మానసిక పూజావిధానముగా 16 ఉపచారములతోనూ ఆరాధించి మూలమంత్రమునుజపించవలెను.

## సిద్ధిక్రమః

మూలమంత్ర జపసిద్ధికై పురశ్చరణవిధానంగా-రోజు మూడుసార్లు యంత్రాన్ని ఆరాధించి, ముప్పూటలా యథాశక్తికిమంత్రంజపించాలి. అలా మొత్తం ఒకలక్షసార్లుజపించాలి. అనంతరం 10వేలసార్లు హోమం చేయాలి. హోమంలో కరవీర పుష్పాలను వాడాలి. వెయ్యితర్పణం, 100సార్లు మార్జనం చేయాలి. 10 సార్లు లేదా పదిమందికి భోజన తృప్తి ఇత్యాది తృప్తిని కలిగించాలి.

## మూలమంత్రము


ఓం। క్రీం। హూం। క్రీం। మహాకాళికే। క్రీం క్రీం। హూం హూం। హ్రీం హ్రీం కామదాత్రై। హ్రీం। హుం ఫట్।



## హెచ్చరిక

అసలే కాళీమంత్రం యిది! గురు శుశ్రూష లేకండా, గురువు చెంత లేకండా-గురువు అనుమతి లేకండా, అసలు గురూపదేశమే లేకండా - పిచ్చి పిచ్చి పనులు చేయవద్దని హెచ్చరిస్తున్నాం

## శ్రీ దక్షిణామూర్తి మహాయంత్రము



పరముడైన ఆ శివుని అవతారవిశేషములలో దక్షిణామూర్తి యొకటి-ఆ దక్షిణామూర్తి ఆరాధనలకు సకలైశ్వర్యములు, విద్యలు సిద్ధించును. అపూర్వమైన మేధాశక్తి లభించును. పరులు చేయు యంత్ర, మంత్ర, తంత్ర ప్రయోగములన్నియూ ఈ ఉపాసకులపట్ల వృథా అయిపోవును.

భక్తులు, ఉపాసకులు, సాధకులు - తమ జాతకరీత్యా అనువైన శుభముహూర్త శుభ లగ్నాదులను యెంచుకొని యంత్రం బంగారంపైగాని, వెండిపైగాని వేయించుకొని ప్రాణప్రతిష్ఠ,కళాన్యాసాదులొనరించి-ఆరాధించండి-.

## అథః శ్రీ దక్షిణామూర్తి మహాయంత్రపంచపూజా

ఓం నమో భగవతే దక్షిణామూర్తయే ఓం-లం-పృథ్వీ తత్వాత్మకం-గంధం సమర్పయామి-నమః

ఓం-నమో-భగవతే దక్షిణామూర్తయే-ఓం - హం - ఆకాశ తత్వాత్మకం-పుష్పం సమర్పయామి-నమః

ఓం-నమో-భగవతే దక్షిణామూర్తయే - ఓం- యం-వాయు తత్వాత్మకం-ధూపం ఆఘ్రాపయామి-నమః.

ఓం నమో భగవతే దక్షిణామూర్తయే-ఓం-రం-వహ్నితత్వాత్మకం-దీపం దర్శయామి-నమః

ఓం-నమో భగవతే దక్షిణామూర్తయే-ఓం-వం - అమృతతత్వాత్మకం-అమృతోపమనైవేద్యం సమర్పయామి - నమః

ఓం-నమోభగవతే దక్షిణామూర్తయేఓం-సం-సర్వతత్వాత్మకంతాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి- నమః

## ఋష్యాదిన్యాసం

ఓం॥ అస్యశ్రీ దక్షిణామూర్తి మంత్రస్య। చతుర్ముఖ ఋషిః। గాయత్రీ ఛందః। దక్షిణామూర్తిర్దేవతా। ఓం బీజం। స్వాహా శక్తిః। మహ్యం కీలకం। శ్రీదక్షిణామూర్తి ప్రసాదేన మమ సర్వేష్ట సిద్ధయే జపే వినియోగః ।

## కరన్యాసం

ఓం॥ అం ఆం-అంగుష్ఠాభ్యాం నమః। ఇంఈం-తర్జనీభ్యాంనమః। ఉం ఊం-మధ్యమాభ్యాంనమః। ఏంఐం-అనామికాభ్యాంనమః। ఓం ఔం-కనిష్ఠికాభ్యాం నమః। అం అః-కరతలకరపృష్ఠాభ్యాం నమః ।

## హృదయాది న్యాసం

ఓం॥ అం ఆం-హృదయాయనమః। ఇం ఈం శిరసేస్వాహా. ఉం ఊం - శిఖాయై వౌషట్। ఏం ఐం కవచాయ హుం। ఓం ఔం నేత్రత్రయాయ వౌషట్। అంఅః అస్త్రాయ ఫట్ ।

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

## ప్రయోజన క్రమః

శ్లో॥ లక్షమేకే జపేన్మంత్రం బ్రహ్మచారి వ్రతే స్థితః
జుహుయాన్న ఘృతైఃపక్వైః శాంశం సంస్కృతానలా
ఇత్థం పూజాదిభిః సిద్ధే మంత్రేస్మిన్ సాధకోత్తమః
వల్లభో జాయతే వాచాం బృహస్పతి రివాపరః ॥
మంత్రేణానేన జప్తైర్విశుద్ధైః సలిలైః సుధీః
అభిషించేత్స్వ శిరసియూమారోగ్య మాప్నుయాత్ ॥
—(ఇతి-శారదా తిలకోనామ మహాగ్రంథః)--

బ్రహ్మచర్యవ్రతస్థుడై-శాస్త్రోక్త విధివిధానంతో యీయంత్ర మునుఆరాధనచేయు సాధకుడు-లక్ష పర్యాయములు మంత్రము జపించి, తద్దశాంశమైన పదివేల పర్యాయములు నేతితో కలిపి పద్మములను హోమము చేసినచో మంత్రసిద్ధి పొందును. సిద్ధి పొందినవాడు-బృహస్పతితో సమానమైన విద్యావంతుడగును కవియగును. పండితుడగును. బుద్ధిశాలియగును. నిత్యము జలములను దక్షిణామూర్తి మంత్రముతో అభిమంత్రించి - శిరః స్నానాదులొనరించిననూ, శిరమునందా అభిమంత్రిత జలము ప్రోక్షించుకొన్ననూ-అట్లు నిత్యముచేయువాడుఐశ్వర్యవంతుడగును. ప్రాతఃకాలమున (సూర్యుడు ఉదయించక ముందుగా) కంఠములోతు నీళ్లలో నిలబడి-రోజు ఒక్కంటికి వెయ్యిసార్లు చొప్పున - నలభై దినములు ఈ జపమొనరించినవాడు కవీశ్వరుడై తీరును, సిరిసంపదలను. ఐశ్వర్యములను ఆకాంక్షించువారు-శ్రీదక్షిణామూర్తిని పరదేవతాసహితముగా భావించుకుని పదివేలు జపించిన యెడల సర్వైశ్వర్యములునూ పొందగలిగెదరు (శారదాతిలకమను గ్రంథమునందిట్లు చెప్పబడినది)

## అథ - ధ్యానం

శ్లో॥ స్ఫటిక రజత వర్ణ మౌక్తికీ మక్షమాలాం
అమృత కలశ విద్యాజ్ఞానముద్రాం కరాగ్రైః
దధతమురగకక్ష్యం చంద్ర చూడం త్రినేత్రం
విధృత వివిధ భూషం దక్షిణామూర్తి మీడే ॥



## మూలమంత్రము

ఓం। నమో। భగవతే। దక్షిణామూర్తయే। మహ్యం। మేధాం। ప్రయచ్ఛ। స్వాహా। (22 అక్షరములు)

## శ్రీ దక్షిణామూర్తి గాయత్రి

ఓం॥ దక్షిణామూర్తి విద్మహే
ధ్యానస్థాయ చ ధీమహి
తన్నో ధీశః ప్రచోదయాత్ -

## శారదా తిలకాంతర్గత రహా తంత్రః

ఎవ్వరీ దక్షిణా మూర్తిని మనస్ఫూర్తిగా ఆరాధించుచున్నారో-వారికి తీరనికోరికలుండవు – మరియు –

శ్లో॥ యోభోక్తా హవిర్దధి ఘృతం
నిత్యం గోమూత్రం సంయుతం
జపతే దక్షిణామూర్తిం-తస్య
జిహ్వైవ వేదభాండారం-వింశచ్ఛహస్రకం ॥

ఎవరైతే-బ్రహ్మచర్య వ్రతస్థులై - నిత్యము - పాలు, నేయి, హవిస్సు-ఈమూడింటిని గోమూత్రముతో కలిపి భుజించుచు - దక్షిణామూర్తి-మంత్రమును వింశచ్ఛహస్రకం (ఇరవై వేలు) జపిస్తారో-అట్టివారి నాలుకయే సర్వ వేదాదులకును నిలయము. అనగా-వేదవేదాంగములు వారికి అలవడిపోవునని భావము.

— ♦ ‡ ♦ —

"మ్రొక్కినసీకె మ్రొక్కవలె। మోక్ష మొసంగిననీవయీవలెన్"

# శ్రీ చక్ర నిత్యపూజా విధానం



## శ్రీ చక్ర పంచపూజా విధానం

ఓం-క।ఏ।ఈ।ల।హ్రీం॥హ।స।క।హ।ల।హ్రీం॥స।క।ల।హ్రీం।శ్రీం
శ్రీమహాత్రిపురసుందర్యై-ఓం-లం-పృథ్వీతత్త్వాత్మికే-గంధం
సమర్పయామి-నమః।

ఓం-క।ఏ।ఈ।ల। హ్రీం॥హ।స।క।హ।ల। హ్రీం॥స।క।ల। హ్రీం।
శ్రీం।శ్రీమహాత్రిపురసుందర్యై-ఓం-హం-ఆకాశతత్త్వాత్మికే
పుష్పం సమర్పయామి నమః।

ఓం-క।ఏ।ఈ।ల।హ్రీం॥హ।స।క।హ।ల।హ్రీం॥స।క।ల।హ్రీం।శ్రీం
శ్రీ మహాత్రిపుర సుందర్యై-ఓం-యం-వాయు-తత్త్వాత్మికే
ధూపం ఆఘ్రాపయామి నమః.

ఓం-క॥ఏ॥ఈ॥ల। హ్రీం॥హ।స।క।హ।ల। హ్రీం॥స।క।ల।హ్రీం।శ్రీం।
శ్రీమహాత్రిపురసుందర్యై-ఓం-రం-వహ్నితత్త్వాత్మికే-దీపం
సమర్పయామి-నమః।

ఓం-క॥ఏ॥ఈ॥ల॥ హ్రీం॥హ॥స॥క॥ హ॥ల॥ హ్రీం॥స॥క॥ల॥ హ్రీం॥
శ్రీం॥ శ్రీమహాత్రిపురసుందర్యై-ఓం-వం-అమృత తత్త్వాత్మికే-
నైవేద్యం సమర్పయామి॥ నమః।

ఓం-క॥ఏ॥ఈ॥ల॥ హ్రీం॥హ॥స॥క॥హ॥ల॥ హ్రీం॥స॥క॥ల॥ హ్రీం॥
శ్రీం॥ శ్రీమహాత్రిపురసుందర్యై-ఓం-సం-సర్వతత్త్వాత్మికే-
తాంబూలాది సర్వోపచార పూజాం సమర్పయామి నమః।

## జ ప వి ధా నం

ఓం అస్య శ్రీ మహాత్రిపుర సుందరీ మహామంత్రస్య॥ దక్షిణామూర్తి ఋషిః॥ పంక్తిచ్ఛందః। శ్రీ మహాత్రిపుర సుందరీ దేవతా॥ క-ఏ-ఈ-ల-హ్రీం-బీజం॥ స-క-ల-హ్రీం-శక్తిః॥ హ-స-క-హ-ల-హ్రీం-కీలకం॥ శ్రీ మహాత్రిపురసుందరీ ప్రసాదేన-మమ-సర్వేష్ట సిద్ధ్యర్థే॥ జపే వినియోగః॥

## కరన్యాసః

ఓం॥ క ఏ ఈ ల హ్రీం-అంగుష్ఠాభ్యాం నమః
ఓం॥ హ స క హ ల హ్రీం-తర్జనీభ్యాం నమః
ఓం॥ స క ల హ్రీం - మధ్యమాభ్యాం నమః
ఓం॥ క ఏ ఈ ల హ్రీం-అనామికాభ్యాం నమః
ఓం॥ హ స క హ ల హ్రీం - కనిష్ఠికాభ్యాం నమః
ఓం॥ స క ల హ్రీం - కరతలకరపృష్ఠాభ్యాం నమః

## హృదయాదిన్యాసః

ఓం॥ క ఏ ఈ ల హ్రీం-హృదయాయ నమః ॥
హ స క హ ల హ్రీం-శిరసే స్వాహా ॥
స క ల హ్రీం-శిఖాయై వషట్ ॥
క ఏ ఈ ల హ్రీం-కవచాయ హుం ॥
హ స క హ ల హ్రీం-నేత్రత్రయాయ వౌషట్ ।
స క ల హ్రీం-అస్త్రాయ ఫట్ ।
భూర్భువస్సువరోం-ఇతి-దిగ్బంధః ॥

## ధ్యానం

శ్లో॥ స కుంకుమ విలేపనాం అలిక చుంబికస్తూరికాం
స మందహాసితేక్షణాం స శరచాప పాశాంకుశాం
అశేషజనమోహినీం అరుణమాల్య భూషాంబరాం
జపాకుసుమ భాసురాం జపవిధౌస్మరేత్ అంబికాం ॥

## మూలమంత్రం

ఓం॥ క।ఏ॥ఈ।ల। హ్రీం॥ హ।స।క।హ।ల। హ్రీం॥ సకల హ్రీం॥
ఉపర్యుక్త మంత్రమును యథాశక్తి జపించవలెను.

శ్రీ చక్రోపాసన చేసేవారు-అది నిత్యపూజ అయినా, నిత్యోపాసనయైనా, సాధనయైనా, మోక్ష వాంఛయైనా - ఏదైనా సరే-మహానివేదన చేసితీరాలి. (మహానివేదనఅనగా-సాధకుడు తన ప్రాణధారణార్థం నిత్యం ఏమి తింటాడో అది అనగా అన్నమూ, పప్పూ, కూరలు-ఇత్యాదులు)

ఈ ఉపాసకులు ఇతరమైన ఉపాసనలేవీ చేయకూడదు ఆ గుడికీ ఈ గుడికీ వెళ్లకూడదు. వెడితే అమ్మవారి గుడికే వెళ్లాలి. ఇతర ఆరాధనలు పనికిరావు అలా ఇతరారాధనలు చేస్తే-దెబ్బతినే ప్రమాదం వుంది.

మీ నిత్యారాధన కోసం ఈ విధానం తెలియజేశాం. శ్రీ చక్రోపార్చన క్షుణ్ణంగా అక్షరం పొల్లుపోకుండా తెల్సుకో దలుచుకున్న వారు - శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులకు వ్రాయండి. వారుతప్ప-ఇతరులు ఆ విధానం ఉపదేశించేందుకు అర్హులుకారు. నిత్యారాధనతో బాటే--శ్రీచక్రానికి సంబంధించిన అనేక ఉత్కృష్ట ఆరాధనా విధానాలను ఎవరివద్దనైనా తెల్సుకోనవచ్చును.

## రుద్రయామళాంతర్గత అణుయంత్రం

అణు (Autum) తుల్యమైనదిగా చెప్పబడే అత్యంత ప్రతిభావంతమైన యీ యంత్రాన్నే-శాస్త్రపరిజ్ఞాతలు పంచ శక్తి యంత్రంగా చెబుతారు.

సర్వజగద్ధితార్థమై పార్వతీదేవి పలికించగా పలికిన పరమేశ్వరుడు అత్యంత ప్రేమగా చెప్పిన యంత్రం యిది.

స్నేహాలు పెరిగేందుకు, శతృత్వాలు తొలగేందుకు, దరిద్రాలు పోయేందుకు, ధరధాన్యాలు లభించేందుకు, గొడ్రాలికి సైతం సత్సంతానం కలిగేందుకు, దేశాంతరగతులైన వారు తిరిగి స్వస్థలం చేరేందుకు, విడిపోయిన సంసారాలు ఏకమయ్యేందుకు, విద్యాభివృద్ధికి, సర్వరోగాలనుండీ విముక్తికీ ఒకటేమిటి-ఎలాబడితే అలా ఉపాసించదగిన ఉచ్ఛిన్న యంత్రం రుద్రయామళాంతర్గతం.

| | | |
|---|---|---|
| 8 | 1 | 6 |
| 3 | 5 | 7 |
| 4 | 9 | 2 |

## మూల మంత్రములు

1. ఓం। హ్రీం। శ్రీం। క్లీం। చాముండా దేవీ। స్వాహా॥
2. ఓం। హ్రీం। క్లీం। పాదస్వపత్న్యైనవనాగకులసేవనాయస్వాహా॥

సాధకులు- పై రెండింటిలో వారికి యిష్టమైన -జపించగల మనుకున్న మంత్రమును ఎంచుకొనవచ్చును. సిద్ధి-ఒక లక్ష ఇరవైయైదు వేలు, యంత్రపూజ, జపంతో బాటే నదీ తర్పణ తంత్రయుక్తమైన యీయంత్రారాధనవశ్య మోహనాకర్షణ స్తంభనోచ్చాటన మారణ క్రియా షట్కానికి కూడా వుపయోగపడుతుంది. ముఖ్యంగా-వశ్య మోహన ఆకర్షణాదులు చేయదలచినవారు-శుక్లపక్షంలోవచ్చే సోమ,బుధ,గురు,శుక్ర వారాలలోనే చేయాలి. ఉచ్చాటనాది ప్రయోగాలు చేయదలచిన వారు క్రిష్ణపక్షంలోని మంగళ, శనివారాలలో మాత్రమే చేయాలి.

## కల్కము (సిరా)

1. అగరు, కస్తూరి, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, మంచి గంధము అనే అయిదు వస్తువులనూ సేకరించి, కొంచెంనీళ్లతో కలిపి-నూరి, ఆ ద్రవమును సిరాగా వాడుతూ యీ యంత్రమును వ్రాయవలెను.

## కలములు

1. సర్వకార్య సిద్ధికైనచో సన్నజాజిపుల్లను కలముగావుంచవలెను.
2. ప్రయోగాదులకు నేరేడుపుల్లను కలముగా వాడవలెను.
3. స్తంభనాదులకు మర్రిపూతను కలముగా వాడవలెను.
4. వశీకరణాకర్షణ మోహనాదులకు దర్భపుల్లను కలముగా వాడవలెను.
5. వివాహాది శుభకార్యాదుల నిమిత్తమైనచో బంగారం, లేదా, వెండి కణికెలచు కలములుగా వాడవలెను.
6. మారణోచ్చాటనాది ప్రయోగములకు-ఇనుప కలమును వాడవలెను.

## లోహకాగితపు పరిమాణము

1. ప్రయోగాదులందు 1 అంగుళము పొడవు, ఒక అంగుళము వెడల్పుగల కాగితమును వాడవలెను.
2. ఉపాసనలకు 15 అంగుళములు పొడవు-అంతే వెడల్పు గల పత్రము వాడవలెను. భూర్జ పత్రమైననూ వాడవచ్చును.

## ప్రయోగ సమయములు

1. వశ్య,మోహన, ఆకర్షణాది ప్రయోగముల నిమిత్తముగా శుక్లపక్షమందలి — సోమ, బుధ, గురు, శుక్రవారములే యోగ్యములు.

2. ఉచ్చాటనాదులకు బహుళ పక్షమందలి శని, మంగళవారములు తగినవి.

## విధానములు

1. ఆరాధన :- ఒక్క చదరపుటంగుళము కాగితముపై యంత్రమును ఉపర్యుక్త 'కలము-కల్కము'లతో వ్రాసి-నడుమనున్న అయిదంకెను ఏకాగ్రతతో చూచుచూ-ఇతఃపూర్వము వివరింపబడిన రెండు మంత్రములలో ఏదో యొకదానిని-పఠించవలెను. జపానంతరమా కాగితపు యంత్రమును గోధుమపిండితో కలిపి ఒకగోళీగాగాని, బిళ్ళగాగాని చేసి ప్రక్కన వుంచుకొనవలెను. పిమ్మట మరల యింకొక యంత్రమునుగీసి దానిని కూడా అట్లే చేయవలెను. యీ విధముగా సాధకుని శక్తిననుసరించి రోజుకు 108 గాని-అంతకన్న ఎక్కువగా గాని చేసి - ఆ గోధుమపిండి పదార్థములను యంత్ర సంయుతముగా నదిలోనికి వదలవలెను.

2. ఔషధసిద్ధికీ, సరస్వతీ ప్రసన్నతకూగాను ఒక్కొక్కదానికీ 1000 యంత్రములు వ్రాయవలెను.

3. ధనప్రాప్తికి, ఇల్లొదిలిపోయినవారు తిరిగివచ్చుటకు, మైత్రీ సంఘటనలకు, పొలములు బాగుగా పండుటకు, దయ్యములను వదిలించుటకు, శతృవశీకరణమునకు, శతృత్వ నివారణమునకు సుఖ సౌఖ్యాదులకు, సభాసమ్మోహనాదులకు— ఒక్కొక్క దానికి 2000 యంత్రములు వ్రాయువలెను.

4. వశీకరణకు, మంత్ర సిద్ధికి ఒక్కొక్క దానికి 3000 యంత్రములు లభించవలెను.



5. అధికార వశీకరణ. పరమేశ్వర ప్రసన్నత, తిండి బట్టలకు కొరతలేని ఉపాధి, యిత్యాది వాంఛాపరు - ఒక్కొక్క విషయమై 4000 యంత్రాలు వ్రాయాలి.

6. సర్వ దేవతా ప్రసన్నత, గొడ్రాలికి సంతానంకలుగుట, పోయిన వస్తువులను యథాతథముగా గాని, వేరొకలాగ గాని తిరిగి పొందుటకు - ఒక్కొక్క దానికి 5000 యంత్రములను వ్రాయవలెను.

7. తృతీయజ్వరహారణం, కారాగారవిమోచనం, వ్యాధినివారణలకు 6000 యంత్రములు వ్రాయాలి.

8. మనోభీష్ట సిద్ధికి 15 వేలు వ్రాయాలి.

9. విషహారణకు 25 వేలు వ్రాయాలి.

10. ఇక-మంత్రియుతంగా యీ పంచదళీ అను యంత్రి సిద్ధి సాధించదలచిన వారైతే మాత్రం 1, 25, 000 యంత్రాలు వ్రాయాలి. ఆ చరయంత్రాలే కాకండా-గృహంలో ప్రతిష్ఠించిన స్థిరయంత్రానికి త్రికాలాలా, అథనా, రెండు పూటలా నైనా షోడశోపచారయుతంగా ఆరాధన జరపాలి.

11. గొడ్రాలికి సంతానం కలగడానికి 5000 యంత్రాలు వ్రాయాలి. ఈ దీక్షలోవున్న వ్వాడుతప్పు-తక్కిన యేవిషయంలోనైనాసరే దీక్షముగిసేవరకూ బ్రహ్మచర్యంపాటించితీరాలి

12. దీక్షలో వున్నవాళ్లు - బియ్యం, పెసరపప్పు కలిపి వండిన అన్నం మాత్రమే తింటూండాలి.

13. లక్షా ఇరవయ్యైదు వేల యంత్రాలు వ్రాసి-యంత్రసిద్ధి పొందని వారికి - మారణోచ్చాటన స్త్రీఆకర్షణ వశీకరణాది ప్రయోగాలు మూడింటికీ మాత్రం అర్హత ఉండదు.

## సిద్ధి పొందినపిదప స్త్రీ ఆకర్షణా సాధనలు

1. సిద్ధిపొందిన సాధకుడు-పచ్చకర్పూరం, వస, చెంగల్వకోష్టు తేనెకలిపి నూరిన కల్కము నుపయోగించి నేరేడుపుల్ల కలముగా వాడుతూ-శుక్రవారం శుభముహూర్తంలో ఒక కాగితముపై యంత్రాన్ని వ్రాసి దీప ధూపనైవేద్యాలనుయిచ్చి-అనంతరం యంత్రాన్ని-ఏ స్త్రీ దృష్టిలో పడేలావుంచితే ఆ స్త్రీ సాధకునకు వశమౌతుంది.

2. పసుపు గోరోచనం నెయ్యికలిపిన కల్కంసిరాగా, నేరేడుపుల్లతో వ్రాసి-ధూపదీపనైవేద్యాదులలో పూజించి-సాధకుడు తాను నిత్యం కూర్చునే ఆసనం దిగువ-పరులకు కనపడకుండా రహస్యంగా వుంచితే-కావల్సిన వ్యక్తులు ఆకర్షితులౌతారు. అయితే అలా వుంచే ముందు యంత్రం దిగువ ఆకర్షింపబడాల్సినవారి గోత్రనామాలు మాత్రం స్పష్టంగా వ్రాయాలి.

3. సాధకునకూ-వశం కావలసినవారికీ నడుమ అస్సలు ఏ పరిచయమూ లేకపోయినప్పుడూ; దారేపోయేవారిమీదా; ఉన్నతులూ, గురుతుల్యులూ అయిన వారిపట్లా; పేరు-గోత్రం తెలియని వారిపట్లా యీ ప్రయోగం సిద్ధించదు.

## శత్రువుల పై మారణ ప్రయోగం

1. యంత్రసిద్ధిపొందినవారు మాత్రమే యీ మారణ ప్రయోగం చేస్తేసిద్ధిస్తుంది. ఇతరులకు సిద్ధించదు సరికదా - ప్రమాదాల్లోకి దింపవచ్చును కూడా ...



2. యంత్రసిద్ధి పొందడం అంటే-లక్షా యిరవై అయిదువేల యంత్రాలు వ్రాసేదాకా బ్రహ్మచర్యం పాటిస్తూ, పెసరపప్పుతో ఉడికిన అన్నం మాత్రమే తింటూ నియమంగా బ్రతికి సిద్ధిపొందడం ఆ తర్వాత కూడా తన శత్రువుల మీద మారణ ప్రయోగం చెయ్యాలనే సంకల్పం కలిగితే - ఈ రచయితను క్షమించండి. అటువంటి వారికి సిద్ధి కలగలేదు-కలగలేదు-కలగలేదు. తిరిగి యంత్రారాధన మొదలుపెట్టండి.

3. సిద్ధిపొందినవాడు మారణానికిఒడిగట్టడు. వాడికీ ప్రయోగం అనవసరం. పొందని వాడికి చేసినా ఫలించదు. కాబట్టి వాడికీ అనవసరం. అందువల్ల మారణప్రయోగాన్ని వ్రాయడంలేదు. అలాగని ప్రయోగం లేదని మాత్రం అనుకోకండి.

## యంత్రారాధకులకు కొన్ని ముఖ్య సూచనలు

1. ఏ యంత్రమైననూ సరియే-దానిని వేయించి తెచ్చినంతనే పూజామందిరము నందుంచవలెను. 2. అట్లుంచుటకు ముందుగా యంత్రమును శుద్ధి చేయవలెను. యంత్రము తయారుచేయునపుడు-బ్రహ్మశ్రీగారు, శస్త్ర ఘాతము, అగ్ని తాపనము మొదలైనవి కల్పింతురు గావున-ముందుగా వాని నుండియు; మరియు చేతుల మార్పిడి మొదలగు దోషముల నుండియు తగుశుద్ధిని యొనర్చవలెను.

## యంత్ర శుద్ధి

2. అట్టియంత్రశుద్ధి నిమిత్తమై-యంత్రమును పంచగవ్యములతోనూ, పంచామృతములతోనూ - మార్జన అభిషేకా

దులు చేయవలెను. ఒక్కొక్క ద్రవ్యముతో మార్జనాభిషే
ములు చేయునపుడు—

—"ఓం యంత్రరాజాయ విద్మహే - వరప్రదాయ ధీమహి
తన్నోయంత్రః ప్రచోదయాత్ ॥" అను యంత్ర గాయత్రిని 108పర్యాయములుచొప్పున జపించవలెను. అంతటితో యంత్రము శుద్ధియగును. అటుపిమ్మట-

3. యంత్రమునకు ప్రాణ ప్రతిష్ఠ నొనర్చవలెను.

## అధ-యంత్ర ప్రాణ ప్రతిష్ఠా విధిః

ఓం॥ అస్యశ్రీ అముక (ఆ యంత్రము పేరేమిటో అది 'అముక' అనుచోట చెప్పుకోవలెను.) యంత్ర ప్రాణప్రతిష్ఠా మహామంత్రస్య - బ్రహ్మ, విష్ణు, మహేశ్వరా ఋషయః, ఋగ్యజుస్సామాథర్వణాని ఛందాంసి, చిద్రూపా ప్రాణః శక్తిః పరదేవతా హ్రాం బీజః, హ్రీం శక్తిః, క్రోం కీలకం-

అస్యయంత్రస్య ప్రాణప్రతిష్ఠార్థే వినియోగః.

(అని చెప్పుకుని దిగువవిధిగా న్యాసము లొనర్చవలెను.)

## అధ న్యాసాదికః

ఓం ఆం హ్రీం క్రోం అం కం ఖంగంఘంఙం ఆం పృథివ్యాపస్తేజోవాయ్వాకాశాప్రాణ బ్రహ్మాత్మనేఅంగుష్ఠాభ్యాంనమః॥

ఓం ఆంహ్రీం క్రోం ఇం చం ఛం జం ఝం ఞ ఈం శబ్దస్పర్శరూపరసగంధాపాన విష్ణ్వాత్మనే తర్జనీభ్యాం నమః।

ఓం ఆం హ్రీం క్రోం ఉం టం ఠం డం ఢం ణం త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వఘ్రాణవ్యానరుద్రాత్మనేమధ్యమాభ్యాంనమః॥



ఓం ఆం హ్రీం క్రోం ఏం తం థం దం ధం నం ఐం వాక్పాణిపాదపాయూపస్థోదానే శర్వాత్మనే అనామికాభ్యాం నమః।

ఓం ఆం హ్రీం క్రోం ఓం పం ఫం బం భం మం ఔం వచనాదానగమనవిసర్గానందసమానసదా శివాత్మనే కనిష్ఠికాభ్యాంనమః

ఓం ఆం హ్రీం క్రోం అం యం రం లం వం శం షంసంహంళం క్షం అః మనోబుద్ధి చైతన్యాహం కారసమిష్టిప్రాణసర్వదేవాత్మనే కరతలకరపృష్ఠాభ్యాం నమః-

ఓం ఆం హ్రీం క్రోం అం కం ఖం గం ఘం ఙం ఆంపృథివ్యాపస్తేజోవాయురాకాశప్రాణ బ్రహ్మాత్మనే హృదయాయనమః

ఓం ఆం హ్రీం క్రోం ఇం చం ఛం జం ఝం ఞం ఈం శబ్దస్పర్శరూపరసగంధాపాన విష్ణ్వాత్మనే శిరసే స్వాహా

ఓం ఆం హ్రీం క్రోం ఉం టం ఠం డం ఢం ణం ఊం త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వఘ్రాణ వ్యాన రుద్రాత్మనే శిఖాయై వౌషట్

ఓం ఆం హ్రీం క్రోం ఏం తం థం దం ధం నం ఐం వాక్పాణిపాదపాయూపస్థోదానే శర్వాత్మనే కవచాయ హుం

ఓం ఆం హ్రీం క్రోం ఓం పం ఫం బంభంమంఔం వచనాదానగమన విసర్గానంద సమాన సదా శివాత్మనే నేత్రత్రయాయ వౌషట్.

ఓం ఆం హ్రీం క్రోం అం యం రం లం వం శం షం సం హం ళం క్షం అః మనోబుద్ధిచైతన్యాహం కారసమిష్టి ప్రాణసర్వదేవాత్మనే అస్త్రాయ ఫట్-

దీని పిదప బీజన్యాసము చేయవలెను.

## అథః బీజన్యాసః

ఆం నమో నాభ్యాది పాదద్వయాంతం
హ్రీం నమో హృదయాది నాభ్యంతం
క్రోం నమో మూర్ధ్నాది హృదయాంతం
లోకక్రమేణ దిగ్బంధః

## ధ్యానం

శ్లో॥ రక్తాబ్ధిపోతారుణ పద్మసంస్థాం।
పాశాంకుశామిక్షు శరాబాణాన్
శూలం కపాలం దధతీం కరాబ్జైః।
రక్తాం త్రినేత్రాం ప్రణమామి దేవం॥

## అథః ప్రాణప్రతిష్ఠా మూలమంత్రః

బ్రహ్మవిష్ణుశ్శివాఋషయః - పరా శక్తిర్బీజం - పరబ్రహ్మైవ మూలం "ఆం హ్రీం క్రోం యం లం వం శం షం సం హంసః సోఽహం (యంత్రము పేరు చెప్పుకొని) యంత్రస్య ఇహ స్థితిః ఆం హ్రీం క్రోం యం రం లం వం శం షం సం హాం సః సోఽహం (పునః యంత్ర నామస్మరణ పూర్వకముగా) యంత్రస్య వాఙ్మనశ్చక్షుశ్శ్రోత్ర జిహ్వాఘ్రాణాం ప్రాణ ఇహాగత్య సుఖం చిరం తిష్ఠంతు స్వాహా" అను మంత్రమును పదహారు సార్లు జపించవలెను. అట్లు జపించునప్పుడు-ఒక పుష్పముతో యంత్రము నభిమంత్రించ వలెను. ఆ పిమ్మట కళాన్యాస మొనర్చవలెను. అనగా దిగువ మంత్రములు స్మరించుచు - పుష్పాక్షతా యుక్తముగా పూజించినచో యంత్రమునకు ప్రాణకళ వచ్చును.



## ఆదౌ-ద్వాదశ సూర్యకళాన్యాసః

ఓం-హ్రీం శ్రీం హ్రీం హాం హూం హమలవరయ ఊం హాం సూర్యమండలాయ వసుప్రద ద్వాదశ కళాత్మనే నమః

1. ఓం-కం భం తాపినీ కళాయై నమః (పూలు అక్షతలతో పూజించవలెను. ఇట్లే ప్రతి మంత్రమునకు చేయవలెను.) 2. ఓం ఖంబం తాపినీకళాయైనమః 3. ఓం గంఫం ధూమ్రకళాయై నమః 4. ఓం ఘంపం మరీకళాయైనమః 5. ఓం చంసం జ్వలినీ కళాయైనమః 6. ఓం ఛం దం రుచికళాయైనమః 7. ఓం ఛం ధం సుషుమ్నా కళాయైనమః 8. ఓం జంథం భోగదాకళాయై నమః 9. ఓం ఝంతంవిశ్వకళాయైనమః 10. ఓం ఞంణంబోధినీ కళాయైనమః 11. ఓంటంఢంధారిణీ కళాయైనమః 12. ఓం ఠం డం క్షమాకళాయైనమః.

తదనంతరమందు చంద్రికళాన్యాసము చేయవలెను.

## అథ షోడశ చంద్రకళాన్యాసః

సూర్యకళాన్యాస విధానేన పూజాం కరిష్యతి-

1. ఓం అం అమృతకళాయైనమః 2. ఆంమానదాకళాయైనమః 3. ఇంపూషాకళాయైనమః 4. ఈంతుష్టికళాయైనమః 5. ఉం పుష్టికళాయైనమః 6. ఊం రతికళాయై నమః 7 ఋం ధృతి కళాయైనమః 8. ౠం శశినీకళాయైనమః 9. ఌ చంద్రి కళాయై నమః 10. ౡం జ్యోత్స్నాకళాయై నమః 11. ఏం కాంతికళాయైనమః 12. ఐం శ్రీకళాయైనమః 13. ఓం ప్రీతి కళాయై నమః 14. ఓం అంగదాకళాయైనమః 15. అం పూర్ణ

కళాయై నమః 16. అః పూర్ణామృత కళాయైనమః ఏత దనంతరే దశసంఖ్యాయాం వహ్నిః కళాన్యాసం కుర్వన్

అథ అగ్ని కళాన్యాసః

ఉపర్యుక్త విధానేన పూజనం కరణం:-

1. ఓం యం ధూమ్రార్చి పాకళాయైనమః 2. ఓం రం ఊష్మా కళాయైనమః 3. ఓంలంజ్వలినీకళాయైనమః 4. ఓంవంజ్వాలినీ కళాయైనమః 5. ఓం శం విస్ఫులింగినీ కళాయైనమః 6. ఓంషం సుశ్రీకళాయైనమః 7. ఓం సం సురూపా కళాయైనమః 8. ఓం హం కపిలాకళాయైనమః 9. ఓం ళం హవ్యవాహకళాయైనమః 10. ఓం క్షం కవ్యవాహకళాయై నమః.

ఏతదైవ సర్వకళాన్యాస స్సమాప్తః

శ్లో॥ ఆదౌ శుద్ధిం కృత్వా-ఇహ ప్రాణమిత్యుదీరకే
కళాం త్రింశత్ అష్టోత్తర సమాయుక్తం
న్యాసేన కృతమాపాదనం భక్తి శ్రద్ధా సమన్వితం
యోపూజతి యంత్ర మహర హం
నస్సద్యఫలమాప్నుయాత్ ॥

ముందుగా యంత్రమును శుద్ధిగావించి ప్రాణప్రతిష్ఠ చేసి సూర్యకళలు 12, చంద్రకళలు 16ః అగ్నికళలు 10 - కలిపి మొత్తము అష్టోత్తర త్రింశత్కళనూన్యాస విధినా పాదింపచేసి-యెవరైతే యంత్రము నారాధించుచున్నారో వారు-విధివిహితమైన సత్ఫలములను వెనువెంటనే పొందగలుగుదురు.



కావున యంత్రారాధకులు - అరాధన యందీ విషయములు విస్మరించరాదు. మరియు :—

శ్లో॥ గోప్యం గోప్యతమం ఏకం
యంత్రారాధన ఫలాంతర్యం
వినా హోమం విశ్వయంత్రం
నపుష్టిం ఆప్నుయాత్-ఇవ ॥


మరియు అన్నింటికన్నా రహస్యమైన విషయ మొకటి కలదు. హోమము చేయనిదే యంత్రము పరిపుష్టి కాదు. అట్టి పరిపుష్టి లేక పోవుటచే యంత్రము సంపూర్ణ ఫలమీయజాలదు.

అనగా-యంత్రరహస్యమిది - యంత్రమునకు 5 ప్రాణములు. 1. శుద్ధి 2. ప్రాణప్రతిష్ఠ 3. కరన్యాసము 4. హోమము 5. ఆరాధన ఈ అయిదునూ సక్రమముగావున్న యంత్రము తప్పక ఫలించితీరును. ఏదిలోపించిననూ ఆలోపయుక్తముగా ఫలమచ్చును.

కాన సాధకులు యంత్ర ఫలములందలి రహస్యములు తెల్సుకొన ప్రవర్తించ వలెను. సందేహములున్న వారునూ, యంత్ర రహస్యారాధనము లెరుంగగోరువారును యీ గ్రంథ రచయితను స్వయముగా తగు రుసుముతో, రిప్లయి కవరుల ద్వారా సంప్రదించి తెల్సుకొనవచ్చును.

— ♦ ‡ ♦ —

# సకలైశ్వర్యములకు
# సిద్ధశాబర మహాలక్ష్మి యంత్రము



సాధకునకు శుభకరమగు శుక్రవారమునాడు పైయం త్రమును రాగి, వెండి, బంగారములలో యేదేని ఒక లోహము పై చెక్కించి ప్రాణప్రతిష్ఠాదులుచేసి షోడశోపచారములతో సేవించవలెను. తదనంతరము ఈ దిగువ సిద్ధశాబరమహాలక్ష్మి మంత్రమును జపించవలెను.



రి)


శాంశం అనగా పదివేలు హోమం. తద్దశాంశం-వెయ్యి తర్ప ణం, వందమార్జనం, పదిమంది బ్రాహ్మణులకుభోజనం ఈవిధంగా సిద్ధి పొందనిదే-కామ్యకర్మల సాధనకు ఒడిగట్టకూడదు. ఇక షులు.

యంత్రం చెక్కించి ప్రతిష్ఠించడం ఒకయెత్తు, మరొక పద్ధతిగా-యంత్రం వెండిపై చెక్కించి-ప్రాణస్థాపనాదులుచేసి- పదివేలసార్లు మూలమంత్రం జపించి-ఆఫలితాన్ని యంత్రానికి ధారబోయాలి. అనంతరం యంత్రాన్ని పూజించి ధరించు వచ్చును. వంధ్యాదోషాలను, కార్యసంకటాలను కడతేర్చి సర్వత్రా సౌఖ్యాన్ని ప్రసాదిస్తుందీ యంత్ర ధారణం

పై యంత్రాన్ని ఆరాధిస్తూ-కరవీరపుష్పాలతో హోమం చేస్తే గ్రహ-భూత-ప్రేత - పిశాచాదుల వలన బాధ తొలగు తుంది. నేయీ, నువ్వులూ కలిపి హోమం చేస్తే ఎటువంటి దీర్ఘ వ్యాధులైనా సరే తొలగి పోతాయి. యంత్రం తాయెత్తుగా ధరించేందుకు 10,000 మూలమంత్రజపం ధారబోయాలి. అదే యంత్రాన్ని యంత్రంగా ప్రతిష్ఠించి ఆరాధించదలుచు కుంటే 40,000 మూలమంత్ర జపఫలం యంత్రానికి ధారబోయాలి. సంతానాన్ని ఆశించే సతీమతల్లులకు సద్యోచింతామణీ సదృశ మైన యీ యంత్రం - సర్వదా మనలను సంరక్షించుగాక,

# దేవీ యంత్రములు


1




ఈయంత్రాన్ని బంగారపు రేకుమీద వేయించి. తూర్పుదిశలో, ప్రతిష్ఠించి తదభిముఖులై ఆరాధించాలి. దీక్ష ముప్ఫయ్యారు రోజులు, ప్రతిరోజూ షోడశోపచారాలతోనూ పూజించాలి. మంత్ర యుక్తంగా బీజాక్షరాన్ని, కోరికను చెప్పుకుంటూ వెయ్యిసార్లు జపించాలి. పనుపూ అన్నం (పులిహోర), లేదా, పులుసూ అన్నం నివేదించాలి.

ఫలితం :- 1. సర్వవ్యాధీనివారణం 2. వాంఛాసిద్ధి


2




ఈయంత్రం స్వర్ణపట్టంపై వేయించి 45రోజులు దీక్షతో పూజించాలి. ప్రతిరోజూ పండ్లునివేదించాలి. పూజానంతరం వెయ్యిసార్లు బీజాక్షర యుక్త మంత్ర జపం.


ఫలితం :- రోగవిముక్తి.

3





ఈయంత్రం హారిద్రాఖండంపై రచించి 25 రోజులు దీక్షతో ఉపాసించాలి. బీజాక్షర యుతంగా మంత్ర జపసంఖ్య రోజుకు వెయ్యి. నైవేద్యం-పెసరపప్పు అన్నం - తేనె, దీక్షానంతరం యంత్రాన్ని దగ్ధంచేసి, ఆ బుగ్గిని నూనెతో కలిపి కాటుకలా చెయ్యాలి. ఏ నూనెలో కలపాలో ఇప్పటిదాకా ఈ రచయిత ప్రయత్నాల మేరకు - లభించలేదు. ఆ కాటుకను 15 సం॥ల 'పిల్లికళ్ళ' కుర్రాడిచేత - సాధకుడు తన కళ్ళకు కాటుకలా పెట్టించుకుంటే - నిధులు గోచరిస్తాయట !

(ఈ యంత్రారాధనలలో జపించాల్సిన మంత్రాలను ఇక్క-డ ఈయ లేదు. అవి గురువుద్వారా ఉపదేశం పొందాలి. తగిన గురువులు లభ్యంకానివాళ్ళు - "అనుబంధం" లో చూడండి.)




ఎర్రచందనపు పలకమీదపై యంత్రం వేయించిపూజించాలి. దీక్ష 12రోజులు. ప్రతిరోజూ షోడశోపచారాలతోనూ ఆరాధించి నల్లమిరియాలు నివేదించాలి, పూజకాగానే ఉపరిబీజాక్షరాన్నీ మంత్రాన్నీ రెండువేల రెండువందలసార్లు జపించాలి.
ఫలితం :- బంధవిముక్తి.

5





...కిని బంగారు రేకుమీద చెక్కించి, నిత్యంపాలూ, పంచదార, తాంబూలం నివేదిస్తూ 45 రోజులు షోడశోపచారాలతోనూ ఆరాధించాలి. పూజానంతరం బీజాక్షర యుక్త మంత్రాన్ని వెయ్యిసార్లు జపించాలి.
ఫలితం :- స్త్రీవశీకరణం లలితకళలు.

6





బంగారంపై చెక్కించి 30 రోజులు దీక్ష. పాలతో చేసిన పాయసం నివేదన. ప్రతిరోజూపూజానంతరం-3 వేలు బీజాక్షరయుత మంత్రజపం. సమస్త గ్రహ, ఋణ, రోగ, భూత, ప్రేత, పిశాచాది పీడలనుంచీ-అకాల ప్రమాదాలనుంచీ రక్షణ లభిస్తుంది.

7




శత్రుంజయమైన ఈ యంత్రాన్ని - ఆరు అమావాస్యలుగాని లేదా, ఆమావాస్య మొదలు ఆరురోజులుగాని, లేదా, అమావాస్యతో పూర్తయ్యేలా ఆరు రోజులుగాని, లేదా, ఏవో ఆరు రోజులు గాని ఆరాధించాలి. యంత్రం బంగారంతోనే చేయించాలి. మంత్రజపంరోజుకు వెయిసార్లునివేదన-బెల్లంపాయసం.

8




బంగారపు రేకుమీద చెక్కించి, అరటిపళ్ళు, కొబ్బరి కాయ, బెల్లం, తేనె, తాంబూలం నివేదనతో 96రోజులు దీక్ష. రోజూ వెయ్యిమంత్ర జపం. అష్టసిద్ధులూ - పరకాయ ప్రవేశ విద్యా పట్టుబడతాయని ప్రతీతి.

9




బంగారంపై వ్రాయించి-పాలూ పంచదారాదో చేసిన పాయ




...ని వేదిస్తూ నిత్యంఅలా ఆరాధిస్తునేమంత్రజపంచేస్తూవుండాలి.
ఫలితం :- ఇంద్రజాలికులకు నైపుణ్యం.

10




బంగారపు రేకుమీద చెక్కించి, పెరుగూ అన్నం-మినపగారెలూ నివేదిస్తూ సిద్ధించేదాకా పూజించాలి. బీజాక్షర యుతంగా మంత్రజపం రోజు 1కి వెయ్యిసార్లు రసవిద్యాలబ్ధికిది శ్రేష్ఠమని చెబుతారు.

11



బంగారం, వెండి, రాగి, లేదా పంచలోహఫలకంపై చెక్కించి కొని, 45 రోజులు దీక్షతో ఆరాధించాలి. అరటిపండ్లు, బెల్లం, తేనె-నివేదన, రోజూ పూజానంతరం-బీజాక్షర సమేత మహా మంత్రాన్ని వాంఛాయుతంగా వెయ్యిసార్లు జపించాలి. సర్వ శత్రుంజయమైన ఈయంత్రారాధనవల్ల-దేవీఅనుగ్రహపాత్రులైనవారు ఏంకోరితే అది సిద్ధిస్తుందని చెబుతారు.

**12**




యంత్రంబంగారంపై గాని-చేప, లేదా, మొసలివంటి జంతువుల దంతాలపై గాని చెక్కించి ఆరాధించాలి దీక్ష 45 రోజులు. ప్రతిరోజూ షోడశోపచారపూజ - తేనె నివేదన చేయాలి. మంత్రాన్ని రోజు 1కి 2సార్లు 20,000 (ఇరవై వేలు) జపించాలి

ఫలితం :- కారాగార విముక్తి కలుగుతుంది. ఈ ఉపాసనా సిద్ధుల సంకల్పంవల్ల వానలు కూడా పడతాయని చెబుతారు.


**13**




ఈ యంత్రాన్ని సాధకుడు కుడిచేతి నడిమివ్రేలితో రోజు 1కి 1000 సార్లు చొప్పున నీటిపై వ్రాస్తూ, ఉపరి బీజాక్షరాన్ని మంత్రయుక్తంగా స్మరిస్తూండాలి. అనంతరం అరటిపండ్లు, కొబ్బరికాయ నివేదించాలి.

ఫలితం :- బ్రహ్మరాక్షసత్వాది నిర్మూలనం.


**14**




లోహంబంగారం. దీక్ష 45 రోజులు. మంత్రజపం రోజు 1కి 1000 (వెయ్యి)సార్లు ఎర్రపూలతో పూజ, గుగ్గిలంధూపం, తేనెనివేదన

ఫలితం :- భూతవశీకరణం.

**15**




బంగారు రేకుపై వేయించాలి. దీక్ష 45రోజులు. బెల్లం పాయసం నై వేద్యం. రోజుకి వెయ్యిసార్లుమంత్రజపం. సుఖవ్యాధుల్ని పోదిలోకి కూడా లేకుండా చేసే చురుకైన యంత్రమిది.

**16**




రోజుకు వెయ్యిసార్లు జపంతో-40రోజులుదీక్ష, తేనె, పంచదార తాటిబెల్లం, పటికబెల్లం, అరటిపళ్లు,కొబ్బరికాయలూ రోజూ



నివేదించాలి. దీక్ష 40 రోజులూ ఆనైవేద్యమే ప్రసాదంగా ...ం చేయాలి తప్ప, మరో పదార్థం తినకూడదు. తద్వారా-మసూరిక-విసర్పి అనే వ్యాధులు సోకవని ప్రతీతి.


**17**




కుంకుమపై గాని, కడాని ఫలకంపై గాని యంత్రం వేసి 45 రోజులు దీక్షతో ఆరాధించాలి. బీజాక్షర సమేత మంత్రజపం రోజు 1 కి అయిదువేలు. నివేదన-తేనె.


ఫలితం :- రోగనివారణం-సత్కీర్తి.

**18**



బంగారంతో చేయించి, భార్యాసమేతంగా 45 రోజులు దీక్షతో ఆరాధించాలి. మంత్ర జపం రోజు 1 కి వెయ్యిసార్లు (దంపతు లిద్దరూ చెరో వెయ్యి) క్షీరపాయసం, తేనె, తాంబూలంనివేదన భర్తకు ప్రభువుల ఆదరణ, భార్యకు సంఘ గౌరవం ఫలితాలు


19




గురూపదేశం ప్రకారం చేయాలి. దీక్ష 8రోజులు, మంత్రజపం రోజు 1కి 10,000 (పదివేలు). బెల్లం పాయసం, తేనె నివేదన

ఫలితం :— సిద్ధించాక యంత్రగత కుంకుమాధారణం వలన "సకలజన వశత్వం"

20






...గారుఫలకంపై గీయించి-91 రోజులు దీక్షగా ఆరాధించాలి ...రోజు షోడశోపచారాలు నిర్వహించాలి. ఈ సరస్వతి మంత్రానికి పటిక బెల్లం నివేదన పూజానంతరం ఒక్క వెయ్యి ...టపదహారు సార్లు బీజాక్షరయుత మంత్రాన్ని జపించాలి

ఫలితం :- విద్యా వైదుష్యం, కవిత్వం, కళలు.


21




స్వర్ణపటంపై యంత్రం వేయించి—10 రోజులు దీక్ష. రోజు 1200 మంత్రజపం, అరటిపళ్ళు, కొబ్బరికాయలు, తేనెనివేదన.


ఫలితం :— శక్తి

22



ఈ ఉపాసనావిధానం తెలుసుకోగోరేవారు-రచయితకు 25/- రూ॥ మనియార్డరుద్వారా పంపి, మీగోత్రనామ వయో వివరాలు వ్రాసి-రిప్లై కవర్ ద్వారా గ్రహించండి.


**23**




యంత్రం బంగారంతో చేయించాలి. గుగ్గిలం ధూపం వేయాలి. దీక్ష 45 రోజులు. ఎర్రనిపువ్వులతో పూజ. నైవేద్యం మధువు. బీజాక్షరాలతో సహా మంత్రజపం రోజుకు వెయ్యి సార్లు.

ఫలితం :- సిద్ధిపొందితే శ్రీ విద్యకు చేరువైనట్లే లెక్క.

**24**







బంగారపు రేకుపై చెక్కించి, పునుగుకు పూసి, ప్రతిరోజూ షోడశోపచారాలతోనూ పూజించాలి. దీక్ష నలభైయైదు (45) రోజులు. పూజ 1కి-బీజాక్షరయుత మంత్రాన్ని 1,000 (వెయ్యి) సార్లు జపించాలి. పాలూ పంచదారాతో చేసిన పాయసం నివేదన.

ఫలితం :- ప్రకృతికీలక, లేదా, శరీరగత షట్చక్రగత పంచభూతాల కీలక జ్ఞానం.


**25**




లోహం బంగారం. దీక్ష 80 రోజులు. మధు, మాషాపూపశిష్టాలు నివేదన. రోజు 1 కి 2, 5000 (రెండువేల అయిదు వందలు) మంత్ర జపం. దీక్షానంతరం సాధకుడు తనస్వశరీరం లోని సార్హ స్థలంలో ధరించాలి.

ఫలితం :- భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ మారీ మోహిని ఇత్యాదులవలన కలిగే సమస్తమైన పీడలూ, క్షోభలూ నివారింపబడతాయి.

26




యంత్రాన్ని బంగారంమీద వేయించి, ఒక సంవత్సరం ఉపాసించాలి. తేనె, పులిహోర, పాలతో చేసిన పాయసం నివేదన. రోజుకు వెయ్యిసార్లు మంత్రజపం.

ఫలితం :- ఇదో తరహా పరకాయ ప్రవేశవిద్యనుఅలవరిస్తుందట!


27




యంత్రాన్ని బంగారంపై వేయించాలి. దీక్ష 16 రోజులు. రోజు 1కి వెయ్యిసార్లు మంత్ర జపం. మినపగారెలు, బెల్లం


పాయసం నివేదన - ఆగ్నేయ మూల ఓ ప్రక్కగా తిరిగికూర్చుని ఉపాసించాలి. ఫలితం:- అగ్నిభయాలుతొలగుతాయి. నిప్పుల మీదా, మంటల్లోంచీ కూడా నడవగలుగుతారని చెబుతారు.

28




బంగారు రేకుమీద గీయించి, 8 రోజులు దీక్షపూని పూజించాలి. తేనె, కదళీఫలాలూ నివేదన. రో॥1కి 12,000 (పన్నెండు వేలు) మంత్ర జపం. ఫలితం :- అద్భుత కవితాశక్తి.


29



లోహంబంగారం, దీక్ష 45రోజులు. నైవేద్యం తేనె.మంత్రజపం రోజు 1కి 1000.

ఫలితం :-నిర్విఘ్నత.

**30**




యంత్రాన్ని భూర్జపత్రంపైనగాని, అశ్వ కర్ణ వృక్షపుచెక్క మీద గాని వ్రాయించి-45 రోజులు దీక్షగా ఆరాధించాలి. తేనె, కదళీ, నారికేళాలు నివేదన. రోజు 1కి-1000 (వెయ్యి) సార్లుమంత్రజపం. ఫలితం :- నీటిమీదనడిచేశక్తివస్తుందట.


**31**

| | | |
|---|---|---|
| బు | షు | చ |
| గు | ర | కు |
| రా | శ | కే |



యంత్రాన్ని స్వర్ణపటంపై వేయించాలి. 19 రోజులు దీక్ష. 1000 (వెయ్యి) సార్లు మంత్రజపం. చిత్రాన్నం తేనె, అరటి పండ్లు నివేదన. ఫలితం :- గ్రహదోషనివారణం,అభయప్రదం

**32**




ఈయంత్రాన్ని రాగి రేకుమీద వ్రాయించిప్రతిష్ఠించి, వాయవ్య మూలనప్రక్కగా తిరిగికూర్చుని ఆరాధించాలి. దీక్ష 8రోజులు బెల్లం పాయసం నివేదన. పూజ1కి బీజాక్షరసమేతంగా రెండు వేలసార్లు మంత్రజపం చేయాలి. దీక్షానంతరం యంత్రం శిరోధార్యం.

ఫలితం:- పురుషునకుసర్వజనసమ్మోహనం-స్త్రీకిపురుషవశ్యం

హెచ్చరిక :- ఈ యంత్రంలో బీజాక్షరాలను చూసి - ఎవరి కున్నపాటి జ్ఞానంతో వాళ్లు దీనిని సామ్యయంత్రంగా భావించ వద్దని మనవి. అనుభవజ్ఞులైన గురువులతో సంప్రదించనిదే - దీని జోలికి వెళ్ళవద్దని - ప్రార్థన.


33



శ్రీచక్ర విశేషమైన ఈ యంత్రాన్ని-బంగారపు రేకుమీదనే చెక్కించాలి. దీక్ష 45రోజులు. రోజు 1కి వెయ్యిసార్లు మంత్ర జపం. దీక్షానంతరం యంత్రాన్ని చేతికి కట్టుకోవాలి.

ఫలితం :-, సర్వజనప్రీతి-అధికారులకు పరమాప్తత.

34






[బం]గారం పైననే చెక్కించి - 45 రోజులు దీక్షతో - తేననివే [ధరి]స్తుండాలి. మంత్ర జపం ......

[ఫ]లితం :- యక్షిణీవశ్యత.

## శ్రీ దేవీ నిత్యా లఘు యంత్రములు

ఉపరి పాఠ్యాంశాల్లో మల్లే అన్నియంత్రాలూ చిత్రచిత్ర [వి]రూపాలల్లో నేకాకుండా-నిత్యోపయోగ రూపాలుగా కూడా కొన్నికొన్ని వుంటుంటాయి. "ఇది కూడా ఓ యంత్రమేనా?" [అ]ని మనకి ఆశ్చర్యం, అనుమానం కూడా కలుగుతూంటాయి. [లి]ఖిత చిత్రమైనా, మట్టి ప్రతిమయైనా, రజిత తామ్ర సువర్ణ పంచలోహాదుల ప్రతిమే అయినా-ఆ ప్రతిమలో భగవంతుని [ని]లువ చెదరనట్లుగానే-నిత్యోపయోగంలో, నిత్యోపయోగా [వ]స్తువైనా, నియమ నిష్ఠలతో ఆరాధించబూనితే ఆ సాధారణ [రూ]పమే అసాధారణ శక్తిమయమైన యంత్రం అవుతుంది. మనకున్న 56 అక్షరాలనూ-వాటి గుణింతాలనూ మించి మం[త్రా]లలో వేరే అక్షరాలేమున్నాయి? కొన్నివర్గ సంపుటుల్ని మంత్రాలంటున్నాం. మరికొన్నిటిని మాటలంటున్నాం. యంత్రాలు కూడా అంతే! ఉదాహరణకి -

"|" ఇదొక యంత్రం. అలాగే "—" ఇదొక యంత్రం ఈ రెండూ కలిస్తే చిన్న సర్దుబాటుతో మరొక యంత్రం. అలాటి యంత్రాన్ని ఇంతకుముందే చూశాము.

వృత్తాలు, స్థూపాకృతులూ, చతురస్రాలు, దీర్ఘచతురస్రాలు-అదేవిధంగా త్రిభుజాలూ-ఇవన్నీకూడా బీజాక్షర మంత్ర సంపుటుల కలయికవలన యంత్రాలే అవుతున్నాయి. పరిశీలిద్దాం—




ఈవృత్తమొక యంత్రం దీనిబీజాక్షరం 'మ్'. ఈబీజాక్షరం వున్నా లేకపోయినా సరే – నవావరణ ద్వార యుతంగా దీనిని బంగారు రేకుపై చెక్కించి, బీజ యుక్త మంత్రజపం చేస్తూ ఆరాధించేవాళ్లు ఈనాటికీ వున్నారు. ఈయంత్రారాధనకి అనేక ఫలితాలు చెప్పబడ్డాయి. ఏ ఆరాధకుడిని ప్రశ్నించినా-నవ్వేసి ఊరుకుంటున్నాడేగాని-తానుపొందుతున్న ఫలితాన్ని మాత్రం చెప్పడం లేదు. అలాగని - ఈ ఆరాధననూ మానడమూ లేదు. నిత్యం చేస్తూనే వున్నారు. (ఈ యంత్రారాధనావిధివిధానమంత్రాలు తెలుసుకోదలచినవారు రచయిత చిరునామాకు రూ 25/-మనియార్డరు ద్వారా పంపి-సాధకుల గోత్రనామ జన్మలగ్న చక్రాది వివరాలతో రిప్లైకవరు వ్రాసి తెలుసుకొన వచ్చును.) ఇదే వృత్తం ఇంకా వివిధ బీజాక్షర యుతంగా కూడా వుంది. అవి చూద్దాము.








ఇది కూడా స్వర్ణపటం పైననే లిఖింపచేసి-35 (ముప్పయ్యయిదు)రోజులపాటు దీక్షగావుపాసించాలి. (ప్రతిరోజూ 11 అరటి పండ్లు 11 కొబ్బరికాయలు, 11 మినపగారెలూ నివేదన కుడిచేతిచూపుడు (వేలితో గాని, మధ్యమాం ...తో గాని-ఇదే యంత్రాన్ని నీళ్ళమీద వ్రాస్తూ-రోజు 1కి 5 ...యిదు) వేలసార్లు మంత్రజపం. జపించాలి. సిద్ధ్యనంతరం-ఉప ...క్త విధానానే-మంచినీటి నభిమంత్రించి- శరీరంపై అభిషే...నా, లేదా ప్రోక్షించినా, లేదా-లోనికి యిచ్చినా-బాలా ...న్నీ తొలిగిపోతాయి.

...కూడా బంగారపు రేకు ...నే చెక్కించాలి. దీక్ష ... రోజులు. పాలు, తేనె, ...టి పళ్ళూ, నివేదన. ...ోత్తర బీజ యుక్తం ...జు 1కి-12 (పన్నెండు) ...ల సార్లు మంత్ర జపం. ...తం :- స్త్రీ వశీకరణం.

37






ఆరు 'సం' బీజాలతో కూడిన దీనిని కడాని ఫలకానగీయించి-45 రోజులుదీక్షతో ప్రతి రోజూ పాలూ, తేనె, తీపిద్రాక్షపండ్లనివే దిస్తూ పూజించాలి. మంత్ర జపంరోజుకు వెయ్యిసార్లు.

ఫలితం :- భావుకత- కవితా శక్తి





దీనిని పైడిపలకపై గీయించాలి. దీక్ష 45 రోజులు తేనె, మినపగారెలు, నివేదనం. రోజు 1 కి వెయ్యిసార్లు జపం. జపం చేస్తున్నంతసేపూ కూడా ఈ యంత్రాన్ని నీళ్ళమీద - కుడి చేతి మధ్యం గుళితో వ్రాస్తూ వుండాలి. దీక్షానంతరం-ఆవిధమైన అభిమంత్రిత జలాన్ని లోనికి పుచ్చుకోవడం వలన-ఆహారధాన్యాల వలన యేర్పడే వ్యాధులన్నీ నశిస్తాయి.




దీనిని వెండి, రాగి, బంగారం - వీటిలో వీలైన లోహఫలకం మీద వేయించాలి. 45 రోజులు దీక్ష. మధు మధు నివేదనం. పూజానంతరం ఒక పాత్రలో నీళ్లు పెట్టుకుని-కుడిచేతి తర్జని. లేదా, మధ్యమాంగుళి నుపయోగిస్తూ-ఆనీటమీద ఇదేయంత్రాన్ని వ్రాస్తూ-రోజు 1 కి వెయ్యి సార్లు మంత్ర జపం చెయ్యాలి. నీటి మీద వ్రాసేటప్పుడు వ్రేలు తొలికణుపును దాటి నీటిలో మునగంగాని-పాత్ర అంచుంకుతగడలం కానిజరగకూడదుసుమా! రోజు వాడిన నీటిని-ఆరోజే సాధకుడు లోనికి తీసుకోవాలి.

ఫలితం :- కవితాశక్తి - వశిత్వము

## 41



బంగారపు రేకుమీద గాని, పలుచటి గంధపుచెక్క పొర మీదగాని ఇది వేయించి-45 రోజులు దీక్షతో, రోజు 1 వెయ్యిసార్లు మంత్ర జపంతో తేనె, మినపగారెలూ నివేదనతో ఆరాధించాలి.

ఫలితం :- పేరు, ప్రసిద్ధి—

| |
|---|
| శ్రీం<br>శ్రీం |

ఖచ్చితంగా బంగారం తోనే చేయించాల్సిన ఈయంత్రారాధనకిఆరేఆరురోజులుదీక్ష. ధూపదీప నివేదనలు భారీగా వుండాలి. పూర్వోత్తర బీజాక్షర యుతంగా రోజు 1 కి 25 (ఇరవయ్యయిదు) వేల సార్లు మంత్రజపం చేయాలి. పాలూ-పంచదారాతో చేసిన పాయసం, తేనె, వడపప్పు, బెల్లం, పానకం, పొంగిచినశనగలు ఇంకా ఆపైన మీ యిష్టమూ-ఓపికా-భక్తీను.

ఫలితం :- అవకాశం-ఉత్సాహం-ఆర్థికాభివృద్ధి.

**43**

| |
|---|
| ఐం<br>క్లీం<br>స్వాః |

లోహంస్వర్ణ ఫలకం దీక్ష 45 రోజులు. తేనె, బెల్లంపాయసంనివేదన రోజుకు వెయ్యిసార్లుమంత్రజపం. ఫలితం :- సకలజన వశీకరణం.

**44**

| |
|---|
| యం<br>యం<br>యం |

దీనిని బంగారు రేకుపై వేయించాలి. యంత్రం ప్రక్కనే ఒక్క కుండ నిండా నీళ్ళుంచుకుని రోజూ ఆ నీళ్ళ



తోనే స్నానం చెయ్యాలి. దీక్ష 21 రోజులు. కదళీ, నారికేళ, క్షీరపాయసాలు నివేదనం. ఫలితం :-సమస్తవిధపిశాచ పీడా నిర్మూలనం.

**45**

| | |
|---|---|
| క్షాం | క్షాం |
| క్షీయ | క్షీయ |
| హ్రీం | |

లోహం బంగారం. దీక్ష 30 రోజులు. మంత్రజపం. రోజుకు వెయ్యిసార్లుమధువు. క్షీరపాయసంనివేదన

ఫలితం :- దుష్టమాంత్రిక శక్తులనూ ఎదుర్కొనడం.

**46**

| |
|---|
| క్లీం క్లీం క్లీం<br>సాధ్యమ్<br>క్లీం క్లీం క్లీం |

శ్రీ వశీకరణ యంత్రాలన్నింటా అత్యుత్తమ మైనదిగా శ్లాఘించబడుతూన్న ఈ యంత్రాన్ని బంగారు రేకుపై గాని, బీడుపలకపై గాని వేయించి ఆరురోజులు దీక్షతో గుడ,కదళీ, నారికేళ,మిశ్రమనివేదనతో-రోజు 1కి వెయ్యిసార్లు మంత్ర జపంతో ఆరాధించాలి. దీక్షానంతరం రక్ష రేకువలె ధరించాలి.

### మనవి

మూలమంత్ర రహితంగా యంత్రారాధన చేయకూడదు. 'బీజం' వేరు 'మంత్రం' వేరు అని తెల్సుకోండి.

**47**

హ్రీం

లోహం బంగారం 1 నెల దీక్ష. నారికేళం నివేదన. రోజు 1కి 30 (ముప్ఫయి) వేలు మంత్ర జపం. దీక్షానంతరం-దీనిని మొలలో కట్టుకోవాలి. తద్వారా - ఇతరులమీద పెత్తనం శక్తి చేసే వస్తుంది.

దీనిని స్వర్ణ ఫలకం మీందగాని పవిత్రమైన విభూదితో గాని వేసి 45 రోజులు దీక్షతో, రోజు 1కి వెయ్యిసార్లు మంత్రజపంతో పూజించిఅనంతరం ధరించాలి. కర్ణ, నేత్ర వ్యాధుల నుంచి రక్షిస్తుందని చెబుతారు.

రం



హాం

లోహం బంగారం దీక్ష 8 రోజులు. పాలూ, తేనెని వేదన పాత్ర లోని నీటిలో రోజూ ఒకే పరిమాణంగా—కుడిచేతి మధ్య మాంగుళితో యంత్రం లిఖిస్తూ— రోజు 1కి వెయ్యిసార్లు మంత్ర జపం. దీక్షానంతరం ఆ నీళ్ళను పాడి యావులకిస్తే - చక్కటి చిక్కటి అధిక పాడీ - పాలుపడని తల్లులకిస్తే స్తన్యవతులు కావడమూ ఫలితం.

**50**

మం
మం
మం

సుఖనిద్ర కోసమే ఈ యంత్రారాధనం. లోహం బంగారం. దీక్ష 8 రోజులు. తేనె, గారెలూ నివేదనం. రోజు 1కి 8(ఎనిమిది) వేలు మంత్రజపం. దీక్షానంతరం యంత్రాన్ని తలగడ (దిండు) క్రింద వుంచుకుని పడుకుంటే కమ్మగా సుఖనిద్రపడుతుంది.

**51**

| | |
|---|---|
| రం | రం |
| రం | రం |
| రం | రం |

'రం' బీజ షట్క యుతమైన – ఈయంత్రానికి లోహంబంగారం దీక్ష 12 రోజులు. ఎర్రటి పూలతో పూజిస్తూ - క్షీర పాయసం, అరటి పళ్ళూ నివేదించాలి, రోజు1కి వెయ్యిసార్లు మంత్ర జపం, గాలీ ధూళీ, దెయ్యం, సైతాన్ - ఒక టేమిటి క్షుద్రశక్తులన్నిటినీ తరిమే స్తుందీ యంత్రం

**52**

క్లీం

దీని పేరు 'శత్రుంజయం' లోహంబంగారం దీనిని తూర్పున ప్రతిష్ఠించి– ఉత్తరాభి ముఖంగా కూర్చుని ఆరాధిస్తే– దీక్ష 12 రోజులు. మంత్రజపం రోజు 1 కి 4 (నాలుగు) వేలు. ఉత్తరంలో ప్రతిష్ఠించి తూర్పు ముఖంగా కూర్చుని పూజిస్తే-45రోజులు దీక్ష. రోజు1కి వెయ్యిసార్లు మంత్ర జపం. ఎలా ఆరాధించినా సరే, పాలూ-పంచదారా వేసి చేసిన పాయసం నివేదన. ఫలితం :- శత్రువులపై విజయం.



**53**

| | | |
|---|---|---|
| రం | పం | పః |
| షం | | సం |

గురూపదేశం ప్రకారం యంత్రం నిర్మించుకుని, 12 రోజులు దీక్షగా ఆరాధించాలి. పాలూపంచదారలతో చేసిన పాయసం. తేనె – పాలూనివేదన రోజు 1 కి 108 సార్లు మంత్ర జపం.

ఫలితం :- దుస్స్వప్న నాశనం.


**54**

యం

హ్రీం

దీనిని బంగారంతో చేయిస్తే దీక్ష 20 రోజులు. ఉప్పును చదరంగా పరచి - దాని మీద కుడిచేతి నడి వ్రేలితో రోజు 1 కి 4 వేల సార్లు వ్రాస్తూ – ఆరాధిస్తే - దీక్ష 30 రోజులు. ఎలా చేసినా మంత్ర జపం రోజు 1 కి 4 వేలు. తేనె నివేదనం. ఫలితం :- ఉద(ర)క వ్యాధుల నుండి స్వస్థత.

**55**




బంగారు రేకుమీద నో, పీఠాదిమీదనో వేసి – 25 రోజులు దీక్షతో - తేనె, కొబ్బరి కాయలు నివేదనతో, రోజు 1 కి 7 (ఏడు) వేల మంత్ర జపంతో ఆరాధించాలి.

ఫలితం :- సర్వ దేవతా ప్రీతి.

అయితే-ఈ చతురస్రాలన్నీ యిలాగే వుండాలనీ లేదు. ఇవి కూడా అప్పుడప్పుడు అలంకరణాలు చేసుకుంటాయి. ఉదాహరణకి దిగువ-కోణాలకు త్రిశూలాలు తగిలించుకున్న ఈ యంత్రాన్ని చూడండి.

**56**




ఈయంత్రానికి లోహం బంగారం. దీక్ష 12 రోజులు నివేదన బెల్లం పాయసం. రోజు 1 కి వెయ్యి సార్లు మంత్రబీజ జపం–.


ఫలితం :– వ్యాధులనుండి బాధల నుండీ విముక్తి.

☞ ఒక వేళ ఇదే యంత్రంలో -'క్లీం' బదులుగా



'శ్రీం' బీజంవున్నట్లయితే-దానిని ఉంగరంమీద వేయించుకుని ధరించవచ్చు. లేదాబంగారంపై యంత్రం వేయించి, 40రోజులు దీక్షతో, తేనె నివేదనతో, రోజు 1కి3 (మూడు) వేలుమంత్ర జపంతో ఆరాధించి-చివర్లో యంత్రాన్ని ఉంగరంగా మలుచుకోవాలనీ రెండు మతాలు. ఏది యేమైనా-

ఫలితం :- జయం, క్షేమం, కీర్తి.




**57**


దీనికి లోహం బంగారం దీక్ష 45రోజులు. పాలూ పంచదారలతో చేసిన పాయసం - అరటిపళ్ళు - తేనె–తాంబూలం - నివేదన. రోజు 1 కి 2, 500 (రెండు వేల అయిదు వందల) సార్లు మంత్ర జపం

"దీని వలన ఫలితం ఏమిటి?" అని మాత్రం అడగకండి. ముచ్చటపడితే ఆరాధించి చూడండి.

---

యంత్రం వేసేప్పుడూ-దానిని తెచ్చుకునేప్పుడూ-ప్రతిష్ఠించేటప్పుడూ-ఉపాసనారంభానికీ సాధకులకు తారా చంద్ర బలాలూ, పంచాంగ శుద్ధీవున్న శుభముహూర్తాలను ఎంచుకోవడం చాలా ప్రధానం.


---




ఈ యంత్రానికి కూడా లోహం బంగారమే దీక్ష 45 రోజులు. పాలూ పంచదారలతో చేసిన పాయసం గుడ, కదళీ, నారికేళాలు నివేదనం. రోజు1కి వెయ్యి సార్లు మంత్ర జపం. ఫలితం :- అకాలమృత్యువుల నుండి రక్షణ.

☞ :- ఈయంత్రంలో 'ఠం' త్రయం బదులు 'సం' త్రయం ఉన్నా కూడా ఉపాసన అంతా పై మాదిరే చేయాలి. ఎటొచ్చీ ఫలితం మారుతుంది. ఫలితం :- ఉన్నట్లుండి భవిష్యత్తు చెబుతూంటారు.

## 59




లోహం బంగారం. దీక్ష 45 రోజులు. పాలూ, పంచదారాతో చేసిన పాయసం నివేదన. రోజు 1 కి వెయ్యిసార్లుమంత్రజపం ఫలితం :- ప్లేగు మొదలైన వ్యాధులు సోకవు.




ఒకవేళ ఉపరియంత్రంలో 'శ్రీం' షట్కంబదులుగా - "క్లీం క్లీం క్లీం -సాధ్యం-క్లీం క్లీం క్లీం" అనే బీజాలున్నట్లయితే దానిని బంగారంతో చేయించి తూర్పుదిశలో ప్రతిష్ఠించి, 21 రోజులు దీక్షతో ఆరాధించాలి.

ఒక చెరకుగడగాని-ఒక గడన్నిముక్కలుగాని-పానకంగాని నివేదనగా వుంచాలి. రోజు 1 కి 5 వేలు మంత్రజపం. ఫలితం :- అమోఘమైన సృజనశక్తి.


ఒక్కొక్కసారి ఈ చతురస్రాలు. త్రిశూలధారణంతో బాటు, మరో చతుష్కోణ చతురస్రాన్ని కూడా అలంకరించు కుంటూంటాయి, అవి చూద్దాం.

## 61





దీనిని బంగారపు రేకు మీదనే వేయించాలి. దీక్ష 45 రోజులు. పంచదార నైవేద్యం రోజు1కి వెయ్యిసార్లు మంత్రజపం ఫలితం :- మందులకు కూడా తగ్గని మహోదర వ్యాధికి మంచి విరుగుడు ఇది.

## 62




దీనిని మయూరతామ్రం లేదా, పున్నాగ తామ్రం తో కలిపిన బంగారు రేకు మీద వేయించి-45 రోజులు దీక్షగా ఆరాధించాలి. రోజు 1 కి - రెండు వేలు మంత్రజపం. సిద్ధ్యనంతరం వాళ్ళు-వీబూదిని పలకలా పరచి దానిమీద పైయంత్రాన్ని జపసహితంగా వెయ్యిసార్లు లిఖించి, ఆవీబూదిని-విష, లేదా,విషజ్వర-పీడితులకు లోఁకిచ్చి నట్లయితే విషబాధావ్యాధీ నివృత్తి కలుగుతుంది. అదే వీబూదిని-పాములమీద చల్లితే-అవి మోహితాలవుతాయి. మరోతరహా చతురస్రయంత్రాలను చూద్దాం. ఇవి త్రిశూలాలంకరణ కాకండా-కోణాలలో వృత్తాలుగా మెలికలు తిరిగి అదోలా అందగిస్తాయి.

## 63







దీనిని బంగారు రేకుపై చెక్కించి, స్వగృహంలోగాని - నివాస గృహంలోగాని, శుచిశుభ్రతలున్న ప్రదేశంలో తూర్పుదిశలో ప్రతిష్ఠించి పన్నెండురోజులు దీక్షతో ఉపాసించాలి. పూర్వోత్తర బీజాక్షరిగానూ. వాంఛా పూర్వకంగానూ మంత్రాన్ని రోజు1 కి వెయ్యిసార్లు జపించాలి. అరటిపళ్లూ, బెల్లం,కొబ్బరి కాయలు విడివిడిగాగాని-లేదా మూడూకలిపి చేసిన మిశ్రమ పదార్థంగా గాని నివేదించాలి.


ఫలితం :- దినదినాభివృద్ధి.

☞ :- ఇదేయంత్రంలో 'క్లీం' బదులు, బీజాక్షరం 'శ్రీం' వున్నట్లయితే, దాన్నికూడాబంగారంతో నేచేయించి, యంత్రం మీద వెండికానునుంచి, 48 రోజులు దీక్షతో ఆరాధించాలి. పెసరపప్పుతో వండిన అన్నము-తేనె నివేదన. రోజు1కి వెయ్యి సార్లు మంత్ర జపం. ఫలితం :- వాంఛాధిక (ధన) లాభం అడపా దడపా ఇదే యంత్రంలో-పైన చెప్పిన రెండు బీజాక్షరాలూ కలిపి కూడా సాక్షాత్కరిస్తూంటాయి. చూడండి.




ఇది పూర్తిగా స్త్రీలాచరించాల్సిన దీక్ష. లోహం బంగారం దీక్ష 45 రోజులు. తేనెకొబ్బరి నైవేద్యం. రోజు 1 కి - వెయ్యి సార్లు మంత్ర జపం. ఫలితం :- స్త్రీలకు పురుషులు వశీకరింప బడతారు.

లోహం బంగారం. దీక్ష 12 రోజులు, బెల్లం పాయసం నివేదన. రోజు 1కి వెయ్యిసార్లు మంత్రజపం. దీనివల్ల పుణ్యం, పురుషార్థం, రవంత తీరిక లభిస్తాయి. ఎవరైనా ఈ దీక్ష 12 రోజులూ ఈ యంత్రాన్ని "దాసాని" పువ్వులతో




మాత్రమే పూజించినట్లయితే-శత్రుదళాలలోని రెండుదళాలు అవలీలగా జయింపబడతాయి.

ఇక్కడప్పుడు త్రికోణ యంత్రాలను తెల్సుకుందాం.



**66**

దీనికి లోహం బంగారం. దీక్ష ½ నెల, రోజు 1 కి వెయ్యి జపం. బెల్లం, పాయసం, మధువు నైవేద్యం. దీక్షానంతరం దీనిని ధరించడం వలన వ్యాధి నివారణం.


---

గురువు, తండ్రి, అన్న, భర్త-ఈ నలుగురూ తప్ప-ఇతరులు పూజించిన యంత్రాలని పూజించడం మంచిది కాదని చెబుతారు. దేవాలయాలలోని యంత్రాల్ని మాత్రంఅందరూ పూజించవచ్చును. కాని, తాకకూడదు.

---



ఈయంత్రానికి. లోహం సువర్ణం. 45 రోజులు దీక్ష. రోజుకు1008సార్లు జపం. తీపి నివేదనలు. తైలో పయోగంతో కూడుకున్న ఈఉపాసన అనంతరం-ఆ తైలాన్ని పైపూతగా వాడటం వలన గాయాలు నయమవుతాయి.





**68**




ఈ ఎంచక్కటి సాధు యంత్రాని స్వర్ణఫలకం మీద చెక్కించాలి లేదా, 45 రోజులు దీక్ష. పాల పాయసం తేనె నివేదన. 3 రోజుల దీక్ష వాళ్ళు బీజాక్షర సహితంగా మంత్రాన్ని-రో 1 కి వెయ్యి సార్లు, 45 రోజుల దీక్ష వాళ్ళు రోజు 1కి 108 సార్లు జపించాలి. దీని ఫలితం-సత్కీర్తి(1) ఒకవేళ ఈ యంత్రంలో-ఈ బీజాలు కాకుండా "క్లీంక్లీంక్లీం" అని 3 క్లీం లువుంటే-'అక్క' అనే కలప చెక్క మీద యంత్రం వేయించి-రోజుకు వెయ్యి జపంతో 45 రోజులు పూజించాలి. తీపి పదార్థాలు నివేదించాలి. (2) మరొక వేళ ఈ యంత్రంలో "ఓంహ్రీం హ్రీం హ్రీం" అనే ప్రణవసహిత

హ్రీంకారత్రయం వుంటే-బంగారంతో యంత్రంచేయించి,25 రోజులు దీక్షగా ఆరాధించాలి. తీపిపదార్థాలు నివేదన. మంత్ర జపం రో 1 కి-1000. ఒక్కొక్కసారి—ఈమూడింటితో కూడా కోణాలకి త్రిశూలాలను ముస్తాబు చేసుకుంటుంటారు. ఉదాహరణ కిది చూడండి.




**69**

ఎర్రచందనాన్ని పన్నీరు పువ్వులరసంతో తడిపి, పలకలా చేసి, దానికి పునుగు పూసి – దాని మీద యంత్రం వేసి - 40 రోజులు దీక్షతో - మినప వంటకములు తేనె నివేదనలతో, రోజు 1 కి 108సార్లు మంత్రజపంతో పూజిస్తే-అధికారుల్ని వశపరుచుకో గలుగుతారని చెబుతారు. ఇదొక్కటే కాకుండా - ఇదే యంత్రాన్ని మరొక 8 రకాలుగా కూడా ఆరాధించవచ్చును. ఆ వివరాలు ప్రక్కపేజీలో యిస్తున్నాము.

ఒకవేళ ఈవిలోమత్రికోణ యంత్రంలో- "హ్రీం"బదులుగా (1) "శ్రీం" బీజముంటే లోహం బంగారం. దీక్ష 45 రోజులు. జపం రోజు 1కి వెయ్యి. నివేదన-క్షీరపాయసం,తేనె, ఫలితం-సర్వవిద్యాసిద్ధి. (2) బీజం 'క్లీం' అయితే - కపిలగోవు నేతితో, ఎర్రకలువపూవుల్ని మర్దించి-ఆ లేహ్యాన్ని పలకలా

హ్రీం బీజ విలోమ త్రికోణ యంత్రారాధనా విధానాలు

| క్ర.సం. | యంత్రలోహం | దీక్ష | రో. కిజపం | నివేదన | ఫలితం |
|---|---|---|---|---|---|
| 1. | బంగారం/రాగి | 8 రోజులు | 1, 000 | మినుము వంటలు-తేనె | దేహపుష్టి—వాక్పుష్టి |
| 2. | బంగారం | ,, | 12 వేలు | అరటి, కొబ్బరి, తేనె. | స్త్రీలకు పురుషవశ్యత |
| 3. | ,, | 16 రోజులు | 1, 000 | అరటి,కొబ్బరి,బెల్లం,మినప వడలు,లేదా, గారెలు, తేనె | శౌర్య పరాక్రమాలు |
| 4. | ,, | 30 రోజులు | ,, | మధువు | స్త్రీకిసంతానం—పురుషుడికి వీర్యపుష్టి |
| 5. | ,, | 45 రోజులు | ,, | తేనె, పాలపాయసం | భర్తృసంగమంగర్భధారణం |
| 6. | ,, | ,, | ,, | తేనె | శంకా నివృత్తి |
| 7. | ,, | ,, | ,, | బెల్లం పాయసం | ఆత్మజ్ఞానం, మంత్రసిద్ధి. |
| 8. | పరచిన కుంకం మీద-వ్రేలితో వ్రాయాలి. | ,, | ,, | తేనె, తాంబూలం | అధికారుల మెప్పు, ఆదరణ |

వేసి, దానిమీద ఈ యంత్రాన్ని గీసి ఆరాధించాలి. దీక్ష 10 రోజులు, తేనె, అరటిపళ్ళు నివేదన, జపం - రో 1 కి 2 వేలు ఫలితం యజమానులను వశీకరించుకోగలగడం. (3) 'హ్రాం' బీజమైతే-లోహం బంగారం. తేనె నివేదన. దీక్ష (45) రోజులు రోజు 1 కి వెయ్యి జపం. తీపి–గౌరవసిద్ధులే ఫలితం. (4) "ఓం హ్రీం" అని రెండు బీజాలుంటే - లోహం బంగారం. దీక్ష 16 రోజులు. జపం రోజు 1కి వెయ్యి. నారికేళ, కదళీఫలాలు నివేదన. ఫలితం సర్వకార్యసిద్ధి. (5) హ్రీం హ్రీం హ్రీం" అని 3 బీజాలుంటే లోహం బంగారంగాని, వెండిగాని వాడవచ్చును. దీక్ష 6 నెలలు. జపం రో1కి వెయ్యి. ఫలితం-పశు-జంతుశాస్త్ర రహస్యజ్ఞానం. కదళీఫల,నారికేళాలూ,గుడంనివేదన. (6) "వం వం వం" అనే 3 బీజాలుంటే లోహం బంగారం 45 రోజులు దీక్ష. రో 1కి వెయ్యి జపం. తేనె నివేదన. ఫలితం వేదాంత జ్ఞానం.

## చతుర్భుజ విలోమ త్రికోణం

ఒక్కొక్కసారి యంత్రం "ఓంహ్రీంహ్రీంహ్రీం" అని నాలుగు బీజాలతో కూడా ఉండొచ్చు. దీనిని బంగారం తోనే వేయించాలి. దీని ఆరాధన 3 రకాలు.


(1) 25 రోజుల దీక్ష. రోజు 1కి జపం 2 వేలు తీపి పదార్థాలు నివేదన. ఫలితం సర్వ కామసిద్ధి.

(2) 30 రోజులు దీక్ష. జపం రోజు 1 కి 4 వేలు. తీపివస్తువులు నివేదన. ఫలితం అధికార ప్రాప్తి.




(3) 45 రోజులు దీక్ష. జపం రోజు 1 కి 2 వేలు తీపి వస్తువులు నివేదన. ఫలితం ఉద్యోగ ప్రాప్తి.

70




షడ్భుజ యుక్తమైన దీనికి లోహం బంగారం. దీక్ష 45 రోజులు. జపం రోజు 1 కి వెయ్యినివేదనం మధువు. నిర్భయత్వం - ధైర్యం ఫలితాలు.

71





స్మశానంచి తెచ్చిన చితాభస్మం మీద ఈ యంత్రాన్ని వేసి 16 రోజులు దీక్షతో ఉపాసించాలి. పాల పాయసం, తేనె, నారికేళ, కదళీఫలాలూనైవేద్యం. జపంరోజు 1 కి వెయ్యి. సిద్ధిపొందినవాళ్ళు–సంకల్పమాత్రం చేత నేసర్పాల్ని రప్పించగలరు--నిలబెట్టగలరు–నిరపాయంగా త్రిప్పి పంపివేయనూ గలరు.

## అనులోమ త్రికోణం

సాధారణంగా అనులోమత్రికోణ యంత్రాలుండవు. చాలా అరుదు. ఇది చూడండి.

**72**




దీనికి లోహం బంగారం, స్వగృహంలో గాని, నివాస గృహంలో గాని శుచీ శుభ్రతా పాటించగల ప్రదేశంలో ఉత్తర దిక్కున ప్రతిష్ఠించాలి. తదభిముఖంగా కూర్చుని పూజించాలి. ముందుగా ప్రాణ ప్రతిష్ట చేయాలి. తదనంతరం ధ్యానావాహనాది షోడశోపచారాల తోనూ పూజించాలి. అలా క్రియాభైమైదు రోజులు పూజించాలి. దీక్ష యాభైమైదు రోజులూ కూడా పూజానంతరం బీజాక్షర సంయుక్తంగా రోజు ఒక్కింటికి వేయి (1,000) సార్లు మంత్రజపం చేయాలి. ప్రతిరోజూ పాలతో వండిన పాయసం నైవేద్యంగా వుంచాలి. ఫలితం :- సర్వజగత్ వ్యవహార జయం.

దీనిని బంగారు రేకుపై వేయించి ఈశాన్యంలో ప్రతిష్టించి ఆరాధించాలి. దీక్ష 54 రేజులు రో 1కి 2 వేలు మంత్రజపం. మినుములతో చేసినవంటకాలు నివేదనం. ఫలితం :- వేద వేదాంత జ్ఞానం, క్రమ క్రమాభివృద్ధి.






# ఇతర లఘు యంత్రములు

## 1. వ్యాపారాభివృద్ధి కలిగించే యంత్రము

**74**

| | | | |
|---|---|---|---|
| 73 | 80 | 2 | 7 |
| 6 | 3 | 76 | 77 |
| 79 | 74 | 8 | 1 |
| 4 | 75 | 5 | 78 |

పై యంత్రాన్ని దీపావళి నాటిరాత్రి ఒక పల్చటి రాగి రేకుపై వ్రాసి-ధూపదీపనైవేద్యాదులతో పూజించి వ్యాపారస్థలముల యొక్క సింహ ద్వారములకు కట్టినచో వ్యాపారము దినదినాభివృద్ధి చెందును. కస్తూరీ, కుంకుమపువ్వు, పచ్చ కర్పూరములతో వ్రాస్తే యింకా విశేషఫలం అని చెబుతారు.

## 2. శ్రీ ఆంజనేయస్వామివారి సంఖ్యా యంత్రము

**75**


| | | | |
|---|---|---|---|
| 9 | 16 | 2 | 7 |
| 6 | 3 | 13 | 12 |
| 15 | 10 | 8 | 1 |
| 4 | 5 | 11 | 14 |

ఒక శుభ ముహూర్తమున దీనినిబంగారం, లేదా, వెండి కనీసం రాగి రేకుపైనైనా చెక్కించి, దీనిపైన శ్రీఆంజనేయ స్వామి ప్రతిమగాని, పటముగాని ప్రతిష్ఠించి-నిత్యమూ ఆరాధించినచో సర్వశుభములూ జరుగును. యంత్రము 3 అంగుళములు లేదా, $7\frac{1}{2}$ సెంమీపొడవు-అంతే వెడల్పు వుండుట శ్రేయోదాయకము

## 3. హనుమాన్ యంత్రం

76

### హనుమాన్‌యంత్రము



దీనికి దీక్ష 18 రోజులు. రోజు 1 కి 1008 సార్లు మూల మంత్రం జపించాలి. శక్తికిచాలిన లోహం పై చెక్కించి శుభ ముహూర్తంలో ప్రతిష్ఠించి న్యాసపూర్వకంగా పూజించాలి.

### మూలమంత్రం

ఓం–నమో–భగవతే–ఆంజనేయాయ –
మహాబలాయ స్వాహా –.



### హనుమద్గాయత్రి


"ఓం ఆంజనేయాయ విద్మహే
మహాబలాయ ధీమహి
తన్నో హనుమాన్ ప్రచోదయాత్"

## 4. హరిద్రా గణేశ యంత్రం

మూలమంత్ర బీజం- "గ్లం" దీక్ష :- నిత్యం
జపం 4 లక్షలు. నైవేద్యం :- బెల్లం, ఉండ్రాళ్ళు


ధ్యానం:- హరిద్రాభం,చతుర్బాహుం,-హరిద్రావసనంవిభుం
పాశాంకుశధరం దేవం-మోదకం దంత మేవచ.

77



# 5. పరకాయ ప్రవేశ యంత్రం

73





ఈ యంత్రం బంగారంపై చెక్కించి-ప్రాణప్రతిష్ఠాదులు చేసి-21 రోజులపాటు-తేనె, పులిహోర, పరమాన్నం నివేదిస్తూ ఆరాధిస్తే పరకాయప్రవేశ జ్ఞానం లభిస్తుందని పెద్దల వాక్యం. లేదా, దట్టంగా పసుపు పట్టించిన కలప పలకమీద - వేలి ప్రేలితో వెయ్యిసార్లు ఈయంత్రాన్ని గీసి, ప్రాణప్రతిష్ఠచేసి పైపద్ధతిలోనే ఆరాధించ వచ్చును.



# 6. పరకాయ ప్రవేశ యంత్రం- (2)

79




పై యంత్రాన్ని బంగారంపై వేయించి సంవత్సరం పాటు ప్రతి రోజూ ఉపాసించాలి. ప్రతి దినమూ, తేనె - పులిహోర - పాలూ పంచదారలతో చేసిన పాయసం నివేదిస్తూ వుండాలి నిత్యం పూజానంతరం- మూల మంత్రంతో కలిపి యంత్రార్గత బీజాలతో సహా దిగువ శ్లోకాన్ని వెయ్యిసార్లు చొప్పున సంవత్సరమంతా జపించాలి.

శ్లో॥ శృతీనాం మూర్ధానోదధతి తపయా శేఖరతయా
మమాప్యేతౌ మాతః శిరసి దయాయ ధేహి చరణౌ
యయోః పాద్యం పాథః పశుపతి జటాజూటతటినీ
యయోర్లాక్షా లక్ష్మీరరుణహరి చూడామణి రుచిః ॥

బీజక్రమం :— ఆం-హ్రీం-క్రోం-సంజీవని - హుం ఫట్ - ఆం హ్రీం క్రోం.

# 7. కవిత్వాభివృద్ధికి యంత్రం .

బీజ క్రమం :- ఐం-ఐం-క్లీం-సౌః, సౌః, క్లీం-ఐం ఐం.


పై బీజాల్తో కలిపి దిగువశ్లోకం రోజుకి 1200 సార్లు జపించాలి.

శ్లో॥ తవ స్తన్యం మన్యే తుహినగిరి కన్యే హృదయతః
పయః పారావారః పరివహతి సారస్వతమివ

దయా పత్యాదత్తం ద్రవిడశిశు రాస్వాద్య తవయ
త్కవీనాం ప్రౌఢానా మపి జనని కమనీయః కవయితా।

ఉపర్యుక్త విధిని జపిస్తూ-దిగువ యంత్రాన్ని బంగారు రేకుపై గీయించి నిత్యం ఆరాధించాలి. ఇనాళ్ళే దీక్ష అనే నియమం లేదు. రోజూ పూజలో అరటిపళ్లూ, తేనె నివేదించాలి.

**80**





## 8. సర్వ శ్రేయో యంత్రం

బీజక్రమం :- హ్రీం హ్రీం హ్రీం హ్రీం హ్రీం
శ్రీం శ్రీం శ్రీం శ్రీం శ్రీం క్లీం.

దిగువ యంత్రాన్ని బంగారు రేకుపై వేయించి - ఇష్ట దేవతామందిరంలో ఉంచి నిత్యపూజతో బాటే పూజించండి. రోజూ తేనె నివేదించండి-, దీక్ష 45 రోజులు మంత్రజప సంఖ్య 'యింత' అని లేదు. ఎంత జపించగలిగితే అంత- దిన దిన ప్రవర్ధమానానికి మూలం ఈ యంత్రం.



**81**




యంత్రం

## 9. నవగ్రహ ప్రశ్న యంత్రం

**82**

| | | |
|---|---|---|
| బు | శు | చ |
| గు | ర | కు |
| రా | శ | కే |

| | | |
|---|---|---|
| 312 | 321 | 213 |
| 333 | 111 | 222 |
| 132 | 123 | 231 |

పై రెండు యంత్రాలనీ ఒకే(లోహపు) రేకుపై ఎక్కించి దేవతామందిరంలో వుంచి - యిష్ట దేవతా పూజతో బాటే పూజించాలి. ప్రశ్నించడానికి వచ్చిన వారిని 108 అంకెల

లోపల ఒక అంకె చెప్పమని అడిగి-ఆ అంకెను 108 లోనుండి తీసివేయగా మిగిలిన అంకెలోపల-మరొక అంకెను చెప్పమని అడగవలెను ఆ చెప్పిన అంకెను-ముందు మిగిలిన అంకెనుండి తీసివేసి - రెండవ ధనము లోపల మరియొక అంకె చెప్పమని ఇందుండి అదికూడా తీసి-ఒకచోట వ్రాయవలెను. మొత్తము మూడుసార్లు తీసివేయగా వచ్చిన-అంకె నూ-తిచే భాగించగా 3 శేషములు వచ్చును. ఆ మూడు శేషములనుబట్టి ఫలితము లిట్లు చెప్పవలెను.

| | | | |
|---|---|---|---|
| 1-1-1- | సూర్యుడు | — | కార్యసిద్ధి |
| 2-1-3- | చంద్రుడు | — | సుఖం |
| 2-2-2- | కుజుడు | — | నాశనం |
| 3-1-2- | బుధుడు | — | సుఖం |
| 3-3-3- | గురువు | — | ఆధిపత్యం |
| 3-2-1- | శుక్రుడు | — | ఉత్తమం |
| 1-2-3- | శని | — | హాని |
| 1-3-2- | రాహువు | — | బంధనం |
| 2-3-1- | కేతువు | — | బాధలు |


## 10. సుఖవ్యాధి నివారణా యంత్రం

యంత్రాగత బీజ మంత్రయుక్తంగా దిగువ శ్లోకాన్ని రోజు 1 కి 1000 సార్లు జపిస్తు-దిగువ యంత్రాన్ని ఉపాసించాలి. బెల్లం, పాయసం నైవేద్యం-సమస్తసుఖవ్యాధుల నుండి విముక్తి లభిస్తుంది. విముక్తి లభించేదాకా దీక్ష వహించాలి.



శ్లో॥ పవిత్రీకర్తుం నః పసుపతి పరాధీన హృదయే
దయామిత్రై ర్నేత్రై రరుణ ధవళశ్యామ రుచిభిః
నదశ్శోణో గంగా, తపచ తనయేతి ధ్రువమయం
త్రయాణాం తీర్థానా ముపనయసి సంభేదమనఘం ॥

**83**





## 11. ధనప్రాప్తికి లక్ష్మి గణేశ యంత్రం

ఈ యంత్రమును రాగి రేకుపై వేయించి-గణపత్యధర్వశీర్ష, లక్ష్మి సూక్తములతో పంచామృతాభిషేకము చేసి, గంధాక్షతలు, పసుపు కుంకాలూ సమర్పించి పుష్ప, ధూప దీప, నైవేద్యాద్యుపచారాల నాచరించి - మంగళ నీరాజన, మంత్ర పుష్పాల్ని కూడా సమర్పించుకున్న-

అనంతరాన - శ్రీ లక్ష్మి అష్టోత్తర, వినాయకాష్టోత్తర నామాలు భయంతోటే పూజించాలి.-

**84**




## పూజా సంకల్పం

ఓం అస్యశ్రీ లక్ష్మీవినాయక మహామంత్రస్య అంతర్యామీ ఋషిః గాయత్రీ ఛందః, లక్ష్మీ వినాయకో దేవతా శ్రీంబీజం, స్వాహాశక్తిః, మమ అభీష్టసిద్ధ్యర్థంజపేవినియోగః

## ధ్యానం


శ్లో॥ దత్తాభయే చక్రవరౌ దధానం
కరాగ్రగం సర్వఘటం త్రినేత్రం
ధృతాబ్జయాఽలింగితమబ్ధి పుత్ర్యా
లక్ష్మీ గణేశం కనకాభమీడే॥

## మంత్రం

శ్రీం - గం - సౌమ్యాయ - గణపతయే - వరవరద - సర్వధనం మే వశమానయ స్వాహా.

## 12. వ్యసన విమోచని


**85**




ఉపర్యుక్త యంత్రాన్ని ఉంగరంపై చెక్కించి-రోజూ పూజించి చేతికి ధరించాలి. "హ్స్రౌం" అనే బీజాక్షరాన్ని యంత్ర మధ్యంలో వేయించి-అదేబీజాన్ని-రోజు1కి 1008సార్లు జపించాలి. దీక్ష - 21 రోజులు. ఉంగరం ధరించలేని వారు, మెడలో లాకెట్ డాలర్‌గా ధరించవచ్చును.

## 13. సర్పబాధా నివారిణి - గారుడ యంత్రం

**86**




మూలమంత్రం- ఓం-హూం-సం-స్వః-హాంసః

జపసంఖ్య-నిత్యం 569 సార్లుసర్పభయంనుండీ, సర్పవిషం నుండీ విముక్తి కలుగుతుంది. దీక్ష-నిత్యమూ చేయాలి. (సిద్ధి లభించే వరకూ) సిద్ధులు-తేనె, మిరియాలు, మణిశిల, ఇంగువలునూరి-అభిమంత్రినచి యిస్తే సర్పదష్టులైన వారికి క్షేమం కలుగుతుందని ఆర్యోక్తి.




## పునః దేవీ యంత్రద్వయం

కొన్ని కొన్ని యంత్రాలు: కొన్ని కొన్ని బీజాలూ తరచుగా ఉపయోగిస్తూవుంటారు. కొన్ని యంత్రాలు ఒకే ఆకారంలో వుంటాయి. కాని, వాటిల్లోని బీజాక్షరాలు మారడం వల్ల వాటి ప్రయోజనాలూ అవీ మారుతూవుంటాయి ఉదాహరణకు యీ దిగువ యంత్రాలను చూడండి.


'శ్రీం' బీజాక్షరంగా గల ఈ యంత్రారాధనవలన సకలైశ్వర్యాలూ విద్యలూ సిద్ధిస్తాయి.

**87**





దీనికి బీజం 'శ్రీం' జపసంఖ్య రోజుకు రెండు వేలు. దీక్ష 45 రోజులు ఇదే ఆకారంగల ఈ దిగువ యంత్రం చూడండి. ఈ 88వ యంత్రంలో బీజాలుమారాయి. అంతే దీనికి బీజాలు "కామదేవాయ నమః క్లీం క్లీం క్లీం" అని జపసంఖ్య రోజుకు 1000 దీక్ష 45 రోజులు. దీనివలన వశీకరణం సిద్ధిస్తుంది మరి.

38




ఇదే విధంగా – ఒక్కోసారి యంత్రాలలోని బీజాక్షరలన్నీ ఒక్కటిగానే వుంటాయి. యంత్రపరిణామంలో మార్పు వుంటుంది. వాటిని శ్రద్ధగా అవగాహన చేసుకున్నాకనే ఆరాధన ప్రారంభించాలి.

## శ్రీ దత్త లఘు యంత్రం




ఈ యంత్రాన్ని బంగారముపై గాని, పంచలోహములపై గాని చెక్కించి - ప్రాణ ప్రతిష్ఠాదులు చేసి అనంతరం కళాన్యాసాదులు చేయవలెను. ఆ మీదట ఆచమనం చేసి - సంకల్పం చెప్పుకొని పంచపూజలూ చేయాలి. తదనంతరం



మూలమంత్రం జపించాలి. ఈదత్తాత్రేయ మూలమంత్రాన్ని 20 లక్షలు జపించమని ఆదేశించిన గురువులు కూడావున్నారు. కేవలం దానికి కారణం ఆశిష్యుల స్థాయేనని గుర్తించాలి. దత్తాత్రేయ మహామంత్ర యంత్ర తంత్ర సిద్ధ్యర్థమైనట్లయితే గురువు చెప్పినట్లే చేయాలి. అలాకాకుండా యితర సాధకులు - శ్రీ దత్తాత్రేయులవారినే గురువుగా అంగీకరించుకుని - తమకు తాము సాధన చేయదల్చుకుంటే మాత్రం - ముందుగా ఒకలక్ష జపించాలి. పొరపాట్లు, భ్రమలు, ఉచ్చారణ దోషాదులు లేకుండా ఒక లక్ష పూర్తి చేయగలిగితే - ఆ తరువాతి విషయం గురుస్థానంలోవున్న ఆయనే చూసుకుంటారు. అయితే కనీసం దత్తాత్రేయమంత్రమైనా గురూపదేశంగా పొందడం భావ్యం.

ఇక్కడ నేను వ్రాస్తున్నాను. కాని ఇది ఉపదేశంకాదు కారణాలు చాలావున్నాయి. గురూపదేశంలేకుండా మాత్రం ఇందులో మీరు జోక్యం చేసుకోకండి. అయితే మీకు ఒక్క అవకాశం వుంది. ఒక లక్ష గాయత్రీ మంత్రం ఏ కాసనంలో జపించగలితే - అనంతరం మీకే మంత్రం గురించి అవగాహన కలిగిస్తుందా తల్లి. అప్పుడా రీత్యా మీరు గురూపదేశం పొందుతారో మానుతారో మీ యిష్టం.

దీనికి - అర్చణ చక్రాలూ అవీ యేమీ చూసుకో నక్కరలేదు.

గురూపదేశంవుంటే యెవరైనా యీ ఉపాసనచేసుకోవచ్చును. మరి సంకల్పించుకుందామా ! -

## సంకల్పం

ఓం శ్రీగురుదత్తాత్రేయాయ నమః మమసకలమంత్ర యంత్ర తంత్రాధికార సిద్ధ్యర్థం సర్వేషాం తంత్రాణాంసద్యః ఫలసిద్ధ్యర్థం సహకుటుంబానాం ఆత్మరక్షణార్ధం శ్రీ దత్తగురు మహామంత్రజపం కరిష్యే.

ఓం అస్యశ్రీ దత్తాత్రేయ మహామంత్రస్య - బ్రహ్మ ఋషిః ముఖే। గాయత్రీ ఛందః శిరసి । శ్రీ దత్తాత్రేయ పరమాత్మా దేవతా భ్రూమధ్యే। ఓం ఇతిబీజం హృదయే। హ్రీం శక్తిఃలింగేనమః। ఇతికీలకం పాదయోః । శ్రీదత్తగురుదేవతా ప్రసాదేన సకల మంత్ర యంత్ర తంత్ర సాధనాధికార ప్రాప్త్యర్థే జపే వినియోగః॥ ఇతి ఋషిన్యాసః

## అథ కరన్యాసః

ఓం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః-ఓంహ్రీం తర్జనీభ్యాం నమః-ఓం హ్రూం మధ్యమాభ్యాం నమః-ఓం హ్రైం అనామికాభ్యాం నమః-ఓం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః - ఓం హ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః

## అథ అంగన్యాసః

ఓంహ్రాం-హృదయాయనమః; ఓంహ్రీం శిరసేస్వాహా; ఓం హ్రూం శిఖాయై వషట్-ఓంహైం-కవచాయ హుం;ఓం హ్రౌం నేత్రత్రయాయ వౌషట్-ఓం హ్రః అస్త్రాయ ఫట్-

ఓం భూర్భువస్సువరోమితి దిగ్బంధః



## అథ ధ్యానం

శ్లో॥ జగదుత్పత్తికర్త్రే చ స్థితిసంహార హేతవే
మూర్తిత్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమోస్తుతే
గురుర్బ్రహ్మ గురుర్విష్ణు ర్గురుర్దేవో మహేశ్వరః
గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

అథ పంచపూజాం కృత్వా.

## శ్రీ దత్తాత్రేయ మూలమంత్రము

ఓం హ్రీం పరబ్రహ్మ పరమాత్మనే
ఉత్పత్తి స్థితి ప్రళయకరాయ
బ్రహ్మహరి హరాయ, త్రిగుణాత్మనే
ఓం । ఆం। హ్రీం । క్రోం । సర్వ కౌతుకాని దర్శయ దత్తాత్రేయాయ నమః

శ్రీం హ్రీం క్లీం సర్వతంత్రాణి సిద్ధింకురుకురుస్వాహా॥

యథాశక్తిజపం కృత్వా - (అంటే శక్తికొలదీ జపించవలెనని అర్థము కాని-108కి తక్కువ పర్యాయములు చేయడం బాగుండదు. లేదా, క్రమక్రమంగా రోజు రోజుకూ సంఖ్య పెంచుకోగలిగితే మంచిదే.)

జపానంతరే పునః ధ్యానం కృత్వా । = జపానంతరం మరల ధ్యానించి - పంచపూజాం కృత్వా = లమిత్యాది పంచ పూజలూ చేసి- న్యాసం కృత్వా- అంగన్యాస, కరన్యాస ఋషిన్యాసాదులు పూర్వరీతిని చేసి-

ఓం భూర్భువస్సువరోం-ఇతి దిగ్విమోకః అని చెప్పుకొని

"ఏతత్ఫలం శ్రీ గురుదత్తచరణార్పణమస్తు" అనుకొని ఉదకమును వదలవలెను. యంత్రమునకు, స్వామికి నమస్కరించుకొనవలెను.

ఈ మంత్రాన్ని గురూపదేశం ద్వారా పొంది-బాగా మననం చేసుకోవాలి. అంటే - ఉచ్చారణ దోషాలూ అవీ రాకుండా స్పష్టంగా వచ్చేదాకా కంఠతా పట్టాలి. అటుపైన అర్థవంతంగా మనసుకు పట్టించుకోవాలి.

## అప్పులు తీరిపోవుటకు అంగారక మంత్ర తంత్రం

ఏ కారణము చేతనైనా అప్పులపాలైపోయి బాధపడే వారి నిమిత్తమై ఇది అత్యంత ఉపయుక్తమైన మంత్ర యుక్త తంత్రము.

సాధకునికి అనుకూలమైన మంచిరోజున మంచివేళ ఒక పీటకు పసుపురాసి దానిపై యెర్రని (పట్టుగాని, సిల్కుగాని మంచిది.) బట్టపరచి దానిపై అంగారకుని (కుజుడు లేదా మంగళుడు) విగ్రహము గాని, పటము గాని వుంచవలెను. పిమ్మట నువ్వులనూనెతో దీపారాధన చేయవలెను.

ఎర్రనిగంధము, ఎర్రనిపూలు తెచ్చి-యీ దిగువ విధముగా చదువుతూ పూజించవలెను.

ఓం అద్య శుభేశోభనే ముహూర్తే-మమ సర్వ ఋణ విముక్త్యర్థం-ఋణహర్తా భగవాన్ అంగారక పూజయామి -

ఓం మంగళాయనమః అని కొంచెము గంధము చిలికి-ఒకపువ్వునుస్వామికిసమర్పించవలెను. అట్లే ప్రతినామమునకు



చేయవలెను.) ఓంభూమిపుత్రాయనమః।ఓంఋణహర్త్రే నమః। ఓం ధనప్రదాయ నమః। ఓం స్థిరాసనాయ నమః। ఓం మహాకాయాయ నమః। ఓం సర్వకామ ఫలప్రదాయనమః। ఓం లోహితాయ నమః। ఓం లోహితాక్షాయ నమః। ఓం సామగానాయనమః। ఓం కృపాకరాయ నమః। ఓం ధరాత్మజాయ నమః। ఓంకుజాయనమః। ఓంభౌమాయనమః। ఓంభూమిజాయ నమః। భూమినందనాయ నమః। ఓం అంగారకాయనమః। ఓం యమాయ నమః। ఓం సర్వరోగాపహారాయ నమః। ఓం స్రష్టాయ నమః। ఓం కర్త్రే నమః। ఓం హర్త్రే నమః।

పై నామములతో పూజించి అగరువత్తి (సాంబ్రాణి కడ్డీ) వెలిగించి ధూపము వేసి-నివేదనము చేయవలెను.

అటు పిమ్మట చంద్రకర్రతో తయారైన బొగ్గుతో - నేలపై-సాధకుడు తాను ఇతరులను యెంత సొమ్ము ఋణపడి యున్నాడో దానినిట్లు వేయవలెను.

ముందుగా ఒక అడ్డుగీత గీసి, దాని దిగువ తీర్చవలసి యున్న 'అప్పు' ఎంతో ఆ అంకె వేసి దాని దిగువన మరలగీత గీసి ఆదిగువ కొంత ఖాళీయుంచి ఇంకొక అడ్డుగీత గీయవలెను

---

ఋణ ధనం

---

---

అనంతరం చేతులు జోడించి నిటారుగా నిలబడి-స్వామి వారికి నమస్కరించుచూ దిగువ అంగారక స్తోత్రమును భక్తి

ప్రపత్తులతో పఠించవలెను. యథాపాఠముగా పఠించిన యిం
కనూ మంచిదని గుర్తుంచుకొనవలెను.

ఓం అస్య శ్రీఅంగారకస్తోత్ర మహామంత్రస్య-గౌతమ ఋషిః। అనుష్టుప్ఛందః। అంగారకో దేవతా। మమఋణవిమోచనార్థే జపే వినియోగః।

అథఃధ్యానం:- శ్లో॥ రక్తమాల్యాంబరధర శూల శక్తిగదాధర
చతుర్భుజో మేషగతో వరదశ్చ ధరాసుతః
మంగళో భూమిపుత్రశ్చ ఋణహర్తాకృపాకరః
ధరాత్మజః కుజో భౌమో భూమిజో భూమిః నందనః
అంగారకో యమశ్చైవ సర్వరోగాపహారకః
స్రష్టా కర్తాచ హర్తాచ సర్వదేవైశ్చ పూజితః
ఏతాని కుజ నామాని నిత్యం యః ప్రయతః పఠేత్
ఋణం నజాయతే తస్య ధనం ప్రాప్నోత్యసంశయః

* అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల
నమోస్తుతే మమా శేష ఋణమాశు విమోచయ.

రక్తగంధైశ్చ పుష్పైశ్చ ధూప దీపైర్గుడోదనైః। మంగళం పూజయిత్వాతు మంగళా హాని సర్వదా॥

ఏకవింశతి నామాని పఠిత్వా తదంతికే ఋణరేఖాః ప్రవర్తవ్యా అంగారేణ తదగ్రతః తాశ్చ ప్రమార్జయే త్పశ్చాద్వామపాదేన సంస్పృశన



మూలమంత్రం ॥ అంగారకమహీపుత్ర భగవన్ భక్తవత్సల
నమోస్తుతే మమా శేషం ఋణమాశు విమోచయ।
ఏవం కృతేన సందేహో ఋణం హిత్వా ధనం లభేత్।
మహతీం శ్రీ యమాప్నోతి హ్యపరో ధనదోయువా।

అని చెప్పుకొని-ఎడమకాలి పాదముతో-ముందు గీచిన ఋణసంఖ్యాయుతమైన గీతలను పూర్తిగా తుడిచి వేయవలెను. అనంతరం-అర్ఘ్యం దత్వా-పునః ప్రార్థనం కృత్వా-


ఓం-అంగారక మహీపుత్ర భగవన్ భక్తవత్సల
నమోస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ
భూమిపుత్ర మహాతేజ స్వేదోద్భవ పినాకినః
ఋణార్తస్త్వాం ప్రపన్నోఽస్మి గృహాణార్ఘ్యం నమోస్తుతే-అని మూడు దోసిళ్లతో నీళ్లను పళ్లెములో వదలవలెను. పిదప బెల్లముతో కలిపినఅన్నముగాని, బెల్లముగానినైవేద్యమిడి స్వామికి సాష్టాంగదండ ప్రణామాదు లాచరించవలెను. ఇట్లు తొమ్మిది వారములు భక్తిశ్రద్ధలతో చేయువారికి ఎట్టి ఋణబాధలైననూ నశించి పోవును. అటుపైకూడా భక్తి తప్పని వారికి అఖండైశ్వర్యాదులు కల్గును.

## గర్భవతిని కాపాడు యంత్రము

ఈ యంత్రమును భూర్జపత్రముపైవ్రాసి పంచోపచారములతో పూజింపవలెను. యంత్రమునందు ఖాళీ స్థలమున

గర్భవతియగు స్త్రీ యొక్క పేరు వ్రాసి ఇష్ట దేవతను ప్రార్థించి తాయెత్తులో యంత్రమును నింపి గర్భవతి యొక్క కంఠము

**90**




నందు కట్టినయెడల గర్భస్రావము కాకుండా గర్భము తొమ్మిది నెలల వరకు ఉండును. గర్భవతికి ఎట్టి ఆయాసము సంభవింపదు. యంత్రమును కట్టువారు మంచి అనుష్ఠానము కలవారైనచో యంత్రము తప్పక ఫలించును.

—0—


## జ్వరనాశన యంత్రము

ఈ జ్వరనాశన యంత్రమును తమలపాకుపై కర్పూరము, కేసరి, కస్తూరి, శ్రీ గంధము అనువాని చూర్ణముతో వ్రాసి పూజింపవలెను. "ఓం హ్రీం" అను మంత్రమును 108 సార్లు జపించి రోగిచే తినిపించవలెను.



అకస్మాత్తుగా వచ్చు జర్వము; జ్వరముగల వ్యక్తుల సహవాసమువలన వచ్చు జ్వరము, స్వభావసిద్ధమగు జ్వరము మలేరియా జ్వరమున్ను ఈ యంత్రము నుపయోగించుటచే

**91**




తగ్గును. ఒకరోజు తప్పి రెండవరోజు వచ్చు జ్వరము, రెండు రోజులకు మూడురోజులకు ఒకసారి వచ్చు జ్వరమున్ను తగ్గును.


తనంతట తాను క్రిందపడినట్టి రావి ఆకుపై ఈయంత్రమును సిరాతో వ్రాసి "ఓం హ్రీం" అను అక్షరములను తలక్రిందులుగా వ్రాసి చేతికి కట్టుటవలన మలేరియా జ్వరము

త్వరలో తగ్గును. క్షయజ్వరము, ఆంత్రజ్వరము (టైఫాయిడ్ జ్వరము) మాత్రము ఈ యంత్రమువలన తగ్గివని తెలియవలెను.

— (౦) —

## త్రిపుర భైరవ యంత్రము

**92**




చిన్నపిల్లలకు భూత ప్రేత పిశాచసంబంధముచే కలుగు మానసిక బాధలు, పిచ్చి చేష్టలు- ఈ యంత్రము వలన దూరమగును. అప్పుడే పుట్టిన పిల్లలకు ఈ యంత్రము విశేషించి




ఉపయోగించును. పిల్లలు అపరిశుభ్రముగా నుందురు. గాన వారిపై అవాంతరభూతముల ప్రభావము పడును. అందువలన త్రిపుర భైరవ యంత్రమును భూర్జపత్రముపై కర్పూరము, కస్తూరి, గోరోజనము, కేసరి, శ్రీగంధము అనువాని చూర్ణముతో వ్రాసి పూజింపవలెను. రాగిది గాని, వెండిది గాని, తాయెత్తు చేయించి అందు దీనిని నింపి బాలుని మెడలో కట్టవలెను. కట్టుటకు ముందు ఈ యంత్రమును ముందుంచుకొని "హ్రీం భూత ప్రేత పిశాచ వినాశిన్యైనమః" అను మంత్రమును పదునాలుగు వందలు (1400) జపించవలెను. కట్టునపుడు బాలుని పేరు యంత్రి మధ్యమందు ఖాళీ స్థలమున వ్రాయవలెను.

—/ (౦) /—

## అభీష్ట సిద్ధి యంత్రము

ప్రక్క పేజీలో ఈయబడిన యంత్రమును భూర్జపత్రముపై అష్టగంధ చూర్ణముతో ప్రతిదినము ఏదేని ఒక సంఖ్యను నియమించుకొని పదిహేనువేల (15000) సార్లు వ్రాసినయెడల యంత్రము సిద్ధించును. పదిహేనువేల యంత్రములను గోధుమపిండిలో కలిపి ఉండలుచేసి స్వచ్ఛమైనఉదకములోని చేపలకు వేయవలెను. ఇట్లు చేయుటవలన మనస్సులోని కోరిక- తప్పక సిద్ధించును.

93




## అలింగదా యక్షిణీ యంత్రము

"అలింగధా యక్షిణీ యంత్రము" అను పేరుగల యీ యంత్రము మానసికమైన అలసటను మటుమాయము చేయుటలో ప్రసిద్ధము. అనుభవజ్ఞులు దీనినే "ఏకాంత మోహన" మని యందురు. అన్నిరకముల మనోవ్యథలనూ మరపించ గల్గిన ఆంతరంగిక స్నేహమే యీ యంత్రము. కోరిగోడవలు తెచ్చుకోక పోవడము, ఘర్షణలకు యెడముగా వుండటము మాత్రమే నియమాలు, ఈ నియమాలు పాటిస్తూ ప్రతిరోజూ ఉదయ స్నానానంతరం—ఒక పెద్దకాగితంమీదపై యంత్రాన్ని



| | | | |
|---|---|---|---|
| ఆం | పం | దం | లం |
| లం | తం | పం | దం |
| సం | పం | లం | దం |
| మం | దం | సం | వ |

345 సార్లకు తక్కువగాకుండా విడి విడిగా వ్రాయాలి. లేదా రాత్రి పడుకోబోయేముందు - కాళ్ళు చేతులు కడుగుకొని, కళ్ళు తుడుచుకొని నీరు పుక్కిలించి పూసి తలపైన కాసిన్ని నీళ్ళు చిలకరించుకొని, ఏకాంతంలో కూర్చుని వ్రాయ వచ్చును. వ్రాయడం పూర్తయినాక ఆకాశానికి నమస్క రించి-"ఓం అలింగధా యక్షిణీ ఏకాంత మోహినీ - స్వీకురు స్వీకురు—కురు కురు మైత్రీం" అని 3 సార్లు మనసులో జపించి వానిని భద్రపరుచుకోవాలి. అలా సంవత్సరం అయ్యాక ఆ కాగితాలన్నిటినీ - నదిలోగానీ, ప్రవాహంలో గాని కలిపి వేయాలి. "ఓం అలింగధాయక్షిణీ—ఏకాంతమోహినీ స్వీకురు స్వీకురు — కురు కురు మైత్రీం" అని 108 సార్లు జపించాలి. యంత్రం సిద్ధించి తీరుతుందని పెద్దల వాక్కు.

## ప్రశ్న చక్రము

| | | | |
|---|---|---|---|
| | 12 | 7 | 33 |
| 27 | 60 | 30 | 16 |
| 14 | 3 | 56 | 4 |
| 8 | 6 | 5 | 2 |

తా॥ పృచ్ఛకుని, పై ప్రశ్న చక్రమునం దొక సంఖ్యను తాకమని చెప్పిన, వానివలన తాకఁబడిన సంఖ్యను రెండింట గుణించి మొత్తము చేసి దానికి 12 ను కూడా కలిపి, 7 చే భాగించి మిగిలిన సంఖ్యచేత ఫలమును జెప్పవలయును. ఎట్లనిన, 1-3 మిగిలితే ప్రయాసచే కార్యసిద్ధి యగును.

2-4 మిగిలితే అనాయాసముగ కార్యము సిద్ధించును.

5-6 మిగిలితే తక్షణమే కార్యమగును.

7 మిలిగితే కార్యహాని సంభవించును.



# ప్రశ్న ప్రకరణము

## 1. లగ్న నిర్ణయము

ప్రశ్నింప వచ్చిన వారిని 108 లోపల ఒక అంకెను చెప్పమని అడగాలి. ఉదాహరణకు '46' చెప్పాడను కోండి. అందులో తొమ్మిదిని-మేషరాశిగాను, తొమ్మిదిని వృషభ రాశిగానూ-అలా రాశికి తొమ్మిది చొప్పున పంచగా-అయిదు రాశులైంది (5 × 9 = 45) ఇంకా ఒకటి శేషముంది. ఆ ఒకటిని ఆరవ రాశిలో, అంటే, కన్యారాశిలో వేసుకోవాలి. ఆ లగ్నమే ప్రశ్నలగ్నంగా భావించాలి.

### లగ్నముచే ప్రశ్న తెలుసుకొనుట

ప్రశ్నలగ్నం మేషమైతే-ద్విపాద చింత. వృషభమైతే చతుష్పాత్ చింత. మిథునమైతే గర్భప్రశ్న. కటకం వ్యవహారప్రశ్న, సింహం రాజచింత. కన్య స్త్రీ ప్రశ్న. తుల ధాతు ప్రశ్న. వృశ్చికం రోగచింత. ధనుస్సు యాత్రాప్రశ్న. మకరం కలహచింత. కుంభం ధాన్యచింత. మీనం చోర ప్రశ్న- అని తెల్సుకోవాలి.

### సాధారణముగా ప్రశ్న ఫలితములు

ప్రశ్నలగ్నం మేషమైతే-వ్యవహారభయం-భూవిషయ కలహం-బంధు, లేదా, శత్రువులతో కలయిక - అని చెప్పాలి. వృషభమైతే :- పశుచింత, స్త్రీమూలక జీవనం, శుభఫలితము తెలియచేయాలి.

మిథునం :- మిత్రలాభం, మిత్రద్రోహం,బంధువైరం,భయం, ఉమ్మడివ్యాపార చింత.

కటకం :- దాయాద,బంధు స్త్రీ విషయకవ్యవహారం,బ్రాహ్మణ మూలక ధనవ్యయం.

సింహం :- ప్రభుత్వభయం, భూమూలక ద్రవ్యహాని-.

కన్య :- వ్యత్యస్థ నిర్ణయం-స్వకార్య ద్రోహం.

తుల :- భూమి, ఆభరణాదిచింత-స్త్రీ మూలక శుభం.

వృశ్చికం :- దుఃఖ, జీవనభయం, దేహ-మనోవ్యాధి

ధనుస్సు :- ధన, బంధు, మిత్రాదిచింత- శీఘ్రకార్యసిద్ధి.

మకరం :- జీవనభృతి గురించిన చింత, ద్రవ్యహాని, మనోవైకల్యం - వ్యాధి.

కుంభం :-యాత్రా,రోగ,చోరభయాదులు,దుర్వార్తాశ్రవణం.

మీనం :- పాడిపంటలూ, ధనధాన్యాలూ, పశు సంపదలూ యిత్యాదులు.

## దూరస్థల వాసుల నిమిత్తమైన ప్రశ్న

27 నక్షత్రములలో ఏదో ఒక నక్షత్రమును చెప్పమని అడిగి-ఆ తారను ఆరుద్రాదిగా ఎన్నవదో లెక్కగట్టి, 7 చేత భాగించగా-శేషం 1 వస్తే-దూరదేశంనుండి వార్తా గమనం. 2 అయితే దేశాంతరగతులు అక్కడే వున్నారు. 3 అయితే మార్గమధ్యంలోవున్నారు. 4 అయితే ఇంటికి చేరుకునే వుంటారని 5 వస్తే-ఇంకా దూరంగానే వున్నారని. 6వస్తేవ్యాధివలన బాధపడుతున్నారు. 7 (0) వస్తే కష్టమనీ చెప్పాలి.



## వివాహ ప్రశ్న - లగ్నం

ప్రశ్న కాలానికి లగ్నంలో రవి కుజ బుధులున్నా, వాళ్ళులగ్నాన్ని చూస్తున్నా స్త్రీ వైధవ్యము పొందును. ఆరూఢలగ్నంలో శని వుంటే దరిద్రాచారురాలూ - సంతాన వ్యయంకలదీ అవుతుంది. చంద్రుడుంటే దంపతులిద్దరికీవ్యయం చంద్ర గురు బుధులుంటే-దంపతులకు దీర్ఘాయువు.

## 2. లగ్న ద్వితీయ విషయము

ఆరూఢలగ్నానికి రెండవ రాశిలో బహుపుత్ర జననం. సూర్యశన్యంగారకులుంటే మానహాని,దరిద్రం. రాహువుంటే దుష్ప్రవర్తన. శుభగ్రహాలుంటే దీర్ఘాయువు, దీర్ఘసుమంగళి

## 3. లగ్నాత్ తృతీయ విషయము

ప్రశ్నలగ్నానికి 3వ యింట శని రాహువులుంటే-స్త్రీ గొడ్రాలవుతుంది. ఇతరగ్రహాలు ఏమి ఉన్నా కూడా సుఖ సౌభాగ్యాలు కలుగుతాయి.

## 4. లగ్నాత్ చతుర్థ విషయం

లగ్నాత్ 4వయింట సూర్యచంద్రులుంటేఆస్త్రీపాపిష్ఠిదయి వుంటుంది. శనివుంటే స్తనాలు లేనిదవుతుంది. రాహువుంటే సవతివస్తుంది. గురు బుధాంగారకులుంటే స్వల్పసౌఖ్యవంతురాలవుతుంది.

## 5. పంచమ గృహము

లగ్నాత్ 5 వ యింట శనివుంటే, ఆ స్త్రీ రోగిష్ఠి అవుతుంది. సూర్యచంద్రులుంటే గొడ్రాలవుతుంది. రాహువుంటే

త్వరలోనే మరణిస్తుంది. కుజుడుంటే పుత్రవ్యయం. బుధ గురు శుక్రులుంటే బహు పుత్రవతి అవుతుంది.

## 6. షష్ఠమ గృహం

6వయింట చంద్రుడుంటే స్త్రీ విధవరాలవుతుంది. బుధుడుంటే కలహాశాలి, శుక్రుడుంటే దీర్ఘసుమంగళి, ఇతర గ్రహాలుంటే సుఖ సౌభాగ్య పుత్రపౌత్రాభివృద్ధి కలదీ అవుతుంది.

## 7. సప్తమ గృహం

7వయింట శనికాని, రాహువుకాని వుంటే-స్త్రీ త్వరలోనే వితంతురాలవుతుంది. సూర్యుడుంటే రోగిష్టిదీ, కుజుడుంటే పరపురుష గామిని, చంద్రుడుంటే జ్వరపీడితురాలూ అవుతుంది. బుధ గురువులుంటే విశేష సంపద గలదీ, శుక్రుడుంటే-సుమంగళిగా మృతిచెందేది అవుతుంది.

## 8. అష్టమ గృహం

8వ యింట-భృగు, జీవ, రాహు, చంద్రులుండినచో-ఆ స్త్రీ శీఘ్రముగా మరణించును. శనిగాని బుధుడుగాని వుంటే-సంపన్నురాలవుతుంది. రవి, కుజులుంటే పునర్వివాహమో, వైధవ్యమో పొందుతుంది.

## 9. నవమ గృహము

9వ యింట బుధుడుంటే-ఆవధువుఆరోగ్యవంతురాలు, గురు, చంద్రుయింటే బహు పుత్రవతి - ఇతర గ్రహాలుంటే గొడ్రాలూ అవుతారు.



## 10. దశమ గృహము

ప్రశ్న లగ్నాత్ పదవయింట – చంద్రుడున్న 'స్త్రీ' గొడ్రాలగును. శుక్రుడున్న జారిణి యగును. శని కుజులున్న వితంతు వగును. గురువుంటే దరిద్రురాలవుతుంది. రవి, బుధులుంటే మాత్రం సర్వత్రా శుభం పొందుతుంది.

## 11. ఏకాదశ గృహం

11 వ యింట- ఏ గ్రహం వున్నప్పటికీ కూడాశుభమే జరుగుతుంది.

## 12. ద్వాదశ గృహం

12 వ యింట చంద్రుడుంటే వధువుకు మరణం. శన్యంగారకులుంటేగురువుంటేధనధాన్యవృద్ధి, రాహుసూర్యులవలన గొడ్రాలు, శుక్రుడుంటే సౌఖ్యవంతురాలూ అని గుర్తించాలి

## మనవి

మొత్తం పన్నెండు భావాలనూ అధ్యయనంచేసి-శుభాశుభాధిక్యతను నిర్ణయించి ఫలితం చెప్పాలే గాని - ఏదో ఒక భావంలోని గ్రహారీత్యా అశుభాలని చెప్పి-కాబోయేకళ్యాణాలను కాలరాయవద్దు సుమా!

## లగ్నమును పెట్టి పృచ్ఛకుని తలంపు నెరవేరునో లేదో తెలుసుకొనుట

ముందుగా ప్రశ్న లగ్నమును గణించాలి. ఆ ప్రశ్న కాలలగ్నం మకర, కటక, వృశ్చికాలల్లో ఒకటయినట్లయితే-

తలచినపని జరగదని తెలుసుకోవాలి. మేష సింహ ధనూరాశులలో ఒకటైతే పని ఆలస్యంగా జరుగుతుందని గుర్తించాలి. అదే విధంగా-తులా కుంభ వృషభ లగ్నాలలో ఒకటయితే తలచిన కార్యం జరుగుతుందనీ ఆ ప్రశ్న కాల లగ్నం, మీన, మిథున, కన్యా రాశులలో ఒకటయితే-ఆ పని చాలాశీఘ్రంగా నెరవేరుతుందనీ నిర్ధారించుకోవాలి అనంతరం లగ్నాత్తూ గ్రహస్థానాలని గుర్తించి, తరువాతనే ఫలితాలను చెప్పాలి.

## ఆయా లగ్న గత గ్రహరీత్యా కార్యసాఫల్యము

1. ప్రశ్న లగ్నంలో రాహ్వంగారకులుండి, 1-4-5-7-9-10 స్థానాలలో ఎక్కడైనా శని వుండి, గురు శుక్ర చంద్రులలో ఎవరైనా వ్యయమందున్నట్లయితే పని అస్సలు జరగదు.

2. లగ్నాధిపతి కేంద్ర స్థానగతుడై గాని, కేవల దశమస్థానగతుడై గాని-శుక్రునిచే చూడబడుతూంటే కార్యము తప్పక సిద్ధించును.

3. ప్రశ్నలగ్నాధిపతి ఏకాదశమందుండి, దశమాధిపతి కేంద్రగతుడై గురువీక్షణం కలిగివుంటే పని త్వరలోనే అవుతుంది.

4. లగ్నాన్ని లగ్నాధిపతీ-దశమాన్ని దశమాధిపతి సంపూర్ణంగా చూస్తూవుంటే శీఘ్రమే కార్యసిద్ధి.

5. లేదా—లగ్నాధిపతి దశమాధిపతినీ—దశమాధిపతి లగ్నాధిపతినీ పూర్ణ! దృష్టులతో చూచుకుంటూన్నట్లయినా కూడా శీఘ్రమే కార్యం సిద్ధిస్తుంది.



## కార్యసిద్ధీ కాల నిర్ణయము

1. ప్రశ్నలగ్నంసింహమై, ఆసింహంలోశుక్రుడుండి, సూర్యుడు వృషభంలోవుంటే 24 గంటలలో పని పూర్తికాగలదు.

2 లగ్నంకటకమైతే,తత్కేంద్రకోణాలలోచంద్రుడుండి-కుజుని చేత చూడబడుతూవుంటే, రెండ్రోజులలో పని జరుగుతుంది.

3 ప్రశ్నలగ్నం మేషమై, కుజుడు కుంభంలో వుండి, చంద్ర వీక్షణాన్ని పొందుతూంటే 3 రోజులలో పని తెములుతుంది.

4. ప్రశ్నలగ్నం వృశ్చికమై, కుజుడు కన్యలో వుండి, చంద్ర వీక్షణాల్ని పొందుతూంటేకూడా 3రోజులలో పనిముగుస్తుంది.

5. లగ్నం మిథునమై-బుధుడు మిథున కన్యలలో ఒకదానిలో వుండి-శుక్రుడి చేత చూడబడుతూంటే 5 రోజులలో పని పరిసమాప్తమవుతుంది.

6. లగ్నం కన్యయై—బుధుడు మిథున కన్యలలో ఒక దానిలో వుండి-శుక్రదృష్టిని పొందుతూంటే కూడా, 5 రోజులలో పని అయిపోతుంది.

7. లగ్నం ధనుస్సయ్యి, గురుడు మకరంలో వుండి సూర్య
దృష్టిని పొందుతూంటే 9 రోజులలో కార్యసాఫల్యం.
8. మీనం లగ్నమై, గురుడు మేష గతుడై, రవి దృష్టిని
పొందుతూన్నా కూడా 9 రోజులలో పని పూర్తి కాగలదు.
9. లగ్నం వృషభమై, శుక్రుడు కుంభంలోవుండి, బుధదృష్టిని
పొందుతుంటే పన్నెండు రోజులలో పని జరుగుతుంది.
10. లేదా, తులా లగ్నమై, శుక్రుడు కటకంలో వుండి-బుధ

దృష్టిని పొందుతున్నా కూడా 12 రోజులలో పని తెమిలి పోతుంది.

11. లగ్నం మకరమై-వృశ్చికంలో గాని, మీనంలో గాని మిథునంలోగాని! శనివుండి-శుక్రదృష్టిని కలిగివుంటే-పని 13 రోజులలో పరిసమాప్తమవుతుంది.

12. కుంభ లగ్నమై-ధనూ మేష కటకాలలో శనివుండి శుక్ర దృష్టిని పొందినా కూడా-13 రోజులలో పని ముగుస్తుంది.

## సంఖ్యా స్పర్శ ప్రశ్న

| | | |
|---|---|---|
| 3 | 2 | 1 |
| 4 | 5 | 6 |
| 9 | 8 | 7 |

ప్రశ్నించేందుకు వచ్చిన వాళ్ళని-ఈ ప్రక్కనిచ్చిన చక్రంలో ఏదో ఒక అంకె పై తమ కుడిచేతి నడిమి వ్రేలిని వుంచమని చెప్పి-ఆ విధంగా-వారే అంకెపై వ్రేలుం చుతారో దానినిబట్టి-ఈ దిగువ ఫలాలను చెప్పవలెను.

1 ని తాకినచో-శీఘ్రమే కార్యసిద్ధి

2 ,, ,, - కార్యముఫలించదు

3 ,, ,, - కార్యము తప్పక సిద్ధించును.

4 ,, ,, - కార్యముసిద్ధించును

5 శీఘ్రమే కార్యమగును.

6 కార్యము సిద్ధించును.

7 తప్పకండా పని అవుతుంది

8 పని జరగదు.

తాకినఅంకె9అయినచో అతిత్వరలో నేకార్యసిద్ధిని చెప్పవలెను.



## మరి రెండు ప్రశ్నా చక్రములు

| | | | |
|---|---|---|---|
| ౯ | ౧౬ | ౫ | ౪ |
| ౭ | ౨ | ౧౧ | ౧౪ |
| ౧౨ | 3 | ౮ | ౧ |
| ౬ | 3 | ౧౦ | ౧౫ |

| | | | |
|---|---|---|---|
| శ్రీరామ | శ్రీసీత | లక్ష్మణ | విభీషణ |
| కుంభకర్ణ | రావణ | అంగద | సుగ్రీవ |
| వాలి | జాంబవన్ | హనుమ | కైక |
| కౌసల్య | శూర్పణఖ | భరత | గుహుడు |

పై మాదిరి-రెండు చక్రాలనూ కూడా ప్రశ్నా శాస్త్రంలో ఉపయోగిస్తుంటారు. తలచిన పని అవుతుందో లేదో తెలుసు కోవాలంటే-ఆ సంఖ్యాచక్రంలో అంకెలు గాని-ఈ శ్రీనామ చక్రంలో అక్షరాలుగాని - తెలియని (5 నుంచి 9సం॥ మధ్య వయసుగల) బాలుణ్ణిగాని, బాలికను గాని నియోగించి – ఈ చక్రంలోగాని, ఆ చక్రంలోగాని-ఏదో ఒక అంకెనో, పేరునో తాకమనాలి. ఆ విధంగా ఆ బాలబాలకలు తాకినది. సంఖ్యయైనా-పేరైనా ఫలితాలీ దిగువ విధంగా వుంటాయి.

| తాకిన సంఖ్య | లేదా, | తాకిన పేరు | — దాని ఫలితము |
|---|---|---|---|
| 1 | – | శ్రీరామ | – స్థాన భ్రంశం |
| 2 | – | శ్రీ సీత | – దుఃఖ ప్రాప్తి |

| తాకిన సంఖ్య | లేదా, | తాకిన పేరు | దాని ఫలితము |
|---|---|---|---|
| 3 | — | లక్ష్మణ | — కార్యసిద్ధి |
| 4 | — | విభీషణ | — సర్వస్వలాభం |
| 5 | — | కుంభకర్ణ | — సర్వనాశనం |
| 6 | — | రావణ | — కులహాని |
| 7 | — | అంగద | — తప్పకండా కార్యసిద్ధి |
| 8 | — | సుగ్రీవ | — బంధు దర్శనం |
| 9 | — | వాలి | — శుభం ... |
| 10 | — | జాంబవన్ | — ఆయుర్వృద్ధి |
| 11 | — | హనుమ | — ఆనందం |
| 12 | — | కైక | — కార్య నాశనం |
| 13 | — | కౌసల్య | — కార్య సిద్ధి |
| 14 | — | శూర్పణఖ | — భయభ్రాంతులు |
| 15 | — | భరత | -- కార్యసిద్ధి |
| 16 | -- | గుహుడు | -- ప్రీతి, సంతోషం |

## అథ గర్భ ప్రశ్నా ఫల నిరూపణం

1. గర్భప్రశ్నలయందు-ఆ ప్రశ్న లగ్నాధిపతి శుభుడై లగ్న మందుండినన్నూ, లగ్నమును చూచుచున్ననూ, గర్భమునకు క్షేమమగును.

2. లగ్నాధిపతి క్రూరుడై, లగ్నమందున్ననూ - లగ్నమును చూచుచున్ననూ-గర్భము నిలుచుట కష్టము.



## గర్భగత - శేష మాస నిరూపణం

1. ప్రశ్నలగ్నమును పదిభాగలు చేసి-అందు గతించిన భాగలు గడచిన నెలలుగానూ, శేషభాగ లన్నిమాసములలో గర్భము ఫలించునని తెలుసుకోవాలి.

2. ప్రశ్న లగ్నమునకు శుక్రుడెన్నవరాశిలో వుండునో-అన్ని మాసములు గతించినట్లు గుర్తించాలి.

## గర్భధారణ - ప్రసవల - నిర్ణయములు

ప్రశ్నలగ్నము నుంచి పంచమ స్థానమునకు శుక్రుడెప్పటికి వచ్చునో అప్పటికి గర్భధారణమును చెప్పవలెను అట్లే ప్రసవమునూ చెప్పవలెను.

## స్త్రీ - పురుషాది జ్ఞానము

1. శని సమరాశియందు గాని, సమనవాంశ యందు గాని యున్నచో పుత్రికాప్రదాతగా గుర్తించాలి.

2 శని విషమరాశిలోగాని, విషమనవాంశలో గాని వుంటే-పుత్ర ప్రదుడౌతాడు.

3. శుక్ర చంద్రాంగారకులు సమరాశిలోగాని, సమనవాంశలోగానివుంటే కన్యాప్రదులౌతారు.

4. రవి గురులు విషమరాశిలోగాని, విషమ నవాంశలో గాని వుంటే పుత్ర ప్రదులౌతారు.

## మాతాంతర జ్ఞానము

1. ప్రశ్నాలగ్నానికి-9-7-5-3 స్థానాలలో రవికుజ గురులుంటే గర్భమందున్నది పురుష శిసువుగా భావించాలి.

2. ప్రశ్నాలగ్నానికి-2-4-8-6 స్థానాలలో చంద్రశుక్రులుంటే గర్భమందున్నది. స్త్రీ శిశువుగా గుర్తించాలి.

3. ప్రశ్నలగ్నాత్-2-4-8-6 స్థానాలలో శని బుధులుంటే - గర్భస్థమైనది నపుంసక శిశువుగా తెల్సుకోవాలి.

4. ప్రశ్నలగ్నం ద్విస్వభావ లగ్నమైనా—లగ్న చతుర్థంలో రెండు గ్రహాలుండినా గర్భంలో ఇద్దరు శిశువు లున్నట్లుగా తెల్సుకోవాలి.

## ప్రసవకాలం చేరువలో వుండగా

## స్త్రీ, పురుషశిశుజ్ఞాన విచక్షణం

1. గర్భిణీస్త్రీనామసంఖ్యను మూడింట గుణించి, అందులో తిథి సంఖ్యను కలిపి ఎనిమిదిచే భాగించగా- శేషం 2, 4. 6 అయితే స్త్రీ శిశువనీ-1,3.5,7 అయితే పురుషశిశువనీ తెల్సుకోవాలి. నిశ్శేషమైతే గర్భం ప్రమాదభరితంగా గుర్తించాలి.

2. గర్భిణీ స్త్రీ యొక్క నామాక్షరాలను 7 తో గుణించి తత్కాల తిథీ సంఖ్యతో కలిపి 9 చేత భాగించగా 2-4-6-8 శేషమైతే స్త్రీ శిశువు. 1-3-5-7-9- మైతే పురుష శిశువుగానూ భావించాలి.

3. గర్భిణీ నామాక్షరాల సంఖ్యను—ఆ సమయపు తిధి వార నక్షత్ర సంఖ్యలను కూడా కలిపి-7 తో భాగించగా, శేషం 1-3-5-7 వస్తే పురుష శిశుజననమనీ, 2-4.6-8 వస్తే స్త్రీ శిశు జననమనీ గుర్తించాలి.

## యాత్రా [ప్రయాణ] ప్రశ్న

1. ప్రశ్న లగ్నం చరలగ్నమైతే-సుఖ, శుభ ప్రయాణం
2. లగ్నం స్థిరమైతే - యాత్రావరోధం



3. ద్విస్వభావ లగ్నమైతే-మిశ్రమఫలం కలుగుతుంది.
4. లగ్నాధిపతీ, దశమాధిపతీ-లగ్నంలో గాని, 4-7-10-11 స్థానాలలో గాని వుంటే విశేషఫలములు కలుగుతాయి.
5. ద్వితీయం స్థిరలగ్నమైతే ధనప్రాప్తి
6. లగ్న చతుర్థం స్థిరలగ్నమైతే సుఖ సంపత్తులు.
7. లగ్నం శుభ రాశి అయితే-దేహసౌఖ్యం, శుభరీత్యా సుఖం ధనలాభం. కార్యసిద్ధి
8. లగ్నాధిపతి సప్తమంలోవుండగా ప్రయాణమైతే అశుభం.
9. లగ్నాత్ సప్తమాధిపతి లగ్నంలో వుండగా చేసే ప్రయాణం హానికరం.
10. కేంద్రాలలో శుభగ్రహాలుంటే కార్యసిద్ధి కలుగుతుంది.
11. లగ్నాత్ 2-3 గృహాల్లో శుభులుంటే యాత్రలో కన్యా లాభం, లేదా, బంధుసహాయం.
12. లగ్నాత్ 2ట క్రూరగ్రహం వుంటే ధనహాని,
13. లగ్నాత్ 3ట క్రూరగ్రహముంటే - నాశన హేతువవుతుంది.
14. లగ్నాత్ 4ట శుభగ్రహాలుంటే-శుభాలు జరుగుతాయి.
15. లగ్నాత్ 4ట పాప గ్రహముంటే - మార్గమధ్యం నుంచే వెనుదిరిగి రావలసి వుంటుంది.
16. పంచమంలో శుభగ్రహాలుండగా ప్రయాణం కావడం వలన మిత్రలాభం కలుగుతుంది.
17. శుభగ్రహాలు 7 ట వుంటే - ప్రయాణంలో ధన ప్రాప్తి

18. ఆరింట పాపగ్రహంవుంటే-ప్రయాణం వలన నాశనం.
19. సప్తమంలో పాపగ్రహాలుంటే కార్యసాధనం.
20. నవమగృహం గత శుభగ్రహం వలన క్షేమం, లేదా, ఆయుష్షు, లేదా, ఆస్తిలాభం.
21. దశమగృహంలో శుభగ్రహాలవలన సత్కార్యాచరణం.
22. దశమగృహంలో పాపగ్రహాలుంటే ప్రయాణం సాగదు.
23. శుభులు 11ట వుంటే- ప్రయాణం వలన సంపూర్ణ ఫలం లభిస్తుంది.
24. పాపులు 11ట వుంటే-నాశనం సంభవిస్తుంది.
25. మొత్తంమీద-2-6-8-12 - స్థానములలో గ్రహములుండుట ప్రయాణమునకు మంచిది కాదు
26. లగ్నాత్-6-8-12-స్థానాలలో చంద్రుడుండి, శుభగ్రహవీక్షణం లేకపోతే, ప్రయాణం జరగదు.
27. చంద్రుడికి శుభవీక్షణం కలిగినా కూడా-1.8-స్థానాలలో క్రూరగ్రహముంటే-ప్రయాణం హాని కలిగిస్తుంది.
28. లగ్నంలో ఒక శుభగ్రహముంటే అర్థలాభం.
29. ఒకటికి మించిన శుభగ్రహాలుంటే-అనేకానేక లాభాలు కలుగుతాయి.

## ప్రయాణమునకు-ఛాయా శకున నిర్ణయము

ప్రయాణీకుడు, తన నీడను, తన పాదాలతో కొలుచుకుని, ఆపాదసంఖ్యను 3 తో గుణించి-లబ్ధానికి 13కలిపి, మొత్తాన్ని 8 తో భాగించగా శేషం -



| | |
|---|---|
| 1 మిగిలితే - ధనలాభం | 5 మిగిలితే - శుభము |
| 2 మిగిలితే - దననష్టం | 6 మిగిలితే - శుభము |
| 3 ,, - హాని | 7 మిగిలితే - అశుభము |
| 4 ,, - కీడు | 8 మిగిలితే - ప్రాణహాని |

## వెళ్ళిన వాళ్ళెప్పుడొస్తారోననే ప్రశ్నకు జవాబు

1. ప్రశ్నలగ్న చక్రంలో-కుజుడు నుంచి 5-9 స్థానాలలో శని గురు బుధ శుక్రులు కలసి గాని, విడి విడిగా గాని వుండినా - సూర్యాత్ 5-9 స్థానాలలో చంద్రుడుండినా, వెళ్ళినవాడు తిరిగి రాడని తెలుసుకోవాలి.
2. లగ్నాత్ 7 ట చంద్రుడుంటే వెళ్ళినవారు మార్గమధ్యంలో వున్నట్లుగా గుర్తించాలి. ఈ లగ్నాత్ సప్తమ స్థానం, సూర్యాత్ 5-9 స్థానాలలో ఒకటయితే ఏమిటో అనుభవజ్ఞుల ద్వారానూ, పరిశీలన ద్వారానూ దృఢంగా తెలుసుకుంటేనే తప్ప ఈ పుస్తకం చదివేసి చకచకా జవాబులు చెప్పేయకూడదు సుమా! ఇది మీకు శాస్త్ర పరిచయం మాత్రమే మొత్తం శాస్త్రం తెల్సుకోడానికి జీవితాలే చాలక పోతూంటే - ఇంకీ పుస్తకమెంత?
3. చంద్రుడు మార్గనాథుడితో కలిసి గాని, చూడబడుతూ గాని వుంటే వెళ్ళినవాడు తప్పక తిరిగివస్తాడని తెల్సుకోవాలి.

## గ్రంథాంతర విషయాలు

1. లగ్న చక్రంలో అన్నింటికన్నా ఏ గ్రహం బలంగావుందో చూసుకోవాలి. ఆ గ్రహం లగ్నాత్ ఎన్నవస్థానంలో వుందో

చూసి దానినిబట్టి ఆ గ్రహ గమన సంఖ్యాపరంగా సమయం చెప్పాలి. ఉదాహరణకి-చంద్రుడు బలిష్ఠుడై లగ్నాత్ సప్త మంలో ఉన్నాడనుకోండి-చంద్రగమనం-దినసరిగమనం కదా! కాబట్టి 7 దినాల్లో వస్తాడని చెప్పాలన్నమాట. బలవంతమైన గ్రహంలగ్నంలో నేవుందనుకోండి, గమనకాలం × 1 = వెళ్ళిన వాళ్ళు తిరిగివచ్చేగడువు అనిఅర్థంచేసుకోవాలి. ఉదాహరణకి బలిష్ఠగ్రహం సూర్యుడనుకుందాం-ప్రశ్న లగ్నంలో-సూర్య డుంటే-1 నెలలో తిరిగి వస్తారని చెప్పాలి. ఆ రవి 2ట వుంటే 2 నెలలని చెప్పాలి. ఇది కొంచెం గజిబిజిగా అనిపించినప్పటికీ, పరదేశగతుల విషయంలో ఈఫలితాలు జరిగినట్లుగా పెద్దలు చెబుతూంటారు.

2. మొత్తంమీద-బలవద్గ్రహమేదైనా, అదిలగ్నంలో వుంటే యాత్రీకులు మరలి రాక-దిగువ లెక్కన వుంటుంది.

1. సూర్యుడైతే-1 నెల 2, చంద్రుడైతే-1 రోజు3. కుజుడైతే ఎనిమిది నెలలు. 4. బుధుడు లగ్నంలో వుంటే - ఒక నెల

5. గురుడుంటే-1 సం॥రం.

3. రాహు కేతులు శుక్రులలో ఎవరున్నా-6 నెలలువ్యవధిగా తెలుసుకోవాలని మరికొందరి మతం.

## పిడికిలిలో యేముందో చెప్పాట

1. ప్రశ్నలగ్నము మేషమైతే కొంచెం ఎర్రనిదీ, వృషభమైతే తెల్లనిదీ,మిధునమైతే ఆకుపచ్చది,కటకమైతే తెలుపు + ఎరుపు కలగలుపైనది, సింహమైతే నలుపు + ఎరుపు కలగలుపుది,



కన్యయైతే అనేక రంగులతో కూడినదీ, తులయైతే నల్లనిదీ, వృశ్చికమైతే గోరోచనం రంగునీ, ధనుసయితే పింగళవర్ణము కలదీ, మకరమైతే చాలా రంగులు కలిగిందీ, కుంభమైతే పాండురవర్ణంగలదీ, మీనమైతే మలినమైనదీ-అయిన పదార్థం ఆపిడికిట్లో (రహస్థలంలో) ఉందని తెల్సుకోవాలి.

2. ప్రశ్నలగ్నంలో చంద్రుడైనా శుక్రుడైనా వుంటే-ఆవస్తువు వెండిదై వుంటుంది బుధుడుంటే బంగారం, గురుడుంటే రత్న సహితమైన బంగారం, సూర్యుడుంటే ముత్యం, కుజుడుంటే రత్నం, శనివుంటే యినుము, రాహు కేతువు లుంటే ఎము కలూ—వుండి వుంటాయని గ్రహించాలి.

3. అనంతరం-లగ్నాన్నీ, గ్రహాల్నీ-అవతల వ్యక్తుల్నీ అన్నిటినీ గుణించుకొని ఆ పదార్థమేదో తెల్సుకోవాలి.

## భోజన ప్రశ్న

1. ప్రశ్న లగ్నంలోనూ, 11 టా శుభ గ్రహాలున్నా, లేదా, ఆరెండుస్థానాలకూ శుభగ్రహవీక్షణం కలిగినా మంచి భోజనం కలుగుతుంది.

2. లగ్నంలో శనిగాని రాహువుగానివుండి—వాళ్ళకి రవి యుతి గాని, దృష్టిగాని సంభవిస్తే-ఆరోజుకు అన్నం లభించనీయదు.

3. లగ్నంలో సూర్యుడున్నా, సూర్యదృష్టి సోకినా-ఒకపూట వుపవాసం, రెండోపూట రసహీనమైన అన్నం.

4. చతుర్థంలో కుజుడుంటే చల్లారినభోజనం కలుగుతుంది.

5. చంద్రుడు 10 ట వుంటే వేడి అన్నం లభిస్తుంది.

6. శుక్రుడు 4 ట వుంటే నేతితో కూడిన భోజనం సిద్ధిస్తుంది.

7. శని 4 ట వుంటే నూనెతో కూడిన భోజనం దొరుకుతుంది

8. నీచంగత గ్రహాలు 4 ట వుంటే—నిషిద్ధాహారం, రుచిరహిత పదార్థాలూ, సరిగా ఉడకని ఆహారం సిద్ధిస్తుంది.

9. లగ్నంలో సూర్యాధిగ్రహాలు బలయుక్తమై వుంటే రాజ గృహంలో ఆహారం లభిస్తుంది.

10. చతుర్థాధిపతి బలవంతుడై చతుర్థంలో వుంటే మంచి భోజనం కలుగుతుంది.

11. చతుర్థం చరరాశియైతే ఎక్కువసార్లు, స్థిరమైతే ఒక సారి భోజనం దొరుకుతుంది.

12. శుభదృష్టి, యుతులనుపొందిన గ్రహం లగ్నంలో వుంటే స్వగృహంలోనే భోజనమవుతుంది.

13 ఇల్లే గ్రహముల యొక్క రసాధిపత్యము ననుసరించి — ఆయా రసయుక్త భోజనాలు లభిస్తాయని తెల్సుకోవాలి.

## వినిన వార్తలో సత్యాసత్యములు

వార్తవినిన—వార (ఆదివారం నుంచి) సంఖ్యనూ, అశ్వన్యాదిగా అప్పటి నక్షత్ర సంఖ్యనూ, విష్కంభాదిగా యోగ సంఖ్యనూ—ఈమూడింటినీకలిపి ఆనాటి తిథి సంఖ్యతో గుణించి 4 చేత భాగించగా-శేషం 1 కాని 3 కాని వస్తే-ఆవార్త సత్యమేననీ - శేషం 2 కాని, 4 కాని వస్తే వార్త అసత్యమనీ తెల్సుకోవాలి.



## సంవత్సర ఫలం

ఉగాదినాటి తిథి వార నక్షత్రయోగకరణాలను కలిపి, 7తో భాగించగా శేషం 1వస్తేధనలాభం, 2వస్తే మనోవ్యధ, 3 అయితే రాజగౌరవం, 4 కలహం, 5. ఆభరణ ప్రాప్తి 6. అనారోగ్యం, 7. ఆయుష్షు-అని సంవత్సర ఫలితాలుచెప్పాలి.

## మాస ఫలం

శుక్ల పాడ్యమి నాటినక్షత్రం మొదలు జన్మనక్షత్రం దాకా లెక్కపెట్టి 9తో భాగించండి. శేషం 1 వస్తే సత్పథ ప్రాప్తి, 2 వస్తే మంచిభోజనం, 3అయితే శరీరతాపం, 4వస్తే శౌర్య ప్రదర్శనం, 5 అయితే విద్యాప్రాప్తి, 6అయితే వస్త్రలబ్ధి. 7 వస్తే దుఃఖం, 8. పుణ్యం, 9. అదృష్ట కారకమనీ గ్రహించాలి.

## గుర్తించాల్సిన విషయాలు-పంచవార ఫలాలు

1. చైత్రాదిగా ఏ నెలలోనైనా సరే 5 ఆదివారాలు వస్తే దుర్భిక్షం, భయం.
2. సోమవారాలు 5 వస్తే ధనధాన్యసమృద్ధి, సుఖం
3. మంగళవారాలు 5 వస్తే - రక్తపాతం
4. బుధవారాలు 5 వస్తే సుభిక్షం. సుఖం.
5. గురువారాలు 5 వస్తే ప్రజావృద్ధి సుఖసౌఖ్యాలు.
6. అయిదు శుక్రవారాలు వస్తే ప్రజావృద్ధి, సుభిక్షం.
7. అయిదు శనివారాలు వస్తే దేశం కల్లోలం. దహనాదికాండలు.

## పంచవార ఫలాలకు విశేష ఫలం

పుష్య మాసంలో 5 శనివారాలు, మాఘమాసంలో 5 ఆదివారాలు, ఫాల్గుణంలో 5 మంగళవారాలూవస్తే భూమికి నాశనం, ఒకే సంవత్సరంలో పై మూడు మాసాలలోనూ ఆ విధంగా పంచవారాలు రావడంవలన ప్రజానాశనం.

## శుభాశుభ ప్రశ్న చక్రము

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 111 | 211 | 131 | 231 | 311 | 331 | 411 | 431 |
| 112 | 212 | 132 | 322 | 312 | 33[illegible] | 412 | 432 |
| 113 | 213 | 133 | 233 | 313 | 333 | 413 | 433 |
| 114 | 214 | 134 | 234 | 314 | 334 | 414 | 434 |
| 121 | 221 | 141 | 241 | 321 | 341 | 421 | 441 |
| 122 | 222 | 142 | 242 | 322 | 342 | 422 | 442 |
| 123 | 223 | 143 | 243 | 323 | 343 | 423 | 443 |
| 124 | 224 | 144 | 244 | 324 | 444 | 424 | 444 |

ప్రశ్న వేయుటకు వచ్చిన వారిని పై చక్రములో ఏదో ఒక అంకెను తాకమని చెప్పాలి. వారు తాకిన అంకెను బట్టి ఈ ప్రక్క పేజీలలోని ఫలితములను చెప్పాలి.



## తాకిన సంఖ్యకు ఫలములు

111 శుభం, లాభం, సంతోషం
112 కార్యం కాజాలదు.
113 పుత్రలాభం, ధనలాభం, శుభం
114 ఇంట్లోనే పూజించుకోండి. పర స్థలానికి వెళ్ళవద్దు.
121 బంధుదర్శనం, లాభం, పుత్ర సౌఖ్యం
122 లాభం సౌఖ్యం, స్నేహితుల వల్ల మేలు.
123 తలచిన కార్యం కాజాలదు.
124 స్వజన దర్శనం, చింతవద్దు
211 ఈ యోచన మంచిది. కార్యమగును.
212 ఇష్ట దైవాన్ని పూజించిన కార్యమగును.
213 ఆత్మచింతన వలన కార్యము అగును.
214 దూరపు ఆలోచనచేస్తే లాభం కలదు. సందేహము లేదు.
221 మూడు సంవత్సరాలు కష్టము తరువాత కార్యమగును
222 ఈ ప్రశ్నవలన సుఖములేదు.
223 ఆలోచలవల్ల మేలు జరగదు. నష్టం కలుగును.
224 ఈ ప్రశ్న మంచిది కాదు.
131 దురాశ వద్దు. కార్యం కాదు.
132 ఈకార్యంకాదు. వేరేతలంపు వద్దు.
133 ఈతలంపు మంచిది. సుఖమే వుంటుంది.
134 ఈ తలంపు మంచిది సుఖం.
141 ఇక మీ సమస్త పీడలునూ తొలగును మంచిదగును.
142 ఈతలంపు వలన బహు లాభం కలదు.
143 ఈతలంపు జాలమగును.
144 ఈ ప్రశ్న మంచిది. లాభం
231 ఈ ప్రశ్న మంచిది కాదు.
232 ఈ తలచిన కార్యం కష్టము. కార్యం కాదు.
233 ఈ ప్రశ్నవలన లాభంకలదు
234 ఈ ప్రశ్న శుభము కలుగును
241 ఈ ప్రశ్న ఆలస్యముగానగును
242 ఈ ప్రశ్నకు పరులవలన పరదేశమువలనజయముగలుగును.
243 ఈ ప్రశ్న కష్టం. కానేరదు.
244 ఈ ప్రశ్న వలన సుఖముకలదు.
311 ఈ ప్రశ్న లాభ సౌఖ్యములు
312 ఈ ప్రశ్నచే మనోరథ సిద్ధియగును.

313 ఈ ప్రశ్న మంచిది. మేలు కలుగును.

314 ఈప్రశ్న ఆలస్యముగానగును.

321 ఈ ప్రశ్న వలన రాజభయం కలుగును.

322 ఈ తలచిన ప్రశ్న నిలకడగా నగును.

324 ఈప్రశ్న రాజువలన సౌఖ్యం కలదు.

331 యీప్రశ్న శీఘ్రముగానగును.

332 ఈ ప్రశ్న మంచిది. శీఘ్రముగా నగును.

333 ఈ ప్రశ్న మేలు శుభమగును.

341 ఈప్రశ్న అగును. వేగిరపడ వద్దు.

341 ఈ ప్రశ్న మంచిది. మేలు కలుగును.

343 ఈప్రశ్నవలన కుటుంబచింత, సౌఖ్యం సుజనదర్శనంఅగును.

344 యీ ప్రశ్నవలన మేలు కలుగును.

411 మూడు సంవత్సరములు కష్టం అతర్వాత సుఖం కలదు.

412 ఈచింతదైవమువల్ల నగును.

413 ఈప్రశ్నవలనలాభంకలుగును

414 ఈ ప్రశ్నవల్ల మేలు, లాభమును, జయము కలుగును.

421 ఈ కార్యం ఆలస్యమగును.

422 ఈ ప్రశ్న వలన రాజభయం, శత్రువులు చెడుదురు. కార్య సిద్ధియగును.

423 ఈప్రశ్నమంచిదిలాభంకలదు.

424 యీప్రశ్నఆలస్యముగానగును.

431 యీ ప్రశ్నమహామేలు. శుభం లాభం కలుగును.

432 యీ ప్రశ్న వలన శుభం, లాభం కలదు

432 యీ ప్రశ్న ఒకమనిషిమూలముగానగును జయముకలదు.

443 యీప్రశ్నవలన లాభంగలదు.

441 యీ కార్యం జరిగదు

442 యీ ప్రశ్నవలన కార్యం శీఘ్రంగా నగును.

443 యీ కార్యం నష్టి. మేలులేదు.

444 యీప్రశ్నవలన మేలుకలదు. లాభం కలుగును.

—/ (0) /—



# చోర ప్రశ్న

1. శ్లో॥ శనిర్వా భూమిజోవాపి ప్రశ్నలగ్నాధి పస్స్వయం
తదాచోర హృతద్రవ్య ప్రశ్నమిత్యేవ నిర్దిశేత్ ॥

భావం॥ శని, కుజులలో యెవరైనా ప్రశ్న లగ్నాధిపతులై వున్నట్లయితే - దొంగిలించబడిన సొమ్ము గురించిన ప్రశ్నగా తెలుసుకోవాలి.

2. ప్రశ్నలగ్నాధిపతి 3-6-8-12 స్థానాలలో వున్నట్లయితే అది చోరప్రశ్నగా గుర్తించాలి.

3. ఆరూఢలగ్నానికి సప్తమస్థానాధిపతి శని-కుజులలో ఒకరై యుండి ఆశని కుజులు 6-3-8-12 స్థానాలలో వున్నట్లయితే, అది చోరప్రశ్నగా అర్థం చేసుకోవాలి.

4. ఆరూఢలగ్నం కుజ బుధ క్షేత్రాలలో ఒకటయి వున్నా-లేదా ఆరూఢలగ్నంలో కుజ బుధులెవరయినావున్నా 12సం॥ల లోపు వయసుగలవారిచే చౌర్యం జరిగినట్లుగా తెలియాలి.

5. ఆరూఢ లగ్నంలో శుక్ర చంద్రులుంటే మధ్య వయస్కులచే చౌర్యం జరపబడినట్లు భావించాలి.

6. ప్రశ్నలగ్నం-శని సూర్యగురు రాహువుల క్షేత్రమైనా - లేక-లగ్నంలో ఆగ్రహాలున్నా -50 సం॥పై బడ్డవారిచే దొంగతనం జరిగినట్లుగా గుర్తించాలి.

7. ఆరూఢలగ్నం కుజక్షేత్రమై అందులో కుజుడున్నా, లేదా, బుధ క్షేత్రమై అందులో బుధుడున్నా - 12 సం॥ పై బడిన వాళ్ళచే చౌర్యం అయినట్లు చెప్పాలి

8. ప్రశ్న లగ్నం మేషమైతే-బ్రాహ్మణ మూలంగా దొంగతనం జరిగినట్లు చెబుతారు.

9. ప్రశ్నలగ్న వృషభమైతే-క్షత్రియ మూలంగానూ, మిథునమైతే వైశ్య మూలకంగానూ చౌర్యాన్ని చెబుతూన్నారు.

10. కర్కాటకం ప్రశ్న లగ్నమైతే శూద్ర మూలకంగానూ, సింహమైతే స్వబంధు మూలకంగానూ, కన్య అయితే స్త్రీ మూలకంగానూ చౌర్యం జరిగినట్లు తెలుసు కోవాలని పూర్వులు చెప్పి వున్నారు.

11. తులా లగ్నం ప్రశ్నలగ్నమైతే పుత్ర భ్రాతృ మూలకంగానూ, వృశ్చికమైతే సేవకులవల్లా, ధనుస్సయితే యజమాని వలనా, మకరమైతే ఎలకవల్లా, కుంభమైతే దాసీలవలనా, చౌర్యం భావించబడుతోంది.

12. మీన లగ్నమైతే భూమి యందు పడి పోయినట్లుగా ఊహించాలి.

## మతాంతరం

1. ప్రశ్నలగ్నం వృషభమైతే మ్లేచ్ఛులవలనా, సింహమైతే బంధు మూలకంగానూ, కన్య అయితే కుమారునివల్లా, తుల అయితే భార్యామూలకంగానూ, వృశ్చికమైతే మేనమామల వలనా, ధనుస్సయితే గణికులవలనా - చౌర్యాన్ని గుర్తించాలనిమరికొందరి మతం.



## ఉచ్చారణాభేదమాత్రంచేత అధిదేవలనూ ఉపాసనాఫలాలనూ తారుమారు చేయగల మహాబీజాలు

1. హ్రీం-దేవీ, భువనేశ్వరీ, శక్తిబీజము.
2. ఓం-పరబ్రహ్మబీజము, ప్రణవము, శివశక్త్యాత్మకము,
3 ఐం-సరస్వతీ బీజము, వజ్రప్రస్తారిణీ, వాగ్వాదినీ, నకులీ, కాలసంకర్షణి
4. శ్రీం-లక్ష్మీ ,,
5. క్లాం-రేణుకా ,,
5. Aక్లాం-కృష్ణబీజము
6. హం-అజపా ,,
7. క్రీం-శ్యామలా, దక్షిణకాళికా–గుహ్యకాళికా, స్మశాన కాళికా, మహా కాళికా,
8 క్లీం భద్రకాళికా, నిత్యాదేవి
9 క్రీం తారా (హ్రీం)
10. హుం స్మశానభైరవి
11. హసరా } సంపన్న ప్రదాభైరవి
12. హ్స్రా }
13. హ్స్రోం కాలేశభైరవి
14. హ్సా భయవిధ్వం సినీభైరవి (హసా)
15. హా సిద్ధి ప్రదాభైరవి (సహా)
16. స్హై చైతన్యభైరవి (సహరా)
17. స్హే కామేశ్వరీ ,, ,,

18. హ్సై రుద్ర ,, (హసా)
19. హ్సై భువనేశ్వరీ ,, ,,
20. హ్స్ల్క్రీమ్ అన్నపూర్ణా భైరవి
21. హ్సైస్ సకలైశ్వర్య ,, (సహై)
22. ఐం బాలాబీజం, లఘుశ్యామల
23. క్లీం నవకూటబాలా
24. సౌః త్రిపురబాలా
25. హూం ఛిన్న మస్త
26. ధూం ధూమావతి ధూమ్రవారాహీ
27. హ్రీం మాతంగిని
28. హ్లీం బగళాముఖీ–ఉల్కాముఖీ – బృహద్భాను ముఖీ
29. శ్రీం మహాలక్ష్మి, సీత
30. శ్రీం హ్రీం క్లీం త్రిపుటాదేవి
31. హ్స్లైం ప్రతిక్రియా శూలినీదుర్గా
32. ఓమ్ ఆసురీదుర్గా, మహిషమర్ధనీ, జాతవేద ముఖీ,
స్వప్నవారాహీ

33. సౌం వాగీశ్వరి
34. హసౌం పారిజాత సరస్వతి
35. హ్రీం గౌరీ, విశాలాక్షి
36. హ్రామ్ శ్యామలా
37. శ్రామ్ శారికాశ్యామలాంబ
38. వీం వీణాశ్యామల



39. యం గాయత్రి
40. ఓం హ్రీం ప్రత్యంగిరా
41. అం నారాయణీ ప్రత్యంగిరా
42. క్షుం అధర్వణ భద్రకాళికా
43. ఏక ఈల హ్రీం త్రిపురసుందరీ
44. లం రణ స్తంభనబగళా, జ్వాలాముఖీ, అస్త్ర స్తంభనకాళికా
45. గ్లాం బృహద్వారాహీ, శరభకాళికా
46. ఞాం లఘువారాహీ
47. ఖేం కిరాతవారాహీ
48 హ్రీమ్ అన్నపూర్ణ, స్వయంవర కళా
49. ఈం కామకళాంబా, ఇంద్రాక్షీ, పుళిందినీ, తారాంబా
50. ఆం అశ్వారూఢాంబా
51. హ్సాం సంపత్కరీ సరస్వతీ
52. హ్రీం శ్రీం శీతలా
53. ఐం హ్రీం క్లీం చండీ
54. సం పరంబా
55. హాం ప్రసాద బీజము
56. హ్రేం ఖేచరీ ,,
57. ర్ల్బం వశనీ ,,
58. క్ల్హ్రీం కామేశ్వరీ
59. స్ల్వం మోదినీ బీజము
60. యూం విమలా

61 జ్మ్రీం అరుణా
62 హ్లూస్వ్లౌం జయినీ
63 ఝూంహ్ర్లౌం సర్వేశ్వరీ
64 క్ష్మ్రీం కాళినీ
65 ద్రాం సర్వసంక్షోభణ బీజము
66 ద్రీం సర్వవిద్రావణము
67 క్లీం సర్వాకర్షణీ
68 బ్లూం సర్వవశంకరి
69 సః సర్వోన్మాదిని
70 క్రోం సర్వమహాంకుశ
71 హ్స్ఖ్ఫ్రేం సర్వఖేచరీ
72 హ్సౌం సర్వబీజ
73 ఐం సర్వయోని
74 హ్స్రైం హ్స్క్ల్రీం హ్స్రౌం సర్వత్రిఖండా బీజము
75 గం గణపతి-ఉచ్ఛిష్ట గణపతి
76 గూం హేరంబ గణేశబీజం
77 హ్లుం హరిద్రా గణపతి (గ్లం)
78 శ్రీం గ్లాం లక్ష్మీగణపతి
79 శ్రీం హ్రీం గం మహాగణపతి
80 రాం రామబీజము
81 స్వాం కార్తికేయ బీజము
82 సౌం సుబ్రహ్మణ్యము



83 జూం మృత్యుంజయ
84 హౌం మహామృత్యుంజయ
85 క్ష్రౌం నీలకంఠ-కార్తవీర్య
86 త్ర్యం త్ర్యంబకుడు
87 రం వైశ్వానర(అగ్ని)
88 అః విరించి వటుక బీజం
89 హం ముకుందవటుకం
90 సః రుద్రవటుకం
91 హ్రీం క్షౌం శరభం
92 ఖాం ఖడ్గరావణం
93 హ్రాం వీరభద్రం
94 ఆం శాస్త్ర
95 ఓం వేతాళం-దక్షిణామూర్తి, వీరభైరవం
96 శ్రీం స్వర్ణాకర్షణభైరవం, దక్షిణామూర్తి
97 ఐం సాంబ దక్షిణామూర్తి,
98 క్ష్మ్రౌం సుదర్శనం
99 క్షిం గరుడబీజము
100 క్ష్రౌం నారసింహము
101 హ్సౌం హయగ్రీవము
102 మం మత్స్యబీజము
103 కుం కూర్మ ,,
104 హూం వరాహ ,,

105 ఓం వామన బీజము

106 ప్రాం పరశురామబీజం

107 క్లీం శ్రీకృష్ణబీజం

108 బుం బుద్ధ

109 కం కల్కిబీజము

110 హౌం హనుమద్బీజము (ఇతరములు–హ్రాం, హ్రీం, హ్స్రాం, ఖేం, హుం)

111 క్ష్మ్ర్యౌం చింతామణీబీజం

ఘృణిః సౌరబీజం (సూర్యం) (ఇతరములు హ్రాం.హ్రీం శ్రీం, ఖం, ఖః)

హ్రీం రవి

వం చంద్ర

లం కుజ

ఈం బుధ

ఐం గురు

శ్రీం శుక్ర

ఖౌం శని

భ్రీం రాహువు

క్రీం కేతువు

ఓం ధాం ధన్వంతరి

లం ఇంద్ర

రం అగ్ని



హం, లేక పైం యమ

క్షం లేక షం నిరృరుతి

వం వరుణ

యం వాయు

శ్రీం లేక సం కుబేర

హం లేక శం ఈశాన

ద్రాం దత్తాత్రేయబీజం (ఆం)

ఓం వాసుదేవ-నారాయణ, ఉమామహేశ్వరం

గుం గురుబీజం

హ్రీం శక్తీశ్వరం

సం రుద్రబీజం

క్లీం వశ్యబీజము

ద్రీం సమ్మోహన బీజము

క్రోం, ఆకర్షణ బీజము

గ్లౌం (ఠం) స్తంభన బీజము

ద్రాం విద్వేషణ బీజము

యం ఉచ్చాటన బీజము

ఫేం–రం మారణ బీజములు

హ్రీం-మాయా బీజములు ఐం-సరస్వతీబీజము

ఆం - పాశ ,, హ్రీం-భవానీ ,,

క్రోం - అంకుశ ,, శ్రీం - లక్ష్మీబీజము

హం - ఆకాశ ,, కం - బ్రహ్మ ,,

యం—వాయు ,, ఏం—విష్ణు ,,
రం—అగ్ని , ఈం-ఈశ్వర ,,
వం—జల ,, ల్మ్రాం—చిత్రగుప్త బీజము
లం-భూత ,, ఆం హ్రీం క్రోం ప్రాణశక్తి ,,
గం-గంగా ,, గ్రీం-హయగ్రీవము-శక్తి గణేశము
ద్రాం, ద్రీం, క్లీం, బ్లూం, సః, పంచసాయక బీజములు
క్ష్మ్రౌం-రక్షాబీజము-మోం, ద్రోం, దృష్టినివారణ బీజము
మ్రీం డ్రాం, ఆజ్ఞాబీజములు-శం, క్షం, గ్రామదేవతా బీజములు

# మరికొన్ని ముఖ్యా మంత్రములు

## 1. శైవ మంత్రములు

1. దైవదర్శనానికి—"ఓం షేం శివాయ నమః" — జపం లక్ష
2. భవిష్యత్ తెలుసుకుందుకు-"ఓం మం శిం శివాయనమః"
౩. మేధాశక్తి వృద్ధికి-"ఓం హ్రైం నమశ్శివాయవంవషణ్ణమః"
4. ప్రేమఫలించేందుకు-"ఓం శ్రీం హ్రీం హుంశివాయనమః"
5. ధనసంపత్తులకు-"ఓం హాం హః నమశ్శివాయ"

## 2. వైష్ణవ మంత్రములు

1. "ఓం హ్రీం క్ష్రూం సర్వతో ముఖప్రళయకాలబడబానల జ్వాలా నృసింహాయ నమః ఓం క్ష్రూం ఓం" - ఇతి చండ నృసింహా మంత్రః
2. "ఓం శ్రీం హ్రీం జయలక్ష్మీ ప్రియాయ నిత్య ప్రముదిత చేతసే లక్ష్మీ శ్రితార్ధదేహాయ శ్రీం హ్రీం నమః" - ఇతి లక్ష్మీ నృసింహా మంత్రః



## 3. సౌర మంత్రములు

1. అష్టాక్షరీ మంత్రము :- ఓం ఘృణి సూర్య ఆదిత్యోం ॥
2. నవాక్షరీ మంత్రము :- ఓం హ్రాం ఖం ఖః ఖోల్కాయ స్వాహా ॥

## 4. సప్తమహామంత్రాన్విత శ్రీహనుమన్మహా విద్య

1 దక్షిణ నృసింహా ముఖమంత్రం :- (౩4 అక్షరములు) ఓం నమః పంచ వదనాయ దక్షిణముఖేకరాళ నృసింహాయ క్ష్రౌం సకల భూతప్రమథనాయస్వాహా॥

2 పశ్చిమ గారుడ ముఖమంత్రం :- (౩1 అక్షరములు) ఓం నమః పంచ వదనాయ పశ్చిమముఖే వీర గరుడాయ క్ష్మ్ర్యౌం సకల విషహరాయ స్వాహా ॥

౩ ఉత్తర వరాహ ముఖమంత్రం :- (౩1 అక్షరములు) ఓం నమః పంచ వదనాయ ఉత్తరముఖే ఆది వరహాయ గ్లౌం సకల సంపత్కరాయ స్వాహా॥

4 పూర్వకపి ముఖ మంత్రం :- (౩౩ అక్షరములు) ఓం నమః పంచవదనాయ పూర్వకపిముఖేసకలశత్రు సంహారణాయ హ్రాంమహా బలాయ స్వాహా।

యం—వాయు ,, షం—విష్ణు ,,
రం—అగ్ని , ఈం-ఈశ్వర ,,
వం—జల ,, జ్మ్ర్వ్రీం — చిత్రగుప్త బీజము
లం-భూత ,, ఆం హ్రీం క్రోం ప్రాణశక్తి ,,
గం-గంగా ,, గ్రీం-హయగ్రీవము-శక్తి గణేశము
ద్రాం, ద్రీం, క్లీం, బ్లూం, సః, పంచసాయక బీజములు
క్ష్మ్రౌం-రక్షాబీజము-హ్రౌం, ద్రోం, దృష్టినివారణ బీజము
మ్రీం డ్రాం, ఆజ్ఞాబీజములు-శం, క్షం, గ్రామదేవతా బీజములు

# మరికొన్ని ముఖ్య మంత్రములు

## 1. శైవ మంత్రములు

1. దైవదర్శనానికి—"ఓం షేం శివాయ నమః" —జపం లక్ష
2. భవిష్యత్ తెలుసుకుందుకు-"ఓం మం శిం శివాయనమః"
3. మేధాశక్తి వృద్ధికి-"ఓం హ్రైం నమశ్శివాయ వంవషణ్ణమః"
4. ప్రేమఫలించేందుకు-"ఓం శ్రీం హ్రీం హుంశివాయనమః"
5. ధనసంపత్తులకు-"ఓం హాం హాః నమశ్శివాయ"

## 2. వైష్ణవ మంత్రములు

1. "ఓం హ్రీం క్షూం సర్వతో ముఖప్రళయకాలబడబానల జ్వాలా నృసింహాయ నమః ఓం క్ష్రౌం ఓం" - ఇతి చండ నృసింహ మంత్రః
2. "ఓం శ్రీం హ్రీం జయలక్ష్మీ ప్రియాయ నిత్య ప్రముదిత చేతసే లక్ష్మీ శ్రితార్ధదేహాయ శ్రీం హ్రీం నమః"- ఇతి లక్ష్మీ నృసింహ మంత్రః



## 3. సౌర మంత్రములు

1. అష్టాక్షరీ మంత్రము :- ఓం ఘృణి సూర్య ఆదిత్యోం ।
2. నవాక్షరీ మంత్రము :- ఓం హం ఖం ఖః భోల్కాయ స్వాహా ॥

## 4. సప్తమహామంత్రాన్విత శ్రీహనుమన్మహా విద్య

1 దక్షిణ నృసింహ ముఖమంత్రం :- ఓం నమః పంచ వదనాయ దక్షిణముఖేకరాళ నృసింహాయ హ్రౌం సకల భూతప్రమథనాయస్వాహా।
(34 అక్షరములు)

2 పశ్చిమ గారుడ ముఖమంత్రం :- ఓం నమః పంచ వదనాయ పశ్చిమముఖే వీర గరుడాయ హ్రౌం సకల విషహారాయ స్వాహా ।
(31 అక్షరములు)

3 ఉత్తర వరాహ ముఖమంత్రం :- ఓం నమః పంచ వదనాయ ఉత్తరముఖే ఆది వరహాయ గ్లాం సకల సంపత్కరాయ స్వాహా।
(31 అక్షరములు)

4 పూర్వకపి ముఖ మంత్రం :- ఓం నమః పంచవదనాయ పూర్వకపిముఖేసకలశత్రు సంహారణాయ హ్రాంమహా బలాయ స్వాహా।
(33 అక్షరములు)

5 ఊర్ధ్వహయ ముఖ మంత్రం :— ఓం నమః పంచవదనాయ ఊర్ధ్వముఖే హ య గ్రీవాయ హ్సౌం సకల జన వశీకరణాయ స్వాహా॥
(32 అక్షరములు)

6 వీరాంజనేయ మంత్రం :— ఓం నమో భగవతే అంజనేయాయ మహాబలాయ హనుమతే స్వాహా ॥
(32 అక్షరములు)

7 ద్వాదశాక్షరీ మంత్రం :— ఓం హరి మర్కట మర్కటాయ స్వాహా ॥

## 5. శాక్తేయ మంత్రములు

### A. పంచ కాళికా

1. తారా :- ఓం హ్రీం త్రీం హుం ఫట్ ॥
2. దక్షిణకాళీ :— క్రీం క్రీం క్రీం హూం హూం హ్రీం హ్రీం దక్షిణకాళికే క్రీం క్రీం క్రీం హూం హూం హ్రీం హ్రీం స్వాహా॥
3. ప్రత్యంగిరా :- ఓం హ్రీం యాం కల్పయంతినోఽరయః క్రూరాం కృత్యాం వధూమివ తాం బ్రహ్మణాఽప నిర్ణుదః ప్రత్యక్కర్తార మృచ్ఛతు హ్రీం ఓం ॥
4. భద్రకాళీ :- ఓం హ్రీం క్షం భక్ష జ్వాలా జిహ్వే కరాళ దంష్ట్రే ప్రత్యంగిరే క్షం హ్రీం హుం ఫట్ ॥
5. శరభకాళీ :— ఓం అం ఏహ్యేహి శరభసాళువాయ స్ఫుర స్ఫుర పక్షిరాజాయ ప్రస్ఫుర ప్రస్ఫుర హ్రీం ఖే ఖే బడబానల సాళ్వాయ జ్వల జ్వల హుం బడబానల పక్షిరాజాయ



శోణితం పిబ గ్లాం గ్లాం గ్లాం హ్రీం హ్రీం హ్రీం ఐం ఐం ఐం హూం హూం హూం హూం ఆవేశయ అత్రాగచ్ఛ స్థిరోభవ రోగాన్నాశయ కృత్రిమాన్ ఖాహి చటకాన్ ఖాదయ అం హ్రీం క్రోం ఆరోగ్యం కురుకురుకురు ఛేదయాను సంఘట్టయ అం పాశేనబధ్నాతు ఖడ్గేన ఛేదయాశు ఛేరక్తం పిబ శీఘ్రం కృత్రిమాన్ ఖాదయ హుం ఫట్ స్వాహా ॥

### B. బగళాముఖీ

ఓం హ్లీం బగళాముఖి సర్వదుష్టానాం వాచం ముఖం పదం స్తంభయ జిహ్వాం కీలయ, బుద్ధింవినాశయ, హ్లీంఓంస్వాహా॥

### C. రేణుకా

1. కిరాత రేణుకా :— ఓం ఈం నమో భగవతీ రేణుకాదేవీ ఏహి ఏహి అగచ్ఛ ఆగచ్ఛ, హృదిస్థం కార్యం సాధయ సాధయ, కిరాతరూపిణీ శ్రీం ఈం స్వాహా ॥
2. చండీనవార్ణ మంత్రం :- ఓం ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే ॥
3. చాముండా :- ఓం హ్రీం క్లీం ఐం చాముండే జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల ఐం క్లీం హ్రీం హుం ఫట్ స్వాహా॥
4. రక్తపంచమీ రేణుకా క్లీం నమోభగవతీ రక్త పంచమీ రేణుకాదేవి హన హన పచ పచ అఖిల జగన్మే వశం కురు కురు స్వాహా క్లీం ॥
5 శబరీ రేణుకా :- "ఓం శ్రీం హ్రీం క్రోం ఐం బ్లూం"
(మరొక విధానము) ఓం శ్రీం హ్రీం క్రోం ఐం

## D. వారాహి

1 కిరాతవారాహి :- ఓం ఖేం ఖేం ఖం ఘ్రుసీం అఘోర మృత్యు రూపే
ఓం ఖేం ఖేం ఖం ఘ్రుసూం కాల మృత్యు రూపే
ఓం ఖేం ఖేం ఖం ఘ్రుసాః రం రం
కిరాత వారాహి హుం ఫట్ స్వాహా॥

2 ధూమ్ర వారాహి :- ఓం ధూం ధూం మృత్యు ధూమే ధూం ధూం కాలధూమే ధూం ధూం ధూమ వారాహి హుం ఫట్ స్వాహా ॥

3 లఘు వారాహి :- ఞాం వారాహి ఞాం ఉన్మత్త భైరవీ పాదుకాభ్యాం నమః ॥

4 వారాహి :- ఓం ఐం గ్లౌం నమో భగవతి వార్తాళి వారాహి వరాహాముఖి ఐం గ్లౌం ఐం అంధే అంధినీ నమః। రుంధే రుంధినీ నమః। జంభే జంభినీ నమః। మోహే మోహినీ నమః। స్తంభే స్తంభినీనమః। ఐం గ్లౌం ఐం సర్వదుష్టప్రదుష్టానాం సర్వేషాం సర్వవాక్చిత్త చక్షుర్ముఖగతిజిహ్వా స్తంభనం కురుకురు శీఘ్రం వశ్యం కురుకురు ఐం గ్లౌం ఐం ఠః ఠః ఠః ఠః హుం ఫట్ స్వాహా ॥

5 స్వప్నవారాహి :- ఓం హ్రీం తమో వారాహి ఘోరే స్వప్నం ఠః ఠః స్వాహా ॥

— (0) —



# అనుబంధము

## మనలో మనమాట

1. నిన్నగాక మొన్నటిదాకా - "విద్యలను సామాన్యులకంద నివ్వకుండా దాచేశా" రని-ఒక అపప్రథ వుంది.
2. ఆ దాచేసిన విద్య యిదే-ఇది కాకపోతే ఇలాటిదే తప్ప-వేరేదీ మాత్రం కాదు.
3. "ఇలాటి మూఢనమ్మకాలు ప్రజల్లో వ్యాపింప చేస్తున్నారు" అని ఇప్పుడారోపిస్తున్నారు.
4. ఒకనాడు-దాచబడిందని చెప్పిందే - ఈనాడు మూఢాచారంగా మారిపోయింది. కాబట్టి - పాఠకులు విజ్ఞతతో మాత్రిమే ఈ గ్రంధాన్ని పఠించండి - ఇది మచ్చుమాత్రమే. ఆదరణ లభిస్తే - ఇలాటివి వరసగా ఆవిష్కరిస్తాను. మరింత వివరంగా
5. ఈ తంత్రి మంత్రి యంత్రాలన్నీ బహు పురాతన కాలం నుంచీ వున్నవే.
6. శైవ, వైష్ణవ, శాక్త, గాణాపత్యాది విభిన్న వర్గీకరణలతో ఈనాటిదాకా బహుళ వ్యాప్తంలో వున్నాయి.
7. ఎటొచ్చీ, వాటివాటికి నిర్దేశితాలయిన వనసంపద మాత్రం మనకీనాడు కరువైపోయింది.

8 ఏటేటా చేసుకునే వినాయక చవితి పూజలోనే పూజా
ద్రవ్యాలుగా చెప్పబడిన-పత్రీ, పుష్పనామాలు మనకి
వింతగా వినిపిస్తున్నాయి. ఎవరికి వాళ్ళం-ఒక రూ. 5/-ల
పత్రికట్ట, 5 రూ॥ల పువ్వులపొట్లం పట్టుకెళ్ళి పూజించడమే
గాని-వాటి విశేషాలని మనమేనాడో మర్చిపోయాం.

9 భాషా పరంగా కూడా - మనం కొన్ని అక్షరాలని
కోల్పోయాం.

10 కొన్నిరకాలజీవరాశులు కాలగర్భంలో కలిసిపోయాయి.
ఆధునికకాలంలో ఏ అక్ష

11 వాటికి ప్రత్యామ్నాయాలుగా-
రాలనీ, ఏ వనసంపదనీ, ఏ జీవరాశినీ-ఈ మంత్ర, తంత్ర,
యంత్ర శాస్త్రాలలో వినియోగించాలో నేర్పనాథుడంటూ
మనికెవరూ లేరు.
కృషిచేసిన వాళ్ళూ లేరు.

12 ఆ విషయమై
చులకనగా చూడ

13 ఆ జ్ఞానమంతా - మన నాగరీకులచేత
బడే ఆటవికుల దగ్గరే వుండి పోయింది.

14 యంత్రారాధనలో - బీజాక్షరాలు వేరూ, మూలమం
త్రాలు వేరూననిమరచిపోవద్దు. మూలమంత్ర రహితమైన
కేవల బీజాక్షర జపారాధనవల్ల సంపూర్ణ ఫలం లభించదు.
తప్ప-

15 గురువు, తండ్రి, అన్నగారు, భర్త-ఈ నలుగురూ
ఇతరులు పూజించిన యంత్రాలను పూజించడం మంచిది
కాదని పెద్దల వాక్యం.



16 అయితే, ఈ నియమం-మీ మీ యింట్లలో ప్రతిష్ఠించిన
యంత్రాలకు మాత్రమే వర్తిస్తుంది.

17 దేవాలయాలలో ప్రతిష్ఠితాలైన యంత్రాల్ని మాత్రం
అందరూ పూజించుకోవచ్చును. కాని,వాటిని,తాకకూడదు.

18 సన్యసించిన వాళ్ళో, యదార్థమైన ఆత్మజ్ఞానులో తప్ప-
అర్వాణాదికాలు చూసుకోకుండానే అన్ని మంత్రాలనీ
నేర్చి వేసుకోవాలనుకోవడం దురాశ మాత్రమే.

19 అరిచి గీపెట్టినా సరే అందరికీ అన్నీ పట్టుబడవు.

20 సంపూర్ణ విశ్వాసంతో సాధన చేసేవాళ్ళు మాత్రమే -
ఈ నిగూఢశాస్త్రంవల్ల ఫలితాన్ని పొందగలుగుతారు.

21 "నమ్మకం లేకపోతే ఫలించవా?" అని అడిగితే - ఫలి
స్తాయి. కాని-అవిశ్వాసపరులా ఫలితాల్ని కూడా నమ్మ
లేరు గదా! అదీ విషయం.

22 చివరగా మనవి చేసుకునే దేమిటంటే - ఎంత శ్రద్ధాసక్త
లలో ఈగ్రంథాన్ని తీర్చిదిద్దాలని ప్రయత్నించినాకూడా-
లుప్తాక్షరదోషాలుకానివ్వండి. సాక్షరదోషాలు కానివ్వండి
చోటు చేసుకోక తప్పలేదు. తదుపరి ప్రచురణలో వాటి
నన్నిటినీ సరిచేసుకుంటాను. ద్విరుక్తాలూ, నిరుక్తాలూ,
సంప్రోక్తాలూ, ప్రపోక్తాలూవంటివాటివిషయంలో వేత్తలు
క్షమించగలరని మనవి. ఇన్ని మాటలెందుకు? - పునర్ము
ద్రణలో ఇలా క్షమాపణలు కోరే అవసరంలేకండా చేసు
కుంటాను.

23 ఇక-ఇతరేతర విషయాలలో ఏమైనా సందేహాలు కలిగిన వాళ్ళు తమ స్వంత చిరునామాతో వున్న కవరునుజతచేసి అనుమానాలను తెలియచేస్తే - నాకున్న జ్ఞానం మేరకు సమాధాన పరచగలనని విన్నవించుకుంటున్నాను.

నా చిరునామా :-

బొమ్మకంటి వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి
(Through) గొల్లపూడి వీరాస్వామి సన్
కోటగుమ్మం - రాజమండ్రి - 1.

## మావద్ద లభించే మంత్ర, యంత్ర పుస్తకములు

అనుభవ మంత్ర యంత్ర చింతామణి
(హనుమత్ ప్రశ్న శాస్త్రం)
అనుభవ మంత్ర యంత్ర శాస్త్రం
మహామంత్ర రహస్యములు
మళయాళ మంత్ర రహస్యములు
మళయాళ మంత్రములు
అత్యద్భుత మాయాజాల మర్మ శాస్త్రం
బీజాక్షరములు - మంత్ర శక్తి
నవగ్రహ చింతామణి
నవగ్రహ స్తోత్రమ్ (మంత్ర యంత్ర సహితం)
సౌందర్యలహరి
సిద్ధ నాగార్జున తంత్రమ్
బాలగ్రహ దోష చికిత్స

శ్రీ వాసవీ దత్త ఆర్ట్ ప్రింటర్స్, ఆర్యాపురం-రాజమండ్రి.

# అదృశ్య కాళీమంత్రము

ఓం నమో కాళరాత్రి ఆం ఈం హ్రీం సౌః శ్రీం క్రోం ఏహ్యేహి కాహ్నేశ్వరి సురాసుర పూజితే మాయరాణి మాం రక్ష రక్ష మలయ మతంగ వింధ్యాద్రి నివాసిని కృపాం కురుకురు అదృశ్యం దేహి అదృశ్యం దాపయ ఆదిశక్తి కాలరాత్రి హుంహుం ఫట్ స్వాహా--

కాళికాగ్రే కౌళమాగ్ని ఏకరాత్రౌ చ అర్చయేత్ కాళీ ప్రత్యక్షమాప్నోతి అదృశ్యం చ ప్రయచ్ఛతి ॥14॥

ఓం ఆం గ్లాంఈం క్రోం ఏహ్యేహి అదృశ్య ధూమ్ర వారాహిఆదివిష్ణు వామాంక స్థితే ఆగీ భాగభ అదృశ్యంకురుకురు ఆం గ్లాం స్వాహా --

వారాహీ మర్చయే ద్రాత్రౌత్రిరాత్రం జపమాచరేత్ ధూమ్ర రూపేణ వారాహీ ప్రసన్నం సమవాప్నుయాత్॥15॥ అంజనం చ ప్రయచ్ఛంతిసత్యం,సత్యంకులేశ్వరి॥

ఓం ఆం గ్లాం హుం హ్రీం ఈం సౌః ఐం శ్రీం క్రోం ఏహ్యేహి లవణ వారాహి ప్రపంచమయే సకల ప్రాణమయే ఆవేశయ ఆవేశయ అదృశ్యతే హి హుం గ్లాం స్వాహా --

ఓం ఆం గ్లాం హుంహ్రీం క్రోం ఏహ్యేహి అస్త్రరూపిణి అమలవరయూాం ఆం గ్లాంక్రోం అత్రాగచ్ఛ అశ్వశిరోమయే ఆదివారాహి రక్ష రక్ష అదృశ్యం దేహి మనోరథం కురుకురు మహామహిమయే శీఘ్రం అదృశ్యం దేహి స్వాహా॥

పూర్వవద్రాత్రి సంపూజ్య అంజనం చప్రయచ్ఛతి॥

ఓం ఆం హుం గ్లాం హ్రీం ఐం క్రోం ఏహ్యేహి స్మశాన వాసిని సద్యో అదృశ్య ప్రదే సకల భూతగణ సేవితే । ప్రేతవాసి



"సాహసే లక్ష్మి" ఉన్నాయని పూజచేయవద్దు,డబ్బా వాయించుకోవద్దు. వృథాకాలయాపన చేయవద్దు. దీక్షగా సాహసించి సాధించండి.రేపు అనేది మరచిపోండి- మీకు, ప్రపంచానికి ఉపకరించే పనులు చేయండి.

## అథ అదృశ్య విద్య (మహాకాళీ మంత్రం)

ఓం ఆం హ్రీం గ్లాం ఐం హుం శ్రీం క్షం రం గం లం రం క్రోం ఏహ్యేహి కాళరాత్రి కాహ్నేశ్వరి మాయరాణి సకలం అదృశ్యం కురుకురు మోహయ అపరిమిత పరాక్రమే ఆం క్రోం హుం స్వాహా॥

పూర్వసేవా సహస్రంచ సర్వసిద్ధి మవాప్నుయాత్ దేవఘోషస్థలే జప్య అయుతం జపమేవచ ॥2॥ కాళీ ప్రత్యక్ష మాప్నోతి అంజనంచ ప్రయచ్ఛతి॥ తేనాంజనేనయోగేన అదృశ్యో జాయతే ధ్రువం॥3॥

## అదృశ్య యక్షిణీ మంత్రం

ఓం నమో భగవతి యక్షేశ్వరి సకల జగన్మోహిని సకల అదృశ్యకారిణి అదృశ్యం కురుకురు అదృశ్యాంజనం దేవదేవ ఆం ఈం హ్రీం సౌః క్రోం యక్షేశ్వరి కృపాం కురుకురు స్వాహా॥

వృషవర్జ శివస్థానే జపేన్మంత్ర సహస్రకం॥ యక్షీ ప్రత్యక్ష మాప్నోతి అంజనంచ ప్రయచ్ఛతి ॥4॥

## అథ అంజనవస్త్ర యక్షిణి

ఓం ఆం ఈం హ్రీం సాః ఐం క్లీం గ్లాం క్రోం ఏహ్యేహి అంజన వస్త్ర యక్షిణి అసురాసుర వందితే ఆది శక్తి ఆవేశయ ఆవేశయ అమల వరయూం స్వాహా।

నదీ తీరే అయుతం జపేత్ రాత్రౌచ దేవతాచైవ ప్రసన్నోభవతి ధ్రువం। అంజనం వస్త్రమేవాత్ర ప్రయచ్ఛంతి న సంశయః ॥5॥ తద్వస్త్ర ముఖమాచ్ఛాద్య సర్వం పశ్యంతి భూగతాన్। అతీతానాగతంచైవ దృశ్యతే నాత్ర సంశయః ॥6॥

## అథ అదృశ్యాంజన విధి

ఓం ఆం శ్రీం క్లీం ఈం హ్రీంహుం గ్లాం ఐం క్షం క్రోం అదృశ్య యక్షిణి అపరిమితపరాక్రమే ఆవేశయావేశయ అదృశ్య సిద్ధి ప్రదే ఆదిశక్తి పూజితే అమలవరయూం హుం హుం యక్షేశ్వరి అదృశ్య సిద్ధిం వద స్వాహా।

స్మశానేచైవ మంత్రంతు కృష్ణాంగార చతుర్దశీ దినే జపేచ్చతుర్యామం అదృశ్యాప చాంజనం తథా॥7॥ ప్రయచ్ఛంతి విధానోక్తం విధినా మంత్రమేవవా।

## బిల్వవనవాసీ మంత్రం

ఓంఆం ఈం హ్రీం శ్రీం సాఃవం శ్రాం క్రోం ఆనందవల్లి అదృశ్యాంజన ప్రదే పద్మవనవాసిని బిల్వవనమనే ఏహ్యేహి అదృశ్యందేహి అదృశ్యాంజనం దేహి ఆం శ్రీం ఈంక్రోం వరదే క్షిప్రవరదే అప్రతిహతే పద్మాసనే పద్మోదరే రక్షరక్ష హుం హుం హుం ఫట్ స్వాహా।



జపేత్పద్మవనస్యాంతే అథవా బిల్వమూలయోః। అయుతాద్వనకన్యాసాక్షాత్కారం భవేద్ధ్రువం। అదృశ్య మంజనం వాథ ఘటికావాథసాధకైః ॥9॥ అదృశ్యం మూలికాం చైవ దాస్యంతీవ న సంశయః। తేనైవచ అదృశ్యత్వం జాయతే నాత్ర సంశయః॥10॥

## బిల్వవాసినీ మంత్రం

ఓం నమో భగవతే బిల్వవనవాసినిఅసుర రాక్షస యక్ష గంధర్వాది సేవితేయోగిని ఆవృతే ఏహ్యేహి అభిముఖోభవ ఆదిమాతః క్షిప్రంప్రసన్నోభవ,రుద్ర అజ్ఞాపయతి స్వాహా।

అర్చయేద్బిల్వ మూలేతు యంత్రం లక్షమయం తథా। చతుర్యామంతు సంపూజ్య అంజనాఖ్యంచయక్షిణి ॥11॥ అదృశ్యం చాంజనం చైవ మూలికో వాథదాస్యతి। తేనాంజనేన నేత్రౌచఅదృశో భవతి ధ్రువం ॥12॥

## అదృశ్య వారాహి

ఓం ఆం గ్లాం క్రోం ఏహ్యేహి అంధే అంధిన్యై జంభై జంభిన్యై మోహే మోహిన్యై రుంధే రుంధిన్యైక్రోధేక్రోధిన్యై వారాహివద అదృశ్య వారాహి ఆదిమాతః ఆవేశయ ఆవేశయ అదృశ్యం దేహి దాపయ వదవద అదృశ్య వారాహ్యైస్వాహా।

వారాహించ సమభ్యర్చ్య అయుతం చ జపేన్నిశా। అదృశ్యం చ ప్రయచ్ఛంతి నాత్ర కార్యావిచారణా॥13॥

సులగ్న సమాసీనః శ్రీ-నరసింహమూర్తి
రఘుపతి విధేయః గండి వీరాంజనేయః

—శ్రీ రామకృష్ణానంద స్వాములవారు.

తరంగము-10

ఉదయము/సాయంత్రము

ప్రణవ (ఓంకార) గానము

(మూడు పర్యాయములు)

తరంగము-11

(ఉదయము మాత్రము)

మౌనములో ధ్యానము

తరంగము-12

ఉదయము/సాయంత్రము

[వారాష్టకము]

## ఆంజనేయ స్తోత్రము

శ్లో. శృణు దేవి ప్రవక్ష్యామి, స్తోత్రం సర్వభయాపహమ్।
సర్వకామప్రదం నృణాం, హనుమత్ స్తోత్రముత్తమమ్॥ 1

శ్లో. తప్తకాంచన సఙ్కాశం, నానారత్న విభూషితమ్।
ఉద్యద్బాలార్క వదనం, త్రినేత్రం కుణ్డలోజ్జ్వలమ్॥ 2

శ్లో. మౌఞ్జీకౌపీన సంయుక్తం, హేమయజ్ఞోప వీతినమ్।
పిఙ్గళాక్షం మహాకాయం, టఙ్కశైలేన్ద్రధారిణమ్॥ 3



శ్లో. శిలానిక్షిప్త వాలాగ్రం, మేరుశైలాగ్ర సంస్థితమ్।
మూర్తిత్రయాత్మకం పీనం, మహావీరం మహాహనుమ్॥

శ్లో. హనూమన్తం వాయుపుత్రం, నమామి బ్రహ్మచారిణమ్।
త్రిమూర్త్యాత్మక మాత్మస్థం, జపాకుసుమ సన్నిభమ్॥ 5

శ్లో. నానాభూషణ సంయుక్త మాంజనేయం నమామ్యహమ్।
పఞ్చాక్షర స్థితం దేవం, నీల నీరద సన్నిభమ్॥ 6

శ్లో. పూజితం సర్వదేవైశ్చ, రాక్షసాన్తం నమామ్యహమ్।
అచలద్యుతి సఙ్కాశం, సర్వాలంకార భూషితమ్॥ 7

శ్లో. షడక్షరస్థితం దేవం నమామి కపినాయకమ్।
తప్తస్వర్ణమయం, దేవం, హరిద్రాభం సురార్చితమ్॥ 8

శ్లో. సున్దరంసాబ్జనయనం, త్రినేత్రం తం నమామ్యహమ్।
అష్టాక్షరాధిపం దేవం, హీరవర్ణ సముజ్జ్వలమ్॥

శ్లో. నమామి జనతా వంద్యం, లఙ్కాప్రాసాద భంజనమ్।
అతసీపుష్ప సంకాశం, దశవర్ణాత్మకం విభుమ్॥

శ్లో. జటాధరం చతుర్బాహుం, నమామి కపినాయకమ్।
ద్వాదశాక్షర మన్త్రస్య, నాయకం కున్తధారిణమ్॥

శ్లో. అఙ్కుశఞ్చ దధానఞ్చ, కపివీరం నమామ్యహమ్।
త్రయోదశాక్షరయుతం, సీతాదుఃఖ నివారిణమ్॥

శ్లో. పింగవర్ణం లసత్కాయం, భజే సుగ్రీవ మన్త్రిణమ్।
మాలామన్త్రాత్మకం దేవం, చిత్రవర్ణం చతుర్భుజమ్॥

శ్లో. పాశాఙ్కుశాఽభయకరం, ధృతటఙ్కం నమామ్యహమ్।
సురాసురగణైః సర్వైస్సంస్తుతం ప్రణమామ్యహమ్॥ 1

శ్లో. ఏవం ధ్యాయేన్నరోనిత్యం, సర్వపాపైః ప్రముచ్యతే।
ప్రయాతి: చిన్తితం కార్యం శీఘ్రమేవ నసంశయః॥ 1

శ్లో. అష్టమ్యాంవా చతుర్దశ్యాం, మర్కవారే విశేషతః।
సన్ధ్యే పూజాం ప్రకుర్వీత, ద్వాదశ్యాఞ్చ విశేషతః॥ 16

శ్లో. అర్కమూలేన కుర్వీత, హనుమత్ప్రతిమాం సుధీః।
పూజయేత్తత్ర విద్వాన్, యోరక్తవస్త్రేణ వేష్టయేత్॥ 17

శ్లో. బ్రాహ్మణాన్భోజయే త్పశ్చాత్తత్ప్రీత్యై సర్వకామదామ్।
యఃకరోతి నరోభక్త్యా, పూజాం హనుమతస్సుధీః॥ 18
నశత్రుభయ మాప్నోతి భయంవాప్యన్తరిక్షజమ్॥

శ్లో. అక్షాదిరాక్షసహరం దశకణ్ఠ దర్ప నిర్మూలనం
రఘువరాంఘ్రి సరోజభక్తమ్।
సీతావిషహ్య ఘన దుఃఖనివారకం తమ్
వాయోస్సుతం గిలిత భానుమహం నమామి॥ 19

శ్లో. మాంపశ్య పశ్య హనుమన్ నిజదృష్టిపాతైః
మాం రక్ష రక్ష పరితో రిపుదుఃఖ పుంజాత్।



వశ్యంకురు త్రిజగతీం వసుధాధిపానాం 20
మేదేహి దేహి మహతీం వసుధాం శ్రియంచ॥

శ్లో. ఆపద్భ్యో రక్ష సర్వత్ర ఆంజనేయ నమోస్తుతే। 21
బన్ధనం ఛేదయాజస్రం కపి వీర నమోఽస్తుతే॥

శ్లో. దుష్టరోగాన్ హనహన రామదూత నమోఽస్తుతే। 22
ఉచ్చాటయ రిపూన్సర్వాన్మోహనంకురు భూభుజామ్॥

శ్లో. విద్వేషిణో మారయత్వం త్రిమూర్త్యాత్మక సర్వదా। 23
సఞ్జీవ పర్వతోద్ధార మనోదుఃఖం నివారయ॥

శ్లో. ఘోరానుపద్రవాన్ సర్వాన్ నాశయాక్షసురాన్తక।
ఏవం స్తుత్యాత్ హనూమన్తం నరఃశ్రద్ధా సమన్వితః॥ 24
ఇత్యుమా సంహితాయాం ఆంజనేయస్తోత్రం సమ్పూర్ణ

ఉదయము సాయంత్ర

తరంగము-13

# హనుమాన్ చాలీసా

దోహా:

శ్రీ గురుచరణ సరోజ రజ
నిజమనముకుర సుధారి.